ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
31-12-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 331, పేజీలు : 10+6 వెల : 6.50

## హిజాబ్ ఆందోళనకారుల్లో 100మందికి మరణశిక్ష

## ఆంగ్‌శాన్‌సూకీకి మరో ఏడేళ్లు జైలు

## ప్రధాని మోడీకి మాతృ వియోగం



### నూరేళ్ల జీవితాన్ని ముగించిన హీరాబెన్

### గుజరాత్‌లోని గాంధీ నగర్‌లో స్వయంగా అంత్యక్రియలు జరిపిన ప్రధాని



శుక్రవారం గాంధీనగర్‌లో తల్లి పాడె మోస్తున్న ప్రధాని మోడీ

**అహ్మదాబాద్, డిసెంబరు 30:** ప్రధాని నరేంద్రమోడీ మాతృమూర్తి హీరాబెన్ శుక్రవారం పరమపదించారు. వందోఏట ప్రవేశించిన మాతృమూర్తి అంటే ప్రధాని నరేంద్రమోడీకి ఎంతో ప్రేమ, గౌరవం. గుజరాత్‌పర్యటన ప్రతిసారి ఆయన తన తల్లిని కలిసి ఆశీస్సులు పొందడం క్రమం తప్పకుండా నిర్వహిస్తారు. గురువారం ఆమె ఆరోగ్యం కుదుటపడుతోందని వైద్యులుతెలిపినా శుక్రవారం తెల్లవారు ఝామున 3.30 గంటలకు ఆమె కన్నుమూసినట్లు యుఎన్ మెహతా హార్ట్ ఆసుపత్రి ప్రకటించింది. రెండురోజులక్రితం ఆమె అనారోగ్యానికి గురికావడంతో అహ్మదాబాద్ లోని యుఎన్ మెహతా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్డియాలజీ అండ్ రీసెర్చి సైఎంటర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్సపొందుతూ ఉన్న హీరాబెన్ ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచారు. ఇటీవలే ఆమె వందవ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. మాతృమూర్తి మరణంతోప్రధానిమోడీ ఢిల్లీనుంచి అహ్మదాబాద్ బయలుదేరారు. తాను పాల్గొనాల్సిన కార్యక్రమాలన్నింటినీ ఆయన రద్దుచేసుకు న్నారు. రెండురోజులక్రితమే తన తల్లిని ఆసుపత్రిలో కలిసి చికిత్స వివరాలను డాక్టర్లనుంచి కూడా ప్రధానిమోడీ వాకబుచేసారు. వైద్యులు ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలపడంతో ఆయన తిరిగి ఢిల్లీకి వెళ్లారు. హీరాబాగా ≫2

## వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ

## పెండింగ్ కేసులకు సత్వర పరిష్కారం

### సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్

### ఎపి జ్యుడీషియల్ అకాడెమీని ప్రారంభించిన సిజెఐ

**విజయవాడ,డిసెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయవ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానం వాడకం పెరిగిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడెమీని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ప్రారంభించారు. సంబంధిత పైలాన్‌ను ఆవిష్కరించారు. హైకోర్టు రికార్డుల డిజిటలైజేషన్ ప్రాజెక్ట్‌తోపాటు అన్‌లైన్ సర్టిఫైడ్ కాపీల జారీకి సంబంధించిన సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్‌ను కుడా సీజెఐ ప్రారంభించారు. అనంతరం నాగార్జున విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపీ హైకోర్టు మొదటి వార్షిక నివేదికను ఆయన విడుదల చేసారు. మంగళగిరి మండలం ఖాజాలో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, హైకోర్టు న్యాయమూర్తులు పాల్గొన్నారు. అనంతరం సీజెఐ డివై చంద్రచూడ్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థను పరిరక్షించేందుకు అందరి సహకారం అవసరమన్నారు. పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలన్నారు. కేసుల సత్వరపరిష్కారానికి సాంకేతిక పరిజ్ఞానం చాలా ఉపయోగపడు ≫2




శుక్రవారం విజయవాడలో ఎపి జ్యుడీషియల్ అకాడెమీని ప్రారంభించిన సిజెఐ జస్టిస్ చంద్రచూడ్. చిత్రంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, పలువురు న్యాయమూర్తులు

# నర్సీపట్నానికి కొత్తరూపు

### రూ.986 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన సిఎం జగన్

### బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించిన సిఎం



శుక్రవారం బీమబోయినపాలెంలో వివిధ పనులకు శంకుస్థాపన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన రెడ్డి. చిత్రంలో మంత్రులు, తదితరులు

**నర్సీపట్నం (మాకవరపాలెం) డిసెంబరు 30 ప్రభాతవార్త:** నర్సీపట్నం నియోజకవర్గం రూపురేకలు మార్చేందుకు రూ. 986 కోట్లతో వివిధ పను లకు శంకుస్థాపన చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్, జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు శుక్రవారం అనకాపల్లి జిల్లా నర్సీ పట్నంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా మాకవరపాలెం మండలం బీమ బోయినపాలెంలో రూ.500కోట్ల వ్యయంతో మంజూరై ప్రభుత్వం మెడికల్ కళాశాలకు, ఏలేరు-తాండవ కెనల్ లింక్ లైనింగ్ నిర్మాణానికి రూ,470 కోట్లు పనులకు సి.ఎం శంశుస్థాపన చేశారు. అదేవిధంగా నర్సీపట్నంలో ప్రధాన రహదారి విస్తరణ అధునీకరణకు రూ.16 కోట్లుకు ఈ క్రమంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అధ్యక్షత జరిగిన బహిరంగ సభలో ముందుకు అనకాపల్లి కలెక్టర్ రవి పటాన్‌శెట్టి ప్రారంభోత్సవం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ప్రసంగం అనంతరం బహి రంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగం ప్రారంభించగానే సభలో హర్షద్వానాలు మారు మోగాయి. కిక్కిరిసిన సభలో ముఖ్యమంత్రి దారాళంగా తన ప్రసం గాన్ని సుమారు 45 నిమిషాలు కొనసాగించారు. ప్రధానంగా నర్సీపట్నం నియోజవర్గానికి మెడికల్ కళాశాల ఏర్పాటుతో 150మంది మెడికల్ సీట్లు వస్తాయన్నారు. దీంతో పాటు నర్సింగ్ కళాశాల రావడం ఈ ప్రాంత వాసులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గత పాలకుల అలసత్వంతో వెనుకబడిన ప్రాంతంగా ఏజన్సీ ముఖద్వారమైన నర్సీపట్నం అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత రైతులు కష్టాలు తీర్చేందుకు ఏలేరు-తాండవ కాలువ లింక్ లైనింగ్ ఏర్పాటుచేటు అదనంగా మరో 5600 ఎకరాలు భూములకు సాగునీరు అందుతుందన్నారు. మన ప్రభుత్వ రైతుల కళ్ళలో అనందం పెరిగి చిరునవ్వులు కురుస్తాయన్నారు. ఇచ్చిన మాట నిలుబెట్టుకుంటున్నానని మన కార్యకర్తలు కాలర్ ఎగురేసుకోవచ్చు నన్నారు. వచ్చే జనవరి నుంచి తాత అవ్వలకు నెలకు రూ. 2750 పింఛను అందజేస్తుంటే ప్రతి పక్షవాళ్లకు మింగుడు పడలేదని ఎద్దేవా చేశారు. 2018 వరకూ 39లక్షల మంది పింఛన్లు ఇచ్చేవారని ప్రస్తుత ప్రభుత్వంలో 62 లక్షల మంది పింఛన్లు పొందుతున్నారని నాడు నెలకు రూ,4వందలకోట్లు పింఛన్లకు ఇస్తే నేడు రూ.17వందల కోట్లు తీసుకుంటున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సీపట్నం ఏరియాలో ప్రభుత్వభూములు ఉన్నాయని నిరుద్యోగ యువతకు ఉపాధికల్పనకు అవసరమైన పరిశ్రమ మంజూరు చేయాలని మాకవరపాలెం అన్‌రాక్ ≫2

# పిల్లల ఆరోగ్యమే కీలకం



### వారిలో శారీరక వైకల్యం గుర్తించిన వెంటనే చికిత్స

### మూగవంటి లోపాలకు కంటి వెలుగు తరహాలో సర్జరీలు: సిఎం జగన్

**విజయవాడ.డిసెంబరు30పభాతవార్తప్రతినిధి:** బాలల ఆరోగ్య సంరక్షణలో ప్రభుత్వ అమలు చేస్తున్న కార్యక్రమాలకు తోడుగా ప్రజలు భాగస్వామ్యం వహించాలని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. చిరు ప్రాయంలో పిల్లల్లో ఆరోగ్య సమస్యలను గుర్తిస్తే. వారి మంచి భవిష్యత్తును ఇవ్వొచ్చునన్నారు. పిల్లల మానసిక ఆరోగ్య స్దితి పాటుగా. వారిలో వినికిడి శక్తి ఏలా ఉండి. వయస్సు తగిన రీతిలో మాటలు వస్తున్నాయో లేదో గమనించాలన్నారు. అదే విధంగా కంటి చూపు, ఇతరంశాలు. వారికి ముందుగానే 10 ప్రాణాంతక వ్యాధులను తట్టుకునే వ్యాక్సిన్ అందించాలన్నారు. ప్రజలకు విద్యా,వైద్య అందిస్తే వారి ప్రాథమిక అవసరాల్లో ఎదురవుతున్న అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని ముఖ్యమంత్రి జగన్ తరచు అభిప్రాయపడుతుంటారు. అందులో భాగంగానే రాష్ట్రంలోను ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తి స్దాయిలో అందుబాటులోకి తీసుకుని వచ్చారు. అయితే వైద్య ఇంటికి సమీపంలోనే ఉంటే ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సమస్యల విషయంలో ఇబ్బందులు ఉండవనే దిశలో గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యసేవలు అత్యంత అందుబాటులో ఉండే విధంగా ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో అందుబాటులో ఉండే విధంగా గ్రామీణ, అర్బన్ క్లినిక్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఈ సందర్భంగా సీఎం జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. ఆ లక్ష్యాలను సార్ధకం చేయాలంటే సమిష్టి కృషి అవసరమన్నారు. ఆరోగ్యానికి, వైద్యానికి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందన్నారు.. పేదల సంక్షేమం, వారికి ఆరోగ్య భద్రత కల్పించే విషయంలో ప్రభుత్వం ఎంత మాత్రం రాజీపడబోదని స్పష్టం చేసారు. గ్రామీణ, పట్టణ, నగర శివారు ప్రాంతాల్లో వైద్యఆరోగ్య పరిస్దితులను మెరుగుపర్చే దిశలోను ప్రభుత్వం పలు సంస్కరణలను చేపట్టింది. ఇందుకు అనుగుణంగాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికార యంత్రాంగాన్ని కార్యనిర్దేశం చేసారు. వైద్యసేవా రంగంలో చెల్డ్‌హెల్త్ కేర్ కీలకం కావాలని సీఎం జగన్మోనరెడ్డి నిర్దేశించారు. పిల్లల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత కీలకం, చిన్నారులు బాగుంటే మంచి సమాజం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించారురాష్ట్రాన్ని చెవిటి, మూగ, ఇతర వైకల్య రహిత ఆంధ్రప్రదేశ్‌ను రూపొందించేందుకు ప్రభుత్వం కార్యచరణను వేగవంతం చేసింది. చెవిటి, మూగ. నేత్ర, రక్తహీనత ఇతర శారీరక వైకల్యాలు ఉండే చినా న్నరులకు వైద్యుల సూచనలను అనుసరించి ఖర్చుకు వెనుకంజవేయకుండా శస్త్రచికిత్సలు చేస్తోంది. ఆరోగ్య వంతమైన రీతిలో బాలలు ఉండేందుకు చర్యలు తీసుకుంటుంది. ఈ దిశలో ఆయా అవసరతలగల పిల్లలను గుర్తించి శస్త్ర చికిత్సలు చేయిస్తోంది. కీలకంగా చెవిటి, మూగ పిల్లలు, నేత్ర సమస్యలు, రక్తహీనత, ఇతర సమస్యలు కారణంగా శారీరక ఎదుగుదల లేని పిల్లలకు అండా నిలుస్తోంది. ఆ దిశలో ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టింది. డెఫ్‌ఫ్రీ ఆంధ్రప్రదేశ్‌ప్రాజెక్టు ద్వారా చర్యలు చెవుడు సమస్యలున్న పిల్లలకు కంటివెలుగు మాదిరిగా కాక్లియర్ ఇంప్లాంటు ఆపరేషన్లు చేయాలని అధికారులకు సీఎం కీలకాదేశాలు జారీ చేసారు. చెవుడుతో సహా ఇతర సమస్యలున్న వారికి అవసరమైన వైద్యచర్యలు అందాలని సూచించారు. వినికిడిలోపాలను ముందుగా గుర్తించి వారికి వీలైనంత త్వరగా ఆపరేషన్లు చేయాలన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వినికిడి, మూగ సమస్యలున్న పలువురు చిన్నారులున్నారు, ఆర్థిక కారణాలు ఇతర సమస్యల కారణంగా వారికి శస్త్ర చికిత్సలు చేయించలేని స్దితిలో తల్లిదండ్రులున్నారన్నారు. శైశవదశలోనే పిల్లల్లో లోపాలను గుర్తించాల్సిన అవసరం ఉందనే సీఎం జగన్ అధికారులకు తెలిపారు. కాక్లియర్ ఇంప్లాంట్, డెఫ్‌ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ≫2




శుక్రవారం కావలిలో జరిగిన బిసి సదస్సులో మాట్లాడుతున్న చంద్రబాబు

## టిడిపి అధికారంలోకి రాగానే బిసిల అభివృద్ధిపై తొలిసంతకం

### మాజీ సిఎం చంద్రబాబు

**కావలి(నెల్లూరు), డిసెంబరు 30 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపడుతుందని, బిసిల అభివృద్ధిపై తొలి సంతకం చేస్తానని హర్షధ్వానాల మధ్య తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కావలి బృందావనం హౌసింగ్ కాలనీ కళ్యాణమండపంలో శుక్రవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుల ఆధ్వర్యంలో బిసిల సదస్సు జరిగింది. ఈ సదస్సులో 14 కులాలకు చెందిన నేతలు మాట్లాడారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడారు. 140 బడుగు, బలహీన వర్గాల కులాలు తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా వున్నాయన్నారు. రానున్న మన పాలనలో బడుగు, బలహీన వర్గాల్ని ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాలలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందేలా పాటుపడతానన్నారు. తెలుగుదేశం పార్టీ రాక ముందు భూస్వాముల పెత్తందార్ల ఆధీనంలో బిసిలందరూ వున్నారన్నారు. సాధికారత లేక వున్న పరిస్థితులలో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ప్రారంభించి వెనుబడిన తరగతుల ఆర్థిక స్థితిగతులపై అధ్యయనం చేశారన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి పాలనలో బిసిలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 24 శాతం రిజర్వేషన్ కల్పించి లక్షలాది మందిని నాయకులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఎంతోమందిని మంత్రులు, ఎమ్మెల్యేలనుచేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. బిసిలకు ఉన్నతపదవులు కట్టబెట్టి గౌరవించిన ఏకైకపార్టీ తెలుగుదేశమన్నారు. ఎంతో ≫5

## రేపు అర్ధరాత్రి దాటాక తెరచుకోనున్న వైకుంఠ ద్వారాలు!



### జనవరి 2 తెల్లవారుజామున 2గం. నుంచే తిరుమలేశుని దర్శనభాగ్యం

**తిరుమల,డిసెంబర్ 30 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలోని వైకుంఠద్వారాలు 2023 జనవరి 1ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత తెరచుకోనున్నాయి. పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి ఘడియల సందర్భంగా ఈ ద్వారాలను ఆగమోక్తంగా తెరచి ప్రత్యేక పూజలు నిర్వహించడం పరిపాటి. ఇందులో భాగంగానే రానున్న జనవరి 2, 3తేదీల్లో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాలు రావడం, ఆ తరువాత ఎనిమిదిరోజులు ఈ ద్వారాలను తెరచి ఉంచి భక్తులకు మోక్షం కల్పిస్తారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జనవరి 2వతేదీ వేకువజామున వైఖానస ఆగమోక్తంగా మూలమూర్తికి విశేష పూజాదికార్యక్రమాలు, కైంకర్యాలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు, పరిచారకులు, అధికారులు బంగారువాకిలికి సమీపంలో ఉన్న వైకుంఠద్వారాలను తెరుస్తారు. అనంతరం తెల్లవారుజామున 2గంటల నుంచి తిరుమలకు చేరుకునే ప్రముఖులతోబాటు సామాన్యభక్తులకు దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేపట్టారు. తిరుమలలో స్వామివారి ఆలయంలో ముందుగా నిర్ణయించిన ప్రకారం హారతి లేని మహాలఘుదర్శనం కల్పించనున్నారు. నూతన సంవత్సరం ఆరంభమైన కొన్ని ≫2

## 'ఇదేం ఖర్మ'కు వెళ్తున్న 'దేశం' శ్రేణులపై వైఎస్సార్సీ దాడి

### 'దేశం' నాయకుల కార్లు ధ్వంసం

### ఇరు పార్టీల కార్యకర్తలకు గాయాలు

### నంజంపేటలో ఉద్రిక్తత

**చిత్తూరు, డిసెంబరు 30 ప్రభాతవార్త:** పుంగనూరు నియోజక వర్గం సోమల మండలం నంజంపేటలో 'ఇదేం ఖర్మ' కార్యక్రమం నిర్వహించడానికి శుక్రవారం వెళ్ళిన పుంగనూరు నియో జకవర్గ దేశం' ఇన్‌ఛార్జ్ చల్లా బాబు, దేశం నాయకులు, కార్యకర్తలపై అధికార వైకాపా నాయకులు, కార్యకర్తలు దాడికి దిగారు. ఈ దాడిలో తెలుగుదేశంపార్టీకి చెందిన వాహనాలు ధ్వంసం కాగా ఇరు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలకు గాయాలు అయ్యాయి. సోమల, సదుం ఎస్ఐలు లక్ష్మీ కాంత్, మారుతిలు సిబ్బందితో సంఘటనా స్థలం చేరుకొన్న ఇరువర్గాలను చెల్లాచెదురు చేయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. వివరాలిలా వున్నాయి. తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు పుంగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చల్లా బాబు శుక్రవారం నాయకులు, కార్యకర్తలతో పుంగనూరునుండి సోమల మండలం నంజంపేట గ్రామంలో ఇదేం ఖర్మ బాబు కార్యక్రమం నిర్వహించడానికి భారీ కార్లతో తరలి వెళ్ళారు. నంజంపేటకు ఇదేం ఖర్మ కార్యక్రమంలో పాల్గొనడానికి పుంగనూరునుండి దేశం నాయకులు, కార్యకర్తలు వసున్నారని తెలిసి మండల స్థానిక వైకాపా నాయకులు నంజంపేట గ్రామ పొలిమేర్లలోనే దేశం నాయకుల కార్లను అడ్డగించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు గత ప్రభుత్వంలో ఇచ్చిన వాగ్దానాలు ఏవి అమలు చేయకుండా ఈ ప్రభుత్వంలో ఇదేం ఖర్మ బాబు కార్యక్రమం నిర్వహించడానికి మీకు అర్హత లేదని ఇక్కడి నుండి వెనక్కి వెళ్ళాలని గ్రామ పొలిమేర్లలోనే అడ్డుకొన్నారు. ఈ సందర్భంగా జడ్పీటిసీ అమాస మోహన్, ఎంపిపి ఈశ్వరయ్య, సోమల మార్కెట్ కమిటీ ఛైర్మన్ అరుణ నాగేశ్వర్, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, జయరామ్, ఎంపిటిసీలు మహ్మద్ జిన్నా, నాగభూషణంరెడ్డిల అధ్వర్యంలో వైకాపా నాయకులు తెలుగుదేశం నాయకుల వాహనాలు గ్రామంలోకి వెళ్ళకుండా అడ్డుకొన్నారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో రైతురుణ మాఫీ చేస్తామని చెప్పి రైతులను నట్టేట ముంచారని, అలాగే మహిళల డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారని ఈ పరిస్థితుల్లో ఇప్పటి ప్రభుత్వం ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో అమలు చేసి ప్రజలకు లబ్ధి చేకూర్చుతోందని దేశం నాయకులతో వైకాపానాయకులు వాగ్వివాదంకు దిగారు. తమ గ్రామంలో ఇదేం ఖర్మ బాబు కార్యక్రమం నిర్వహించడానికి వీలులేదని దేశం నాయకులను వైకాపా నాయకులు, కార్యకర్తలు అడ్డుకొని నిలదీశారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య ఓ అర్ధగంటపాటు వాగ్వివాదం జరిగింది. ≫2

## ఏప్రిల్ 3 నుంచి టెన్త్ పరీక్షలు

**విజయవాడ,డిసెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పదోతరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. వచ్చే ఏడాది ఏప్రిల్3 నుంచి 18 వరకు పరీక్షలు జరగున్నాయి. ఇందుకు సంబంధించి షెడ్యూల్ విద్యాశాఖ ప్రకటించి. ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఏప్రిల్3వ తేదిన ఫస్ట్ ల్యాంగ్వేజ్‌గా తెలుగు ఏప్రిల్ 3న , సెకండ్ లాంగ్వేజ్‌గా హింది ఏప్రిల్ 6న థాడ్ ల్యాంగేజీగా ఇంగ్లీషు ఏప్రిల్ 8న మ్యాథ్స్ పరీక్ష ఏప్రిల్10న ఏప్రిల్ 13న సైన్స్, సోషల్ స్టడీస్ ఏప్రిల్ 15న సోషల్ స్టడీస్, కాంపోజిట్ కోర్సు ఏప్రిల్17న. ఒకేషనల్ కోర్సు పరీక్షలు ఏప్రిల్ 18 జరుగుతాయి. ఈ పరీక్షల నిర్వహణ కోసం ఎగ్జామ్ సెంటర్లు ఎంపిక చేసుందుకు కార్యచరణ చేపట్టింది. గతంలో మాదిరిగాకాకుండా ఈ విద్యా సంవత్సరం ఆరు పేపర్లుగానే పరీక్షలు జరుగుతాయి. ఇందుకు సంబంధించి అసైన్డ్ దరఖాస్తుల కొరకు ప్రభుత్వపరీక్షల సంచాలకులకార్యాలయం గతంలో నోటిఫికేషన్ ఇవ్వడం జరి గింది. ఎటువంటి అపరాధరుసుము లేకుండా రూ.125 పరీక్షరుసుముతో 10వతరగతి పబ్లిక్ ≫5

31-12Pg2exHMNWJQE:Layout 1 12/31/22 12:09 AM Page 1



# ఇళ్లలో పనిచేస్తూ పెంచి పెద్దచేసిన అమ్మ..

## విలువలతో కూడిన నిస్వార్థ జీవితం ఆమెది: తల్లి జ్ఞాపకాల్లో ప్రధాని మోడీ



శుక్రవారం గాంధీనగర్‌లో తల్లి హిరాబెన్ అంత్యక్రియల్లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** చిన్ననాటి నుంచే ఎన్నో కష్టాలను చవిచూసిన అమ్మ జీవిత ప్రయాణం ఓ తపస్సులాంటిది. ఓ సామాన్య గృహిణిగా ఉంటూ పెంకుటింట్లో తమను పెంచి జీవిత పాఠాలు నేర్పిన ఆమెది విలువలతోకూడిన నిస్వార్థ జీవితం. ఓ నిరాడంబర కుటుంబం నుంచి భారత ప్రధానిగా ఎదిగే క్రమంలో అమ్మ చూపిన ప్రభావం ఎనలేనిది. నామనసు, వ్యక్తిత్వంతో పాటు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడంలో అమ్మ పాత్ర ఎంతో ఉంది అంటూ మాతృమూర్తి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన బ్లాగ్‌లో వివరించారు. ఆమె ఓ సామాన్య గృహిణి. అందరు తల్లుల మాదిరే అసాధారణ మహిళ. ధీరత్వానికి చిహ్నం. చిన్నతనంలోనే మాతృమూర్తిని కోల్పోయి జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్న ధీశాలి. తన తల్లి ముఖం కూడా ఆమెకు గుర్తులేదు. కనీసం తల్లి ఒడిలో పడుకుని సేదదీరిన క్షణాలు కూడా ఆమెకు లేవు. అమ్మ అనే జ్ఞాపకాలు లేకుండానే బాల్యం గడిపింది. మేం వాద్‌నగర్‌లో చిన్న పెంకులతో కూడిన మట్టింట్లో ఉండేవాళ్లం. నిత్యం ఎన్నో కష్టాలు. వర్షాకాలం వచ్చిందంటే చాలు ఇల్లంతా వర్షం నీటితో నిండిపోయేది. ఆ నీళ్లను పట్టుకు నేందుకు అవి కారే చోట బకెట్లు, ఇతర సామగ్రిని అమ్మ ఉంచేది.

అమ్మ కేవలం ఇంట్లో పనులకే పరిమితం కాలేదు. కుటుంబ ఖర్చుల కోసం ఇతర పనులు చేసేవారు. సమీపంలోని కొన్నిఇళ్లలో పాత్రలు కూడా కడిగే వారు. మిగతా సమయాల్లో చరఖా తిప్పేవారు. జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా ఆమె ఎన్నడూ వెనకడుగు వేయలేదు. ఎదురైన సమస్యలన్నింటినీ ధైర్యంతో విజయవంతంగా ఎదుర్కొంది. ఎంతో శుభ్రతపాటించే అమ్మ పారిశుద్య పనులు చేసేవా రంటే ఎంతో గౌరవం. పరిశుభ్రత విషయంలో ఆమె నిక్కచ్చిగా ఉండేది. వాద్‌నగర్‌లో మా ఇంటి సమీపంలోకి ఎవరైనా పారిశుధ్య కార్మికులు వస్తే వారిని మా ఇంట్లో టీ తాగకుండా వెళ్లనిచ్చేవారు కాదు. ఇతరుల ఆనందం చూసి ఎంతో సంతోషించే ఆమెచాలా విశాల హృదయురాలు. ఒకసారి మా నాన్న ప్రాణ స్నేహితుడు చనిపోతే వారి కుమారుడు అబ్బాస్‌ను అమ్మ ప్రేమగా చూసే వారు. 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు తీసుకునే ముందు అమ్మ ఆశీర్వాదం కోసం వెళ్లాను. ఆ సమయంలో ప్రభుత్వంలో ఎందుకు పనిచేస్తున్నావో నాకు తెలియదు కానీ ఎన్నడూ లంచం తీసుకోవద్దని కోరుకుంటున్నా అని చెప్పడం నాకు బాగా గుర్తు. ఓసారి నాకు పాఠాలు నేర్పిన గురువులందరికీ సత్కారం చేయాలని భావించా. ముఖ్యంగా నాకు అతిపెద్ద గురువైన అమ్మనుకూడా. కానీ అందుకు నిరాకరించిన ఆమె నేనొక సామాన్య వ్యక్తిని. నేను నీకు జన్మనివ్వొచ్చు. కానీ నీకు విద్యాబుద్ధులు చెప్పి పెద్ద చేసింది మాత్రం ఆ గొప్పవారేనని చెప్పింది.

ఆ కార్యక్రమానికి అమ్మ రాలేదు. కానీ నాకు అక్షరాలు నేర్పిన ఉపాధ్యాయుడు జేతాభాయ్ జోషి కుటుంబం నుంచి ఒకరిని ఆహ్వానించాలని స్పష్టం చేసింది. అమ్మ ఆలోచనా విధానం, దూరదృష్టితో కూడిన ఆలోచన ఎల్లప్పుడూ నాకు స్ఫూర్తినిస్తాయి. ధీరత్వానికి చిహ్నం. పేదల సంక్షేమం కోసం పనిచేయాలనే తపన, స్ఫూర్తి ఆమె నుంచే వచ్చింది. ఓ భారతీయ మాతృమూర్తిలో ఉండే తపస్సు, నిస్వార్థం, సేవాతత్వాన్ని మా అమ్మ జీవితంలో చూశాను. అమ్మతో పాటు ఆమెలాంటి కోట్ల మంది మహిళలను చూసినప్పుడు భారత మహిళకు ఏదీ అసాధ్యం కాదనే విషయం స్పష్టంగా తెలుస్తుంది అని ప్రధాని మోడీ తన తల్లి గురించిన జ్ఞాపకాలను బ్లాగ్‌లో వివరించారు.



తల్లితో ప్రధాని మోడీ (ఫైల్)

## పెండింగ్ కేసులకు సత్వర పరిష్కారం

≫ తుంది. సాంకేతికతను అందిపుచ్చేకునేలా డిజిటలైజేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టామన్నారు.సాంకేతికతను అనుగుణంగా మార్పులు చేసు కోవాలన్నారు. న్యాయవాదులు నల్లకోటు ధరించి తిరగడ చూస్తుంటామన్నారు.అందులో తెలుపు,నలుపు రంగులను ఆత్మ విశ్వాసం.క్రమశిక్షణ పరిగణిస్తారు.న్యాయమూర్తులు నిత్య విద్యార్థులుగా ఉంటూ నైపుణ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. కోర్టులో వివాదాల పరిష్కారమే కాదు న్యాయాన్ని నిలబెట్టేలా చూడాలన్నారు. కేసుల పరిష్కారంలో జాప్యాన్ని తగ్గించాలన్నారు.న్యాయవ్యవస్థను పరిరక్షించడానికి అందరి సహకారం అవసరమన్నారు. పెండింగ్ కేసులు సత్వరమే పరిష్కరించాలన్నారు. జడ్జిలకు సొంత సామర్థ్యాలపై విశ్వాసం ఉండాలన్నారు.ముఖ్యమైన కేసుల్లో త్వరగా న్యాయం జరిగేలా చూడాలన్నారు. న్యాయవ్యవస్థలో కేసుల సంఖ్య కంటే తీర్పులో నాణ్యతను ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. న్యాయవ్యవస్థ వేగంగా సేవలందించాలంటే మౌలిక వసతులు మెరుగుపరచాలన్నారు. ఉత్తమ పద్ధతులను పరస్పరం పంచుకోవడం ద్వారా లక్ష్యాన్ని సాధించవచ్చునన్నారు.న్యాయవ్యవస్థ నిష్పాక్షికంగా నిర్భయంగా పని చేస్తుందనే దిశలోనే న్యాయమూర్తులు వ్యవహరించాలన్నారు. న్యా యవ్యవస్థకు ప్రజా సహకారం అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాతో పాటు న్యాయమూర్తులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీకి మాతృవియోగం

≫ పిలిచే మోడీ మాతృమూర్తి ప్రధాని తమ్ముడు పంకజ్ మోడీ నివసిస్తున్న రాయసన్ గ్రామంలోనే ఉంటున్నారు. ప్రధాని తన పర్యటనల్లో ఎక్కువగా రాయసన్ సందర్శించి తన తల్లితో ఎక్కువ సమయం గడిపేవారు. గుజరాత్ గాంధీనగర్‌లోని హీరాబెన్ నివాసంనుంచే ఆమె అంతిమయాత్రను శుక్రవారం ప్రారంభించారు. మాతృమూర్తి పాడెను మోడీ మోసారు. అంతిమయాత్ర వాహనంలోనూ తల్లి పార్థీవదేహం వద్దనే కూర్చుని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. గాంధీనగర్ శ్మశానవాటికలో హీరాబెన్ అంత్యక్రియలు పూర్తిచేసారు. మోడీ తన సోదరులతో కలిసి ఆమె అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మాతృమూర్తి శాశ్వతంగా దూరం అయ్యారని మోడీ భావోద్వేగంగా ట్వీట్‌చేసారు. నాతల్లి వందేళ్ల జీవితాన్ని పూర్తిచేసుకుని దేవుడి చెంతకు చేరిపోయారు. ఆమె జీవితప్రయాణం ఒక తపస్సులాంటిది. సన్యాసినిలా, కర్మయోగిలా, విలువలకు కట్టుబడిన వ్యక్తిలా నిస్వార్థజీవితాన్ని గడిపారు. ఆమెలో త్రిమూర్తులు ఉన్నట్లు భావిస్తున్నానని మోడీ ట్వీట్‌చేసారు. ఆమె వందవ పుట్టిన రోజున ఆమెను కలిసి ఆశీస్సులుపొందినపుడు తన తల్లి తనతో ఒక్కటే మాట చెప్పిందని, నీమనస్సుకు నచ్చినవిధంగా పనిచేయి. ఎంతో స్వచ్ఛతతో జీవించు అని బోధించారని ఈసందర్భంగా మోడీ గుర్తుచేసుకున్నారు.

**విషాదంలోనూ విధులు మరువని మోడీ**

మాతృమూర్తిని కోల్పోయిన విషాద వార్తను తెలుసుకున్నప్పటికీ ప్రధానిమోడీ పశ్చిమబెంగాల్‌కు సంబంధించిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కోల్‌కత్తాలో వేదికపై కేంద్ర మంత్రులు అశ్వినివైష్ణవ్, గవర్నర్ సివి ఆనందబోస్ తదితరులు పాల్గొన్నారు. తల్లిని కోల్పోయిన విషాదంలో ఉన్నా మోడీ ఈ కార్యక్ర మాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఇతర అధికారిక కార్యక్రమాల్లోకూడా పాల్గొన్నారు. అంత్యక్రియల్లో పాల్గొని తన బాధ్యతలు పూర్తిచేసిన ప్రధాని అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా కోల్‌కత్తా కార్యక్రమాలన్నింటినీ వర్చువల్‌గానే ప్రారంభించారు. అధికార కార్యక్రమాలను రద్దుచేసుకుని గుజరాత్‌కు రావద్దని తన మంత్రివర్గ సహచరులకుసైతం సందేశాలు పంపించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న తర్వాతనే ఢిల్లీకి రావాలని చెప్పారని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. కేంద్ర మంత్రి అమిత్‌షాకూడా ముందస్తు షెడ్యూలుతో కర్ణాటక వెళ్లారు. ఓవైపు బాధ గుండెలను పిండేస్తున్నా దేశం కోసం పనిచేసే మోడీలాంటి నాయకులు అతి తక్కువమంది మాత్రమే ఉన్నారని, తల్లి ప్రాణాలు కోల్పోయినా అమె అంత్యక్రియల్లో పాల్గొన్న వెంటనే షెడ్యూలుప్రకారం ఆయన అన్ని కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారని, మోడీ నిజమైన కర్మయోగి అని హ్యాట్సాఫ్ అని మాలాంటి వాళ్లందరికీ మీరే స్ఫూర్తి అని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. ప్రధాని నిబద్ధతను కార్యదీక్షను కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కొనియాడారు. దేశమే ఫస్ట్, వ్యక్తిగతం లాస్ట్ అంటూ తమిళనాడు బిజెపి అధ్యక్షుడు అన్నామలై ట్వీట్‌చేసారు. దేశ అభివృద్ధికి నిర్విరామ కృషిచేస్తున్న ప్రధానిమోడీకి వ్యక్తిగత అంశాలు కూడా ఆటంకం కలిగించలేవని బిజెపి ప్రధాన కార్యదర్శి సిటిరవి అన్నారు.

## హిరాబెన్ మోడీ మృతికి గవర్నర్, సిఎం సహా పలువురు సంతాపం

**విజయవాడ,డిసెంబరు30,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తల్లి హిరాబెన్ మోడీ మృతికి ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తీవ్ర విచారం వ్యక్తం చేసారు.ఉత్తమ వ్యక్తిత్వం కలిగిన హిరాబెన్ మరణం తీరని లోటన్నారు,ఉత్తమోత్తమైన విలువలతో కూడిన ప్రధాని మోడీకి తల్లిగా ధన్యురాల న్నారు. ప్రధాని మోడీకి మాతృవియోగం కలగడం దురదృష్టకరమన్నారు. ఈ సంక్లిష్ట సమయంలో మోడీ మన శ్శాంతితో ఉండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.విపక్షనేత చంద్రబాబు,టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్,బిజెపి రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సోము వీర్రాజు,విష్ణువర్దన్‌రెడ్డి,జనసేన అధినేత పవన్ కల్యాణ్,,నాదెండ్ల మనోహర్ తదితరులు హిరాబెన్ మోడీ మృతికి సంతాపం తెలిపారు.

## నర్సీపట్నానికి కొత్తరూపు

≫ కంపెనీ నిర్వాసిత రైతులకు ఇవ్వవలసిన రెండుసెంట్లు భూమి ఇప్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. కార్యక్రమంలో జిల్లా మంత్రులు గుడివాడ అమర్‌నాద్ బూడిముత్యాల నాయుడు ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

31-12-2022 శనివారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం

పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాషాఢ

నవమి రా.10-42; రేవతి సా.04-27

వర్జ్యం లేదు

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

### వార్తాఫలం

**మేషం:** తీర్థ యాత్రలు చేస్తారు. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది.

**వృషభం:** వ్యాపారులకు బాగుంటుంది. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**మిథునం:** స్త్రీలకు శుభ యోగం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** ప్రముఖుల ఆహ్వానం అందు కుంటారు. ధార్మిక చింతన అలవడుతుంది.

**కన్య:** భూ వివాదాలు తీరుతాయి. కుటుంబంలో ఐక్యత లోపిస్తుంది.

**తుల:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. హోల్ సేల్ వ్యాపారులకు బాగుంటుంది.

**వృశ్చికం:** దేవాలయాలు సందర్శిస్తారు. విద్యార్థులకు శుభ యోగం. గృహ ప్రాప్తి.

**ధనుస్సు:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ఆదాయానికి తగిన ఖర్చులు.

**మకరం:** ఉత్సాహంగా గడుస్తుంది. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. చర్చలు వాయిదా.

**కుంభం:** కోర్టు తీర్పులు అనుకూలం. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మీనం:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## పిల్లల ఆరోగ్యమే కీలకం

≫ ప్రాజెక్టుపైన.ఇతర ఆరోగ్యసేవలపైన సీఎం జగన్ తరచు సంబంధిత అధికార యంత్రాంగంతో ఇంటరాక్ట్ అవుతున్నారు.సమాచార,ప్రజా సంబంధాల శాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి పాఠశాలల విద్యార్థులకు శబ్దగ్రహణం పరీక్షలపై సీఎం జగన్ అధికారులకు పలు మార్గదర్శకాలు చేసారు.కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు తొలిసారి ప్రారంభించిన ఆ ంధ్రప్రదేశ్‌కు దక్కుతుందన్నారు.ప్రస్తుతం నిర్వహిస్తున్న కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలను మరింత ఆధునీకంగా నిర్వహించడంపై సమావేశంలో చరిరారు.ఎంఆర్ఐ కంపాటబిలిటీతో ఆధునిక పరిజ్ఞానం సహాయంతో ఆపరేషన్లు చేయడంపైన ఈ సీఎం జగన్ అధికారులకు సూచనలు ఇచ్చారు.స్క్రీనింగ్‌లో గుర్తించిన వారికి పూర్తి స్థాయి వైద్యం,ఆపరేషన్లు చేయడంపై సమగ్ర కార్యచరణ ఉండాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.అప్పుడే పుట్టిన శిశువులతో పాటు,చిన్నారులకు, స్కూలు విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించాలన్నారు.వీటికి అవసరమైన పరికరాలు,వాటి నిర్వహణా విధానం, వినికిడి,మూగలాంటి లోపాలు గుర్తించిన వారికి కంటి వెలుగు తరహాలోనే సర్జరీలు చేయించాలని ఆదేశాలు జారీ చేసారు.సర్జరీలు చేయాల్సిన అవసరంలేని వారికి అందించాల్సిన పరికరాలపైనా ఆలోచన చేసి,వీటన్నింటిపై సమగ్ర కార్యచరణను తయారు చేయాలని ఆదేశించారు.ఆస్పత్రుల్లో అప్పుడే పుట్టిన శిశువులకు.,విలేజ్‌క్లినిక్కుల్లో చినా న్నరులకు కంటి వెలుగు తరహాల్లో, పాఠశాలల్లో చిన్నారులకు,వినికిడి సమస్య ఉందా ?.లేదా? అన్న దిశలో పరీక్షలు నిర్వహించడంలో చర్యలు తీసుకోవాలన్నారు.శిశువులకు మొదటి నెల,మూడవ నెల,ఆరవ నెల్లో పరీక్షలు చేయించాల్సిఉంటుందని సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. పరీక్షలు చేసిన తరువాత లోపాలు లేకపోతే ఆ పిల్లలను సర్టిపై చేయాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.చెవిటి,మూగ లోపాలను ముందుగానే గుర్తించడానికి నిర్వహించే పరీక్షలపై సమగ్ర ప్రణాళిక తయారుచేయాలని ఆదేశించారు.కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ చేసే పరిస్థితి ప్రభుత్వాస్పత్రుల్లో ఉండాలన్నారు.ప్రతి బోధనాసుపత్రిలో అలాంటి సర్జరీలు చేసే సదుపాయాలు ఉండాలని సూచించారు.అవ్వాతాతలు కుడా వినికిడి సమస్యతో బాధపడుతున్నరని,వారికి కుడా పరికరాలు అందించే విధంగా కార చ్చరణను చేపట్టాలన్నారు.ప్రతి దశలో కుడా ఎస్ఓపీలను తయారు చేయాలని ఆదేశించారు.కోవిడ్ కారణంగా నిలిచిపోయిన కంటి వెలుగు ఆపరేషన్లు పూర్తి చేయాలన్నారు.గ్రామీణ ఆరోగ్యవ్యవస్థ పటిష్టంగా ఉంటే ప్రజలకు అనారోగ్యసమస్యలుండవన్నారు.అంతేకాకుండా అందుబాటులో వైద్యసదుపాయాలను తీసుకుని రావడం వలన వైద్యం సకాలంలో అంది అనేక ప్రాణాలను నిలుపగలమన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద ్యం కీలకం కావాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 11వేలకుపైగా విలేజీ క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తారు.వీటిన్నింటిద్వారా వినికిడి,మూగ సమస్యలున్నవారిని కాక్లియర్ ఇన్‌ప్లాంటేషన్‌కు రిఫర్ చేస్తారు,ప్రజా సంకల్పయాత్ర సమయంలో కనీసం 100మంది పిల్లలు తన వద్దకు వచ్చారన్నారు,వారందరికి ఆపరేషన్లు చేయించామన్నారు.ఇటువంటి వైకల్యంతో బాధపడేవారికి అండగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మరోపక్క ఇతర వైద్యసేవల గురించి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ అధికారులతో ప్రస్తావించారు.గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అత్యంత సమీపంలో వైద్యసదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు. గతంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో డాక్టరు,నర్సు మాత్రమే అందుబాటులో వున్నారు.సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వ తాజాగా తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి ప్రతి కేంద్రంలో ఇద్దరు డాక్టర్లు, ముగ్గురు స్టాప్ నర్సులు సేవలందిస్తారు.అదే విధంగా ప్రస్తుతం ప్రతి వైద్యకేంద్రంలోను ఒక ఫార్మసిస్టు, ల్యాబ్ టక్నిషియన అందుబాటులో ఉంటారు.గతంలో ఈ కేంద్రాల్లో ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం అయిదుగంటల వరకు మాత్రమే వైద్యసేవలను అందించే వారు.అయితే ప్రభుత్వం ఈవేళలను మార్చింది.ఈ ఆరోగ్యకేంద్రాలు ఉదయం 8గంటలనుంచి రాత్రి 8గంటల వరకు అందుబాటులో ఉంటాయి.ఈ వైద్యకేంద్రాల్లో కొన్నింటిని 24గంటల పాటు వైద్యసేవలను అందించే దిశలో తీర్చిదిద్దుతున్నారు.ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉంటే ల్యాబ్‌ల్లో 60 రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉంటాయి.మధుమేహ వ్యాధిగ్రస్తులకు రక్తపరీక్షలను ఇక్కడ అందుబాటులో ఉంచుతారు.

## 'దేశం' శ్రేణులపై వైఎస్సార్సీ దాడి

≫ గ్రామంలోకి వెళ్ళకుండా వెనక్కి వెళ్ళాలని వైకాపా నాయకులు దేశం నాయకులకు స్పష్టం చేయడంతో ఓ దశలో ఇరువర్గాలు రాళ్ళ దాడికి పాల్పడ్డాయి. వైకాపా నాయకులు, కార్యకర్తల రాళ్ళ దాడికి తెలుగుదేశం నాయకుల వాహనాల అద్దాలు పగిలాయి. ఈ రాళ్ళదాడిలో ఇరు పార్టీలకు చెందిన పదిహేను మంది నాయకులు, కార్యకర్తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. నంజంపేటలో ఇరు పార్టీ నేతల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని పోలీసులకు సమాచారం అందడంతో సోమల ఎస్ఐ లక్ష్మీకాంత్, సదుం ఎస్ఐ మారుతిలు సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలం చేరుకొని ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలను చెల్లాచెదరు చేయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఈ మేరకు దాడిలో గాయపడ్డ వైకాపా నాయకులు సోమల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందగా తెలుగుదేశం నాయకులు పుంగనూరుకు వెళ్ళి చికిత్స పొందినట్లు తెలిసింది. పుంగనూరు నియోజకవర్గ దేశం ఇన్‌ఛార్జీ చల్లా బాబు దేశం నాయకులు సుబ్రమణ్యంనాయుడు, వేణుగోపాల్‌నాయుడు, ఉమాపతినాయుడు, రమేష్‌నాయుడులను తీసుకొని పుంగనూరు వెళ్లిపోయారు.

## తెరచుకోనున్న వైకుంఠ ద్వారాలు!

≫ గంటల్లోనే వైకుంఠ ఏకాదశి పర్వదినం రావడంతో వెంకన్న భక్తులు భక్తిభావంతో పవిత్రంగా దర్శనం చేసుకునేలా చూస్తారు. ఆదివారం సాయంత్రానికే తిరుమలకు చేరుకోనున్న రాజ్యాంగపరిధిలోని సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మం త్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్ ,ఐపిఎస్ కేడర్ ప్రముఖులకు తిరుమలలో పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలోని వెంకట కళానిలయం, రామరాజనిలయం, సీతానిలయం, సన్నిదానం, గోవిందసాయి విశ్రాంతి గృహాల్లో కౌంటర్లు నిర్వహించి వసతి సౌకర్యం తోబాటు దర్శన టిక్కెట్లు అక్కడ నుంచే జారీచేసేలా కౌంటర్లు సిద్ధమయ్యాయి. వైకుంఠ ఏకాదశి పర్వదినాన జనవరి 2వతేదీ సోమవారం ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు స్వర్ణరథం నిర్వహిస్తారు. పూర్తిగా టిటిడి మహిళ ఉద్యోగులు ఈ స్వర్ణరథం లాగుతారు.

### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 66.42 కోట్లు

మరణాలు-66.94 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 243

మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 9

మృతులు -0

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:30/12/22

DAY - SINGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 479632
2nd Prize Rs.7000/- 25761
3rd Prize Rs.3500/-
20718 33184 41465 81947 83142
87542 88508 89019 90863 92599
4th Prize Rs.200/-
1838 2002 3226 4544 4585 5113 5866
9011 9824 9977
5th Prize Rs.100/-
0355 1203 1424 4693 5157 6612 7147
7902 8370 9871
6th Prize Rs.50/-
0263 1808 2856 4039 5437 7005 8995
0337 1839 3102 4046 5571 7185 9050
0452 1959 3152 4106 5940 7206 9178
0506 1997 3197 4156 5973 7284 9182
0796 2198 3239 4593 6119 7409 9402
0934 2238 3438 4642 6159 7674 9589
0946 2263 3627 4738 6263 7705 9599
1168 2351 3653 4905 6363 8011 9616
1193 2467 3680 4968 6400 8013 9784
1316 2491 3738 5008 6446 8423 9803
1627 2628 3760 5015 6603 8441
1629 2721 3802 5133 6810 8493
1694 2759 3810 5148 6892 8613
1700 2800 3880 5198 6916 8681
1799 2841 3978 5322 6998 8801

DAY - KUIL SERIES Dr No:167
1st Prize Rs.100000/- 862493
2nd Prize Rs.7000/- 15957
3rd Prize Rs.3500/-
16009 23634 33242 39958 53851
60235 63674 67214 76392 81805
4th Prize Rs.200/-
1187 1740 3607 5606 5811 5854 6420
7167 7789 9160
5th Prize Rs.100/-
0350 0361 1328 4242 4469 4556 4782
7074 8936 9877
6th Prize Rs.50/-
0186 1880 3374 4775 6686 7567 9164
0202 1928 3578 5028 6705 7638 9172
0225 2208 3602 5088 6765 7761 9319
0227 2275 3675 5189 6806 7921 9338
0312 2287 3707 5266 6906 8102 9519
0600 2547 3810 5349 6991 8417 9738
0605 2722 3877 5529 7052 8485 9797
0606 2729 3899 5742 7110 8508 9879
1221 2752 3948 5909 7264 8557 9942
1461 2848 4250 5950 7293 8560 9969
1483 2884 4252 6081 7371 8756
1525 3039 4429 6139 7398 8813
1557 3136 4475 6192 7415 8984
1719 3217 4716 6453 7456 9091
1838 3333 4746 6643 7500 9137

### ROSA DEER GOLD FRIDAY
DrawDate on:30/12/22

DAY - ROSA SERIES Dr No:167
1st Prize Rs.100000/- 716769
2nd Prize Rs.7000/- 88533
3rd Prize Rs.3500/-
02931 13460 23088 25782 35246
44295 52631 66418 72504 78618
4th Prize Rs.200/-
0556 1729 3434 3542 3848 5775 6277
8415 8466 9298
5th Prize Rs.100/-
0019 0131 0553 0637 1574 4562 6196
6520 8673 9224
6th Prize Rs.50/-
0012 1530 2462 3694 5596 7519 9082
0015 1543 2532 3754 5713 7623 9270
0149 1567 2712 3854 5830 7714 9299
0362 1588 2778 3858 5986 7971 9320
0414 1679 2863 4099 6119 7975 9565
0551 1711 2875 4235 6325 8018 9681
0600 1774 3082 4281 6612 8041 9814
0803 1779 3172 4324 6642 8122 9837
0887 1925 3200 4343 6648 8125 9844
0900 1935 3207 4355 6746 8175 9867
0942 1963 3230 4704 6849 8692
1156 1986 3449 5102 7167 8704
1388 2018 3481 5498 7181 8715
1429 2056 3592 5523 7393 8766
1483 2369 3687 5574 7485 8949

DAY - DEER SERIES Dr No:167
1st Prize Rs.100000/- 538246
2nd Prize Rs.7000/- 86026
3rd Prize Rs.3500/-
01077 10220 14977 30220 32386
37594 43401 47727 59882 67223
4th Prize Rs.200/-
1018 1152 1237 2262 2620 2881 3393
6310 6701 7530
5th Prize Rs.100/-
0978 1348 2468 4500 4796 5191 6917
6978 8594 9646
6th Prize Rs.50/-
0222 1150 2667 4447 6343 7705 9073
0259 1500 2841 4582 6454 7718 9209
0278 1731 2901 4734 6748 7795 9320
0287 1776 3136 4769 6900 7832 9371
0551 1852 3296 4924 6951 7928 9404
0552 1893 3330 4928 7049 7971 9565
0589 2146 3355 4965 7113 8090 9597
0703 2224 3365 5204 7125 8178 9614
0711 2243 3765 5351 7181 8370 9632
0810 2247 3782 5386 7249 8577 9873
0820 2369 3789 5576 7291 8581
0830 2407 3939 5600 7428 8718
0924 2552 4037 5820 7513 8899
1057 2573 4132 6302 7547 8945
1129 2581 4302 6304 7685 8968

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:30/12/22

DAY - THANGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 143174
2nd Prize Rs.7000/- 90392
3rd Prize Rs.3500/-
07395 31561 32947 33027 34325
36529 60195 64785 77295 90081
4th Prize Rs.200/-
0967 2296 2460 3047 5972 6849 7882
8304 8819 9384
5th Prize Rs.100/-
0336 0628 0991 1497 3714 4226 4819
4974 6352 7211
6th Prize Rs.50/-
0101 1219 2585 3998 6235 7737 9648
0287 1306 2746 4064 6482 7788 9655
0378 1364 2790 4192 6491 7793 9703
0379 1403 2899 4203 6579 7940 9820
0380 1454 2902 4364 6650 8030 9893
0414 1643 2978 4618 6796 8054 9896
0546 1722 3015 4736 6825 8444 9983
0563 1826 3094 5016 6903 8501 9987
0685 1892 3389 5351 6916 8547 9988
0902 1936 3418 5386 6933 8713 9992
0992 2110 3476 5442 6988 8739
1063 2180 3615 5462 7087 8924
1156 2378 3658 5643 7109 9470
1169 2467 3802 5886 7273 9484
1195 2584 3854 6005 7702 9638

DAY - VAIRAM SERIES Dr No:26
1st Prize Rs.50000/- 356587
2nd Prize Rs.7000/- 23020
3rd Prize Rs.3500/-
21825 28719 30213 38270 41528
43900 45909 52693 67134 79684
4th Prize Rs.200/-
0736 1141 1252 3338 3549 3693 4059
6921 8004 9123
5th Prize Rs.100/-
0163 2162 2538 2573 3299 3928 4619
4998 6375 9107
6th Prize Rs.50/-
0017 0805 2235 3869 5516 7118 8960
0036 1068 2414 4109 5524 7140 9037
0066 1200 2493 4173 5555 7203 9089
0098 1301 2794 4206 5752 7284 9186
0139 1331 2856 4309 5774 7292 9394
0343 1381 2976 4348 6114 7593 9427
0450 1420 3006 4498 6129 7596 9547
0485 1576 3208 4640 6145 7747 9548
0522 1644 3293 4886 6244 7879 9813
0523 1719 3359 4946 6459 8056 9874
0564 1725 3362 5131 6507 8369
0683 1755 3472 5279 6560 8371
0722 1838 3684 5315 6685 8451
0765 1999 3801 5390 6793 8527
0792 2073 3828 5499 6887 8923

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:30/12/22

DAY - NALLANERAM SERIES Dr No:167
1st Prize Rs.50000/- 739629
2nd Prize Rs.7000/- 54891
3rd Prize Rs.3500/-
03139 06784 36962 45955 56012
65599 79883 81891 86579 95066
4th Prize Rs.200/-
0257 1041 1749 2396 2992 3113 4718
5392 6369 8711
5th Prize Rs.100/-
0900 1709 3171 3220 4467 5076 5367
5449 5671 7827
6th Prize Rs.50/-
0002 1020 2752 4223 5770 7593 8754
0046 1101 2907 4319 5786 7677 8775
0052 1301 2972 4461 5788 7687 8902
0144 1362 3051 4557 5826 7740 9133
0452 1402 3077 4575 5996 7746 9136
0473 1642 3107 4606 6243 7755 9244
0509 1663 3212 4783 6376 7867 9429
0570 1801 3388 4836 6492 7923 9846
0616 1842 3419 4951 6618 8129 9905
0637 1855 3422 5038 6623 8228 9978
0694 1992 3514 5053 6650 8250
0752 2345 3635 5065 7272 8280
0812 2402 3718 5418 7323 8462
0846 2424 3743 5488 7413 8466
0983 2519 3959 5751 7513 8585

DAY - MANI SERIES Dr No:26
1st Prize Rs.50000/- 216212
2nd Prize Rs.7000/- 09842
3rd Prize Rs.3500/-
18485 36973 43364 51305 56325
72125 75117 83522 86509 99278
4th Prize Rs.200/-
1733 3331 3913 3995 6495 6933 7384
7447 7838 9917
5th Prize Rs.100/-
0795 1293 2246 2439 6344 6989 7499
7955 8608 8628
6th Prize Rs.50/-
0063 1364 2442 4497 6632 7626 9262
0111 1455 2609 4876 6679 7661 9331
0193 1588 2641 4877 6695 7899 9420
0373 1783 3001 5387 6708 8042 9436
0507 1826 3027 5606 6727 8066 9444
0690 1854 3053 5645 6830 8076 9499
0803 1972 3303 5664 6922 8416 9708
0817 2004 3711 5863 7008 8459 9716
0874 2112 3940 5923 7018 8667 9732
0890 2143 3951 5993 7093 8712 9955
0977 2192 4109 6090 7168 8766
0993 2335 4132 6222 7234 8790
1189 2352 4208 6321 7274 9034
1319 2353 4219 6524 7367 9041
1336 2440 4299 6609 7549 9141

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:30/12/22

DAY - KUMARAN SERIES Dr No:167
1st Prize Rs.50000/- 725816
2nd Prize Rs.7000/- 35910
3rd Prize Rs.3500/-
15232 15282 33979 47935 57131
64776 68697 68803 87708 97195
4th Prize Rs.200/-
1632 1885 2528 5136 6518 7440 7765
7887 7895 9317
5th Prize Rs.100/-
1628 3122 3295 3718 3976 6458 7277
7650 9055 9251
6th Prize Rs.50/-
0076 1190 2585 4660 5819 7380 8891
0089 1329 2852 4693 5838 7656 9143
0143 1350 3038 4870 5845 7873 9260
0172 1467 3171 4914 5988 7893 9293
0262 1492 3266 4993 6038 8004 9571
0349 1498 3313 4999 6143 8115 9593
0409 1716 3373 5036 6157 8164 9700
0449 1897 3792 5291 6242 8170 9844
0578 1969 3836 5379 6454 8222 9863
0611 2022 3862 5417 6527 8496 9938
0622 2033 4257 5624 6802 8511
0682 2197 4349 5690 6975 8574
0852 2344 4394 5709 7095 8641
1030 2567 4433 5710 7203 8750
1073 2584 4508 5714 7319 8829

DAY - VISHNU SERIES Dr No:167
1st Prize Rs.50000/- 137413
2nd Prize Rs.7000/- 57350
3rd Prize Rs.3500/-
11127 14116 16387 25589 30747
53171 56769 65688 78305 88433
4th Prize Rs.200/-
0496 2746 2844 4245 4912 5044 5991
7297 7593 8031
5th Prize Rs.100/-
1819 2095 2804 4383 4675 4726 7100
7648 8543 9269
6th Prize Rs.50/-
0054 1594 2685 4144 5893 7675 9444
0071 1626 2846 4183 5929 7740 9469
0180 1660 2859 4424 6055 7878 9482
0428 1686 2906 4570 6094 7948 9549
0519 1833 2933 4635 6149 7956 9650
0623 1834 2999 4647 6158 8062 9681
0663 1947 3146 4755 6328 8064 9701
0769 1956 3203 4861 6398 8306 9755
0786 2012 3215 4911 6497 8509 9757
0787 2049 3315 5018 6552 8706 9806
0819 2329 3534 5371 6961 8939
0951 2454 3638 5413 7182 9063
1068 2565 3875 5417 7354 9224
1319 2595 3923 5627 7492 9232
1321 2656 3998 5872 7568 9275

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:30/12/22

SWARNALAXMI SERIES Dr No:167
1st Prize Rs.50000/- 859943
2nd Prize Rs.7000/- 15528
3rd Prize Rs.3500/-
26337 37222 48516 48663 59417
61539 72339 83108 83810 94407
4th Prize Rs.200/-
0479 1236 2165 2518 2837 5077 7052
7320 7786 9244
5th Prize Rs.100/-
0913 2190 3284 3608 5464 6115 6469
6709 7939 9632
6th Prize Rs.50/-
0032 1347 3114 4823 6431 7797 8655
0173 1536 3123 4833 6488 7816 8743
0223 1561 3137 4990 6550 7861 8759
0246 1927 3178 5063 6812 7868 8982
0278 1998 3236 5110 6883 7878 9337
0343 2005 3330 5495 6942 8034 9389
0439 2160 3397 5597 7054 8039 9644
0672 2200 3414 5651 7153 8042 9697
0859 2418 3446 5704 7291 8103 9728
0886 2448 3530 5755 7352 8135 9986
0973 2462 3875 5776 7560 8289
0978 2779 4290 5868 7654 8390
1013 2865 4307 5939 7707 8412
1128 2927 4455 6343 7773 8483
1137 3082 4505 6381 7794 8581

DAY - LION SERIES Dr No:26
1st Prize Rs.50000/- 558138
2nd Prize Rs.7000/- 71940
3rd Prize Rs.3500/-
14711 25121 36261 47389 58214
69632 71575 82855 93219 93715
4th Prize Rs.200/-
0108 0467 0634 0649 1824 5053 8053
8414 9199 9447
5th Prize Rs.100/-
1425 1689 3399 4235 4706 6640 6830
6876 7458 9310
6th Prize Rs.50/-
0041 1722 3166 4472 6709 8145 9332
0235 1756 3261 4514 6778 8153 9387
0430 1800 3610 4632 6926 8392 9494
0489 1837 3645 4718 6994 8424 9541
0520 1876 3657 4833 7070 8455 9544
0529 2084 3833 4863 7151 8528 9662
0574 2138 3857 5064 7163 8533 9678
0654 2203 3904 5485 7408 8606 9797
0914 2595 3911 5512 7419 8648 9888
0993 2938 3955 5846 7641 8705 9911
1139 2942 3983 6011 7733 8710
1483 2991 4007 6437 7788 8862
1528 3041 4031 6507 7930 8942
1663 3124 4090 6538 8085 9058
1694 3158 4390 6547 8099 9316

# వైకుంఠద్వార దర్శనం ముందే కొండ కిటకిట!

## జనవరి 1 దర్శనాలకు భారీగా ప్రముఖులు

## సామాన్యభక్తులకే టిటిడి ప్రాధాన్యత

## శ్రీవాణి ఆఫ్‌లైన్ టిక్కెట్లు రద్దు



**పి.పద్మనాభమ్/తిరుమల**

సాధారణంగానే పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త ఏడాదికి స్వాగతం పలుకడంలో అధికశాతంమంది భక్తులు కలియుగవైకుంఠం తిరుమలకు చేరుకుని ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం జరుగుతుంది. ఈ ఏడాది కూడా 2023 నూతన ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం చెబుతూ ఇష్టదైవమ్ తిరుమలేశుని దర్శించుకుంటే అంతా శుభాలు జరుగుతాయని లక్షలాదిమంది భక్తులు విశ్వాసం వ్యక్తం చేస్తుంటారు. అందుకోసమే ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి డిసెంబర్ 31వతేదీ సాయంత్రానికి ప్రముఖులేగాక సామాన్యభక్తులు కూడా పెద్ద సంఖ్యలో తిరుమలకు చేరుకుంటారు. రానున్న నూతన ఆంగ్ల సంవత్సరం 2023 ఆదివారం వేకువజామున ప్రారంభమవుతుండటంతో శనివారం శ్రీవేంకటేశ్వరస్వామికి అత్యంత విశేషమైన రోజుకావడంతో శుక్రవారం మధ్యాహ్నానికే తిరుమల భక్తులతో నిండిపోయింది. వారాంతం కావడం.. అందునా శనివారం అర్ధరాత్రి 12గంటలకు 2022 ఏడాదికి వీడ్కోలు చెప్పనుండటంతో శుక్రవారమే భక్తులు ఏడుకొండలకు చేరుకున్నారు. ఇక జనవరి 1వతేదీ అర్ధరాత్రి దాటిన తరువాత దేవదేవుని ఆలయంలో ఆనందనిలయానికి ఆనుకునే ఉన్న వైకుంఠద్వారాలు తెరవనుండటంతో అత్యంత పవిత్రమైన, మోక్షమార్గం ప్రవేశాలకు భక్తులు ఆదివారం రాత్రికి తిరుమలకు చేరుకోనున్నారు. ఈ ఏడాది వైకుంఠద్వార దర్శనాలు అధికశాతం ప్రత్యేకంగా సామాన్యభక్తులకే ప్రాధాన్యతనిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు దర్శన టిక్కెట్లు జారీ చేశారు. ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లను జనవరి 1వతేదీకి 20వేలు, జనవరి 2నుంచి 11వతేదీ వరకు పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి రోజుకు 20వేల మందికి, ఆఫ్‌లైన్‌లో రోజుకు 50వేలమంది భక్తులకు, శ్రీవాణి ట్రస్ట్ ఆన్‌లైన్‌లో జారీ చేసిన టిక్కెట్లు అందుకున్న భక్తులు 2వేలమంది, వివిఐపిలు, విఐపిలు స్వయంగా వస్తే వెయ్యిమంది నుంచి రెండువేల మంది వరకు, టిటిడి ఉద్యోగులు వారి కుటుంబసభ్యులు, వెనుకబడిన ప్రాంతాల పేదప్రజలుఇలా మరో వెయ్యిమంది ఇలా రోజుకు 80వేలమందివరకు భక్తులకు పవిత్ర వైకుంఠద్వార దర్శనాలు చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేలా, ప్రశాంతంగా, సాఫీగా వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా టిటిడి అన్ని విధాలా ఏర్పాట్లు చేపట్టారు. రాజ్యాంగ హోదా కలిగిన సుప్రీంకోర్టు, తెలుగురాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తులతోబాటు ఇతర రాష్ట్రాలకు చెందిన హైకోర్టున్యాయమూర్తులు, కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సినీ ప్రముఖులు ఇలా వరుసగా జనవరి 2,3 తేదీల్లో వైకుంఠ ద్వార దర్శనాలకు వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల్లో గోవిందుని దర్శనాలకు క్యూ కడుతున్నారు. ఇప్పటికే టిటిడికి ఆ రెండురోజులకు చాంతాండంత జాబితా చేరింది.

**జనవరి 1న భారీగా ప్రముఖులు:** రానున్న 2023 నూతన ఆంగ్లసంవత్సరం ఆదివారం మొదలవుతుండటంతో శనివారం (నేటి)సాయంత్రానికే సామాన్య భక్తులతోబాటు ప్రముఖులు కూడా పెద్దసంఖ్యలో తిరుమలకు చేరుకోనున్నారు. ఇప్పటికే డిసెంబర్ 31(నేటి)రాత్రికి కొండకు చేరుకునే ప్రముఖుల జాబితా టిటిడికి చేరింది. కర్నాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రసన్న బి.వరలె, తమిళనాడు లోకాయుక్త జస్టిస్ పి.దేవదాస్, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు, రాష్ట్ర ప్రెస్అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ఇలా ఇతర రాష్ట్రాలకు చెందిన పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు తిరుమలకు వస్తున్నట్లు టిటిడికి సమాచారం చేరింది. దీంతో శుక్రవారం ఉదయం నుంచే తిరుమలలో గదులన్నీ ముందుగా బ్లాక్‌చేసి వెయ్యి రూపాయల లోపు అద్దె ఉన్న గదులను మాత్రమే సామాన్యభక్తులకు కాటేజీలు కేటాయించేలా చూస్తున్నారు. దీంతో 31కి ముందే తిరుమలలో భక్తులకు గదుల కోసం నిరీక్షణ తప్పడంలేదు. మారిన వాతావరణంతో చలికి భక్తులు ఆరుబయట తలదాచుకునే పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా తిరుమలకు భక్తులు భారీగా చేరుకునే అవకాశం ఉన్నందున శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు ఆఫ్‌లైన్‌లో 2023 జనవరి 11వరకు టిటిడి అధికారులు నిలుపుదలచేశారు. తిరిగి జనవరి 12వతేదీ నుంచి యధావిధిగా పునరుద్ధరిస్తారు.

**అందరికీ మహాలఘునే !:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజులు పాటు తెరచి భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలను అందరికీ మహాలఘు విధానంలోనే కల్పించనున్నారు. 2023 జనవరి (రేపు అర్ధరాత్రి)1వ తేదీ అర్ధరాత్రి దాటిన తరువాత ఆగమోక్తంగా ద్వారాలు తెరచుకోనున్నాయి. జనవరి 2వ తేదీ నుంచి 11వరకు పదిరోజులు వైకుంఠ ద్వారాలు తెరచి రోజుకు 80వేల మంది భక్తులకు దర్శనం చేయించేలా ఏర్పాట్లు చేశారు. ఆలయంలో అన్ని రకాల ప్రత్యేక దర్శనాలను రద్దు చేసిన టిటిడి ఆలయ వర్గాలు స్వామివారికి ఆర్జితసేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు. రాజ్యాంగహోదాలోని ప్రముఖులతో బాటు శ్రీవాణి దాతలు, భక్తులు అందరికీ పదిరోజులు మహాలఘుదర్శనంలోనే స్వామివారిని వీక్షించేలా నిర్ణయించారు. జనవరి 2వతేదీ తెల్లవారుజామున 2.30 గంటలకే ప్రముఖులకు వైకుంఠద్వార దర్శనాలు చేయించి, ఉదయం 5గంటలకు ముందే సామాన్యభక్తులను అనుమతించేలా కూడా చూస్తున్నారు.



## నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### తమిళనాడు గవర్నర్ రవీంద్రనారాయణ రవి

**తిరుమల,డిసెంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కొన్ని గంటల్లో మొదలుకానున్న నూతన ఆంగ్ల సంవత్సరం 2023లో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు తమిళనాడు రాష్ట్ర గవర్నర్ రవీంద్ర నారాయణన్ రవి తెలిపారు. అందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన తమిళనాడు గవర్నర్ రవీంద్ర నారాయణన్‌రవికి టిటిడి ఇన్‌ఛార్జి అదనపు ఇఓ వీరబ్రహ్మాం, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, అర్చకులు ఆలయసాంప్రదాయంగా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న ఆయన ధ్వజస్తంభానికి మొక్కి, వెంకన్నను దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఓ వీరబ్రహ్మాం, ఆలయడిప్యూటీ ఇఓ రమేష్‌బాబు ఛైర్మన్ శ్రీవారి తీర్థప్రసాదాలు, డ్రైఫ్లవర్ టెక్నాలజీతో రూపొందించిన శ్రీవారి చిత్రపటం, 2023 సంవత్సరం క్యాలండర్లు, డైరీలు బహూకరించారు.



## సహనం,సంయమనంతో భక్తులకు సేవలు

### ఆధార్‌కార్డు గుర్తింపుతోనే వైకుంఠ ద్వార దర్శన టోకెన్లు: జెఇఓ సదాభార్గవి

**తిరుమల,డిసెంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంలో భాగంగా జనవరి 2నుంచి 11వతేదీ వరకు పవిత్రమైన వైకుంఠద్వార దర్శనానికి విచ్చేసే భక్తులకు టిటిడి ఉద్యోగులు, సిబ్బంది సంయమనం, సహనంతో సేవలందించాలని తిరుపతి జెఇఓ సదాభార్గవి సూచించారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు సిబ్బంది ఆప్యాయతాభావంతో టోకెన్లు జారీచేయాలన్నారు. జనవరి 1వతేదీ నుంచి వైకుంఠద్వార దర్శనాల టోకెన్లు ఆఫ్‌లైన్‌లో జారీచేయనున్న టిటిడి ఉద్యోగులు, సిబ్బందికి శుక్రవారం తిరుపతి శ్వేతభవనంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఇఓ సదాభార్గవి మాట్లాడుతూ తిరుపతిలోని తొమ్మిదిప్రాంతాలు, తిరుమలలో ఒకచోట సుమారు వంద కౌంటర్లలో టోకెన్లు జారీచేయనున్నామని, ఈ కౌంటర్లలో ఆదివారం నుంచి సేవలందించే సిబ్బంది సంయమనంతో పనిచేయాలన్నారు. కౌంటర్లలో సిబ్బంది విధుల్లో ఉన్న సమయంలో భక్తులతో మాట్లాడకుండా వేగంగాటోకెన్లు జారీచేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే కేంద్రాల ఇన్‌ఛార్జిలు, సీనియర్ అధికారుల దృష్టికి తేవాలన్నారు. యాత్రికుల నుంచి ఆధార్‌కార్డుగుర్తింపుతోనే టోకెన్లు జారీచేయాలన్నారు.విధుల్లో ఉండే ఉద్యోగులకు కౌంటర్ల వద్దకే తాగునీరు, అల్పాహారం, టీ, కాఫీ,భోజనం వచ్చేలా ఏర్పాట్లుచేశామన్నారు. శనివారం ఉద్యోగులకు సూచించిన సమయానికి 15 నిమిషాల ముందే తమ కేంద్రాల్లో రిపోర్టు చేయాలని సూచించారు. పదిరోజుల టోకెన్లు పూర్తయ్యే వరకు నిరంతరాయంగా రేపటి నుంచి తిరుపతిలో టోకెన్లుజారీచేయడం జరుగుతుందన్నారు.కౌంటర్ల వద్ద క్యూలైన్లు పటిష్టంగా ఏర్పాటుచేశారు.శిక్షణలోఅధికారులు డిప్యూటీ ఇఓ గోవింద రాజన్, ఐటి జీఎం సందీప్,శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల విధి నిర్వహణలో రూ.1000కి మించి నగదు ఉంచుకోకూడదు

**విజయవాడ,డిసెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది.ఇకపై ప్రభుత్వ ఉద్యోగులు తమ తమ కార్యాలయాల్లో విధుల్లో ఉన్నప్పుడు రూ.500నుంచి రూ.1000కి మించి వ్యక్తిగతంగా నగదు ఉంచుకో కూడదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.ఒక వేళలో విధి నిర్వాహణలో భాగంగా పర్యటనలో ఉంటే రూ.10000కన్నా అదనంగా నగదు కలిగి ఉంటే,ఆ మొత్తాన్ని సంబంధిత అధికారులకు వెల్లడించాలి.ప్రభుత్వం ఆమేరకు జీవో ఎంఎస్ నెం 162/28-12-2022ను ప్రభుత్వంవిడుదల చేసింది.ప్రభుత్వం నిర్దేశించిన మొత్తా లకు కన్నా అధికంగా ఉద్యోగులు విధి నిర్వహణ సమయంలో తమ వద్ద నగదు కలిగిఉంటే సంబంధిత డబ్బుకు ఆధారాలు చూపాల్సి ఉంటుంది.లేని పక్షంలో క్రమ శిక్షణ చర్యలను ఎదుర్కోవాల్సి వుంటుంది.ప్రభుత్వకార్యదర్శి పోలా భాస్కర్ పేరుతో ఈజీవో విడుదలయింది.అన్ని జిల్లా కలక్టరు కార్యాలయాలకు,ఇతర ప్రభుత్వరంగ సంస్థలకు,ఉద్యోగసంఘాలకు ఈ ఉత్తర్వులను పంపించారు.ప్రభుత్వ రంగ వ్యవస్థ లో పారదర్శకత ఉండాలని సీఎం జగన్ పదే,పదే వ్యాఖ్యానిస్తు

## శివయ్య సేవకు పెరుగుతున్న భక్తులు: 20వేల మంది దర్శనం

### అభిషేకాలకు పెరుగుతున్న ఆదరణ, టిక్కెట్ల తప్పని సరితో గందరగోళం

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు.ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది.దేవస్థానం అందించిన సమాచారం మేరకు శుక్రవారం 20వేల మంది దర్శనం చేసుకున్నట్లు వెల్లడించారు.



శివయ్య దర్శనం కోసం నిరీక్షిస్తున్న భక్తజనం

ఇక వరుస సేలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఇఓ వికెసాగర్‌బాబులు వివరించారు. శుక్రవారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు. శుక్రవారం ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 1764 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు మూడువేల మంది జరిపించుకున్నారు. 72 అభిషే కాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 20జరిగాయి.

**రాహుకేతు పూజలకు నిరీక్షణ:** శుక్రవారం ఉదయం నుంచి ఎముకలు కొరికే చలి సైతం లెక్క చేయక రాహుకాల సమయంలో పూజలు చేయించుకోవటానికి వచ్చిన భక్తులు ఎండలను లెక్క చేయలేదు. పూజలకు హాజరయ్యారు.ఆది,సోమవారాల్లో రోజూ 40వేల మంది భక్తులు తగ్గటం లేదు.ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది. లాడ్జిల యజమా నులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు కృష్ణారెడ్డి మండపంలో సమాచారం అందించి అక్కడే సెంట్రల్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రైవేటు దోపిడి నుంచి భక్తుల్ని కాపాడిన వారౌతారు.

## వైకుంఠ ఏకాదశికి దక్షిణకైలాసంలోని ఆలయాలు ముస్తాబు

### శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు

### సుదర్శనం, సత్వర దర్శనమే లక్ష్యం : అంజూరు తారక శ్రీనివాసులు



వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లును పరిశీలిస్తున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసం వైకుంఠ ఏకాదశికి ముస్తాబౌతుంది. శ్రీకాళహస్తీశ్వరాలయం దానికి అనుబంధంగా ఉన్న ఆలయాల్లో వైకుంఠ ఏకాదశికి భక్తులకు సుదర్శనం కల్పించుటకు చర్యలు తీసుకుంటున్నారు. కాగా సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అలాగే అనుబంధంగా వెలసిన ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలోనూ ఏర్పాట్లును ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులతో కలసిపరిశీలించారు. కాగా తొండమాన్ పురంలో వెలసిన అభయ వెంకటేశ్వరస్వామిలో వైకుంఠ ఏకాదశికి ముస్తాబు చేస్తున్నారు.కొత్త ఆంగ్ల సంవత్సరంలో వచ్చిన మొదటి పండగ వైకుంఠ ఏకాదశి. గతంలో ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ఆలయాలనుముస్తాబుచేసే వారు. భక్త జనం కూడ విశేష సంఖ్యలో హాజరయ్యేవారు.అయితే కొన్ని సంవత్సరాలుగా దేవాదాయశాఖ తెలుగుపండగలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆంగ్ల సంవత్సరాది పండగలకు స్వస్తి చెప్పాలని ఆదేశించారు.అప్పటి నుంచి ఆంగ్ల సంవత్సరాది హంగామాలకు స్వస్తి చెప్పారు.అయితే ఈ ఏడాది వైకుంఠ ఏకాదశి సోమవారం రావటంతో శ్రీకాళహస్తీశ్వరాలయం రద్దీ పెరుగుతుందనే అంచనాలతో ఏర్పాటు చేస్తున్నారు.

ఇందుకు శ్రీకాళహస్తి దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు తెలిపారు. సోమవారం వైకుంఠ ఏకాదశి రావటంతో ఆలయాలకు భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని చక్కగా ముస్తాబు చేస్తున్నారు. ఆలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం'ను ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడి ఆలయం జీర్ణోధారణ చేస్తున్నారు కాబట్టి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులతో కలసి పరిశీలించారు. ప్రతి ఏడాది తిరుమల వెళ్ళలేని భక్తులు శ్రీకాళహస్తిలోని ప్రసన్న వరదరాజస్వామి ఆలయం, టిటిడికి అనుబంధంగా ఉన్న తొండమాన్ పురంలోని అభయ వెంకటేశ్వరస్వామి ఆలయంలో దర్శనానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాన్ని చక్కగా ముస్తాబు చేసారు. నె ప్రహూవీధి నుంచి ఆలయం వరకు చక్కగా మామిడి తోరణాలు మామిడి చెట్లతో ముస్తాబు చేశారు. రద్దీ దృష్ట్యా ఈ ప్రాంతంలో ద్వి చక్ర వాహనాల్ని కూడా రద్దు చేశారు. ఈ మేరకు ఇక్కడి అర్చకుడు శ్రీనివాసాచార్యులకు దిశ దెశ నిర్దేశం చేశారు. ఉదయం 3 గంటల నుంచి దర్శనానికి అనుమతించాలని నిర్ణయించారు. వేకువ జాము 3గంటలకు అభిషేకం జరిపి దర్శనానికి అనుమతించాలని సూచించారు. 5గంటల నుంచి ఉత్తరద్వార దర్శనం నేవేద్యం ప్రసాదాల వితరణ కార్యక్రమాలు నిర్వహించుటకు ఏర్పాట్లు చేశారు.

**ఊరందూరు గ్రామంలో ..**కాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి మండలంలోని ఊరందూరు గ్రామంలో వెలసిన చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో ఉదయం 6గంటల నుంచి అభిషేకాలు, సాయంత్రం 7 గంటలకు స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించుటకు చర్యలు తీసుకున్నారు. అదే గ్రామంలోని శ్రీ నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ఉదయం 6గంటల నుంచి అభిషేకాలు నిర్వహించుటకు ఆదేశించినట్లు ఇఓ వికె సాగర్‌బాబు తెలిపారు. ఉదయం 9గంటలకు స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించబడుతుందని తెలిపారు. సాయంత్రం 5.30గంటలకు అభిషేకం నైవేద్యం, ప్రసాద వితరణలు జరుగుతాయని వివరించారు. కాగా ఈ నెల 7 మంగళవారం ఉదయం 6గంటలకు ద్వాదశి పాలక అభిషేకం నైవేద్యం, ప్రసాద వితరణలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఇఓ వివరించారు.

## విద్యుత్ ఇంజన్లతో తిరుపతి-గుంతకల్లు పాసింజర్ రైలు

### సీమలో మరో మైలురాయి దాటిన రైల్వే

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** రాయలసీమ అభివృద్ధిలో రైల్వే శాఖ మరో మైలు రాయిని దా టింది. రైల్వే బోర్డు నిర్దేశిత లక్ష్య సాధ నలో భాగంగా, దక్షిణ మధ్య గుం తకల్లు డివిజన్ పరిధిలోని గుంతకల్లు- ధర్మవరం-పాకాల-తిరుపతి రైలు మార్గంలో, కీలకమైన దర్మవరం- పాకాల 250 కిలోమీటర్ల సెక్షన్‌లో విద్యుదీకరణ పూర్తి చేసేందుకు, రైల్వే శాఖ రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టి కృషితో విద్యుదీకరణ పనులను ఎట్టకేలకు పూర్తి గావించారు. దీంతో ఈ మార్గంలో ఇప్పటికే పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను విద్యుత్ ఇంజన్లతో నడుపనుండగా, నేటి (శుక్రవారం) నుంచి తిరుపతి- గుంతకల్లు-తిరుపతి, తిరుపతి- కదిరిదేవరపల్లి-తిరుపతి పాసింజర్ రైళ్లను కూడా విద్యుత్ రైలింజన్లతో నడపాలని రైల్వే అధికారులు జారీ చేశారు. తిరుపతి నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్07655 పాసింజర్ రైలును ఈనెల 30 శుక్రవారం నుంచి, గుంతకల్లు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07655 పాసింజర్ రైలును ఈ నెల 31 శనివారం నుంచి విద్యుత్ ఇంజన్‌తో ఎండ్‌టూ ఎండ్ వరకు నడుపుతు న్నామన్నారు. అలాగే తిరుపతి నుంచి కదిరిదేవరపల్లి వెళ్లే నెంబర్ 07589 పాసిం జర్ రైలును ఈనెల 30 శుక్రవారం నుంచి. తిరుపతి-గుంతకల్లు మధ్య విద్యుత్ ఇంజన్‌తోను, గుంతకల్లు-కదిరిదేవరపల్లిల మధ్య ప్రస్తుతానికి డీజిల్ ఇంజిన్‌తోనే నడుపుతున్నట్లు తెలిపారు.

# పవన్ కల్యాణ్ పౌరుషం ఏమైంది?

### ప్రజారాజ్యం పార్టీని అంతమొందించినవారితో జత కడతాడా సిగ్గు..సిగ్గు: ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఎద్దేవా




కొత్తరేషన్ కార్డుల పంపిణీ సభలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,డిసెంబరు 30,ప్రభాతవార్త:** ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్‌లో విలీనానికి కారకులైన వారి అంతు చూస్తానని ఆనాడు ప్రగల్బాలు పలికిన పవన్‌కళ్యాణ్ మాటలు నేడు ఏమయ్యాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ, ధర్మాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ ప్రశ్నించారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన రేషన్ కార్డులు పంపిణీ సభలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 2009 ఎన్నికలకు ముందు చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించినపుడు అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి చిరంజీవి గురించి గాని, ప్రజారాజ్యం పార్టీ గురించి గాని ఎలాంటి వ్యతిరేక వ్యాఖ్యలు చేయలేదన్నారు. అంతకుముందు 2004 నుంచి 2009 వరకు రాష్ట్రాన్ని పరిపాలించిన అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి తన పాలన మీద నమ్మకంతో ప్రజలు తిరిగి పట్టం కడతారని సానుకూల దృక్ప థంతో 2009 ఎన్నికలకు ఎదుర్కొన్నారన్నారు. ఆ ఎన్నికల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరిగి రెండోసారి కాంగ్రెస్‌ను గెలిపించి అధికా రంలోకి తీసుకువచ్చిన ఘనత ఆ మహానేత రాజ శేఖర్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఆ తర్వాత పరిణామాల్లో ప్రజారాజ్యం పార్టీని చిరంజీవి కాంగ్రెస్‌లో విలీనం చేశారన్నారు. అయితే దీనికి ప్రధాన కారణం తెలుగుదేశం అధినేత చంద్ర బాబు, ఆయన అనుకూల మీడియా కథనాలే కారణమని మంత్రి కొట్టు ఆరోపించారు. ఎందు కంటే ఆనాడు ప్రజారాజ్యం పార్టీపై టిక్కెట్లు అమ్ముకున్నారంటూ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా చంద్రబాబు కుట్ర రాజకీయాలు చేసారన్నారు. ప్రజారాజ్యం కొనసాగితే తెలుగుదేశానికి మనుగడ లేదని తెలుసుకుని చంద్రబాబు కుట్రలు పన్నా రన్నారు. ఆ కారణంగానే చివరకు ప్రజారాజ్యం పార్టీని చిరంజీవి కాంగ్రెస్‌లో విలీనం చేసే పరి స్థితి దాపురించిందన్నారు. ఆసమయంలో ప్రజారాజ్యం యువ నాయకుడుగా ఉన్న పవన్‌కళ్యాణ్ కాంగ్రెస్‌లో పిఆర్‌పి విలీనానికి కారకులైన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారి అంతు చూస్తానని హెచ్చరించారని మంత్రి కొట్టు పవన్ మాటలను గుర్తు చేశారు. మరి అంత పౌరుషంగా మాట్లాడిన పవన్ కళ్యాణ్ ఆ తర్వాత 2014 ఎన్నికలు వచ్చే సరికి అదే తెలుగుదేశం, బిజెపిలకు ఓటు వేయమని నిస్సిగ్గుగా ప్రచారం చేశారన్నారు. జనసేన పార్టీని స్థాపించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడానికి పవన్‌కళ్యాణ్ పనిచేయడంలో మడత రాజకీయాలను ప్రజలుఅర్థం చేసుకో వాలన్నారు. యువతను సినీ వ్యామోహంతో, అభిమానం అనే ముసుగులో పెడత్రోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. యువత చదువు కుని మంచి భవిష్యత్తుకోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఫీజురీయంబర్స్‌మెంట్ ఇస్తుంటే అదే యువతను చెడగొట్టేలా జనసేన పాటుపడడం దారుణమన్నారు. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ నిజాలు గ్రహించి ఆనాడు ప్రజా రాజ్యం పార్టీని అంతమొందించిన తెలుగుదేశానికి, చంద్రబాబుకు, వారి అనుకూల మీడియాకు తగిన గుణపాఠం చెప్పాలని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

## ప్రచారాలు, ఫొటో షూట్‌ల కోసం ప్రజలను చంపేస్తున్నారు

### చంద్రబాబుపై సిఎం జగన్ విమర్శలు

**నర్సీపట్నం (మాకవరపాలెం) డిసెంబరు 30 ప్రభాతవార్త:** ప్రచారాలు ఫోటో షూట్‌లకోసం ప్రజలను చంద్రబాబునాయుడు చంపేస్తున్నాడని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈమేరకు శుక్రవారం అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో జరిగిన బహిరంగ సభలో ప్రతిపక్ష పార్టీలు ఎల్లో మీడియా అంటూ తీవ్ర పదజాళంతో ధ్వజమెత్తారు. చం ద్రబాబునాయుడు మీటింగ్‌లో జనం ఎక్కువగా కనిపించాలని ఇరుకు సందుల్లో మీటింగ్‌లు పెట్టడంవలన కావలిలో 8మంది ప్రాణాలు బలి తీసుకున్నట్లు దుయ్యపట్టారు. గతప్రభుత్వంలో జరిగిన గోదావరి పుష్కరాలల్లో చంద్రబాబునాయుడు అత్యుత్సాహంతో ఒక్కసారిగా గేట్లు ఎత్తివేయడంతో ఆ ప్రమాదంలో 29 మందిని చంపిన చరిత్ర ఆయనకే చెల్లిందన్నారు. రాష్ట్రానికి చంద్రబాబునాయుడు వంటి ప్రతిపక్షం రాజకీయాలు చేయడం మన-ఖర్మ అని తెలిపారు. రాజకీయమంటే వెన్నుపోటు కాదని మోసాలు చేయడం కాదన్నారు. రాజకీయమంటే మాట ఇస్తే మాటమీద నిలబడడం అన్నివర్గాలు వారి అభివృద్ధి చెందేలా కృషిచేయడం అన్నారు. ఈ సందర్భంగా జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ చంద్రబాబును ఉద్దేశించి తీవ్ర స్థాయిలో సి.ఎం విమర్శనాస్త్రాలు సంధించారు. వీరికి ఈ రాష్ట్రం కాకపోతే మరో రాష్ట్రమంటారని, ఈ పార్టీ కాకపోతే మరో పార్టీ ఈ భార్య కాకపోతే మరో భార్య అంటూ ఈ రాష్ట్రానికి ఇదేం ఖర్మ రాజకీయాలు అంటూ జగన్మోహన్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు విసిరారు. సభ ముగిసే సమయానికి వచ్చిన సినీనటుడు ఆర్. నారాయణమూర్తి మాట్లాడుతూ ఏలేరు-తాండవ లిఫ్ట్ లైనింగ్ పనులకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రొబేషన్ డిక్లేర్ చేసి పేస్కేల్ ఇవ్వాలి

**విజయవాడ డిసెంబర్ 30 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారులు (విఆర్వో) రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు శుక్రవారం సిసిఎల్ఏ చీఫ్ కమీషనర్ ఇంతియాజ్ అహ్మద్‌ను శుక్రవారం కలిసి తమ సమస్యల పరిష్కారానికి వినతి పత్రాలు అందచేశారు. రాష్ట్రంలో విఆర్ఏ నుండి విఆర్దేలుగా ప్రమోషన్ పొందిన సుమారు 3795 మంది గ్రేడ్ 2 విఆర్వోలకు ప్రొబేషన్ డిక్లేర్ గురించి చాలాసార్లు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఇప్పటికి సుమారు 2సం॥రాల 6నెలల సర్వీస్ పూర్తయి 15వేల రూపాయలతో ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వీరికి గతంలో గ్రేడ్-2 ప్రమోషన్ ఇచ్చేటపుడు 13 జీవో ప్రకారం 15 రోజు సర్వే ట్రైనింగ్, సిపిటి ఎగ్జామ్ పాసవ్వాలని కండీషనల్ అపాయింట్‌మెంట్ ఇచ్చారన్నారు. ఎగ్జామ్ రిజల్ట్స్ కూడా గతంలో పాస్‌మార్క్ 40 ఉండగా ఇప్పుడు 50మార్కులకు మార్పుచేసి రిజల్ట్ ఇవ్వడం చాలామంది ఫెయిలవ్వడం జరిగిందన్నారు. కావున మానవతాదృక్పథంతో విఆర్టీ నుండి విఆర్వో గ్రేడ్-2గా పనిచేస్తున్న 3795మందికి వెంటనే ప్రొబేషన్ డిక్లేర్ చేసి పే స్కేల్ ఇప్పించాలని కోరారు.



సిసిఎల్ఎ అడిషనల్ సెక్రటరీ ఇంతియాజ్‌కు వినతి పత్రం అందచేస్తున్న ఏపి విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్రరాజు


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

ద్వారకా నగర్ బ్రాంచ్, డి.నెం.48-8-19, పవన్ టవర్స్, ద్వారకానగర్, విశాఖపట్నం-530016, ఫోన్: 0891-27369683

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, ద్వారకానగర్ బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ దుర్గాప్రసాద్ నమ్మి**, తండ్రి: నమ్మి అప్పలరాజు వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.16,98,551.42/-** (అక్షరాల పదహారు లక్షల తొంభై ఎనిమిది వేల అయిదు వందల యాభై ఒక రూపాయల నలభై రెండు పైసలు మాత్రమే) + **తేది:28-09-2022** నుండి ఇంకా విధించని వడ్డీ మరియు లీగల్/ఇతర ఛార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.22-03-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.28-12-2022న** దిగువ పేర్కొన్న ఆస్తులను **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది:28-09-2022 నాటికి** చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.16,98,551.42/-** (అక్షరాల పదహారు లక్షల తొంభై ఎనిమిది వేల అయిదు వందల యాభై ఒక రూపాయల నలభై రెండు పైసలు మాత్రమే) + **తేది:28-09-2022** నుండి ఇంకా విధించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత / హామీదారు/ తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**SARFAESI** చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు:**

విశాఖపట్నం, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గోపాలపట్నం రిజిస్ట్రేషన్ సబ్ రిజిస్ట్రీ, మున్సిపల్ కార్పొరేషన్, బుచ్చిరాజుపాలెం గ్రామం, వార్డు నెం.44/ఎ, సర్వే నెంబు.33/5లోని బుచ్చిరాజుపాలెం, విశాఖపట్నం సర్వే నెం.33/5లోని రెసిడెన్షియల్ ఫ్లాట్ డి.నెం.58-13-96/2 అసెస్‌మెంట్ నెం.73999/1039, ఎపి ట్రాన్స్‌కో సర్వీస్ కనెక్షన్ నెం.20151-2557తో గల 280 చ॥అ॥ల ప్లింత్ ఏరియా ఎసి షీట్స్ ఇల్లు. **ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు:** మున్సిపల్ సిమెంట్ రోడ్డు, **దక్షిణం:** నమ్మి రామకృష్ణ మరియు గోవింద గారి ఆస్తి, **పడమర:** నమ్మి శ్రీనివాస్ గారి ఆస్తి, **ఉత్తరం:** పి.శ్రీను మరియు కంది అప్పారావు గారి ఇల్లు.

**తేది: 28-12-2022**
**ప్రదేశం: ద్వారకానగర్**

**సం/- అధీకృత అధికారి**
**బ్యాంక్ ఆఫ్ బరోడా**

31-12Pg4:Layout 1 12/31/22 12:11 AM Page 1



వార్త

మూర్ఖులపట్ల కృతజ్ఞతగా ఉండాలి తప్ప, వాళ్లతో పోటీ పడకూడదు.

-ఎసెన్‌బర్గ్

- మార్క్‌ట్వైన్

# కుంభకోణాల సుడిలో బ్యాంకులు!

ఒకసారి మోసపోతే దగా చేసినవాడి తప్పు. రెండోసారి కూడా మోసపోతే నీదే తప్పు అంటారు పెద్దలు. ఒకసారి కాదు, రెండుసార్లు కాదు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి వందలవేల సార్లు పాలకులు మోసపోతూనే ఉన్నారు. అధికారంలో ఎవరు ఉన్నా,కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈదోపిడీ యథేచ్ఛగా జరుగుతున్నది. ఎన్ని లక్షల కోట్లరూపాయలు అక్రమార్కులపాలయ్యాయో లెక్కలకు అందకపోవచ్చు. బ్యాంకుల్లో కొందరు ఇంటి దొంగలు, మరికొందరు బడా పారిశ్రా మికవేత్తలు చేస్తున్న మోసాలకు బ్యాంకులు ఆర్థికంగా కృంగిపోతున్నాయి. ఇప్పుడు తాజాగా ఐసిఐసిఐ బ్యాంకు నుంచి ఒక ప్రైవేట్ కంపెనీ మూడువేల రెండువందల కోట్లు రుణాలు ఇవ్వడంతో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నట్లు వచ్చిన ఆరోపణలపై ఆ బ్యాంకు మాజీ సిఇఒ చందాకొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్ ఆప్రైవేట్ సంస్థ చైర్మన్‌ను కేంద్ర దర్యాప్తు సంస్థ ఈ నెల 23న అరెస్టు చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో పలుమార్లు రిమాండ్ విధించిన సిబిఐ కోర్టు తాజాగా విచారణ నిమిత్తం గురువారం కస్టడీకి అనుమతించింది. ఇక ఈ విచారణ ఎన్ని యేళ్లు జరుగుతుందో, అక్రమంగా బ్యాంకు గడపదాటిపోయిన నిధులు తిరిగి ఎప్పటికి వస్తాయోచెప్పలేం. అంతకు ముందు వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీ విదేశీ వాణిజ్యం పేరుతో పంజాబ్ నేషనల్ బ్యాంకును పదకొండువేల కోట్లకుపైగా మోసగించాడు. ఇంతపెద్దఎత్తున దగా చేసిన ఆయన, ఆయనతోపాటు ఆయన సన్నిహితులు దేశ సరిహద్దులు దాటిపోయిన తర్వాత పాలకవర్గం కళ్లు తెరిచింది. అంతకుపూర్వం కింగ్‌ఫిషర్ విమానాల యజమాని విజయ్‌మాల్యా తాను బాకిపడిన ఏడువేల కోట్ల రూపాయలు చెల్లించని తప్పనిపరిస్థితులు వచ్చేసరికి దేశసరిహద్దులు దాటి పలాయనమంత్రం పాటించారు. ఆయనను స్వదేశానికి రప్పించి చట్టప్రకారం చర్యలు తీసుకునేందుకు గత ఐదారేళ్లుగా చేస్తున్న ప్రయత్నాలు ఇప్పటికీ ఫలించడం లేదు. విజయ్‌మాల్యా బ్యాంకులకు ఎగనామం పెట్టి దశాబ్దం దాటిపోయినా ఆయనకు ఇచ్చిన అప్పు ఇప్పటికీ రాబట్టలేని పరిస్థితి. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 2014 మార్చి నాటికి రెండులక్షల పదహారువేల కోట్లు ఉంటే మొన్న 2019 నాటికి ఆ మొత్తం ఎనిమిది లక్షల కోట్లకుపైగా పెరిగింది. ప్రస్తుతం స్పష్టమైన లెక్కలు లేకపోయినా పన్నెండువేల కోట్లకు మించి ఉండవచ్చునని అంచనా. 2014-19 మధ్య కాలంలో దాదాపుఆరులక్షల అరవైవేల కోట్లమేర రుణాలను బ్యాంకులు రద్దుచేశాయి. ఇక బ్యాంకుల్లో జరుగుతున్న మోసాలు రోజురోజుకూ పెరుగుతుండడంఆందోళన కలిగిస్తున్నది. 2012-13లోబ్యాంకుల్లో నాలుగువేలమూడు వందల మోసాలు చోటుచేసుకుంటే 2018-19 నాటికి ఆరువేల ఎనిమిది వందలకు పెరిగింది. అదే కాలంలో ఈ మోసాలవల్ల బ్యాంకులకు వాటి నష్టాల విలువ పది వేలకోట్ల నుంచి డెబ్బైవేల కోట్లకు పెరిగింది. 2015లో రఘురామ్‌రాజన్ ఆర్‌బిఐ గవర్నర్‌గా ఉన్న సమయంలో పెద్దఎత్తున రుణాలు తీసుకొని ఎగవేసే అవకాశాలున్న అనుమానాస్పద పారిశ్రామికవేత్తల వివరాలను సీల్డ్ కవర్‌లో ప్రధానమంత్రి కార్యాలయానికి అందచేశారు. కానీ అప్పటి ప్రభుత్వం వివరాలు వెల్లడించడానికి ఇష్టపడకపోయినా 2018ఆగస్టులో వివరాలన్నీ బయటకు వచ్చాయి. దాని ఆధారంగా సమాచార హక్కు చట్టం కింద కేసు దాఖలైంది. దీంతో ఆర్‌బిఐ నుంచి లేఖ రావడం వాస్తవమేనని అంగీకరిస్తూ సుప్రీంకోర్టు తీర్పుకు తలొగ్గి యాభైవేల కోట్లరూపాయల బకాయిలను ఎగ్గొట్టిన ముప్పై మంది పారిశ్రామికసంస్థల వివరాలను కేంద్రం వెల్లడించింది. అయినా ఇప్పటికీ బ్యాంకుల్లో అవకతవకలు, అక్రమాలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. 2019-20 ప్రభుత్వరంగ బ్యాంకుల్లో జరిగిన నాలుగువేల నాలుగువందలమోసాల్లో లక్షా నలభైఎనిమిదివేల కోట్ల రూపాయలు అక్రమార్కులపాలయ్యాయి. ప్రైవేట్ బ్యాంకుల్లో కూడా ముప్పైనాలుగు వేలకోట్లకు మూడువేలకుపైగా మోసాలుజరిగాయి. అయితే బ్యాంకుల్లో జరుగుతున్న మోసాలు వెంటనే వెలుగుచూడకపోవడం దాదాపు రెండేళ్లతర్వాత బయట పడడంతో దగాచేసి సొమ్మును ఖాజేసిన వారుపదిలంగా భద్రపర్చుకునేందుకు సమయం దొరుకుతున్నది. బడా మోసగాళ్లు సరిహద్దులు దాటించి విదేశాల్లో దాచుకోవడంతోపాటు కేసులను బలహీనపరిచేందుకు కూడా ఉపయోగించుకుంటున్నారు. 2018 ప్రాంతంలో కేవలంరెండేళ్ల వ్యవధిలో ప్రభుత్వరంగ బ్యాంకులకు చెందిన ఐదువేల మందిపైగా ఉద్యోగులు రకరకాల మోసాలకు పాల్పడినట్లు ఆర్‌బిఐ అధికారికంగానే ధృవీకరించింది. సాధారణంగా వ్యాపారులు మూడునెలలు వాయిదాలు కట్టకపోతేఎన్‌పిఎ ప్రకటించి సెక్యూరిటైజేషన్ నోటీసుఇచ్చి ఆస్తులు స్వాధీనం చేసుకొని పత్రికాప్రకటనలు ఇచ్చికోర్టులో కేసులువేసి రకరకాలఇబ్బందులకు గురిచేసే బ్యాంకు ఉన్నతాధికారులు ఇలా వేలాది కోట్లు ఎగవేస్తున్న బడామోసగాళ్ల విషయంలో ఎందుకు మీనమేషాలు లెక్కపెడుతుంటారో ప్రత్యేకంగాచెప్పక్కర్లేదు. వెలుగుచూస్తున్న అక్రమాలు చెప్పకనేచెప్తాయి. దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభానికి కారణం రైతు రుణాలుకాదు. లక్షలాది చిన్నచిన్న పారిశ్రామికవేత్తలు తీసుకున్న అప్పులుకావు. కేవలం గుప్పెడుమంది బడా పారిశ్రామికవేత్తల వల్లనే ఈపరిస్థితి దాపురిస్తున్నది. ఆ కొద్ది మందిబ్యాంకులను పీల్చిపిప్పిచేసి వదిలిపెట్టడం వల్ల కలుగుతున్న అనర్థమిది. ఇప్పటికైనాపాలకులు ఈవిషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకొని ఇన్నిఅనర్థాలకు కారకులైనవారిపై పటిష్టమైన చర్యలుతీసుకొని భవిష్యత్తులో మళ్లీమళ్లీ పునరావృతం కాకుండాచూడాల్సిన బాధ్యతపాలకులపై ఉంది.

మనిషి తన మాటల్ని దాచగలడే కాని, ముఖాన్ని అదుపులో ఉంచుకోలేడు. కనుక అతని మనోభావాలు పూర్తిగా తెలుసుకోవడానికి అతని ముఖంలోకి సూటిగా చూస్తూ మాట్లాడు.



చెస్టర్ ఫీల్డ్

తెలివి తక్కువ వారు తమకు అనుకూలంగా సమాజాన్ని మార్చాలని చూస్తారే కాని, దానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నించరు.



ఏంగెల్స్

## ప్రజావాక్కు

### రిమోట్ ఓటింగ్‌తో కొత్త శకం

ప్రపంచంలోనే బలమైన ప్రజాస్వామిక వ్యవస్థ కలిగిన దేశం మనది. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం ఓటు హక్కు. ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం రిమోట్ కంట్రోల్ ఓటింగ్ మిషన్ రూపొందించడం శుభపరిణామం. ఇవిఅందుబాటులోకివస్తే ప్రజాస్వామ్యవ్యవస్థ మరింత బలోపేతమవుతున్నది. విశాలమైన మనదేశంలో ఎంతోమంది వివిధ కారణాలతో కుటుంబాలతో వలస వెళ్లి జీవిస్తున్నారు. వారు ఎన్నికల సమయంలో ప్రయాణ ఖర్చులు భరించి సొంతూరికి వెళ్లి ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. 2019లోక్‌సభ ఎన్నికల్లో దాదాపు 30 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకోలేదు. వలసదారులంతా ఉన్న చోటు నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చేయాలన్నఉద్దేశంతో రిమోట్‌కంట్రోల్ ఓటింగ్ మిషన్ రూపొందించడాన్ని దేశ ప్రజలు స్వాగతిస్తున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### నాడు-నేడులో ట్యాబ్‌ల పంపిణీ

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ట్యాబ్‌అందించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. వారంలో ఐదులక్షల ట్యాబ్‌లను అందించనున్నట్లు తెలిపారు. స్టడీమెటీరియల్ లోడ్ చేసిఉన్న ఈ ట్యాబ్ పంపిణీ విద్యార్థులకు ఎంతోఉపయోగకరం. ఇది గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఒక ఉదంతాన్ని గుర్తుకు తెచ్చింది. లక్షల్లో ట్యాబ్‌లు విద్యార్థులకు అందించడం గొప్ప కార్యక్రమం. పైగా పని చేయకపోతే వెంటనే మార్చే అవకాశం కూడా ఇవ్వడం బాగుంది. డిజిటల్ విద్యా విధానం వైపు ప్రపంచం పరుగు పెడుతున్నప్పుడు మన విద్యార్థులు వెనుకబడకుండా ఇలాంటి చర్యలు తీసుకోవడం అభినందనీయం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### చైనాని వదలని కరోనా భూతం

కరోనా మహమ్మారి తాను మూడేళ్ల క్రితం తొలుత ఉనికిలోకి వచ్చిన దేశం చైనానిఇంకా వీడిపోవడం లేదు. ప్రపంచదేశాల్ని రెండేళ్లు పట్టిపీడించిన మహమ్మారి ప్రస్తుతానికి అన్ని చోట్లా అదుపులోనే ఉన్నా చైనాలో మాత్రం వేలకొద్దీ కేసులు ఇప్పటికీ నమోదవుతున్నాయి. నెలల తరబడి లక్షలాది మంది ఇళ్లు దాటలేని స్థితిలోనే ఉండడం, ఆర్థికంగానే కాకుండా ఆరోగ్యపరంగా కూడా చిక్కుల్ని తెస్తుంది. మిగతాదేశాలు భిన్నమైనవిధానం పాటించడంవల్ల ప్రజల్లో వైరస్ చెలామణి అయి తన ప్రభావాన్ని కోల్పోయింది.

-ఎన్.అంజనేయులు, నల్గొండ

### అంకుర వ్యవస్థను అభివృద్ధిపరచాలి

దేశంలోఅంకురవ్యవస్థను అభివృద్ధిపరిచేందుకు 2016 జనవరిలో స్టార్టప్ ఇండియా అనే పథకానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అయితే ఈఅంకురాలు అనుకున్నస్థాయిలో విజయవంతం కావడం లేదని ఇటీవలి కేంద్ర వాణిజ్యశాఖ వార్షిక నివేదిక స్పష్టం చేస్తోంది. ఔత్సాహికులు మంచి ఆవిష్కరణలను తీసుకువస్తున్నా క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ, వ్యాపారవేత్తలు కృషి చేయకపోవడం, మంచి ఆవిష్కరణలను విదేశీయ కంపెనీలు ఆకర్షణీయమైన ధరలు అందించి ఎగరేసుకుపోవడం, సాంకేతికతకు సంబంధించి పరిజ్ఞానాలను అభివృద్ధి చేయకపోవడం ఇత్యాదికారణాలు అంకుర పరిశ్రమల విజయవంతం అవకపోవడానికి ముఖ్య కారణాలు. అంకుర వ్యాపార నిర్వాహకులకు విస్తృతమైన వ్యాపార అవకాశాలు లభించడం లేదు. కేవలం ఆన్‌లైన్ పరిమిత మార్కెట్‌కు పరిమితమవుతున్నారు. అంకురసంస్థను తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఔత్సాహికులకు తమవంతు సహకారం అందించడం ఎంతో అవసరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సభలకు సరైన ఏర్పాట్లు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరుజిల్లాలోని కందుకూరులో జరిగిన టి.డి.పిపార్టీ బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఉండగా కిక్కిరిసిన జనాల తోపులాటలో ఎనిమిదిమంది చనిపోవడం బాధాకరం. సరైన ఏర్పాట్లు లేకపోవడం వల్ల ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. వారి కుటుంబ సభ్యులను టి.డి.పి పార్టీ అన్ని విధాల ఆదుకోవాలి. ఆ సభకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వెల్డింగ్ షాప్‌పైకి ఎక్కేందుకు ప్రయత్నించి రేకుల షెడ్డు కూలి తొక్కిసలాటలో మరణించడం విషాదకరం. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆయా రాజకీయ పార్టీలు చర్యలు తీసుకోవాలి. మరణాలకు ఆస్కారం లేకుండా ఏర్పాట్లు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్నిప్రాథమిక, ఉన్నత ప్రాథమికోన్నత పాఠశాలలో శాశ్వత ప్రాతిపదికన స్కావెంజర్ పోస్టులను భర్తీచేయాలి. ఆరునెలలనుండి రాష్ట్రవ్యాప్తంగా బడులు ప్రారంభమయ్యాయి. పాఠశాలలో స్కావెంజర్‌లు లేక అనేక పాఠశాలలో ఉపాధ్యాయులే చీపుర్లు పట్టి ఊడ్చే పరిస్థితి దాపురించింది. గ్రామపంచయాతీ సిబ్బందిని పాఠశాలలు ఊడ్చడానికి వాడుకోవచ్చునని ఆదేశాలు ఉన్నా అరకొర సిబ్బంది పాఠశాలలు శుభ్రం చేయడానికి రావడం లేదు.

-జి.నాగేంద్ర, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అంతర్ధానమవుతున్న వన్యప్రాణులు!

*స్వాతంత్య్రం వచ్చేసరికి నలభైవేలకుపైగా పులుల సంఖ్య ఉండగా 1972 నాటికి అవి మూడువేలకు తగ్గిపోయింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే పులుల జాతి ఆనవాళ్లు లేకుండా అంతరించిపోతుందని ఆందోళన చెందిన ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. వేటాడడం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేకపథకాలు చేపట్టారు. అందులో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో టైగర్ ప్రాజెక్టులు ప్రారంభించారు. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా శ్రీశైలంవద్ద ఒక ప్రాజెక్టు ప్రారంభమైంది. ప్రభుత్వ నిధులతోపాటు వివిధ స్వచ్ఛంద సంస్థలు ఇస్తున్న విరాళాలు, దేశవ్యాప్తంగా ఈ ప్రాజెక్టులపై కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఇంతపెద్దఎత్తున వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు లభించడం లేదు.*

**దామెర్ల సాయిబాబ**

దేశంలో వన్యప్రాణుల సంరక్షణకు యేటా వేలాది కోట్ల రూపాయలు ప్రజాధనం వెచ్చిస్తున్నా కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం, అన్నింటికంటే మించి రాజకీయ జోక్యంతో నిరుపయోగం అవుతున్నాయి. అరణ్యాలను, వన్యప్రాణులను స్మగ్లర్లకు, వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యంలో ఉండడం కూడా కారణమవుతున్నది. దీంతో అధికారులోదిక్కు, అడవులోదిక్కు కావడంతో, కాకులు దూరని కీకారణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి. యేడాదికేడాదికి అడవుల విస్తీర్ణం తగ్గిపోతుండడం, వన్యప్రాణులకే కాదు పర్యావరణానికి కూడా తీవ్ర ముప్పువాటిల్లుతుందని పర్యావరణప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడవులనే స్థావరాలుగా చేసుకొని వాటి ఆధారంగా బతుకుతున్న పెద్దపులులు, చిరుత పులులు, దుప్పులు, జింకలు, కణిజులు, అడవిపందులు ఇలా ఒక్కటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్లబారి నుండి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి. అడవులు మైదానాలుగా మారడంతో ఆహారందొరకక పులులు, ఎలుగుబంట్లు లాంటి వన్యప్రాణులు జనవాసాలపైపడి దాడి చేస్తున్నాయి. ఇటీవలకాలంలో ఇలా వన్యప్రాణుల దాడులు పెరిగిపోయాయి. మొన్న తిరుపతిలోని ఒక యూనివర్సిటీలోకి ఒక చిరుతపులి ప్రవేశించింది. ఒక పెంపుడు కుక్కను చంపినట్లు వార్తలు అందాయి. దీంతో ఆ విద్యాలయంలో చదివే విద్యార్థులు భయాందోళనకు గురై తమకు రక్షణ కల్పించాలని ధర్నాలకు దిగారు. ఎట్టకేలకు అటవీశాఖ అధికారుల బోనులో ఆచిరుత చిక్కుకోవడంతో అంతా ఊపిరిపీల్చుకొన్నారు. ఇక అంతకుముందు రోజు హైదరాబాద్‌లో ఒక లేబరేటరీలోకి చిరుతపులి ప్రవేశించి గందరగోళం చేసింది. అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో దానిని మత్తు తూటాలతో బంధించారు. అక్కడే కాదు ఆదిలాబాద్ జిల్లాలోనూ, ఇటు శ్రీశైలం అడవుల్లోనూ పులులు జనవాసాల్లోకి ప్రవేశిస్తున్నాయి. మరొకపక్క వేటగాళ్ల ఉధృతికూడా పెరిగిపోయింది. అధికారుల రాకపోకలపై ముందుగానే నిఘాపెట్టిన స్మగ్లర్లు ఒకవ్యూహం ప్రకారం వేటకు దిగుతున్నారు. పట్టుబడినా రాజకీయఅండ, చట్టాల్లో ఉన్న లొసుగులతో తప్పించుకోగలమనే ధీమాతోనే వారు అడవుల్లోకి ప్రవేశిస్తున్నారు. ఇటీవలకాలంలో ఉచ్చులద్వారానో, విద్యుత్ షాక్‌తోనో లేక మేకలో, గొర్రెల్లాంటి జంతువులను ఎరగావేసి వాటికి ప్లాస్టిక్ సంచుల్లో నింపిన క్రిమిసంహారక మందులను కట్టి మట్టుబెడుతున్నారు. అంతర్జాతీయంగా పులుల శరీరభాగాలకు గిరాకీ పెరగడంతో దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే పులులు ఎక్కువగా ఉండే దక్షిణాదిరాష్ట్రాల్లో వీటి వధ ఎక్కువగా పెరిగిపోతున్నది. చర్మం, గోళ్లు, రక్తం, కనుగుడ్లు, ఎముకలు, తదితర 15 శరీర భాగాలకు విదేశాల్లో మంచి డిమాండ్ ఉంది. పులిచర్మం, గోళ్లు ఎక్కువగా నేపాల్, బర్మా మీదుగా చైనాకు తరలిస్తున్నట్లు చెప్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో పెద్దపులిచర్మానికి యాభై లక్షలకు పైగా ధర పలుకుతున్నట్లు సమాచారం. చిరుతపులి చర్మానికి పది, పదిహేను లక్షల వరకు ఉన్నట్లు తెలుస్తున్నది. పులి ఎముకలను కూడా కిలోల చొప్పున విక్రయిస్తున్నారు. చైనాలో ఔషధాల తయారీలో వీటిని ఉపయోగిస్తున్నట్లు సమాచారం. అలాగే ఎలుగుబంటి గోర్లకుకూడా విదేశాల్లో మార్కెట్ ఉండడంతో వీటిని కొందరు స్మగ్లర్లులక్ష్యంగా చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ముఠాలతోపాటు అటవీ ప్రాంతంలో ఉండేవారితో కలిసి ఈ జంతువులను వేటాడుతున్నారు. దేశవ్యాప్తంగా 2012-19 మధ్య ఎనిమిదేళ్లలో 750 పులులు మృతిచెందినట్లు జాతీయ సంరక్షణా సంస్థ ఎన్‌టిసిఏ గతంలో వెల్లడించింది. ప్రకృతి విపత్తులకారణంగా 369, అక్రమ వేటకు 168, అసహజ కారణాలతో 42 బలైనట్లు ఆ సంస్థ పేర్కొంది. అదేకాలంలో మధ్యప్రదేశ్‌లోనే అత్యధికంగా 173పులులు మృతి చెందగా మహారాష్ట్రలో 127, కర్ణాటకలో 111, ఆంధ్రప్రదేశ్‌లో ఏడు, తెలంగాణలో ఐదు వ్యాఘ్రాలుచనిపోయినట్లు ఎన్‌టిసిఏ తెలిపింది. తెలుగురాష్ట్రాల్లోనే కాకుండా మహారాష్ట్రలోని అభయారణ్యంలో కూడా పులుల వధ జరుగుతున్నట్లు సమాచారం. మరొకపక్క పులులు తమ సహజపరిధులు దాటి జనవాసాల్లోకి ప్రవేశించి దాడులుచేస్తుండడం కూడా వధకు కారణమవుతున్నాయి. అడవులు తగ్గిపోవడం, అందులో నివసిస్తున్న జింకలు,


### ఒక్క మాట

కుందేళ్లు తదితర పులులకు ఆహారానికి అవసరమయ్యే జంతువుల సంఖ్య కూడా క్షీణించడంతో ఆహారంకోసం పులులు జనారణ్యంలోకి ప్రవేశిస్తున్నాయనేది అటవీశాఖ అధికారుల అభిప్రాయం. అడవులవిస్తీర్ణం తగ్గేకొద్దీ వన్యప్రాణులు మైదానాలవైపు అడుగులు వేయాల్సిన తప్పని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఫలితంగా వన్యప్రాణుల సంఖ్యమరింత తగ్గిపోతున్నది. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా అదేపరిస్థితి. కవ్వాల్ అభయారణ్యంలో గతంలో పాతిక, ముప్పై వరకు పెద్దపులులు ఉండేవి. ఇప్పుడు నాలుగోవంతు కూడా లేవని చెబుతున్నారు. గతంలో ఆసిఫాబాద్ జిల్లా కెరిమిలి ప్రాంతంలో ఒక పెద్దపులిని చంపి హైదరాబాద్‌కు తీసుకువచ్చి ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారు. మహారాష్ట్రలోని తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో ఈ పులిని చంపినట్లు వారు దర్యాప్తులో వెల్లడించారు. అలాగే నాలుగేళ్ల క్రితం వేటగాళ్లు పెట్టిన విద్యుత్ తీగలకు నీటికోసం వచ్చిన పెద్దపులిషాక్‌కు గురై ప్రాణాలు విడిచింది. ఇలా ఎన్నో చిరుతపులులు, పెద్దపులులు వేటగాళ్ల బారినపడుతున్నాయి. అందులో కొన్ని మాత్రమే అధికారుల దృష్టికి వస్తున్నాయి. ఎన్ని చట్టాలు చేసినా, ఎంత మంది అధికారులను నియమించినా వేటను నిరోధించలేకపోతున్నారు. వేటకు ఒక సుదీర్ఘ చరిత్రఉంది. ఒకనాడు ఆహారం కోసం, ఆ తర్వాత సరదాగా ప్రారంభమైన వన్యప్రాణుల వేట ఇప్పుడు వ్యాపారంగా మారిపోయింది. ఆదిమానవుడు జీవనం వేటతోనే ఆరంభమైనట్లు చరిత్ర చెబుతుంది. కేవలం ఆకలి తీర్చుకోవడానికి ఆనాటి ఆది మానవులు వేటాడేవారని చరిత్రఆధారాలు వెల్లడిస్తున్నాయి. రాజుల కాలంలో వేటను సరదాగానో, తమ ప్రతిష్టకోసం కొనసాగించారు. పులులను వేటాడి చంపితే ఎంతో గౌరవ ప్రతిష్టలు లభించినట్లు భావించేవారు. విల్లంబులు, నాటుపద్ధతుల్లో పులిని వేటాడటం అంత సులభమైన విషయం కూడా కాదు. అందులో ఎంతో రిస్క్ ఉంది. అడవుల్లో మంచినీటి స్థావరాల వద్ద రోజుల తరబడిమాటు వేసి ఒక వ్యూహం ప్రకారం మట్టుపెట్టేవారు. ఇందులో ఏమాత్రం పొరపాటు జరిగినా ప్రాణాలు పోతాయి. ఇలా వేటలో ప్రాణాలు పోగొట్టుకున్నవారు ఎందరో ఉన్నారు. 1526 నుండి 1857 వరకు భారతదేశంలో వేట యథేచ్ఛగా జరిగినట్లు ఆధారాలు ఉన్నాయి. ఆ తర్వాత మనదేశానికి వచ్చిన బ్రిటిష్‌వారి కాలంలో తుపాకులు రావడంతో వేట మరింత సులభతరం అయింది. విచ్చలవిడిగా పెరిగిపోయింది. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత వేటకు అడ్డూఅదుపు లేకుండాపోయింది. కొందరు సంస్థానాధీశులు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్దారులు, పెద్దపెద్ద భూస్వాములు తాము ఎన్ని పులులను వేటాడింది గర్వంగా ప్రకటించుకునేవారు. వాటి తలలను వాకిళ్ల ముందు పెట్టుకునేవారు. చర్మాలతో సోఫాసెట్లు చేయించుకునేవారు. ఇప్పటికీ కొందరి పెద్దల ఇళ్లల్లో ఇవి దర్శనం ఇస్తాయి. ఈ షోకు పెరిగిపోవడంతో వాటికి డిమాండ్ పెరిగి అమ్మకాలు కూడా ఆరంభమయ్యాయి. స్వాతంత్య్రం వచ్చేసరికి నలభైవేలకు పైగా పులుల సంఖ్య ఉండగా 1972 నాటికి అవి మూడువేలకు తగ్గిపోయింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే పులుల జాతి ఆనవాళ్లు లేకుండా అంతరించిపోతుందని ఆందోళన చెందిన ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. వేటాడడం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు. అందులో భాగంగా దేశవ్యాప్తంగా వివిధరాష్ట్రాల్లో టైగర్ ప్రాజెక్టులు ప్రారంభించారు. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా శ్రీశైలం వద్ద ఒక ప్రాజెక్టు ప్రారంభమైంది. ప్రభుత్వ నిధులతోపాటు వివిధ స్వచ్ఛంద సంస్థలు ఇస్తున్న విరా ళాలు, దేశవ్యాప్తంగా ఈ ప్రాజెక్టులపై కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఇంతపెద్దఎత్తున వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు లభించడం లేదు. ఇందుకు వేటతోపాటు అందుకు ఉపయోగపడుతున్న అడవులు నరికివేత కూడా పులులకు ప్రాణసంకటంగా మారుతున్నది. ఒక పులికి వారానికి కాళ్లకు గిట్టలు ఉన్న ఒక జంతువు కావాలి. అంటే యేడాదికి అరవై, డెబ్బై జంతువులు తినడానికి అవసరం అవుతాయి. కనీసం ఆ ప్రాంతంలో ఐదారువందల జంతువులు ఉండాలి. ఆ జంతువులు తిని తిరగడానికి అడవులు అవసరం. అడవులు అంతరించిపోతుండడం పులికి ఆహారానికి అవసరమయ్యే జంతువుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతున్నది. ఆ ప్రభావం పులులపై చూపడంతో జనవాసాలపై దాడి చేస్తున్నాయి. అడవులు, వాటి ఆధారంగా జీవనం సాగిస్తున్న వన్యప్రాణుల రక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. మాటల్లో కాకుండా చేతల్లో చూపాలి. ●

# వాయుకాలుష్య నియంత్రణకు ఇ-వాహనాలు

**ఐ.ప్రసాదరావు**

మొత్తం ఈ భూగోళం మీద సమస్త దేశాలు, మానవులు, అనేక జంతుజాలం, పశుపక్ష్యాదులు వివిధ రకాల కాలుష్య కోరల్లో చిక్కుకుని, అనేక అనారోగ్యాలకు గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో అకాల మరణాలతో ప్రాణాలు వీడుస్తూ అయినవారికి, కానివారిగా మిగులుతూ దుఃఖం కలుగుచేస్తూ విషాదఛాయలు పలు కుటుంబాల్లో మిగులుస్తున్నారు. దీనికి అంతటికీ ప్రధాన కారణం వాయుకాలుష్యం అని తెలుస్తోంది. ఇక కొన్ని జాతులు ఈ కాలుష్యం వల్ల అంతరించే పరిస్థితి ఏర్పడింది. రోజురోజుకు జనాభా పెరుగుదల వలన, దానికి అనుగుణంగా ప్రయాణ సౌకర్యాలు సాధనాలు వాడకం పెరిగింది. ముఖ్యంగా శిలాజ ఇంధనాలు, పెట్రోల్, డీజిల్ గ్యాస్ వంటి వాటితో నడుస్తుండడంతో సర్వత్రా వాయుకాలుష్యం పెరిగింది. ఊపిరితిత్తుల కేన్సర్, ఆస్మా, చర్మ వ్యాధులు బారినపడుతూ జీవితాలు దుర్భరం అవుతున్నాయి. ఈ వాహన కాలుష్యం వలన మనదేశ రాజధాని న్యూఢిల్లీ ప్రజానీకం ఎంత ఇబ్బంది పడుతుందో తరచూ చూస్తూనే ఉన్నాం. గాలి నాణ్యత పెను ప్రమాదంలో ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఆఫీసులు, పాఠశాలలు, ఉపాధి కార్యక్రమాలపై సైతం మూసివేసే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ప్రయాణి కులను చేరవేసే వాహనాల వలన అత్యంత కాలుష్యం వెదజల్లుతుంది. అపరిశుభ్రమైన వాతా వరణం, రోడ్లు ఎక్కువగా ఉంటున్నాయి. ఇటువంటి పరిస్థి తుల్లో పర్యావరణ పరిరక్షణ కోసం, పరిశుభ్రమైన వాతా వరణం, రోడ్లు, మంచి ఆరోగ్యం అందరికీ అందించాలి అంటే యావత్ ప్రపంచ ప్రజానీకం శిలాజ ఇంధనాలు పెట్రోలు డీజిల్, గ్యాస్ వంటి వాటితో నడిచే వాహనాలకు స్వస్తి పలకాలి. ఎలక్ట్రానిక్ వెహికిల్స్ వాడకంవైపు మొగ్గు చూపాలి. ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యు.హెచ్.ఒ) నివేదిక ప్రకారం ప్రతీ సంవత్సరం ముప్పై లక్షల మంది వాయుకాలుష్యం వలన మరణి స్తున్నారు అని తెలిపారు. అంతేకాదు, అనేక మంది అనారోగ్యా లకు గురవుతున్నారు అని, ఎక్కువగా వైద్య ఖర్చుల నిమిత్తం అధికంగా ఖర్చులు చేస్తూ ఆర్థికంగా దివాలా తీస్తున్నారు అని




తెలిపారు. మానవులే కాదు, అనేక జంతువులు పక్షులు కూడా అకాల మరణం పొందుతున్నాయి. గ్లోబల్ వార్మింగ్, పెరుగుతున్న ఇంధన ధరలు, వాయు కాలుష్యం వంటి కారణాల వలన మనం అందరం ఎలక్ట్రానిక్ వెహికిల్స్ వాడటం మొదలు పెట్టాలి. ఇప్పటికే మనదేశంలో ఈ-బైక్, ఈ-రిక్షా, ఈ-కార్స్ వాడకం మొదలైంది. శుభపరిణామం. ఇంధన వాహనాలు వాడకం వల్ల ఉత్పన్నమయ్యే కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ వంటి కలుషిత వాయువులను నియంత్రణ చేయవచ్చు. 'వాల్వో' సంస్థ ఇప్పటికే రెండువేల ముప్పై నాటికి అతివేగంగా ప్రయాణించే ఈ-వాహనాలు అందించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది. శిలాజ ఇంధనాలు పెట్రోలు, డీజిల్‌తో నడిచే వాహనాల ఉత్పత్తిని 2035 నాటికి పూర్తిగా నిలిపివేసే దిశగా 'జనరల్ మోటార్స్' సంస్థ నిర్ణయం తీసుకుంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ-వాహనాలు వాడకం పెంపొందించుట ద్వారా కార్బన్ డై ఆక్సైడ్ తగ్గించవచ్చు. పరిశుభ్రమైన వాతావరణం, రోడ్లు ఏర్పాటు చేయవచ్చు. అనారోగ్యాలు తగ్గించి, ఆయుష్షు ప్రమాణం పెంచవచ్చు. ఈ వాహనాల ఉత్పత్తుల ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచవచ్చు. అంతేకాకుండా చమురు దేశాలు (ఒపెక్ దేశాలు)పై ఆధారపడే పరిస్థితి నుంచి బయటపడవచ్చు. విదేశీ మారక ద్రవ్యంనిల్వలు పెంచుకోవచ్చు. ప్రజలకు చమురు ధరల భారాన్ని తగ్గించి, వారి ఆర్థిక అభివృద్ధికి అవకాశాలు మెరుగుపరచవచ్చు. మెట్రోరైళ్లు, వివిధ రకాల ఎలక్ట్రానిక్ వాహనాలు వాడటం ద్వారా ఆదాయం ఆదా చేయవచ్చు. వాతావరణంలో వాయుకాలుష్య శాతాన్ని తగ్గించవచ్చు. అలాగే పరిసరాల పరిశుభ్రతకు అవకాశం ఉంటుంది. ప్రభుత్వాలు కూడా ఈ వాహనాల ఉత్పత్తి చేసే సంస్థలకు రాయితీలు ఇవ్వాలి. కొనుగోలు దారులకు సబ్సిడీలు, రుణాలు ఇవ్వాలి. అందరికి అందుబాటులో ఉండేవిధంగా ధరలను నిర్ణయించాలి. తాజాగా ఢిల్లీ ప్రభుత్వ 'స్వచ్ఛ ఢిల్లీ' కార్యక్రమం ద్వారా ఈ- వాహనాలను ప్రొమోట్ చేస్తుంది. ఒక ఈ-వాహనం ఒక సంవత్సరం వాడటం ద్వారా 1.5మిలియన్ల గ్రాముల కార్బన్ డై ఆక్సైడ్ తగ్గించవచ్చు అని నివేదికలు చెబుతున్నా యి. రాబోయే అవసరతలకు అనుగుణంగా చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి. భవిష్యత్తులో క్లైమేట్ ఛేంజ్, పర్యావరణం మార్పులు, భూతాపం తగ్గించా లన్నా మానవులతోపాటు జంతువులు, పక్షులు కూడా ఈ భూగోళంపై పదికాలాలపాటు ఆనందంగా, ఆరోగ్యంగా జీవించా లంటే వాయుకాలుష్యం నివారించ డానికి ఎలక్ట్రానిక్ వెహికిల్స్ వాడటం అందరి కర్తవ్యం. అడవులను, జీవవైవిధ్యాన్ని కాపాడటం అందరి బాధ్యత. ●

# చైనా నోట శాంతి వచనాలు!

**టి. సాంబశివరావు**

మనదేశంతో సరిహద్దు సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు చైనా ప్రకటించడం హర్షించదగ్గ పరిణామం. బహుశా యుద్ధం వల్ల సమస్యలు తీరవని భారీగా నష్టపోతున్న రష్యా, ఉక్రెయిన్ ఉదంతాలు కూడా కారణం కావచ్చు. ప్రపంచమే ఒక కుగ్రామంగా మారి అన్ని జాతుల వారు అన్ని దేశాల్లో కలిసిమెలిసి జీవనం సాగిస్తున్న ఈ ఆధునిక యుగంలో సమస్యల పరిష్కారానికి దేశాల మధ్య యుద్ధాలకు తావులేదు. కత్తి యుద్ధాలకు కాలం చెల్లిన ఈ అణుయుగంలో విజేతలు, పరాజితులు ఉండరు. కేసు ఓడినోడు కోర్టులో ఏడిస్తే గెలిచిన వాడు ఇంటికి వచ్చి ఏడుస్తాడు అన్న సామెతలా, యుద్ధాల వల్ల సామాన్య ప్రజానీకం నష్టపోతుంటే ఆయుధ వ్యాపార సంస్థలు మాత్రం ప్రయోజనం పొందుతున్నాయి. నేటి ఉక్రెయిన్, రష్యా యుద్ధం గమనిస్తే సైనిక పరంగా ఉక్రెయిన్ కంటే ఎన్నో రెట్లు ఆధిక్యంలో ఉన్న రష్యా విజయం సాధించలేకపోవడానికి కారణం ఉక్రెయిన్ సైన్యపు దృఢసంకల్పం, ప్రజలతోడ్పాటు. ఏ దేశపు సైనికులైనా, ప్రజలైనా వారి దేశంపై దురాక్రమణలకు దిగితే వారికి జీవన్మరణ సమస్య గనుక తెగించి పోరాడుతారు. రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీ, రష్యాలో అటు పిమ్మట అమెరికా, వియత్నాంలో, రష్యా, అఫ్ఘానిస్థాన్‌లో ఓటమికి, ఇప్పుడు ఉక్రెయిన్‌లో విజయం సాధించలేక యుద్ధం సుదీర్ఘంగా కొనసాగడానికి కారణం అదే. ఇక మన ఇరు దేశాల విషయానికొస్తే బ్రిటిష్‌కాలం నుండి వివాదాస్పదంగా ఉన్న మెక్ మహన్ సరిహద్దు రేఖ వంటి విషయాల్లో పరస్పర అపోహలు, ఘర్షణలతో సియాచిన్ వంటి హిమప్రాంతాల్లో ఎముకలు కొరికే చలిలో రేయింబవళ్లు విధులు నిర్వహిస్తున్న కారణంగా యుద్ధంలో కంటే హిమపాతం, ప్రకృతి విపత్తులతోనే అధికంగా మన వీర జవాన్లకు మరణాలు, అంగవైకల్యాలు సంభవిస్తున్నా యట. ఎవరి వాదన వారికి సక్రమంగానే కనిపిస్తుంది. ఒడ్డున కూర్చొని చెప్పేవారి దేశభక్తి నినాదాలతో



సమస్య తీరదు. అమెరికా కూటమితో కలిసి తమకు వ్యతిరేకంగా జత కడుతున్నా మని కూడా చైనా అనుమానం కావచ్చు. నేడు భారత్ కూడా సైనికంగా బలమైన దేశమని చైనా గుర్తించింది. కనుక యుద్ధ ప్రస్తావనలు మానుకొని పరస్పర చర్చల ద్వారా అపోహలను తొలగించుకొని, పట్టు విడుపుల వైఖరితో ఎవరికి అనువైన కీలక స్థానాలకు వారి సైన్యాన్ని ఉపసంహరించుకుంటే ఇరు దేశాలకు భారీ నష్టాలు, సరిహద్దు ఉద్రిక్తతలు తగ్గుతాయి. పాకిస్థాన్ కూడా తీవ్రవాదాన్ని ప్రోత్సహించిన దుష్ఫలితాలను అనుభవిస్తున్నది. అందుకే తరచూ సంధి ప్రస్తావన తెస్తుంది. ఇరు దేశాల మధ్య ఉన్న కాశ్మీర్ విషయాకొనిస్తే ఆనాటి కేంద్ర ప్రభుత్వ ఐక్యరాజ్యసమితికి ఫిర్యాదు చేసి అంతర్జాతీయంగా చేసింది గాని ఐరాస కోరినట్లు అప్పుడే ప్రజాభిప్రాయం తీసుకుంటే అత్యధిక శాతం ప్రజాస్వామ్య భారత్‌వైపు మొగ్గుచూపేవారు. ఇప్పటికైనా వివాదం లేని జమ్మూ మినహాయించి ఆక్రమిత కాశ్మీర్, కాశ్మీరీలోయ వరకు మన ప్రభుత్వం కూడా ప్రజాభిప్రాయ సేకరణకి అంగీకరిస్తే మతోన్మాదుల దుష్ప్రభావంతో లోయలో కొంత వ్యతిరేకత ఉన్నా మొత్తానికి ప్రజాస్వామ్య భారత్‌వైపుగాని స్వతంత్ర కాశ్మీర్‌వైపు గాని మొగ్గతారు. పతనమైన పాకిస్థాన్‌వైపు మొగ్గరు. ఫలితం ఎలావున్నా మనకు మంచిదే. ఎందుకంటే తీవ్రవాదంపై పోరుకు స్థానిక ప్రజల మద్దతుకావాలి. మనది అనిపించుకోవడానికి బూడిదలో పోసిన పన్నీరులా ప్రభుత్వాలు అక్కడ లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని గుమ్మరిస్తున్నాయి. ఎన్నో రాయితీలిచ్చాయి. తీవ్రవాదం, ఉద్రిక్తతలు తగ్గితేనే ఇరుదేశాల భారీ సైనిక వ్యయాలు తగ్గుతాయి. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలి. వారు ఒకనాటి మన భారతీయులే. కనుక పెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఇచ్చిపుచ్చుకునే ధోరణితో మొదట పాకిస్థాన్‌తో వివాదం పరిష్కరించుకుంటే మనకు శత్రువు తగ్గటమే కాక చైనా కూడా అదేబాటలో నడవక తప్పదు. ఇటువంటి దేశ భద్రతకు సంబంధించిన ముఖ్య సమస్యపై పార్లమెంటులో కూడా అన్ని రాజకీయ పక్షాలతో రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా సమగ్ర చర్చలు జరపాలి. ●

31-12Pg7exHMNWJQE:Layout 1 12/31/22 12:21 AM Page 1



# పారిశ్రామిక ప్రగతికి ఏపి చిరునామా

## - ఫిబ్రవరిలో కొత్త ఇండస్ట్రియల్ పాలసీ
## - ఎగుమతులలో ఏడవ స్థానం నుంచి నాలుగో స్థానానికి ఎదిగాం
## - జనవరిలో భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన

## రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

**విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత ప్రభుత్వాలేవీ పట్టించుకోని పారిశ్రామిక రంగానికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఊతమిచ్చిందని తద్వారా పారిశ్రామిక ప్రగతికి ఏపీ చిరునామాగా మారిందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. స్థానిక సర్క్యూట్ హౌస్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడచిన మూడేళ్లలో రాష్ట్రంలో 73 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులతో 21 భారీ అతి భారీ పరిశ్రమలు తీసుకువచ్చామని తద్వారా 60 వేల మందికి ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పించామని మంత్రి తెలిపారు. 43 వేల కోట్ల రూపాయలు, పెట్టుబడులు రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న సోలార్ ప్యానల్స్ పరిశ్రమకు వచ్చే నెలలో శంకుస్థాపన చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి ఇస్తున్న ప్రోత్సాహకాలను చూసి అనేకమంది పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారని భారీ పరిశ్రమలు ఐటీ హ్యాండ్లూమ్స్, గ్రీన్ ఎనర్జీ రంగాలలో పెట్టుబడులు పెట్టడానికి పలువురు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారని ఆయన అన్నారు. ఆదిత్య బిర్లా లక్ష్మీ మిట్టల్ వంటి పారిశ్రామిక దిగజాలు రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ఎదురుచూస్తున్నాయని మంత్రి అన్నారు. యకహోమ టైర్ల కంపెనీ ఆపాజీ ఫుట్వేర్ రాష్ట్రంలో తమ పరిశ్రమలను వదిస్తరించి తమ తమ ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఇక్కడ నుంచే ఎగుమతులు చేయనున్నాయని ఆయన తెలియజేశారు. అలాగే సోలార్, విండ్, పంపు స్టోరేజ్ వంటి ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టులకు ఏపీ దిక్సూచిగా నిలిచిందని 5,200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు మే నెలలోనే శంకుస్థాపన చేశామని మరో 30వేల మెగా వాట్ల సామర్థ్యం కలిగి ప్రాజెక్టులను రాష్ట్రంలో ఏఎలకొల్పేందుకు అవకాశాలు ఉన్నామని మంత్రి పేర్కొన్నారు దేశ జిఎస్‌డిపీ కన్నా, ఏపీ జిడిపి మూడు శాతం ఎక్కువగా ఉందని తెలియజేశారు. అలాగే పర్క్యాపిటా ఇన్కమ్ గత ఏడాది 1,65,000 రూపాయలు ఉంటే ఈ ఏడాది 1,70,000 చేరిందని అమర్నాథ్ తెలిపారు. ఇదిలా ఉండగా మార్చి 3, 4, తేదీలలో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు ప్రపంచ దేశాల నుంచి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించనున్నామని మంత్రి చెప్పారు. ఏపీలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం ఎటువంటి సహాయ సహకారాలు అందస్తుంది. అన్న విషయాన్ని వ్యక్తగతంగా ఆయా దేశాలలోని పారిశ్రామికవేత్తలకు తెలియజేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశించినట్లు అమర్నాథ్ తెలిపారు. దీనివలన రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తరలిరానున్నాయని చెప్పారు. ఈ పారిశ్రామిక సదస్సు ద్వారా ఏ మేరకు పెట్టుబడులు వస్తాయని విలేకరులు ప్రశ్నించగా పెట్టుబడుల విషయంలో గత ప్రభుత్వం మాదిరి తప్పుడు సమాచారం ఇచ్చి ప్రజలను మోసగించే ఉద్దేశం తమకు లేదని సదస్సుకు కొద్ది రోజులు ముందు ఏమేరకు పెట్టుబడులు రాబోతున్నాయని విషయాన్ని తెలియజేస్తామని మంత్రి స్పష్టం చేశారు. మార్చి 28, 29 తేదీలల్లో జి 20 దేశాల ప్రతినిధులతో విశాఖ వేదికగా సదస్సు జరుగుతుంది జరగబోతుందని ఏప్రిల్ 24వ తేదీన విశాఖలో జి 20 సదస్సు జరుగుతుందని వీటి ద్వారా రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అనువైన పరిస్థితులు మౌలిక సదుపాయాల గురించి ఆయా దేశాల ప్రతినిధులకు తెలియజేస్తామని వివరించారు. దీనివలన రాష్ట్రంలో పరిశ్రమిక ప్రగతికి బాటలు వేయటానికి మరింత అవకాశం కలుగుతుందని ఆయన చెప్పారు. కాగా 11వేల ఎకరాలలో 8,500 కోట్ల రూపాయలు పెట్టుబడులతో కడప స్టీల్ ప్లాంట్ మొదటి దశ నిర్మాణం ప్రారంబమవుతుందని ఆయన తెలిపారు.



కొప్పర్తి, తిరుపతి, నెల్లూరులో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్యరింగ్ హబ్ ఏర్పాటు చేయనున్నామని తెలియచేశారు. ఇదిలా ఉండగా ఫిబ్రవరిలో విశాఖలో జరగనున్నగ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు ముందే రాష్ట్ర ప్రభుత్వం కొత్త వపారిశ్రామిక విధానాన్ని అందుబాటులోకి తీసుకొస్తుందని వెల్లడించారు. గతంలో ఎన్నడూ లేని పారిశ్రామిక రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు మంచి పాలసీని తీసుకొస్తున్నామని ఆయన చెప్పారు. ఎస్సీ ఎస్టీ పారిశ్రామిక వేత్తలను జగనన్న బడుగు వికాస పథకం కింద వారిని మరింత ప్రొత్సహించేందుకు అనుగుణంగా పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి తెలియజేశారు. లాజిస్టిక్స్ ఎగుమతులకు సంబంధించిన మరొకపాలసీని కూడా తీసుకురానున్నామని వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో టైలర్ మేడ్ పాలసీ కింద 15వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను తీసుకవస్తున్నామని తద్వారా 12వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. పబ్లిక్ సెక్టర్ లో హెచ్‌పీసీఎల్, బెల్, ఓఎన్జిసి లక్ష కోట్ల రూపాయలు పెట్టుబడులతో వివిధ ప్రాజెక్టులు ప్రగతిలో ఉన్నాయని ఆయన చెప్పారు. తద్వారా 80 వేల మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయన్నారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో మరొక 58 ప్రాజెక్టులు 90వేల కోట్ల రూపాయలు పెట్టుబడుతలతో రానున్నా యని, ప్రభుత్వామే మధ్య వర్తిగా ఉండి భూమి తీసుకుని ఎకరానికి, సంవత్సరానికి 31వేల రూపాయలు రీజు సదరు పెట్టుబడిదారులు భూయాజమానికి చెల్లించే విధంగా ఒక ప్రణాళికను రూపొం దిస్తున్నామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఎగుమతుల రంగంలో రాష్ట్రం గణ నీయమైన అభివృద్ధి సాధిం చిందని అమర్నాథ్ చెప్పా రు. 2019 ఎగుమతుల రంగంలో ఏడవ స్థానంలో ఉన్న మన రాష్ట్రానికి ప్రస్తుతం నాలుగవ స్థానానికి తీసుకువచ్చామని తెలిపారు. రాష్ట్రంలో వివిధ కారిడార్ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ 33వేల ఎకరాలు చెన్నై బెంగళూరు కారిడార్‌లో 12వేల ఎకరాలు హైదరాబాద్ బెంగళూరు కారిడార్‌లో 9వేల ఎకరాలలో మౌలిక సదుపాయాలు కల్పించి పారిశ్రామికంగా అభివృద్ధి చేయనున్నామని వివరించారు. రాష్ట్రంలో ఏపీఐఐసీకి చెందిన లక్షా 47వేల ఎకరాల భూమి అందుబాటులో ఉందని ఆయన చెప్పారు. అలాగే హ్యాండ్లూమ్ రంగంలో నేతన్న నేస్తం కింద కార్మికులకు వివిధ పథకాలు కింద 776కోట్ల రూపాయలను చెల్లించామని ఆయన చెప్పారు. ఎలక్ట్రానిక్ రంగంలో 6వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని 25వేల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు.

### టిడిపి అధికారంలో రాగానే బిసిల అభివృద్ధిపై తొలి సంతకం

మంది మండలాధ్యక్షులు, చైర్మన్లుగా గెలిపించి బిసిలలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం జరిగిందన్నారు. తాను ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన తర్వాత 50 శాతం కల్గిన బిసి జనాభాకు 34 శాతం రిజర్వేషన్ కల్పించి బిసిలకు అత్యున్నత గౌరవం కల్పించడం జరిగిందన్నారు. ఎస్సీ,ఎస్టీలతో సమానంగా బిసిలకు ఫెడరేషన్, కార్పొరేషన్లు ఏర్పాటు చేశామన్నారు. మత్స్యకారులకు తెలుగుదేశం పార్టీ అండగా వుంటూ వారి సంక్షేమానికి పాటుపడ్డామన్నారు. మత్స్యకారులకు అధునాతనమైన బోట్లు, వలలు, పెట్రోలు ఇవ్వడంతో పాటు విపత్కర సమయాలలో సముద్రంలోకి వెళ్లలేని పరిస్థితులలో వారికి నగదు అందజేసి ఆదుకోవడం జరిగిందన్నారు. 118 కోట్ల రూపాయలు చేనేత కార్మికుల బకాయిల్ని రుణమాఫీ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆలోచించి తెలుగుదేశ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చేలా పాటుపడాలన్నారు.

రానున్న ఎన్నికల్లో జగన్‌రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలి...

రానున్న ఎన్నికలలో బిసిలందరూ సైకో జగన్‌రెడ్డిని చిత్తుచిత్తుగా కసి తీరా ఓడించాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సైకో,ఉన్మాది పాలన సాగుతోందని చెరమగీతం పాడాలన్నారు. జనాభాలో 50 శాతం వున్న బడుగు, బలహీన వర్గాల ప్రజలు అనుకుంటే జగన్ ప్రభుత్వానికి డిపాజిట్లు గల్లంతు అవుతాయని తెలిపారు. ఈ సైకో జగన్‌రెడ్డి పాలనలో బిసిలకు చెందిన ఒక్క కులానికి కూడా న్యాయం చేయలేదన్నారు. ఒక్క లోను కూడా ఇవ్వలేదన్నారు. భవన కార్మికులను మోసం చేసి లక్షలాది మందిని రోడ్డు పాలు చేసిన వ్యక్తి జగన్‌రెడ్డి అన్నారు. ఈ జగన్మోహన్‌రెడ్డి బిసిల ద్రోహి అన్నారు. గీత కార్మికులు అనాధిగా జీవనం సాగించే సారాయి వ్యాపారాన్ని కూడా జగన్‌రెడ్డి హస్తగతం చేసుకుంటున్నాడన్నారు. నకిలీ మద్యాన్ని ఏరుల్లా పారుస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతూ కోట్లాది రూపాయలు దోచుకుంటున్నాడన్నారు. రానున్న తెలుగుదేశ ప్రభుత్వంలో మద్యం దుకాణాలు 20 శాతం బిసిలకు అప్పగిస్తానన్నారు. పెళ్లి కానుక ఇవ్వాలంటే సవాలక్ష ఆంక్షలు విధిస్తున్న ఈ జగన్‌రెడ్డి అవినీతికి మాత్రం ఎటువంటి ఆంక్షలు లేవని దుయ్యబట్టారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో కొంతమంది రెడ్లకే పెత్తనమని మిగిలిన రెడ్లు అందరూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెడ్డి కులస్తులను కూడా మోసం చేస్తున్న ఘన చరిత్ర ఈ సైకో సియంకే దక్కిందన్నారు. కుర్చీలు, బెంచీలు లేని ఫెడరేషన్లు ఇచ్చి జగన్‌రెడ్డి నాటకమాడుతున్నాడన్నారు.

బిసి నేతలపై దాడులు, జైళ్లకు పంపడం...రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం

మాజీ మంత్రి కొల్లు రవీంద్ర నీతి నిజాయితీలకు మారుపేరుగా నిలిచారని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. కొల్లు రవీంద్రపై తప్పుడు కేసులు పెట్టి జైలు పాలు చేశారన్నారు. అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడులపై తప్పుడు కేసులు పెట్టి జైలు పాటు చేశారన్నారు. ఈ సైకో సియం పాలనలో 26 మంది బిసి నాయకుల్ని హత్య చేశారన్నారు. రోజులు వస్తాయని తిరిగి ఈ ముఖ్యమంత్రికి, అనుచరులకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని చంద్రబాబు హెచ్చరికలు చేశారు. రజక కులస్తులు బట్టలు ఉతికినట్లు జగన్‌రెడ్డిని ఉతికి పారేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశ పాలనలో చేసిన అభివృద్ధి పథకాలన్ని బిసి నేతలకు గుర్తు చేశారు. ఆక్వా రంగంలో జగన్ కాలు పెట్టడంతో ఆ రంగం మోటాష్ అయిందన్నారు. ఈ సియం పాలనలో రాష్ట్రం అంధకారంగా మారిందన్నారు. బడుగు,బలహీన వర్గాల ప్రజల బ్రతుకులు ఛిద్రంగా మారాయన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు తమ అభివృద్ధి కోసం తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోకి తీసుకొచ్చేందుకు పాటుపడాలన్నారు. ఈ సదస్సులో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నేత డాక్టర్ జెడ్ శివప్రసాద్, తదితర నేతలు పాల్గొన్నారు. బృందావనం హౌసింగ్ కాలనీ కళ్యాణ మండపం బిసి నేతలతో కిక్కిరిసిపోయింది.

## తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ

**మంగళగిరి, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** మంగళగిరి-తాడేపల్లి నగర పరిధిలోని పెదవడ్లపూడి భగవాన్ సత్య షిర్డి సాయిబాబా మందిరం వద్ద తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు రగ్గుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆలయ కమిటి చైర్మన్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పాతూరు నాగభూషణం ఆధ్వర్యంలో తానా ఫౌండేషన్ చైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ నిరుపేదలైన 150మందికి రగ్గులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సెక్రటరీ పాతూరి శ్రీనివాసరావు ఆలయ కార్యనిర్వాహణాధికారి జవ్వాది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 3 నుంచి టెన్త్ పరీక్షలు

పరీక్షలు 2023కు సంబంధించిన దరఖాస్తులు 24-12.2022 వరకు స్వీకరించబడ్డాయి. ప్రస్తుతం 3వ తేది జనవరి2023 వరకు రూ.200ల అపరాధ రుసుము ,09జనవరి2023 వరకు రూ.500ల అపరాధ రుసుముతో దరఖాస్తులు స్వీకరించబడతాయి.

## ఎనిమిదేళ్ల బాలికపై అత్యాచారం

**బంగారుపాళ్యం, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** అభం శుభం తెలియని ఎనిమిదేళ్ళ చిన్నారిపై వరుసకు బాబాయ్ అయిన మునెప్ప(37) అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. రెండు రోజుల క్రితం జరిగిన ఈ సంఘటన బాధితురాలి అవ్వ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చింది. గుంతూరుకు చెందిన యానాది కులానికి చెందిన మునెమ్మ వరుసకు అన్న కుమార్తె అయిన బాలిక (8)కు మాయ మాటలు చెప్పి వాళ్ళ ఇంటికి తీసుకెళ్ళాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో బాలికపై అత్యాచార యత్నంకు పాల్పడ్డాడు. అనంతరం ఆ బాలికకు నలతగా వుండటంతో గుర్తించి బాలిక అవ్వ విచారించింది. జరిగిన విషయంను ఆ బాలిక అవ్వకు చెప్పగా సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఈ సంఘటనపై ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 5న 100 గణిత టేబుల్స్‌తో హ్యాట్రిక్ ప్రపంచ రికార్డుకు శ్రీచైతన్య శ్రీకారం

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** భారత విద్యా రంగంలో శ్రీచైతన్య అంటేనే ఒక సంచలనం. ఏది చేసినా విభిన్నంగా వినూత్నంగా చేయటం, అనుకున్న లక్ష్యాన్ని అద్భుతంగా సాధించి చరిత్ర సృష్టించడం శ్రీచైతన్యకు అవాటైన విద్య, ఇప్పటికే రెండు వరల్డ్ రికార్డులను సృష్టించి తనకు తానే సాటి అని నిరూపించుకున్న శ్రీచైతన్య స్కూల్ ఇప్పుడు జనవరి 5న మరో ప్రపంచ రికార్డుకి శ్రీకారం చుట్టింది. 10 రాష్ట్రాల్లోని 1000 మంది రెండున్నర సంవత్సరాల నుంచి 7 సంవత్సరాల లోపు శ్రీచైతన్య స్కూల్ చిన్నారులు 100 రోజుల శిక్షణతో.. 100 గణితం టేబుల్స్‌ను.. 100 నిమిషాల్లో అప్పజెప్పేలా ఈ రికార్డు ఉంటుంది. దీనిని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ వారు పర్యవేక్షిస్తూ.. పరీక్షించి, రికార్డును నమోదు చేస్తారు. అనంతరం సర్టిఫికెట్ ప్రధానం చేస్తారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్ అకడమిక్ డైరక్టర్ సీమ మాట్లాడుతూ శ్రీచైతన్య స్కూల్స్ అంటేనే గ్రేట్ ఫ్యూచర్‌కి స్ట్రాంగ్ ఫౌండేషన్ అనీ, ప్రీ- ప్రైమరీ, ప్రైమరీ స్థాయిల్లోనే చిన్నారుల్లో దాగిఉన్న నైపుణ్యాలను వెలికితీయడం, సక్రమమైన మార్గంలో వారి బ్రెయిన్స్‌ని ట్రయిన్ చేయడం ఎలాంటి ఒత్తిడి లేకుండా వారిపై వారికి నమ్మకం పెంచుతూ చిన్న వయస్సు నుండే విజేతలుగా మార్చటం శ్రీచైతన్య స్కూల్స్ లక్ష్యమని తెలియజేశారు. శ్రీచైతన్య సైంటిఫిక్ మెథడ్స్, రీసెర్చ్ బేస్ట్ కరిక్యులమ్, వెల్ ప్లాన్డ్ టీచింగ్ సిస్టమ్ మా విద్యార్థుల్ని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయల్లో టాపర్స్‌గా మారుస్తోందని.

అందుకే తమకే ఇంతటి వరల్డ్ రికార్డులు సాధ్యమవుతున్నాయని వివరించారు. ప్రపంచంలోని ఎన్నో దేశాలు పాల్గొనే నాసా- ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లోనూ వరుసగా 9వ సంవత్సరం శ్రీచైతన్య స్కూల్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలవటం శ్రీచైతన్య స్కూల్స్ ఆధిపత్యానికి నిదర్శనమని తెలుపుతూ హార్షం వ్యక్తం చేస్తూ ఈ ఈవెంట్‌లో పాల్గొనబోతున్న చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ బీఎస్ రావు వరల్డ్ రికార్డు సృష్టించబోతున్న చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు నిరంతర కృషి చేస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలిపారు.



## ఆ నలుగురితోపాటు 12 మంది ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టాలి




### ● మాజీ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** నలుగురు ఎమ్మెల్యేల విచారణతో పాటు పార్టీ మారిన 12 మంది ఎమ్మెల్యేలపై కూడా విచారణ చేపట్టాలని మాజీ ఎంపి మల్లు రవి డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియ సమావేశంలో మాట్లాడారు. హస్తం గుర్తు మీద గెలిచిన 12 మంది ఎమ్మెల్యేలు 2019లో వరుసబెట్టి అధికార టిఆర్ఎస్‌లో చేరారన్నారు. ఈ 12 మంది ఒకేసారి తమ పార్టీలో చేరుతున్నట్లు కెసిఆర్ ప్రకటించారన్నారు. పార్టీ ఇంకొక పార్టీతో విలీనమైన చరిత్ర ఉందని, కానీ ఎల్‌పి విలీనం అనేది చరిత్ర ఎక్కడా లేదన్నారు. నలుగురు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను రూ.100కోట్లతో కొనుగోలు చేసేందుకు బిజెపి సిద్ధమైందని, ఈ మధ్యకాలంలో ఆ విషయం సంచలనంగా మారిందన్నారు. హైకోర్టు ఆదే శాల మేరకు సిట్‌తో కాకుండా సిబిఐతో విచారణ చేయాలని చెప్పిందన్నారు. ఆ నలుగురు ముగ్గురు హాబి చ్యువల్ అఫెండర్స్ అన్నారు. అదేవిధంగా ఆ 12 మంది మీద విచారణ చేయాలని కోరుతూ ఢిల్లీలో సిబిఐకి పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఫిర్యాదు చేయనున్నారని తెలిపారు. కొందరికి డబ్బులు, మరికొందరికి పదవులు ఆశచూపి గులాబీ కండువా కప్పార న్నారు. ఆధారాలు అన్ని సేకరించామని, వాటిని సిబిఐకి అందిస్తా మన్నా రు. నలుగురు ఎమ్మెల్యేల విచారణతోపాటు పార్టీ మారిన 12 మందిపై మీద విచారణ చేయాలన్నారు. ఈ మీడియా సమావేశంలో సీనియర్ నేతలు రాజయ్య, బెల్లయ్య నాయక్, రాములు నాయక్, కైలాష్ నేత, రవళిరెడ్డి, దర్పల్లి రాజశేఖర్, రవళిరెడ్డి, సంధ్యారెడ్డిలు పాల్గొన్నారు.

### అధికార ప్రతినిధుల పాత్ర కీలకమైంది

అధికార ప్రతినిధుల పాత్ర కీలకమైందని, వచ్చే యేడాది క్రియాశీలంగా పని చేయాలని పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో పిసిసి ఆధ్వర్యంలో అధికార ప్రతినిధుల సమావేశంలో జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ నేతలు రాజయ్యతో పాటు పలువురు అధికార ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను అంచనా వేస్తూ అధికార ప్రతినిధులు ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. అన్ని అంశాలలో లోతైన అవగాహనతో ఉండాలన్నారు. రాష్ట్రంలో బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు, ప్రభుత్వాలు చేస్తున్న అరాచక నియంత పాలనపై స్పందించి స్పందించి ప్రజలకు వాస్తవాలను తెలియజేసేందుకు అధికార ప్రతినిధులు నిరంతరం పనిచేయాలన్నారు. ఇప్పుడు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టిఆర్ఎస్‌లో చేరిన అంశంలో మనంచట్టపరంగా ఉద్యమిస్తున్నామని, నలుగురు ఎమ్మెల్యేల కేసును హైకోర్టు సిబిఐకి అప్పగించిన నేపథ్యంలో 12 మంది ఎమ్మెల్యేల అంశాలను ప్రజల్లోకి తీసుకునివెళ్లాలన్నారు. రాబోయేది ఎన్నికల సంవత్సరం అవుతున్నందున అధికార ప్రతినిధులు నిరంతరం అప్రమత్తంగా ఉండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లాలన్నారు.



మహాసహస్రావధాని గరికపాటి నరసింహారావును సత్కరిస్తున్న దృశ్యం

## పద్మశ్రీ గరికపాటి నరసింహారావుకు 'ధార్మిక వరేణ్య' ప్రదానం

### వైభవంగా గురుసత్కారం

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 30, ప్రభాతవార్త:** దర్శనమ్ అష్టాదశ వార్షికోత్సవం శుక్రవారం సాయంత్రం రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహాసహస్రావధాని, పద్మశ్రీ డా.గరికపాటి నరసింహారావుకు గురుసత్కారం వైభవంగా జరిగింది. అంతకుముందు ఆయనను రవీంద్రభారతి గేటు దగ్గర నుంచి పల్లకిలో హాల్‌వరకు ఊరేగించారు. పూలతో ముం చేత్తారు. అనంతరం రవీంద్రభారతిలో ముఖ్యఅతిథులు జీవనసాఫల్య పురస్కారాన్ని 'ధార్మిక వరేణ్య' బిరుదును ప్రదానం చేస్తూ స్వర్ణకంకణంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డా.ఇ.వి.వేణుగోపాల్, ప్రభుత్వ సలహాదారు డా.కె.వి. రమణాచారి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు ఐవైఆర్ కృష్ణారావు, ఎల్‌వి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గరికపాటి నరసింహారావు సమాజం, సనాతన ధర్మపరి రక్షణ కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారని చెప్పారు. ధర్మాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని, ధర్మాన్ని కాపాడితే ఆది మనల్ని కాపాడుతుందన్నారు. ధర్మ రక్షణ కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎల్.వి. గంగాధరశాస్త్రి, ప్రముఖ వ్యక్తిత్వవికాస నిపుణుడు ఆకెళ్ల రాఘవేంద్ర, బిజెపి మహిళా మోర్చా అధ్య క్షురాలు గీతామూర్తి, దర్శనమ్ పత్రిక సంపాదకుడు మురుమాముల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు సాంస్కృతిక, సాహిత్య, నృత్య ఖరగ్‌పూర్ ఐఐటి విద్యార్థి సాహిత్ అష్టావధని డా.చింతలపాటి శాలపాణి బృందంచే శ్రీకృష్ణరాయబారం పౌరాణిక నాటక ప్రదర్శన జరిగింది. డా.రమాప్రభ ఎర్రమిల్లి బృందంచే గురుస్మరణం, పెండ్యాల నృత్యభారతి బృందంచే ప్రదర్శించిన స్వాగత నృత్యాలు ప్రేక్షకులను అకట్టుకున్నాయి. పలువురు ధార్మిక, సాహితీవేత్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దుబ్బాక అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తాం:తెలంగాణ మంత్రి హరీశ్‌రావు

**దుబ్బాక, డిసెంబరు 30, ప్రభాతవార్త:** దుబ్బాకలో మన బిఆర్ఎస్ ఎమ్మెల్యే లేకున్నా ఆ నియోజవర్గంపై సిఎం కేసి ఆర్‌కు ఎనలేని ప్రేమని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం దుబ్బాకలో మార్కెట్ కమిటీ పాలకవర్గం అభినందన సభకు హాజరై పాలకవర్గం లోని చైర్మన్ చింతల జ్యోతికృష్ణ, వైస్ చైర్మన్ చెక్కపల్లి పద్మయ్య, డైరెక్టర్లను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డి, పువ్వాడ అజయ్, ఆర్టీసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎంపి కొత్త ప్రభాకర్, ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, ఫారూఖ్ హుస్సేన్, యాదవరెడ్డి, గిడ్డంగుల చైర్మన్ సాయిచందు, జడ్పి చైర్ పర్సన్ రోజశర్మ హాజరై మాట్లాడారు. మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ సిఎం కేసిఆర్‌కు మన దుబ్బాక మీద ఉన్న ప్రేమకు నిదర్శనం వంద పడకల ఆస్పత్రి, బస్టాండ్, డబుల్ బెడ్‌రూం ఇండ్లు అలాగే చాలా అభివృద్ధి పనులను చేశాడని చెప్పక తప్పదన్నారు. దుబ్బాకలో ఎమ్మెల్యే బిజెపి కావచ్చు, కానీ ప్రజలు మన వారనేది సీఎం కేసీఆర్‌కి ముఖ్య మన్నారు. దుబ్బాకకు అందం పెరిగే విధంగా ఇవాళ బస్టాండ్ నూతన హంగులతో నిర్మిం చిన బస్టాండ్‌ని ప్రారంభించుకోవాడం జరిగిందన్నారు. దు బ్బాకలో రెండు పడకల ఇండ్లు కట్టడంలో దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి కృషి మరువలేనిదన్నారు. దుబ్బాకలో బస్టాండ్ నుండి తిరుపతి బస్సు కోసం కష్టపడింది ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి అయితే కొబ్బరి కాయలు కొట్టేందుకు వచ్చింది ఇంకోకరన్నారు. ఓట్ల కోసం బిజెపి గోవుని, గుడిని, మతాన్ని, సైనికులను వాడుకుంటూ, పార్టీల ఎమ్మెల్యేను కొనుగోలు చెయడం, పార్టీలను చీల్చడం వంటివి బిజెపి తోనే సాధ్యమన్నారు. బిజెపి చేసి ఒక మంచి పని చెప్పండి ధరలు పెంచడం తప్ప. జన్‌ధన్ యోజన ద్వారా డబ్బులు ఖాతలో జమచేస్తామని చెప్పి ఇంత వరకు ఒక్క రూపాయి కూడ పేదల ఖాతలో జమచేయాలేదన్నారు. కోట్ల కొలువులు ఎక్కడని అడి గారు. బిజెపి ప్రభుత్వం పాలనలో ఉన్న ఉద్యోగం ఊడగొట్టి ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం తప్ప చేసింది ఏమి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోనైన బిజెపి అందిస్తుందా అని ప్రశ్నించారు. ఎప్పుడు ఎన్నికలు విచ్చనా దుబ్బాకలో ఎగిరే జెండా గులాబీ జెండా అన్నారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తామన్నారు. దుబ్బాక, సిద్దిపేట రెండు నియోజకవర్గాల భారా న్ని మంత్రి హరీశ్‌రావు మోస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. త్రాగునీరు కోసం అష్టకష్టాలు పడిన సిద్దిపేట, దుబ్బాక ప్రాంతం నేడు రివర్స్ అయిందన్నారు. దుబ్బాక చేజారిన ఎమ్మెల్యే పదవి వచ్చే ఎన్నికల్లో నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటుందని నమ్ముతున్నామన్నారు.

## కొత్త కరెంటు స్తంభాలు ఏర్పాటు



హుకుంపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త

హుకుంపేట పంచాయితీలో కొత్త కరెంటు స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామని సర్పంచ్ సమిలి పూర్ణిమ తెలిపారు. శుక్రవారం పంచాయితీలో నాలుగు నూతన విద్యుత్ స్తంభాలను తాను స్వయంగా దగ్గరుండి వేయించారు. విద్యుత్ స్తంభాలు పూర్తిగా పాడైపోయి ప్రమాదకరంగా ఉండడంతో వాటిని తొలగించి వాటి స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలను విద్యుత్ అధికారులు ఏర్పాటు చేశారు. అలాగే గ్రామపంచాయితీ పరిధిలో పాడైపోయిన విద్యుత్ స్తంభాల సమస్య ఏమైనా ఉన్నట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే విద్యుత్ అధికారులతో మాట్లాడి నూతన స్తంభాలు ఏర్పాటుకు కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు పాండురాజు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

### విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె ఏర్పాటుకు వినతి

జి.మాడుగుల, డిసెంబర్ 30 ప్రభాతవార్త



మండలంలో పాలమామిడి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల వద్ద ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె లేక ప్రమాదకరంగా ఉంది. ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ట్రాన్స్‌ఫార్మర్ ప్రక్క నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు కిందనే విద్యుత లైన్ కనెక్టివిటీ, డీబీలు ఉండడంతో రాకపోకలు సాగించే పాదచారులు ఏ క్షణాన్న ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని భయపడాల్సి వస్తుందన్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికార్లు దృష్టి సారించి కొక్కిరాపల్లిలోని బాలికల ఆశ్రమ పాఠశాల సమీపాన ఉన్న విద్యు త్ ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణగా ఇనుపకంచెను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌పై ప్రభుత్వ మెడలు వంచుతాం

### గిరిజనుల అభిప్రాయాన్ని గౌరవించని ప్రభుత్వాన్ని వ్యతిరేకించండి -ప్రభుత్వ వైఖరికి నిరసనగా జనవరి 20న కలెక్టరేట్ ముట్టడి -ఛలో ఎర్రవరం సభలో గిరిజన సంఘం పిలుపు



చింతపల్లి డిసెంబర్ 30(ప్రభాతవార్త

హైడ్రోపవర్ ప్రాజెక్ట్ రద్దు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచే పోరాటాన్ని నిర్వహించాలని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి అప్పలనరస పిలుపునిచ్చారు. మండలంలోని గొందిపాకల పంచాయతీ ఎర్రవరం గ్రామంలో హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం ఛలో ఎర్రవరం కార్యక్రమాన్ని గిరిజన సంఘం బహిరంగ సభ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆదివాసుల హక్కులను, అభిప్రాయాని గౌరవించని ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ రద్దు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం సభ ద్వారా రద్దు ప్రకటన చేయాలని గిరిజనులు డిమాండ్ చేసినా పట్టించుకోకుండా ఏకపక్షంగా హైడ్రోపవర్ ప్రాజెక్టును అదానిలాంటి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే ప్రభుత్వ మెడలు వంచే విధంగా గిరిజనులు ఉధృతమైన ఉద్యమం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చించే చర్యను వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. గిరిజన సహజ సంపదను దోపిడీ చేసే పాలకవర్గానికి వ్యతిరేకంగా జనవరి 20న నిర్వహించే చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గిరిజనుల పోరాటానికి పాడేరు ఎమ్మెల్యే అరకు ఎంపీలు ప్రజాప్రతినిధులు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక కమిటీ కన్వీనర్ బోనంగి పదల్ మాట్లాడుతూ అనంతగిరి మండలంలో 5,800 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి నిమిత్తం పెదకోట, గుజ్జెలి, చిట్టంపాడుతో పాటు చింతపల్లి మండలంలో ఎర్రవరంలో కూడ హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయడం గిరిజనులను జల సమాధి చేయడమేనన్నారు. గొంది పాకల పంచాయతీ వైసీపీ ఎంపీటీసీ, చింతపల్లి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనుర్జె, గిరిజన సంఘం మండల కార్యదర్శి చిరంజీవి, కొయ్యూరు మండల కార్యదర్శి ఎస్ సూరిబాబు జీకే వీధి మండల కార్యదర్శి దారకొండ ఎంపీటీసీ ఏ బుజ్జిబాబు సత్యనారాయణ నాయుడు, ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక కమిటీ నాయకులు గుడెపు చిన్నారాజు, గోపాలకృష్ణ, రాజు, కృష్ణంరాజు, మంగరాజు, బలన్న, పాల్గొన్నారు.

## ఆర్థిక సమస్యలతో వివాహిత ఆత్మహత్య



యలమంచిలి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఓ వివాహిత తన ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనపై రూరల్ ఎస్సై కె.సన్నిబాబు తెలిపిన వివరాల ప్రకారం యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పెదగొల్లలపాలెంకి చెందిన మినకుర్తి సరోజ(34) అనే వివాహిత ఇంట్లో ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెంది గురువారం చీమల మందును నీటిలో కలిపి త్రాగడంతో భర్త, బంధువులు ఆమెను యలమం చిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన చికిత్సకోసం విశాఖపట్నం కె.జి.హెచ్‌కి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ అర్ధరాత్రి చనిపోయినట్లు తెలి యజేశారు. కాగా మృతురాలికి బాబు, పాప ఉన్నారు. శుక్రవారం మృతురాలి తల్లి ద్వారపూడి వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఎమ్మార్వో కార్యాలయంలో మొరాయిస్తున్న సర్వర్

యలమంచిలి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



మండల తహశీల్దార్ కార్యాలయంలో గత 10 రోజుల నుంచి ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రతీ రోజూ సర్వర్ మొరాయిస్తుండంతో అటు కార్యాలయ సిబ్బంది, ఇటు ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. దీనితో పలు అత్యవసర పనులు ఉండటంతో కార్యాలయ సిబ్బందితో పాటుగా తహశీల్దార్ ఎస్.రాణి అమ్మాజీ సైతం త్వరితగతిన పనులు పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో రాత్రి సమయంలో కూడా తమ విధులను నిర్వర్తించాల్సి ఉంటుంది దీంతో సర్వర్ సమస్యకి సత్వర పరిష్కారం లభిస్తే వివిధ అవసరాల కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులు త్వరగా పరిశీలించి మంజూరు చేసే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సర్వర్ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## మాతా శిశు సేవల బలోపేతానికి వాయిస్ మెసేజ్

పీఎం పాలెం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

వైద్య ఆరోగ్య శాఖలోమాతా శిశు సేవలు బలోపేతం చేయడంలో భాగంగా కిల్కారీ మెసేజ్ విధానం త్వరలో ప్రారంభించనున్నట్లు డిఎంహెచ్‌వో డా.పి.జగదీశ్వరరావు తెలిపారు. ఈ విధానంలో గర్భిణులకు 4వ నెల నుంచి కాన్పు అయిన ఒక సంవత్సరం వరకు వారానికి ఒకసారి వాయిసు మెసేజ్ 01244588000 నెంబరు నుంచి వస్తుందని తెలిపారు. ఏదేని కారణం వల్ల వాయిస్ మెసేజ్ వినలేకపోతే తర్వాత 14423 నెంబరుకు కాల్ చేసి వాట్సప్ మెసేజ్‌ల ద్వారా వినడానికి అవకాశముందని తెలిపారు. ఈ కాల్స్ పూర్తిగా ఉచితమని చెప్పారు. ఈ వాయిస్ మెసేజ్‌ల ద్వారా ముఖ్యంగా నాలుగు అంశాల గురించి సలహాలు సూచనలు డా.అనిత ప్రీ రికార్డెడ్ వాయిస్ మెసేజ్ రూపంలో వస్తుందని తెలిపారు.

## సాంప్రదాయత ఆధునికత ప్రదర్శన


పీఎం పాలెం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

సాంప్రదాయత నుండి ఆధునికత వరకు ఫ్యాషన్ ప్రపంచానికి అద్దంపట్టే విస్తృత శ్రేణి డిజైనర్స్ ఫ్యాషన్ల సూత్రా నగరంలోని నోవాటెల్ హోటల్ నందు జనవరి 2,3, తేదీలలో వస్త్ర ప్రదర్శన అమ్మకాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివిధ రంగాలకు చెందిన ప్రఖ్యాత డిజైనర్స్ తాము రూపొందించిన ప్రత్యేక దుస్తుల అలంకరణల విన్నూతమైన ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంటాయని, నిర్వాహకులు తెలిపారు.

## పట్టాదారులకు కో-ఆపరేటివ్ బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి

### సర్పంచులు విరోజీ నాగరాజు, పాంగి కృష వంశీ

గూడెంకొత్తవీధి డిసెంబర్ 30 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి కోపరేటివ్ బ్యాంక్ నుండి పట్టాదారులకు లోన్లు మంజూరు చేయాలని జర్రెల సర్పంచ్ వీరోజి నాగరాజు, పెదవలస సర్పంచ్ పాంగి కృష్ణవంశీ జిల్లా సహకార బ్యాంకు అధికారులను కోరారు. జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ కిముడు సీతారామరాజు, పాడేరు డిసిసిబి అసిస్టెంట్ మేనేజర్ అత్తిలి శ్రీనివాసరావులను సర్పంచులు వీరోజి నాగరాజు, పాంగి కృష్ణవంశీ కలసి రైతు పట్టాలకు రుణాలు మంజూరు చేయాలని పాత పట్టాలకు కోపరేటివ్ బ్యాంకు నుండి లోన్లు ఇవ్వటం లేదని గూడెంకొత్తవీధి మండలంలో ఈ పాస్ బుక్కులు ఇవ్వలేదు కనుక పట్టాలను పరిగణలోకి తీసుకొని రుణాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులకు కూడా కోఆపరేటివ్ బ్యాంకు నుండి లోన్లు మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రీమల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి ఉపాధ్యక్షుడిగా బాధ్యత భాగ్యలక్ష్మి ఇచ్చిన బహుమానం



### ఏఎంసి ఉపాధ్యక్షుడు అరకు ఇర్మియా

గూడెంకొత్తవీధి డిసెంబర్ 30 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్‌గా దామనాపల్లి పంచాయతీ కట్టుపల్లి గ్రామానికి చెందిన అరుకు ఇర్మియా నేడు డిసెంబర్ 31న ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆయన మీడి యాతో మాట్లాడుతూ గడిచిన రెండు దపాలుగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి యొక్క చొరవతో చింత పల్లి మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించటం జరిగిందని, మళ్లీ నా మీద నమ్మకంతో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తిరిగి ఏఎంసీ ఉపాధ్యక్షునిగా నాకు పదవిని కేటాయించటం ఆనందంగా ఉందని, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎంపీ మాధవికి రుణపడి ఉంటానని అరకు ఇర్మియా అన్నారు. అనుక్షణం గిరిజనుల అభివృద్ధి సంక్షేమం కోసం పరితపించే ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సహకారంతో ఏఎంసీ చైర్మన్ కొప్పు రాజులమ్మ ఆధ్వర్యంలో ఏఎంసి అభివృద్ధికి, సక్రమంగా నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

## సిగినాపల్లి గ్రామంలో భూమి రీ సర్వే పూర్తి

గూడెంకొత్తవీధి డిసెంబర్ 30 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయితీ సిగినాపల్లి గ్రామంలో జగనన్న భుహక్కు భూ సర్వే కార్యక్రమంలో భాగంగా భూమి రీ సర్వే శుక్రవారం నాటితో సిగినాపల్లి గ్రామంలో రీసర్వే పూర్తి చేయటం జరిగిందని స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ తెలిపారు. భూహక్కు దారులు తమ భూమికి సర్వే చేయించి సక్రమ మైన రికార్డులు పొందాలని సర్పంచ్ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో పద్మ, సచివాలయం సర్వేయర్ బుజ్జిబాబు, గబులంగి కృష్ణారావు, సర్వేయర్లు అధికారులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ట్రోఫీలు అందజేత



ఆనందపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ భీమిలి బ్లాక్ ఆధ్వర్యంలో పొడుగుపాలెంలో జరిగిన ఆటల పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. జాతీయ యువ వాలంటీర్ లొడగల అచ్చిబాబు, తాగుబోతు శంకర్ సారధ్యంలో జరిగిన కార్యక్రమంలో వాలీబాల్ కబాడీ లాంగ్ జంప్ రన్నింగ్ తదితర పోటీలు నిర్వహించారు. ఎన్.వై.కే.ఎస్ జిల్లా యువ అధికారి గొరెల ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ యువతి యువకుల ప్రతిభను వెలికి తీయడానికి నెహ్రూ యువ కేంద్రం ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా వాలీబాల్ పోటీలో ప్రథమ బహుమతి బోయిపాలెం, ద్వితీయ బహుమతి పొడుగుపాలెం, కబ్బడి పోటీలోప్రథమ బహుమతి చందక.ఏ, ద్వితీయ బహుమతి చందక.బి లాంగ్ జంప్‌లో బంటుబిల్లి జగదీశ్ ప్రథమ స్థానం, వరహనరసింహ ద్వితీయ స్థానం, బంటుపల్లి వంశీ తృతీయ స్థానం, గెలుపొందిన వారికి బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో చక్రవర్తి, లీలాప్రసాద్, తారకేష్, బంగారాజు, వంశీ, ప్రభు, జగదీష్, అనూప్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ క్యాలండర్ డైరీ ఆవిష్కరణ

ఆనందపురం డిసెంబర్ 30 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆనందపురం మండల శాఖ ఆధ్వర్యంలో ఆనందపురం మండల ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్లను డైరీలను పదో తరగతి టెస్ట్ పేపర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మజ్జి వెంకట్రావు, యూటీఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరావు, కోశాధికారి బిఆర్ అంబేద్కర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బిఎన్‌వి కిరణ్ కుమార్ కె.వి.రామ సత్యనారాయణ, పి దేవానంద్ రాజ్, వై.అప్పారావు, మరిడయ్య ఎం రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన పెన్షన్ దారులకు న్యాయం



భీమునిపట్నం,డిసెంబర్, 30, ప్రభాతవార్త

ఇటీవల ప్రభుత్వం పెన్షను దారులలో కొందరిని అనర్హులుగా ప్రకటించడం జరిగిందని తీసివేసిన వారిలో అర్హత కలిగిన పెన్షన్ దారులు తగు ఆధారాలు చూపించినట్లయితే అర్హులుగా చేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పారని ఈ విషయంపై భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు పలు మార్లు సమావేశాలు ఏర్పాటు చేసి పెన్షన్లు తీయకుండా వారికి న్యాయం చేస్తామని సచివాలయ సిబ్బందికి, వాలంటీర్స్‌కి, వైఎస్‌ఆర్సిపి నాయకులకు పలుమార్లు మీటింగ్లు పెట్టి ప్రతి ఒక్కరిని కూడా అర్హులుగా చేయమని చెప్పడం జరిగిందని ఈ విషయమై శుక్రవారం వైఎస్‌ఆర్సిపి 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు, సచివాలయ కన్వీనర్ వాసుపల్లి కొండబాబు ఆధ్వర్యంలో పెన్షన్ దారులతో ఎగువపేట, స్మిత్ స్ట్రీట్ సచివాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మీ పెన్షన్లు మీకు వస్తాయని చెప్పి వారికి భరోసా ఇచ్చారు. ఈ విషయంపై పెన్షన్ దారులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఎడ్మిన్ బి.పి.నాయుడు, వెల్ఫేర్ పరమేశ్వర్, సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## మృతుని రాంబాబుకి నష్టపరిహారానికి డిమాండ్ : పిట్టా సురేష్

భీమునిపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త



మున్సిపాలిటీ వాహనం గుద్దడం వల్ల ప్రమాదానికి గురై చనిపోయిన బవిరిశెట్టి రాంబాబు(42) కుటుంబానికి రూ.20 లక్షలు నష్టపరిహారం, వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి మున్సిపాలిటీలో ఉద్యోగం కల్పించాలని తెదేపా విశాఖ పార్లమెంటరీ సెక్రటరీ పిట్ట సురేష్ డిమాండ్ చేశారు. జీవీఎంసీ భీమునిపట్నం జోనల్ ఆఫీస్ పరిధి చిట్టివలస ప్రాంతంలో ఈ నెల 26న చెత్తను సేకరించే మున్సిపాలిటీ లారీ రోడ్డుపై నడిచి వెళ్తున్న బవిరిశెట్టి రాంబాబును లారీడ్రైవరు సెల్‌ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా లారీను నడుపుతూ తొక్కించడం జరిగిందని ఈ ప్రమాదంలో రాంబాబుకు రెండు కాళ్లు, ఒక చెయ్యి విరిగి స్థానిక అనిల్ నీరుకొండ ఆసుపత్రిలో వైద్యం జరుగుతుండగా నిన్న ఉదయం సుమారు రెండున్నర గంటలకు ఆసుపత్రిలో చనిపోయాడని రజక వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉన్న రాంబాబుకు భార్య గౌరీ, ఇద్దరు కుమార్తెలు (తిరుమల, జ్యోతి) ఉన్నారని కార్పొరేషన్ వాహనం గుద్దడం వల్ల ప్రమాదం జరిగి వైద్యం చేయించుకుంటున్న రాంబాబును పరామర్శించడానికి గాని, ఆరోగ్య పరిస్థితిని సమీక్షించడానికి మున్సిపల్ అధికారులు గానీ, ఉద్యోగులు గాని రాకపోవడం అమానవీయమని కనీసం ఆ వ్యక్తి మరణించిన వార్త తెలిసినా కూడా ఆ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపేందుకు అయినా రాకపోవడం, ఆ కుటుంబాన్ని రోడ్డున వదిలేయడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని ఆ కుటుంబానికి నష్టపరిహారాన్ని ఇచ్చి తప్పుని దిద్దుకోవాలని పిట్ట సురేష్ అన్నారు.

## హెరాబెన్ మృతికి సి.జె.ఎమ్. కాంగ్రెస్ కార్మిక సంఘం నివాళి

భీమునిపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్ర మోదీతల్లి హెరాబెన్ 1923లో గుజరాత్‌లో జన్మించారు. ఆమెకు 5గురు సంతానం, ప్రధానినరేంద్ర మోదీ 3వ సంతానం, వారి జీవితం ఒడిదుడుకులతో సాగిందని పిల్లలు చిన్న వయసులోనే ఉండగానే భర్త మరణించారని ఆమె అనేక కష్టాలు పడి పిల్లలను పెంచిందని 2022, జూన్ 3న 100రోజులు పూర్తి అయ్యాయని పిల్లలను విలువలతో పెంచినందువలన, నరేంద్ర మోదీ, భారత ప్రధానిగా అవడానికి ఆమె కారణమని, అనేక సందర్భాల్లో నరేంద్ర మోదీ చెప్పారన్నారు. ఆమె పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకుంటున్నామన్నారు. యూనియన్ అధ్యక్షులు జె.వి.కైలాష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దల్లి అప్పలరెడ్డి, జనరల్ సెక్రెటరీ, ఎమ్. ఆదినారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు గోండేలా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన సమస్యలపై స్పందించకుంటే చర్యలు :జిల్లా కలెక్టర్

పాడేరు, డిసెంబర్ 30,ప్రభాతవార్త



స్పందనలో అందిన సమస్యలపై స్పందించని అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, స్పందన ఫిర్యాదు అందిన వెంటనే విచారణాధి కారిని నియమించి ఫిర్యాదుపై విచారణ నిర్వహించాలని, ఫిర్యాదుపై సకాలంలో విచారణ పూర్తి చేసి పరిష్కరించాలని, పరిష్కరించిన చర్యలు గూర్చి ఫిర్యాదుదారుకి తెలి యజేయాలని, తీసుకున్న చర్యలను ఫోటోలు తీసి వెబ్సైటులో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సహేతుకమైన కారణం లేకుండా ఏ ఒక్క దరఖాస్తుని తిరస్క రించ రాదని, తింస్కరణకు గల కారణాన్ని తెలియజేస్తూ దరఖాస్తుదారుకి ఎండార్స్‌మెంట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాల కృష్ణ, జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఓటు ద్వారా బుద్ధి చెబుతాం

మాడుగుల డిసెంబరు 30 ప్రభాతవార్త

ప్రశ్నించే వారిని అణగ తొక్కుతామంటే చూస్తూ ఊరుకునేది లేదని ఓటు ద్వారా బుద్ధి చెబుతా మని మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు మండిపడ్డారు. శుక్రవారం నర్సీపట్నం విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభకు వెళ్లి వివిధ సమస్యలపై నిరసన తెలియజేస్తామని భావించిన ప్రభుత్వం ముందస్తుగా తమను ఇళ్ల వద్ద అరెస్ట్ చేయడం అన్యాయమని అన్నారు. ఇలాంటి విధానాలకు వైఎస్ఆర్ పార్టీ స్వస్తి పలకాలని హితవు పలికారు.

## వాహన వేలం ద్వారా ఐదు లక్షల ఆదాయం

మాడుగుల డిసెంబర్ 30 ప్రభాతవార్త



మాడుగుల ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కార్యాలయం పరిధిలో గతంలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు శుక్రవారం ఎస్ఈబి కార్యాలయం ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించారు. మొత్తం 18 వాహనాలకు వేలం నిర్వహించగా ఐదు లక్షల ఇరవై తొమ్మిది వేల 112 రూపాయలు ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. అనకాపల్లి ఇఏఎస్ రవికుమార్ పర్యవేక్షణలో మాడుగుల ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ ఎస్ సింహాద్రి, ఎస్సై కే హనుమంతు ఈ వేలంపాట నిర్వహించారు. మొత్తం 34 మంది ఈ వేలంపాటలో పాల్గొనగా 17 ద్విచక్ర వాహనాలు ఒక ఆటో వేలం వేశారు. ముందుగా ఒక్కొక్కరి నుంచి ఐదు వేల రూపాయలు చొప్పున ముందస్తు డిపాజిట్ స్వీకరించారు. అనంతరం పాట పాడిన వారు మినహా మిగిలిన వారికి ముందస్తు డిపాజిట్ రుసుము తిరిగి చెల్లించారు. పాట పాడినవారు పాడిన నగదు తో పాటు జీఎస్టీని అదనంగా కలుపుకొని నగదు అందజేశారు ఈ పాటను తొలగించేందుకు అనేకమంది గ్రామస్తులు చేరుకున్నారు.

## కింతాడలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి



మాడుగుల డిసెంబర్ 30 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దేవరాపల్లి మండలం బోయిల కింతాడ గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో రచ్చబండ, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. టిడిపి నాయకులు ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ ఇన్‌చార్జి పివిజి కుమార్, మండల టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికే సాదర స్వాగతం పలికిన బూడి

మాడుగుల డిసెంబరు 30 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సాగర స్వాగతం పలికారు. శుక్రవారం అనకాపల్లి జిల్లా నర్సీపట్నం విచ్చేసిన ముఖ్యమంత్రిని ఉప ముఖ్యమంత్రి హెలిపేడ్ వద్ద పుష్పగుచ్చం అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రితో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తదుపరి కుమార్తె అనురాధతో కలిసి ముఖ్యమంత్రికి జ్ఞాపిక అందజేశారు.

## మాడుగుల నుంచి సింహాచలం కొండపైకి బస్సు ఏర్పాటు

మాడుగుల డిసెంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తర్వాత ఈ నెల 31వ తేదీ నుంచి మాడుగుల మండల ప్రజల సౌకర్యార్థం మాడుగుల నుండి సింహాచలం కొండపైకి నేరుగా ఆర్.టి.సి. బస్సు సౌకర్యాన్ని కల్పించినట్టు ఉపముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం శుక్రవారం సాయంత్రం తెలిపింది. ఈ బస్సులు మాడుగుల నుండి సింహాచలం కొండ పైకి ఉదయం 6.00, 9.15 గంటలకు, మధ్యాహ్నం 1.40, 3.10 గంటలకు, అలాగే సింహాచలం కొండపై నుండి మాడుగుల వరకు ఉదయం 7.10, 11.25 గంటలకు, మధ్యాహ్నం 1.00, 3.55 గంటలకు, సాయంత్రం 5.05 నిమషాలకు బస్సులో రాకపోకలు సాగిస్తాయని కాబట్టి మాడుగుల ప్రాంత ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించు కోవలసినదిగా కోరారు. ఇందుకు మాడుగుల ప్రజలు ఉప ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు.

## ఎం.గదబూరులో మేలుకొలుపు

మాడుగుల డిసెంబర్ 30 ప్రభాతవార్త



ధనిర్మాసంలో నిర్వహిస్తున్న మేలుకొలుపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తెల్లవారు జామున ఎం.గదబూరులో మేలు కొలుపు కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 5గం. నుండి మాడుగుల పురవీధుల గుండా గడబురు గ్రామం వరకు ఈ మేలుకొలుపు కార్యక్రమం సాగింది. గదబూరు గిరిజనులతో పాటు నిర్వాహక ప్రతినిధులు పుట్ట బలరాం బలిరెడ్డి అప్పల రాజు గల్లా సురేష్ సిహెచ్ జగన్ సాధన శ్రీను తాడి కొండజి వై లక్ష్మి జి.దేవి కే.శ్రీను మాస్టర్ బి.జ్యోతి గణేష్ కోలనీ కొబ్బరితోట వీధి గవరవీధిలకు చెందిన పిల్లలు, పెద్దలు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో ఆరోగ్య కార్యకర్తలను నియమించండి

### ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అభ్యర్థించిన పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు, డిసెంబర్30,ప్రభాతవార్త





ఇటీవల కాలంలో దీర్ఘకాలిక వ్యాధులు కావచ్చు.... వివిధ అనారోగ్య సమస్యలు వల్ల కావచ్చు.... కారణం ఏదైనా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు వరుస మరణాలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పాడేరు శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి శుక్రవారం నివేదించారు. వెంటనే ఆశ్రమ పాఠశాలలో ఆరోగ్య కార్యకర్తలు నియమించాలని ముఖ్యమంత్రికి విన్నవించారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలోని వైద్య కళాశాల ప్రారంభోత్సవం, తాండవ -ఏలేరు కాలువ అనుసంధానం, ఆధునికికరణ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కలిశారు. హెలిప్యాడ్ వద్దకు వెళ్లి పుష్పగుచ్చం అందజేసి ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం జగన్మోహన్ రెడ్డితో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మ పాడేరు నియోజకవర్గం, అల్లూరి సీతారామరాజు జిల్లాకు సంబంధించినటువంటి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నివేదించారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో వివిధ కారణాల వల్ల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు మృత్యువాత పడటంపై ఆయనకు సవివరంగా వివరించారు. గతంలో ఆరోగ్య కార్యకర్తల ఉండడం వల్ల పాఠశాలలో ప్రాథమిక చికిత్స, ఎప్పటికప్పుడు మెడికల్ చెక్ అప్‌లు జరిగేవని, నేడు వారు లేకపోవడం వల్ల విద్యార్థుల అనారోగ్య సమస్యలను ప్రాథమిక దశలో గుర్తించలేకపోతున్నారని సీఎంకి వివరించారు. ముందుగానే గుర్తించినట్లయితే మరణాలు సంభవించే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని ఆమె జగన్‌తో చెప్పారు. వెంటనే ఆశ్రమ పాఠశాలలో ఆరోగ్య కార్యకర్తలను నియమించాలని ముఖ్యమంత్రి జగన్‌ని కోరారు. దీనికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పాడేరు శాసనసభ్యులు భాగ్యలక్ష్మి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పాడేరు నియోజకవర్గంలోనూ అల్లూరి సీతారామరాజు జిల్లాలోనూ గిరిజన ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆయనకు నివేదించారు. గిరిజన ప్రాంతంలో తాజాగా తలెత్తిన సమస్యలపై సీఎం వద్ద ప్రస్తావించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై లభిస్తున్న స్పందన, ప్రజలు తనదృష్టికి తీసుకొస్తున్న సమస్యలపై ముఖ్యమంత్రి జగన్‌కు ఎమ్మెల్యే వివరించారు. అనంతరం వైద్య కళాశాల ప్రారంభోత్సవ సభలో వైయస్ జగన్మోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.

## అరకు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సివేరి సోమ ఘననివాళి

### సోమ ఆశయ సాధనకు కృషి చేద్దాం: మాజీ మంత్రి కిడారి



పాడేరు, డిసెంబర్30,ప్రభాతవార్త

పాడేరు తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అరకు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సివేరి సోమ జయంతి సందర్భంగా సోమ చిత్ర పటానికి నివాళి అర్పించి కాసేపు మౌనం పాటించి జోహార్ సోమ అమర్ రహే అమర్ రహే అంటూ నినాదాలు చేసిన అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సోమ మన మధ్య లేకపోవటం చాలా బాధాకరమని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేసి ఆయన ఆశయాలను సాధించాలని గిరిజన ప్రాంతంలో ఆయన చేసిన అభివృద్ధి మరిచిపోలేనిదని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి వెంకటరమణ రాజు, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి గూడ వైస్ ప్రెసిడెంట్ రాంబాబు, వార్డు మెంబర్ రాంబాబు, అరకు నియోజకవర్గ ఐటీడీపి కో కన్వీనర్ శివ సాగర్, మురళి పాల్గొన్నారు.



## విశాఖలో సీఎం జగన్‌కు ఘన స్వాగతం పలికిన నగర మేయర్, మంత్రి అమర్, డిప్యూటీ సీఎం బూడి



# అన్ని విధాలుగా నర్సీపట్నం అభివృద్ధి

▸▸రూ. 986 కోట్లు పనులకు సీఎం శంకుస్థాపన ▸▸అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం జోగినాథునిపాలెంలో నర్సీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాల, తాండవ ఏలేరు ఎత్తిపోతల పథకం కాలువల అనుసంధాన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన సీఎం వైస్ జగన్ ▸▸బహిరంగ సభలో ప్రజల నుద్దేశించి ప్రసంగించిన సీఎం





11లో





## పారిశ్రామిక ప్రగతికి చిరునామా ఏపీ

- లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు - ఫిబ్రవరిలో కొత్త ఇండస్ట్రీయల్ పాలసీ - ఎగుమతులలో ఏడవ స్థానం నుంచి నాలుగో స్థానానికి ఎదిగాం- జనవరిలో భోగాపురం ఎయిర్పోర్ట్‌కు శంకుస్థాపన : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ వెల్లడి



విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

రాష్ట్రంలో గత ప్రభుత్వాలేవీ పట్టించుకోని పారిశ్రామిక రంగానికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఊతమిచ్చిందని తద్వారా పారిశ్రామిక ప్రగతికి ఏపీ చిరునామాగా మారిందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ వెల్లడించారు. స్థానిక సర్క్యూట్ హౌస్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడచిన మూడేళ్లలో రాష్ట్రంలో 73 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులతో 21 భారీ అతి భారీ పరిశ్రమలు తీసుకువచ్చామని మిగతా11లో

### ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీగా
## ఎస్ఆర్ గోపినాధ్‌రెడ్డి ప్రమాణస్వీకారం

-అనంతరం ఏపీ రాష్ట మేరీటైం బోర్డు చైర్మన్ కాయల



విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

వైఎస్సార్ ఏసిఏ-విడిసిఏ క్రికెట్ స్టేడియం ఛాంబర్ లో ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ సెక్రటరీగా ఎస్ఆర్ గోపినాధ్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన శుభసందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి.

## ఆడారి తులసిరావును కలిసి పరామర్శించిన ధూళిపాళ్ల నరేంద్ర



విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

ప్రకాశం జిల్లా సంఘం డైరీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్లనరేంద్ర శుక్రవారం హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో వైద్యంపొందుతున్న విశాఖ డైరీ చైర్మన్ ఆడారి తులసిరావు ని కలిసి పరాయర్శించారు. తదనంతరం విశాఖ డైరీ ట్రస్ట్ చైర్మన్ ఆనంద్ బాబు ని కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ధూళిపాళ్ల మిగతా11లో

## అట్టహాసంగా రాష్ట్రస్థాయి హాకీ అండర్-19 పోటీలు ప్రారంభం

క్రీడలను ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు-పట్టుదల ఉంటే ఏదైనా మన సొంతమే : నాగిరెడ్డి తోట

నక్కపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి బాలుర హైస్కూల్‌లో శుక్రవారం రాష్ట్ర స్థాయి హాకీ అండర్-19 హాకీ పోటీలు వందలాది మంది క్రీడాకారులు నడుమ అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆడేందుకు ఎస్‌జిఎఫ్-యు-19 మిగతా11లో





## "గ్రేహౌండ్స్" స్థలం గోల్‌మాల్!

- 50 ఎకరాలపై "గనుల" కన్ను- మంత్రికి దాసోహం అంటున్న గనులశాఖ అధికారులు




గోపాలపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

పటిష్ట రక్షణ వ్యవస్థగా పేరు గాంచిన గ్రేహౌండ్స్ విభాగం భూమికే 'రక్షణ'కరువయిపోతోంది... అధికారమదమెక్కిన మంత్రి అడుగులకు మడుగులొత్తుతున్న గనుల శాఖ అధికారులు ప్రభుత్వ శాఖకే పంగనామాలు పెడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి... ప్రయివేటు వ్యక్తులకు గ్రావెల్ తవ్వకాల రూపంలో కట్టబెట్టేందుకు పావులు చకచకా కదుపుతున్నారని, ఈ వ్యవహారంలో భారీ మొత్తం చేతులు మారాయన్న ఆరోపణలు వివస్తున్నాయి... దొడ్డిదారిన దండుకున్న అధికారులు ప్రజాభిప్రాయ సేకరణకు తెరలేపడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.


గ్రేహౌండ్స్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు విశాఖ జిల్లా ఆనందపురం మండలం జగన్నాధపురం గ్రామం సర్వే నంబరు 1లో 385 ఎకరాలను నాలుగేళ్ళ క్రితం కేటాయించారు. 219 కోట్ల భారీ అంచనాలతో కేంద్రాన్ని అన్ని వసతులతో నిర్మించేందుకు ప్రతిపాదించారు. ఈ కోవలో భాగంగా 2018 సంవత్సరంలో కేంద్రం 9.08 కోట్లు కూడా మంజూరు చేసింది. రెండేళ్ళ క్రితం 143 ఎకరాలను గ్రేహౌండ్స్ అదనపు డిజిపి పేరిట సేకరించారు. కొందరు ఆక్రమణదారులు, డీ పట్టా దారుల అధీనంలో వున్న మిగిలిన భూమిని స్వాధీనం చేసుకునేందుకు సన్నాహాలు చేపడుతున్నారు. గతంలో ఇదే భూమిలో క్వారీ తవ్వకాల కోసం నలుగురు వ్యక్తులు ధరఖాస్తు మిగతా11లో

## నర్సీపట్నం టిడిపి, జనసేన నాయకుల అరెస్ట్‌ను ఖండించిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్, మాజీ మంత్రి అయ్యన్న



అనకాపల్లి/నర్సీపట్నం, డిసెంబర్ 30, (ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజక వర్గంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పర్యటన నేపధ్యంలో తెలుగుదేశం నాయకులను, కౌన్సెలర్లను రాత్రి నుంచి కూడా ముందస్తు అరెస్ట్‌లు చేస్తున్నారు. ఇందులో భాగంగా నర్సీపట్నం జడ్పీటిసి శుక్ల మిగతా11లో



సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు

## గజ వాహనంపై స్వామివారి తిరువీధి సేవ

నక్కపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం ఉపమాకక్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయంగజ వాహనంపై స్వామివారి తిరువీధిసేవ ఘనంగా జరిగింది. ఉభయదేవేరులతో ఉన్నస్వామివారు గజవాహనంపైన గోదాదేవి అమ్మవారు పల్లకీలోనూ మాఢవీధుల్లో ఊరేగుతూభక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయంలో తిరుప్పావై 15వరోజు ఎల్లేఇళంగిళియే పాశురంతో ప్రత్యేక నీరాజన మంత్రపుష్పాలతో అమ్మవారికి విన్నపం చేసారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీచేసారు. అంతకు ముందు ఆలయంలో స్వామివారికి ప్రత్యేకపూజలు నిత్యహోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయప్రధానఅర్చకులుగొట్టుముక్కలవరప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు,సందూరివెంకటరాజగోపాలాచార్యులు, దేవస్థానం సిబ్బంది గురవయ్య, టిటిడి విజిలెన్సుసిబ్బందికుమార్, శ్రీవారి సేవకులు గ్రామాలకు చెందిన నున్నసుభాష్, సిద్దాబత్తుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలప్రజల సంక్షేమానికి అభ్యున్నతికి టిడిపి హయాంలో పెద్దపీట-పెదిరెడ్డి చిట్టిబాబు



పాయకరావుపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా అన్నివేళలా అన్ని వర్గాలప్రజలసంక్షేమానికి అభ్యున్నతికి అవిరామంగా కృషిచేస్తుందని పాయకరావుపేట మండలపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు అన్నారు. శుక్రవారం ఈ సంధర్బంగా పేటలో పార్టీ నాయకులుకార్యకర్తలతో జరిగిన ప్రత్యేకసమావేశంలో చిట్టిబాబు మాట్లాడారు. ఇప్పటికే ఇదేంకర్మం మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టి ప్రజాసమస్యల పరిష్కారంకోసం కృషిచేస్తున్నట్లుతెలిపారు. యువగళం కార్యక్రమం చేపట్టి పెద్దఎత్తున యువతను సమీకరించి వారికి అండగానిలబడేలా ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలోఅన్నివర్గాలప్రజలు ఇబ్బందులకు వివక్షకు నిర్లక్ష్యానికి గురవుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని పరిశ్రమలు పొరుగురాష్ట్రాలకు తరలిపోయినట్లు తెలిపారు. పెట్టుబడులుపెట్టడానికి పారిశ్రామిక వేత్తలు ఎవరూ ముందుకు రావడంలేదని మరోవైపు ఉపాధిలేనిరాని నిస్పృహల్లో యువత కొట్టుమిట్టాడుతున్నారన్నారు. అనంతరం టిడిపి రాష్ట్రమహిళాఅధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆదేశాలమేరకు కందుకూరిగ్రామంలో జరిగినబహిరంగసభ తొక్కిసలాట ఘటనలో టిడిపి నాయకులు ప్రాణాలు కోల్పోయిన కారణంగా వారిఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ కొవ్వొత్తులు వెలిగించి మౌనంపాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, యాళ్ళవరపు లజాబు, లెక్కలగోవింద, పల్లావిలియంకేరి, చింతకాయల రాంబాబు, కంకిపాటివెంకటేశ్వ రరావు, కాశీవిశ్వనాథం, గుల్లానాగరాజు, పద్మా, వేములపూడి అప్పారావు, శ్రీరాంపురం గ్రామసర్పంచ్ గారాకృష్ణప్రసాద్, వెంకటనగరం గ్రామసర్పంచ్ వంకాయల, ఆది, కట్టాశీను, టిడిపిచిక్కాలశ్రీను, కీర్తిసీతారామ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధావతారంలో శ్రీపాండురంగడు

పాయకరావుపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త



పాయకరావుపేట శ్రీరాధారుక్మిణీసమేత శ్రీపాండు రంగదేవస్థానంలో ధనుర్మాసవ్రతమహోత్సవాలను పురస్కరించుకుని స్వామి దశావతారాలలో భాగంగా 15వ రోజు శుక్రవారం బుద్ధావతారంలోఅలంకరించిన శ్రీపాండురంగడ్ని భక్తులు విశేషంగా దర్శించు న్నారు. దేవస్థానం ఇవో నరిశేవెంకటాద్రి ఆదేశాలు సూచనలతో ప్రధానఅర్చకులు యియ్యుణ్ణి కృష్ణస్వామి ఇందుకు సంభందించి

## సర్పంచ్ కుమారుడు సమావేశంలో రభస సృష్టించారంటూ మహిళా పోలీసుకు మెజార్టీ వార్డు సభ్యులు ఫిర్యాదు

### సమావేశం వాయిదావేసిన కార్యదర్శి గోవిందు

పాయకరావుపేట రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం కుమారపురం గ్రామంలో జరిగిన పంచాయితీ సమావేశంలోసర్పంచ కుమారుడు రామకృష్ణ మద్యంసేవించి దుర్భాషలా డినట్లు పేర్కొంటూ 8మందిమెజార్టీ వార్డుసభ్యులు మహిళాపోలీస్ శిరీషకు ఇచ్చిన ఫిర్యాదుచేసారు. ఈఘటనలతో పంచాయితీసమావేశం వాయిదావేసినట్లు కార్యదర్శి గోవిందు తెలియచేసారు. వివరాలలోనికి వెళితేమండలంలోని కుమారపురంగ్రామ సచివా లయంలో శుక్రవారం పంచాయితీ సమావేశం ప్రజాసమస్యలు చర్చించి వాటిని తీర్మానం చేసేందుకు సర్పంచ్ పిగోవిందమ్మ, ఉపసర్పంచ్అలాగే వార్డుసభ్యులు హాజరయ్యారు. వీరితో పాటుగా సచివాలయ సిబ్బంది ఉన్నారుఅయితే సర్పంచ్ గోవిందమ్మ కుమారుడు రామకృష్ణ ప్రోటోకాల్ నిబంధనలు ఉల్లఘించిసమావేశంలోకి వచ్చి కూర్చున్నారు. వార్డుసభ్యులను రామకృష్ణతోటికి వచ్చిన్నట్లు ఇష్టానుసారంగా దుర్భాషలాడటంతో సమావే శంలో పాలకవర్గసభ్యులు తప్ప ఎవరూ ఉండరాదని తక్షణం రామకృష్ణను బైటకుపంపించివేయాల్సిందిగా ఉన్న10మంది వార్డుసభ్యులలో 8మంది మెజార్టీ సభ్యులు అభ్యంతరం చెప్పారు.కార్యదర్శి గోవిందు కూడా ప్రోటోకాల్ నిభందనలను పాటించి బైటకు వెళ్ళిపోవాలని రామకృష్ణకుసూచించారు. దీంతో పంచాయితీ సమావేశాన్ని వాయిదావేసినట్లు కార్యదర్శి గోవిందు తెలియచేసారు. పంచాయితీసమావేశం జరుగుతుండగా సర్పంచ్ కుమారుడు రామకృష్ణ సమావేశం లోనికి వచ్చిదుర్భాషలాడటంతోనేనట్లు మక్కాకరన్నతిల్లి, దిచ్చిత, రావాడగోవిందరెడ్డి, నీలాపువు హేశ్వరరెడ్డి, నీలాపురుమురుతుచిరెడ్డి, పొక్కాలిరజ్యాం, పొక్కాయం, కోడుక్కారుడయ్యమ్మ,8మంది మెజార్టీ వార్డుసభ్యులు వీరంతా మహిళా పోలీస్ శిరీషకు ఫిర్యాదుచేసారు. ఈ విషయంపైవివరణ జరిపింది చర్యలు తీసుకోవలసిందిగా ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదిలాఉండగా ఇటీవలే ప్రభాతవార్త పాయ కరావుపేట మండలంలో ప్రోటోకాల్ పాటించడం లేదంటూ మహిళా పదవులతో మగవాళ్ళు పెత్తందారీతనం చేస్తున్నట్లు వార్తాకథనం వెలుగులోనికి తెచ్చిన విషయం తెలిసిందే.

## కోవిడ్ పరీక్షలు ప్రారంభం



పాయకరావుపేట రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం శ్రీరాంపురం ప్రాథమికవైద్య ఆరోగ్యకేంద్రంలో శుక్రవారం పలువురికికోవిడ్ పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారుల ఆదేశాలమేరకు రాపిడ్ పరీక్షలు చేపట్టినట్లు కాంట్రాక్టుహెల్త్ అసిస్టెంటు మలేరియా ఇంచార్జినోడల్ ఆఫీసర్ పిఎన్‌విఎస్ ప్రసాద్ తెలిపారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా మాస్కుధరించాలని శానిటైజర్ వినియోగించాలని సామాజికదూరం వంటి కోవిడ్‌నిభందనలను తప్పక పాటించాలన్నారు. కోవిడ్‌మహమ్మారి బారిన పడకుండా పిల్లలకు మాస్కులుధరింపచేయాలని అలాగే కోవిడ్ నిభందనలను పాటింపచేయాలని ప్రసాద్ సూచించారు.

## శ్రీరాంపురం పిహెచ్‌సిపరిధిలో ముగ్గురుకు కరోనాపరీక్షలు

### నెగిటివ్ వచ్చిందంటున్న వైద్యులు

పాయకరావుపేట రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం శ్రీరాంపురం పిహెచ్‌సి పరిధిలో గల గ్రామసచివాలయాల్లో డ్రైడే.డ్రైడే కార్యక్రమం పురస్కరించుకుని శుక్రవారం యాంటీలార్వా ఆపరేషన్ నిర్వహించినట్లు వైద్యాధికారులు పికావ్య, తులసినవీన్ సంయుక్తంగా తెలిపారు.జిల్లావైద్యఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాలమేరకు కరోనా అనుమానిత లక్షణాలు గలముగ్గురువ్యక్తులకు రాపిడ్ యాంటీజెన్ పరీక్షలు నిర్వహించగా నెగిటివ్ వచ్చిందని తెలిపారు.నీరునిల్వఉన్న పాత్రలు, రుబ్బురోళ్ళు, ప్లాస్టిక్ డ్రమ్ములు, టైర్లు, ఫ్రిజ్ వెనుకతొట్టెలుఎయిర్‌కూలర్లు, సిమెంటుగోళాలు, పూలకుండీలు, కొబ్బరిబొండాలు తదితర వాటిల్లోనీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని లేనిచో దోమలు వృద్ధిచెంది తద్వారా డెంగీ, చికెన్‌గున్యా,ఫైలేరియా, మెదడువ్యాపు, మలేరియా జ్వరాలు ప్రభలే అవకాశం ఉందని మలేరియా నోడల్‌ఇంచార్జి పిఎన్‌విఎస్ ప్రసాద్ తెలిపారు.

## ప్రోటోకాల్ పాటించని పంచాయితీలకు నోటీసులు

### ఎంపీడీఓ సాంబశివరావు

పాయకరావుపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త

పంచాయితీలో జరిగే కార్యక్రమాలకు ప్రోటోకాల్ ప్రకారం జరపవలసిన బాధ్యత ఆయాపంచాయితీలఈవోలదేనని ఎంపీడీఓ సాంభశివరావు అన్నారు. ప్రోటోకాల్ మండలపరిషత్‌లో అమలుకాకపోతతాను బాధ్యత వహిస్తానని చెప్పారు. భార్యల పదవుల్లో భర్తల పెత్తందారీతనం అనే శీర్షికప్రభాతవార్తలో గతరోజు బుధవారం వార్తాకథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈవార్తాకథనాన్ని ఎండీఓ దృష్టికి తీసుకురాగా వార్తాకథనాన్ని తాను చదవడం జరిగిందనిముఖ్యమంత్రి ప్రోగ్రాంలో కాస్త బిజీగా ఉండటం వల్ల దానిపై దృష్టిపెట్టలేకపోయానని అన్నారు. పార్టీకార్యక్రమాలు మినహా ప్రతిప్రభుత్వకార్యక్రమంలోనూ ప్రభుత్వమీటింగ్‌లలోనూ ఖచ్చితంగాప్రోటోకాల్ నిభందనలను పాటించి తీరాల్సిందేనని అన్నారు. ప్రోటోకాల్ పాటించాలంటూమండలంలోని అన్నిపంచాయితీలకు నోటీసులు జారీచేయనున్నట్లు చెప్పారు. నోటీసులు జారీచేసిన తర్వాతకూడ పంచాయితీలకు ఈవోలు ప్రోటోకాల్ అమలుచేయకపోతే ప్రత్యేకచర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రోటోకాల్‌కు సంభందించి ప్రభుత్వం ప్రత్యేకంగాజీవోను జారీచేసిందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇటీవల ఆజీవోను ఖచ్చితంగాఅమలుచేయాలని చెప్పారని ఎంపీడీఓ సాంభశివరావు అన్నారు.

## ఆదివాసీ మహాసభను జయప్రదం చేయాలంటూ ర్యాలీ

రాజవొమ్మంగి, డిసెంబరు 30, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ కేంద్రంలో వచ్చే నెల 3 తేదీన జరిగే ఆదివాసీ మహాసభను జయప్రదం చేయాలంటూ సంస్థ డివిజన్ కోఆర్డినేటర్ మామిడి చిన్నారెడ్డి ఆద్వర్యంలో శుక్ర వారం జెడ్డంగిలో ర్యాలీ జరిగింది. కార్యక్రమ ప్లెక్సీ లను ఆవిష్కరించారు. ఆదివాసీ మహాసభ వ్యవస్థాపకులుజైపాల్ ముండా 120 వజయంతి సందరన్భంగా నిర్వహించే ఈసభకు ఆదివాసీ లందరూ తరలిరావాలని చిన్నారెడ్డి కోరుతున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచులు కొంగర మురళీకృష్ణ, సవిరాల చంద్రుడు, యువకులు బుడమ శ్రవణ్, పాతగొలుసుల రమేష్‌బాబు, పలువురు పాల్గొన్నారు.

## పత్రికా విలేకరిపై అసభ్యకరపదజాలంతో మాట్లాడిన వైసీపీ నాయకునిపై ఖండన

పాయకరావుపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ఒకపత్రికా విలేకరిపై ఒరేయ్‌కొజ్జా మగాడివైతే అంటూ అసభ్యపదజాలంతో సంభోదిస్తూనియోజకవర్గ మీడియా తదితర వాట్సాఫ్ గ్రూపులలో ఓ వైసీపీ నాయకుడు పెట్టిన కామెంట్లను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎపియుడబ్ల్యుజె ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రాణా ఫ్రింటమీడియా కార్యదర్శి శ్రీను, అలాగే మాజీనేషనల్ కౌన్సిల్ మెంబర్ జివిడి ప్రసాద్ తీవ్రంగాఖండించారు. బుధవారం సాయంత్రం ఓ వైసీపీనాయకుడు దమ్ముంటే మగాడివైతపాయకరావుపేట మెయిన్‌రోడ్ వార్త వ్రాయరా కొజ్జా అంటూ అసభ్యపదజాలంతోపోసి ్టంగ్‌లను పెట్టడమే కాకుండా ప్రోటోకాల్‌మీద వ్రాసిన వార్త కధనంపై విలేఖరిపైబెదిరింపు ధోరణిలో వ్యవహరించడం మంచిపద్దతి కాదని అన్నారు. ఆవిలేఖరిపై దాడులుజరిగే అవకాశం ఉందని ఆ విలేఖరి చెప్పిన వాఖ్యలు బట్టి తెలుస్తుందని పోలీసులుకూడా విలేకరికి రక్షణ కల్పించాలని విలేకరికి ఎలాంటి హాని జరిగినా ఆ వైసీపీనాయకుడే భాద్యత వహించలని పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

## ఘనంగా దివంగత నేత మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ 57వ జయంతి వేడుక



అరకులోయ, డిసెంబర్ 30, ప్రభాతవార్త:

దివంగత నేత , మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ 57 వ జయంతి వేడుకలు శుక్రవారం అరకులోయ లో ఘనంగా జరిగాయి. దీనిలో బాగంగా ముందుగా స్థానిక సివేరి సోమ ఘాట్ వద్ద ఆయన తనయుడు, టీడీపీ సీనియర్ నేత, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దివంగత నేత సివేరి సోమ కు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సివేరి అబ్రహం మాట్లాడుతూ తన తండ్రి, దివంగత నేత , మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ లేని లోటు పూర్చలేనిదన్నారు. ఆయన మన మధ్యలో లేరన్న విషయాన్ని ప్రజలు ఇప్పటికీ నమ్మలేకపోతున్నారని చెప్పారు. గిరిజన ప్రాంతం అభివృద్ధికి ఎంతో కృషి చేసి ప్రజా హృదయాలను గెలుచుకున్న నేత సివేరి సోమ అని, ఆయన అడుగు జాడల్లో నడుచుకుని, వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి రెహమాన్, దివంగత నేత సోమ తనయుడు సివేరి అబ్రహం, అరకు నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రమేష్, మీడియా కో ఆర్డినేటర్ ధయానిది, వార్డు సభ్యులు కామరాజు, టీడీపీ నేతలు సుందరరావు, డేవిడ్ , తెలుగు యువత నాయకులు మోహన్, నవీన్, రామ్, డేవిడ్, ఆనంద్ , రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరం వేడుకల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి



### లేకుంటే చర్యలు తప్పవు - సిఐ జి డి బాబు

అరకులోయ, డిసెంబర్ 30, ప్రభాతవార్త:

డిసెంబర్ 31 అర్ధరాత్రి మరియు కొత్త సంవత్సరం వేడుకల్లో లాడ్జి లు, అతిధి గృహాల యజమానులు తప్పని సరిగా నిభందనలు పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి డి బాబు హెచ్చరించారు. శుక్రవారం విలేకరులతో సిఐ మాట్లాడుతూ డిసెంబర్ 31 అర్ధరాత్రి మరియు కొత్త సంవత్సరం వేడుకలకు లాడ్జి మరియు రిసార్ట్స్ లలో నిర్వాహకులు తప్పని సరిగా నిభందనలు పాటించాలన్నారు. లాడ్జి మరియు రిసార్ట్స్ లల్లో సౌండ్ సిస్టమ్, అశ్లీల నృత్యాలు, మద్యం సేవించడం, పేకాటలు ఆడడం, మరియు రేవ్ పార్టీలు వంటివి ఏర్పాటు చేయకూడాదని, అలా చేయడం చట్ట ప్రకారం నేరమన్నారు. ఒక వేళ ఎవరైనా నిభందనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఆనందంగా ఉండాలన్నదే పోలీసుల ఉద్దేశ్యమని, ప్రజల రక్షణే పోలీసు ల ప్రధమ కర్తవ్యమని సిఐ జి డి బాబు చెప్పారు.

## ఆర్‌బీకేలో ధాన్యం కేంద్రం ప్రారంభం

చోడవరం, డిసెంబరు 30, ప్రభాతవార్త



చోడవరం బెన్నవరం పీఏసీఎస్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతు భరోసా కేంద్రం ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ మూడెడ్ల మహాలక్ష్మీ, శంకరరావు, మండల వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, దాకిపల్లి సర్పంచ్ పోతల ప్రసాదు, తిమ్మనపాలెం సర్పంచ్ గొర్లి శ్రీనివాసరావు, గన్నవరం సర్పంచ్ కోసం సన్యాసిరావు, సీఈవో రొంగలి చినబాబు, వీఏఏ హరీష్ రైతులు పాల్గొన్నారు. బెన్నవోలు గ్రామ సర్పంచ్ మూడెడ్ల శంకరరావు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం రైతులకు మరింత చేరవతుతుందని రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాల పంపిణీ ఎరువులు పంపిణీ ఈ క్రాఫ్ట్ చేయించడం, అలాగే రైతులకు పెట్టుబడి నిమిత్తం రైతు భరోసా అందించడం మొత్తం వైసీపీ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని అన్నారు. మన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ నేతృత వ్ంలో నియోజకవర్గం దశ దిశలా మంచి అభివృద్ధి చెందుతుందని చెప్పారు.

## పరవాడ ఫార్మాసిటీలో మృతిచెందిన కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలి

చోడవరం, డిసెంబరు 30, ప్రభాతవార్త



పరవాడ ఫార్మాసిటీలో లారస్ కంపెనీలో గ్యాస్‌లీక్ కారణంగా చనిపోయిన కార్మికుల కుటుంబానికి తక్షణమే కోటి రూపాయల నష్టపరిహ్వారం ఇవ్వాలని వారి కుటుంబంలో ఒక వ్యక్తికి ఉద్యోగం ఇవ్వాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ ప్రమాదంలో బాధిత కుటుంబాలు, కార్మిక సంఘాలు వారితో కలిసి సీపీఐ నేత రెడ్డిపల్లి చోడవరం పాత బస్టాండ్ వద్ద శుక్రవారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన కార్మికులకు 50లక్షల రూపాయలు ఇవ్వాలని నిరంతరం ఫార్మాసిటీలో మరియు బ్రాండెక్స్ కంపెనీలో గ్యాస్ లీకేజీ ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని ఈ వరుస ప్రమాదలపై ఉన్నతస్థాయి అధికారులతో విచారణ చేపట్టాలని కోరారు. వరుస ప్రమాదాల్లో ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తోందన్నారు. చోడవరం నియోజకవర్గం నుంచి ప్రతి నిత్యం సుమారు 2వేల మంది కార్మికులు ఫార్మాసిటీలో గల బ్రాండెక్స్ లారస్ తదితర కంపెనీలకు తమ జీవనోపాదికై వెళ్తున్నారు. వారి యొక్క ప్రాణాలతో ఫ్యాక్టరీ యాజమాన్యాలు చెలగాటమాడుతోందని ఉన్నతాధికారులు స్పందించి ఫ్యాక్టరీ యాజమాన్య వైఖరిపై చర్యలు చేపట్టి ప్రమాదాలను నివారించాలని సీపీఐ అప్పలరాజు డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టకపోతే ఎద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బందారు అర్జునరావు, మాణిక్యం, నూకరాజు, దేముడు, శ్రీను, శివ, రాజు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి



గాజువాక, డిసెంబర్30, ప్రభాతవార్త.

నర్సీపట్నం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని స్టీల్ ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ శుక్రవారం కలిశారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేంద్రం పై ఒత్తిడి తేవాలని సొంత గనులు కేటాయించేందుకు కృషి చేయాలని, నిర్వాశితులకు ఉపాధి కల్పించాలని విన్నవించారు. జనవరి 27న ప్రైవేటీకరణ యత్నాలకు నిరసనగా లక్ష మందితో ప్రజా గర్జన నిర్వహించనున్నామని తెలిపారు. అదే విధంగా ఉక్కు ఉద్యోగులకు, అధికారులకు వేతన సవరణ చేసేందుకు కృషి చేయాలని విన్నవించారు.

**విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి ఆలయాన్ని గాజువాక బీజెపి కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు, ఆయన సతీమణి జ్యోతి, కుమార్తె సాహితీ, కుమారుడు చిరుహాసన్‌లు దర్శించుకున్నారు. (గాజువాక, ప్రభాతవార్త)**



## శ్రీవారి స్వరార్చన ఆహ్వానపత్రికలు విడుదల

గాజువాక, డిసెంబర్30, ప్రభాతవార్త.



షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలో ఎస్‌వీఎస్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతీ ఏటా నిర్వహించే శ్రీవారి స్వరార్చన, శ్రీనివాస కళ్యాణం ఆహ్వానపత్రికలను సంఘ ప్రతినిధులు చేతుల మీదుగా శుక్రవారం విడుదల చేశారు. జనవరి 2వ తేదీ ఉదయం 5గంటలకు ఉత్తరద్వార దర్శనం, సాయింత్రం 5గంటలకు స్వామి వారి ఊరేగింపు, 6గంటలకు శ్రీనివాస కళ్యాణం జరుగుతాయని తెలిపారు. ప్రముఖ గాయని గోపిక పూర్ణిమ కార్యక్రమానికి విచ్చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో జీవీ కృష్ణయ్య, గేదెల మహేష్, పి.రాజేశ్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పోస్టర్ ఆవిష్కరణ చేసిన పల్లా



గాజువాక, డిసెంబర్30 ప్రభాతవార్త.

విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ముందుగా భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంభేద్కర్ విగ్రహంనికి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలతో రాష్ట్ర ప్రజలుపడుతున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు, వాళ్ల కష్టాల్లో అండగా నేను ఉంటాను అని భరోసా కలిపించేందుకు టీడీపీ జాతీయ కార్యదర్శి ఎమ్మెల్సీ మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర పోస్టర్‌ను శుక్రవారం పల్లా చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేట్రేగిపోతున్న భూకబ్జాలు, ధౌర్జన్యాలు పెరిగిన విద్యుత్ ధరలు, నిత్యవసర ధరలుతో ప్రజలు పడుతున్న ఇక్కట్లను నవ్యాంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ ఆంధ్రప్రదేశ్‌గా మార్చి యువత భవిష్యత్‌ను నాశనం చేస్తున్న డ్రగ్స్ అక్రమ వినియోగం పైన ఉక్కు పాదంతో అణిచివేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, బొండా జగన్, గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, నాయకులు చెరుకూరి నాగేశ్వరరావు, కర్రి కృష్ణ, పోతిన వెంకటేశ్వరరావు, బెల్లంకొండ రాజన్‌రాజు, నెల్లి శ్రీనివాసరావు, కళ్లేపల్లి శ్రీనివాస్‌వర్మ, నామాల పెంటయ్య, సింగూరి అనంత్, గోమాడ వాసు, దాట్ల శ్రీనివాస్‌రాజు, అంగకృష్ణ, కె.అప్పలరాజు, ముద్దాన లక్ష్మీనారాయణ, సివంగి నాగేశ్వరరావు, రెడ్డి వాసు, రెట్టి సంతోష్, రట్టి జయమ్మ, ప్రభావతి, ఉమా, స్వరూపారాణి, లక్ష్మీశాంతి, కోరుకొండ మంగ, జ్యోతి, ఉష, ప్రమీల, రాంబాయి పాల్గొన్నారు.

## పాడేరులో గర్జించిన ఆదివాసీలు

### ఆదివాసీల హక్కుల పరిరక్షణకై ఉద్యమిస్తాం- బిసి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దు- జాతీ మనుగడకు ఒకే ఎజెండాతో ముందుకు అందరూ ముందుకు రావాలి : ఆదివాసీ గర్జనలో జెఎసి జిల్లా కన్వీనర్ రామారావుదొర

పాడేరు,డిసెంబర్ 30,ప్రభాతవార్త



ఆదివాసీలు హక్కుల పరిరక్షణకు అలాగే బోయవాల్మీకి ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి జారీ చేసిన జిఒ నెం 52ను మరియు సమ్యూల్ ఆనంద్ కమీషన్ ను రద్దు చేయాలని,స్థానిక ఆదివాసీలకు 100 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ షెడ్యూల్ ప్రాంతాల ఉద్యోగుల నియామకాల చట్టం చేయాలని,పాలక పక్షాల ఖదివాసీ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ(జెఎసి) ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన ఆదివాసీ గర్జన బహిరంగ సభ భారీ ఎత్తున నిర్వహించారు.ఈ సభకు జెఎసి నాయకులు,వివిద సంఘాల ప్రజా,గిరిజన సంఘాల ప్రతినిధులు,వివిద పార్టీల నాయకులు హాజరై ఆదివాసీ గర్జన హాజరాయ్యరు.ఆదివాసీ గర్జన సభకు అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులు ముఖిశేషాద్రి అధ్యక్షత వహించారు.ఆదివాసీ గర్జన బహిరంగ సభను ఉద్దేశించి జెఎసి జిల్లా కన్వీనర్ రామారావుదొర ప్రసంగించారు.ప్రభుత్వాలు ఆదివాసీలపై సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని ఇతర కులాలను అగ్ర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ కుటిల యత్నాలు చేస్తున్నారని జెఎసి కన్వీనర్ రామారావుదొర అన్నారు.ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి అంతర్గతంగా ఒక ఎజెండా దాగిఉందని ఆయన ఆరోపించారు. రాజకీయపార్టీలు, రాజకీయనాయకులు,పాలకులు ఆదివాసీలపై చూపుతున్న ప్రేమ కాదని దాంట్లో అంతర్గత ఎజెండా దాగిఉందని దీనిని ఆదివాసీలు గమనించాలని ఆయన తెలిపారు.ఆదివాసీ ప్రాంతాల్లో దాగిఉన్న అపారమైన ఖనిజ సంపదను తీసుకువెళ్లకుండా అడ్డుతగుతున్నారని గమనించి ఆదివాసీల్లో ఉన్న ఐక్యతను దెబ్బతీయడానికే ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చి మనల్ని దెబ్బతీసి ఖనిజ సంపదను కొల్లగొట్టడానికి ప్రభుత్వాలు కుట్రపన్నుతున్నాయని ఆదివాసీలు గమనించాలని జెఎసి కన్వీనర్ రామారావుదొర పేర్కొన్నారు.టిడిపి ప్రభుత్వం 2017 సంవత్సరం డిసెంబర్ 2న శాసన సభలో బోయవాల్మీకిని ఎస్టీ జాబితాలో చేర్చడానికి అసెంబ్లీలో తీర్మానం చేసిందని అలాగే ప్రతిపక్ష ంలో ఉన్న సమయంలో వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో బోయలను ఎస్టీ జాబితాలో చేర్చుతామని ప్రకటించారని శ్రీకాకుళంలో మత్సకారులు ఎస్టీ జాబితాలో చేర్చాలని దీక్ష చేస్తే వారి టెంట్ తగలబెడితేహుటాహుటిన పవన్‌కళ్యాన్ వెళ్లి వారికి సంఘీబావం తెలిపారని ఆయన గుర్తు చేసారు.30 కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి పయత్నాలు చేస్తున్నారన్నారు.ఎస్టీ రిజర్వేషన్‌లలో బిసిలకు కలిపితే ఆదివాసీలకు ఉద్యోగాలు రావన్నారు.రిజర్వేషన్లు ఆదివాసేతర వారే అనుభవిస్తూ ఉన్నత విద్యా సీట్లు ఎంత మేరకు ఆదివాసీలకు ఇచ్చారంటూ లెక్క చెప్పాలని ప్రభుత్వాలను జెఎసి కన్వీనర్ రామారావుదొర ప్రశ్నించారు.మా భూములు మాకివ్వండి.మీ ప్రభుత్వం మాకు అక్కర్లేదని అవిమాకు తిరిగి ఇస్తే మా రిజర్వేషన్లు వదులుకుంటామని ఆయన అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నుంచి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆదివాసీల జాతిని అణగదొక్కాలనే ప్రయత్నాలు చేస్తున్నారని రామారావుదొర తీవ్రస్థాయిలో ఆరోపించారు.బాక్సైట్ తీయడానికి రాజశేఖర్‌రెడ్డి ప్రయత్నించారన్నారు.అలాగే గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వడానికి ప్రకటించిన రోజులు ఉన్నాయన్నారు.రాజ్యాంగ చట్టాలతో వాటిని రక్షించుకోగలిగామన్నారు.అలాగే గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వడానికి కూడా జిఒ కూడా జారీ చేసారని ఆయన గుర్తు చేసారు.బిర్సా ముండా, మర్రికామయ్య, మల్లుదొర,గాంగంటందొర, బోనంగిపండుదొర, కొమరంభీమ్ తదితరులవారి నెత్తురుతో రాసిన హక్కులను పంచుకున్నామన్నారు.అలాంటి హక్కులను కాలరాయడానికి పాలకులు ప్రయత్నిస్తున్నారన్నారు.సబ్‌ప్లాన్ నిధులను ప్రక్కదారి పట్టించి దుర్వినియోగం చేస్తున్నారని గిరిజనులు పండిచే పంటలకు గిట్టుబాటు ధరలేదన్నారు.1/70 భూబదలాయింపు చట్టం తుంగలో తొక్కుతున్నారన్నారు.ఏజెన్సీలో డ్యామ్‌ల నిర్మాణం అనంతరం ఆయా ప్రాంతాల ఆదివాసీలు నిర్వాసితులై ఎర్రవరంలో ఉంటే ఇప్పుడు హైడల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణానికై ఆదివాసీలను నిరాశ్రయులు చేయడానికి ప్రయత్నిస్తున్నారని రామారావురావు దొర ఆవేధన వ్యక్తం చేసారు.జిఒ నెంబర్3ను రద్దు చేసి విద్య,ఉద్యోగ,ఆర్థిక రంగాల్లో కూడా ఆదివాసీలకు పాలకులు అన్యాయం చేస్తున్నారన్నారు.అభివృద్ధి చెందిన ఇతర కులాలను ఎస్టీలలో కలపడం వలన విద్య,ఉద్యోగ,ఆర్థిక రంగాల్లో ఆదివాసీలకు తీవ్రమైన నష్టం కలగుతుందన్నారు.ఎన్నో పోరాటాలు ఫలితంగా రాజ్యాంగంద్వారా సాధించుకున్న హక్కులు,అన్ని పార్టీలు తమస్వార్ధ రాజకీయాలకు బలిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు.1/70 చట్టం,5వ షెడ్యూల్ ప్రకారం ఆదివాసీ ప్రాంతంలో ఆదివాసే రాజు,ఆదివాసే మంత్రి అని జెఎసి కన్వీనర్ రామారావుదొర అన్నారు.ఆదివాసీ ప్రాంతాల్లో ఉన్న ఆదివాసీ ప్రజాప్రతినిధులు ఆదివాసీలకు అన్యాయం జరిగితే వాటిని చట్టసభల్లో వ్యతిరేకించి ఆదివాసీలకు అండగా నిలబడాలని అలాగే ఉంటే జెఎసి మద్దతు ఆదివాసీల మద్దతు ఇక్కడ ప్రజా ప్రతినిధులకు ఉంటుందన్నారు.రాజకీయపార్టీలపై రాజకీయ నాయకులపై జెఎసికి ద్వేసంలేదని ఆదివాసీలకు రాజ్యాంగ వ్యవస్థ రక్షణగా ఉందన్నారు.బ్రిటీష్ చట్టాలు ఎంతో పటిష్టంగా రక్షణగా ఆదివాసీలకు తీసుకువచ్చి వెళ్లారని ఆయన తెలిపారు.ఆచట్టం 1/70 గా ఉందన్నారు.తొమ్మిది వందల జాతులను నాశనం చేయడానికి చూస్తున్నారన్నారు.రాజకీయపార్టీలు తామంతా ఐఖ్యంగా ముందుకు సాగవలసిన అవసరం వచ్చిందని జెఎసి కన్వీనర్ రామారావుదొర అన్నారు.హక్కులు పరిరక్షించుకోవడానికి అందరూ ఏకంకావాలని రామారావు దొర పిలుపు నిచ్చారు.జాతిని రక్షించుకోవడానికి అందరూ ఏకంకావాలని జెఎసి తరుపున విజ్ఞాప్తి చేసారు.సంక్రాంతి అనంతరం పార్టీలు,సంఘాలు, ప్రాంతాలు ప్రక్కన పెట్టి ఉమ్మడిగా చర్చించుకొని ఒక వేధికపైకి వచ్చి ఒక ఎజెండా తయారు చేసు కొని జాతి హక్కులను రక్షించుకోవడానికి ముందుకు రావాలని రామారావుదొర పిలుపు నిచ్చారు.బిసి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తున్నాం..రద్దు చేయాలని దొంగ ఎస్టీ సర్టిఫికేట్లు నినాదాలు చేసారు.ఈ ఆదివాసీ గర్జన బహిరంగ సభలో జెఎసి రాష్ట ప్రధానకార్యదర్శి సున్నం వెంకటరమణ, ఎఐఎఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మడావి నెహ్రూ,జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మొట్టడం రాజుబాబు,ఎస్ఈఎ జాతీయ అధ్యక్షులు పివిరమణ,ఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు దాట్ల నాగేశ్వరరావు,జిల్లా ప్రధానకార్యదర్శి బోయపల్లి సింహాచలం, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,టిడిపి నాయకులు బొర్రా నాగరాజు,ఎంవివి ప్రసాద్,జెఎసి జిల్లా ప్రతినిధులు శ్యామల,వరలక్ష్మి,జెఎసి సలహాదారులు సొనాయి గంగరాజు,కోడా సింహాద్రి తదితరులు ప్రసంగించారు.ఈ గర్జనలో కోశాధికారి రొబ్బా నాగభూషణంరాజు,రాష్ట్ర ప్రధానకార్యదర్శి కిల్లో గంగన్నపడాల్,జాతీయ ప్రధానకార్యదర్శి హరిలాల్,జిల్లా అధ్యక్షులు సోంబాబు,లోచలిరామకృష్ణ,వివిద ప్రాంతాల ప్రతినిధులు వెచ్చంగి కొండయ్య,బొండా అప్పలు,మర్రిచెట్టు పోతురాజు,రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసపడాల్, ఆర్.సత్యారావు, యామినీ కుమార్, గురుదొర సన్యాసిరావు, నందు,,సాంబశివరావు, శ్యామ్‌సుందర్, కామేశ్వరరావు, పాడిలోవరాజు, సిసా కృష్ణారావు,సొలభం మాలయ్యచసిహెచ్ రాజుపడాల్,పోతుని నాగేశ్వరరావు,ముఖి రామకృష్ణ,జార్ఖండ్ నుంచి కరసావో గోపాల్ పాల్గొని ప్రసంగించారు. ఈ ఆదివాసీ గర్జన బహిరంగ సభకు వేలాది మంది ఆదివాసీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## మడుతూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

### యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త



అచ్చుతాపురం, మండలం మడుతూరు సచివాలయం పరిధి మడుతూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తిరాజు (కన్నబాబు) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుంటుబాలకు అందించిన సంక్షేమ పథకాల ద్వారా వారి కుటుంబాలకు చేరిన లబ్ధిని గూర్చి వివరిస్తూ అర్హత ఉండి ఇంకాఏమైనా పథకాలు అర్హత ఉన్నవారికి తక్షణమే ఆ పథకాలు అందే విధంగా చూడాలని సచివాలయ సిబ్బందిని, ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. అమినది ఈ సమయంలో ఎస్సీ కాలనీకి చెందిన ఒక నిరుపేద కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగోక ఇల్లు పూర్తిస్థాయిలో నిర్మింయుకోలేక పోయినా వారికి ఎమ్మెల్యే సొంత నిధులు నుంచి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడమైంది. ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం రాంబిల్లి మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు సచివాలయం సిబ్బంది ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 41వ వార్డులో రచ్చబండ కార్యక్రమంలో వచ్చిన వినతులను పరిశీలించిన గండి బాబ్జీ




విశాఖపట్నం డిసెంబర్ 30, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ గండి బాబ్జి ఆధ్వర్యంలో మొన్న 41వ వార్డులో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో వచ్చిన వినతిపత్రాలు లబ్దిదారులు తీసుకొని శుక్రవారం జ్ఞానాపురంలోనే మూడు సచివాలయాలను పర్యటించి ఎవరికైతే రేషన్ కార్డులు తీసివేశారు. ఎవరికైతే ఇల్లు తొలగించారు. వారందరి కోసం అధికారులతో మాట్లాడటం జరిగింది. నిజంగా వారికి ఎలిజిబిలిటీ ఉంటే కచ్చితంగా మేము వస్తామని అధికార హామీ ఇవ్వడం జరిగింది. మరొకసారి వారందరి దగ్గర నుంచి అప్లికేషన్ తీసుకుని త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని సచివాలయం అధికారులు తెలియజేయడం జరిగింది. జనవరి 27వ తారీఖు నుంచి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగల పేరుతో 400 రోజుల నాగువేల కిలోమీటర్లు పాదయాత్ర చేయుచున్న సందర్భంగా సంబంధిత గోడపత్రికను దక్షిణ నియోజకవర్గం నాయకులుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 41వ వార్డు అధ్యక్షులు ఐతి మధుబాబు, ఐతి రవిబాబు క్రిస్టియన్ మైనారిటి అధ్యక్షులు పత్రపల్లి రాజకుమార్ 42వ వార్డు అధ్యక్షులు వెంకటరమణారావు, 31వ వార్డు అధ్యక్షులు సారిపల్లి మహేష్, 29వ వార్డు అధ్యక్షులు ఊరుకూటి గణేష్, ముస్లిం నాయకులు, అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నమాచార్యులు ఉత్తమ ప్రజాసంబంధాల నిపుణుడు పిఆర్ఎస్ఐ చైర్మన్ డా.పిఎల్కె మూర్తి



విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

వాగ్గేయ కారులు తమ సంగీత, సాహిత్యాల ద్వారా భగవంతునికి ప్రజలకు మధ్య ఆధ్యాత్మిక సంబంధాలను నెలకొల్పడంలో విశేష పాత్ర పోషించారని వారిలో పదకవిత పితామహుడు అన్నమాచార్యులు ఉత్తమ ప్రజాసంబంధాల నిపుణుడు అన్వయం చేసుకోవచ్చునని పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ శాఖ చైర్మన్ డా. పిఎల్కె మూర్తి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని ఓహోటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ప్రాచీన కాలంలో జనసామాన్యంలో ఆధ్యాత్మికతను పెంపొందించిన సాహితీ వేత్తలు వాగ్గేయకారులు కీలక పాత్రపోషించారని తద్వారా సమాజంలో భక్తి భావన పెరిగి శాంతి, భగవంతుని సన్నిధిలో అందరూసమానమనే అన్న తత్వం పెరగడానికి దారి తీసిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాళ్లపాక వారి నారాయణాచార్యులు మాట్లాడుతూ




తాళ్లపాక వంశస్థులలో 12వ తరానికి చెందిన తాను అన్నమాచార్యులు రచించిన కీర్తనల ప్రచారానికి గత 20సంవత్సరాలుగా చేస్తున్న కృషి ని వివరించారు. తాళ్లపాక అన్నమాచార్యులు రచించిన 32వేల సంకీర్తనలలో 14వేల కీర్తనలు లభించగా వాటిలో 6వేల కీర్తనలకు బాణీలు కట్టి టిటిడి ప్రాచుర్యంలోకి తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ఐ దక్షిణ భారత అధ్యక్షుడు యు ఎస్ శర్మ మాట్లాడుతూ వచ్చే ఏడాది జాతీయ సమావేశాలు దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్నయని ప్రకటించారు. ఈ సందర్భంగా పిఆర్ఎస్ఐ జీవితకాల సభ్యులకు గుర్తింపుతో ఉన్న కార్డులను అందజేశారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పిఆర్ఎస్ఐ) విశాఖ శాఖ ఉపాధ్యక్షుడు ఆర్ పిశర్మ , కార్యదర్శి ఎ గోవిందరావు, సంయుక్త కార్యదర్శి ఎమ్ కె వి ఎల్ నరసింహం కోశాదికారి ఎన్ వి నరసింహం కార్యవర్గ సభ్యులు ఎమ్ వి రాజశేఖర్, డి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీ అండర్-19 పోటీలను ప్రారంభించేందుకు వచ్చిన డిఎస్డివో నాగిరెడ్డి సూర్యారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, బలిరెడ్డి







సత్యవతి హాకీ క్లబ్ డైరెక్టర్ బలిరెడ్డి సూరిబాబులను ఘనంగా (ఎస్జిఎఫ్-యు-19) టీమ్ సత్కరించిన దృశ్యం... ప్రజా ప్రతినిధులు ఏనుగుపల్లి రత్నం, గోసలకాసులమ్మ, వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, నేతల జయరత్నకుమారి, కర్రి పద్మలు ఉన్నారు. (నక్కపల్లి-ప్రభాతవార్త)

## హాకీ నా ప్రాణం : సీఎస్ రాజు



నక్కపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

హాకీ క్రీడ అంటే నా ప్రాణం అని, జాతీయ స్థాయి మాజీ సీనియర్ క్రీడాకారులు సీఎస్ రాజు అన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో క్రీడాకారులను కలుసుకునేందుకు శనివారం వీల్చైర్లో నక్కపల్లి క్రీడా ప్రాంగణానికి వచ్చారు. హాకీ క్రీడ అంటే ఎంతో ఇష్టమని, ఆరోగ్యం సహకరించకపోయినా స్ఫూర్తిని నింపాలనే ఆశతో వచ్చానన్నారు. అనంతరం ఎస్జిఎఫ్-యు-19 నిర్వాహకులు, బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు.





రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖామాత్యులు, ఉప ముఖ్యమంత్రిగా బూడి ముత్యాల నాయుడును నర్సీపట్నంలో కలిసి దృశ్యం. (ప్రభాతవార్త నక్కపల్లి)

## తెగిన గాలిపటం జీవీఎల్

### -రీ ఆర్గనైజేషన్ యాక్టివ్పై చర్చకు సిద్ధమా : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త



రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు తెగిన గాలిపటం అని ఉత్తరప్రదేశ్ నుంచి ఎగిరి విశాఖకు వచ్చి చేరారని ఆయనకి ఏపీ ఉత్పత్తుల గురించి ఏం తెలుస్తుందని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రశ్నించారు. స్థానిక సర్క్యూట్ హౌస్లో మీడియా ప్రతినిధులతో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ జీవిఎల్ గురువారం చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. ఐటీ ఉత్పత్తులు అవుతున్న విషయం నుంచి సుమారు 19 బిలియన్ డాలర్ మెరైన్ ఉత్పత్తులు అవుతున్న విషయం ఆయనకు తెలుసా అని ప్రశ్నించారు. ఐటీ విషయానికి వస్తే విశాఖలో ఐ.టీకి బీజం వేసింది రాజశేఖరరెడ్డి అన్న విషయం జివిఎల్కు తెలుసా అని ఆయన ప్రశ్నించారు. విశాఖ నుంచి త్వరలోనే కార్యకలాపాలు ప్రారంభిస్తామని ఇన్ఫోసిస్ యాజమాన్యం అధికారికంగా లేఖ ఇచ్చిందని మరికొన్ని ఐటీ దిగ్గజ కంపెనీలు విశాఖ వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయన్న విషయం తెలియక ఆయన నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని మంత్రి అమర్నాథ్ విమర్శించారు. ఐటీని ప్రమోట్ చేయడానికి జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన జెప్పారు. జీవిఎల్ స్టేట్ రిఆర్గనైజేషన్ పై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నారా విభజన అంశాలపై చర్చిండానికి ఆయన ముందుకు వస్తారా అని ప్రశ్నించారు. విశాఖ స్టీల్ప్లాంట్పై వారి వైఖరి ఏమిటో అన్నది జీవీఎల్ చెప్పగలరా అని ప్రశ్నించారు. విశాఖలో పుట్టి పెరిగి, ఐదు దశాబ్దాల రాజకీయ చరిత్ర కలిగిన తమను విమర్శిచండం హాస్యాస్పదంగా ఉందని, మూడు నెలల కిందట విశాఖ వచ్చిన జీవీఎల్కు ఇక్కడి పరిస్థితులు ఏం తెలుసని మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. జీవీఎల్ను తమ పార్టీ నాయకునిగా బిజెపి గుర్తించిందా అని అమర్నాథ్ ప్రశ్నించారు. నేషనల్ స్పోక్స్ పర్సన్గా ఉన్న జివిఎల్ను ఆ పదవి నుంచి ఎందుకు తొలగించారో చెప్పాలని అమర్నాథ్ డిమాండ్ చేశారు.

## జననేత, ప్రజాభిమాననేత వైఎస్ జగన్మోహన్రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన వంశీకృష్ణ

### అధినేత నోట ఆప్యాయంగా వంశీ అన్నమాట -చిక్కని చిరునవ్వుతో మరపురాని పలకరింపు

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త



నర్సీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన ఏలేరు తాండవ ఎత్తిపోతల పథకం కాలువల అనుసంధాన ప్రాజెక్టులకు శంకుస్థాపన నిమిత్తం అనకాపల్లి జిల్లా నర్సీపట్నంకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి హెలిప్యాడ్ వద్ద వంశీకృష్ణ యాదవ్ బొకే అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులుతో పాల్గొన్నారు.

## ఘంటశాల స్మారక పురస్కారాలు ప్రదానం



విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

శతాబ్ది గాయకుడు ఘంటసాల శత జయంతి సందర్భంగా ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో కళా రంగంలో విశిష్ట సేవలు అందస్తున్న కె బ్రహ్మాజీనావు వి.గోపాల్కృష్ణమూర్తి సోమేష్, డా.కృష్ణ హారికలను అతిధులు ఘంటశాల స్మారక పురస్కారాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పైడా కృష్ణప్రసాద్, సినీనటుడు దర్శకులు యాదకుమార్, హాజరై కళాకారుల్ని సత్కరించారు. తలుత వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు సారథ్యంలో జరిగిన ఘంటసాల స్వరార్చనలో గాయకులు ఫణి భూషన్ సీవీ రాజేశ్వరి పడిన పిల్లలన గ్రోవి పిలుపు, జోసప్, శైలజా మెరాజ్ పాడిన నా మదిలో ఉందొక మందిరము అమ్మాయి, ఎస్ఎస్ఎన్ రాజు, కందర్పరాధ పాడిన చేతిలో చెయ్యేసి పాడి ప్రేక్షకుల్ని అలరించారు. కార్యక్రమంలో కళారంగ ప్రముఖులు కొణతాల రాజు, ఫణి స్వామి, గంటి మురళి, మేలోడి సత్యనారాయణ కె రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ సభ

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త




సింహాచలం గోశాల సమీపంలో వై జంక్షన్ వద్ద గల కే కన్వెన్షన్ నందు రాష్ట్ర అధ్యక్షులు వివి మహేశ్వరరెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఏపీ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ 2023 ఆవిష్కరణ సభకు ముఖ్య అతిధిగా కె సంతోషరావు, చైర్మన్ మేనేజింగ్ గైరెక్టర్ ఏపీఈపీడీసీయల్, ముఖ్యఅతిధిగా బి రమేష్ప్రసాద్, డైరెక ్టర్ ఆపరేషన్స్ డా. ఏవివి సూర్యప్రతాప్ డైరెక్టర్ ప్రాజెక్ట్స్ డి చంద్రం డైరెక్టర్ అపరేషన్స్, డా.ఏ వివి సూర్యప్రతాప్ డైరెక్టర్ ప్రాజెక్టులు పాల్గొన్నారు. వందేమాతర గీతంలో ప్రారంభించిన ఈసభలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి శేషారెడ్డి మాట్లాడుతూ పెండింగ లో ఉన్న నూతన వేజ్ రివిజన్లో జూనియర్ ఇంజినీర్స్ కు అసిస్టెంట్ ఇంజనీర్స్ కు పే స్కేల్స్ లో ఉన్న 15ఇంక్రిమెంట్ల వ్యత్యాసాన్ని తగ్గించి జూనియర్ ఇంజీర్స్అందరికీ గతంలో మాదిరిగా ఏపీ ట్రాన్స్కోలో అసిస్టెంట్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ల డైరెక్ట్ రిక్రూట్మెంట్ కి ప్రతిగా డిప్లొమా ఇంజనీర్లకు రావలసిన నివృత్తిలో వన్టైమ్ చేసిన్ కింద పదోన్నతలు కల్పించి బదలాయింపు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వివి మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సంస్థలలోని నెట్ వర్క్ ను బలోపేతం చేయాలని వ్యవసాయ సర్వీసులు త్వరగా రిలీజ్ చేయడానికి అవసరమైన ట్రాన్స్ ఫార్మర్లు లైన్ సామాగ్రిని వెంటనే సమకూర్చాలని విద్యుత్ సంస్థల యాజమాన్యాలని కోరారు. విద్యుత్ సవరణ చట్టం 2022ను వెంటనే ఉపసంహరించుకోవాలని కే ంద్రప్రభుత్వాన్ని కోరారు. టెక్నికల్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిధి కె సంతోషరావు, విశిష్ట అతిధులుగా విచ్చేసిన డైరెక్టర్స్ కు అందమైన చక్కటి డైరీని అందించడంలో కృషి చేసిన డైరీ కమిటీ చైర్మన్ నాగరాజు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగదా నిర్వహించడానికి శ్రమించిన విశాఖ సర్కిల్ ఈపిడిసిల్ కంపెనీ సభ్యులు నాయకులకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వివి మహేశ్వరరెడ్డి, కె వి శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవాస్తవాల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు



విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

జగన్మోహన్రెడ్డి యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని అవాస్తవాలు ముఖ్యమంత్రిగా పేరుగాంచారని ఏద్దేవా చేశారు. నగరంలోని ప్రముఖ హోటల్ నందు శుక్రవారం విశాఖ జిల్లా పధాదికారులు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ బీసీలను రాష్ట్రం ప్రభుత్వ ఓటర్లగా చూస్తుందని దుయ్యబట్టారు. త్వరలోనే విశాఖ, విజయవాడలో బీసీ సమావేశాలు నిర్వహించనున్నామని ప్రకటించారు. ఆంధ్ర రాష్ట్రంలో ఏమి అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. 2024లో బీజేపీ జనసేన కలిసి ముందుకు వెళ్తనున్నామన్నారు. 2024లో అధికారంలోకి వచ్చే దిశగా యాత్ర చేయబోతున్నామని స్పష్టం చేశారు. 15వేల కిలోమీటర్ల వరకు వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక యాత్ర చేయనున్నట్ట చెప్పారు. నేడు పవన్ కళ్యాణ్, రాష్ట్రపతితో హైదరాబాద్ భేటీ కానున్నారని తెలిపారు. వచ్చే నెల 8న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్షా రాష్ట్రంలోన ఇకర్నూల్ హిందూపురంలో జరగనున్న బహిరంగ సభలకు హాజరుకానున్నట్టు వెల్లడించారు. కందుకూరు సంఘటన విచారకరమని సభలు జరుగుతున్నప్పుడు పోలీసులు పరిశీలించాలని సూచించారు ప్రధాని తల్లి మరణం భారతదేశానికి ప్రధానం బిజెపికి తీరని లోటు అని ఆయన సంతాపం తెలిపారు. ప్రధాని మోదీ పై తల్లి ప్రభావం ఉంది అన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ మాధవ్, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహావు, బిజెపి నాయకులు పేర్ల సాంబశివరావు, మేడపాటి రవీంద్రరెడ్డి, బిజెపి అధికార ప్రతినిధి సుహాసిన ఆనంద్, నాయకులు కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

## బైక్ లవర్స్ అరెస్టు

### ట్యాంకర్పై విద్యార్థిని, వీడియో హల్చల్

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త



బైక్పై విన్యాసాలు చేస్తూ రోడ్లపై అసభ్యంగా ప్రవర్తించిన ప్రేమ జంటను విశాఖ స్టీల్ ప్లాంట్ పోలీసులు అరెస్టు చేశారు. అనకాపల్లి జిల్లా చోడవరానికి చెందిన కింతాడా అజయ్కుమార్ (22) 19ఏళ్ల విద్యార్థినితో కలిసి స్టీల్ప్లాంట్ సమీపంలోని పలు ప్రాంతాల్లో కలియదిరిగారు. అంతేకాకుండా సెక్టార్ 6 ప్రాంతానికి వచ్చే సరికి వారిద్దరూ ద్విచక్ర వాహనంపై నిర్లక్ష్యంగా అసభ్యకరమైన రీతిలో ప్రయాణించారు. ఈ వీడియో కేడా సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. సమచారం అందుకున్న స్టీల్ప్లాంట్ పోలీసలు కేవలం రెండు గంటల వ్యవధిలోనే వారి ఆచూకీ కనిపెట్టి బైక్ రైడర్ను అరెస్టు చేసి ఇద్దరిపైనా కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా వాహనాన్ని సీజ్ చేసి వారి తల్లిదండ్రుల్ని కూడా పిలిపించి కౌన్సెలింగ్ చేశారు. హెల్మెట్ ధరించాలని వాహనాదారుల్ని ఎంతగా సూచిస్తున్నా యువత పట్టించుకోవడం లేదని, ఇద్దరిపైనా చర్యలు తప్పవని నగర పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదన్నారు.

## విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో టిడిపి సమావేశం

### - మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు కామెంట్స్

### -సీఎం జగన్ పర్యటన రెండుసార్లు వాయిదా వేశారు




విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

సీఎం జగన్ పర్యటన రెండుసార్లు వాయిదా వేశారని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. నర్సీపట్నంలో వారం రోజులుగా వ్యాపారలు లేవని అన్నారు పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి అయ్యన్న పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగోడికి 1250 మంది పోలీసులతో బందోబస్తు చేస్తున్నారని, దొంగోడిక ఇంత బందోబస్తు ఎందుకు ప్రజలకు సీఎం భయపడుతున్నారు అని ఎద్దేవా చేశారు. ప్రజల సమస్యలను వినడు, నువ్వ చెప్పే సోది వినాలా అని విమర్శించారు. చెరుకు రైతులు కలుస్తామంటే లేదన్నారు. పూర్తయిన ఇళ్లు మూడున్నారేళ్లగా ఇవ్వలేదని తెలిపారు. ప్రతిపక్షంలో వున్నప్పుడు ఇళ్ల బ్యాంక్ లోన్లు కట్టోద్దని జగన్ అన్నారు. ఏంపీకడానికి నర్సీపట్నం వస్తున్నాడో చెప్పాలి అని అన్నారు. 8వేల కోట్లతో 16మెడికల్ కాలేజ్లు అన్నారు. కేంద్రానికి 7కాలేజీలు పంపిస్తే, కేవలం 3 కాలేజీలకే అనుమతి ఇచ్చింది అనుమతి ఇవ్వని కాలేజీలకు శంకుస్థాపన ప్రజల్ని మోసం చేయడం కాదా ని ప్రశ్నించారు. తారు రోడ్డుకి బొక్కలు కప్పడానికే నీ దగ్గర డబ్బులు లేవు కేంద్రం అనుమతి, డబ్బులు ఇవ్వకపోతే సీట్లు ఎలా ఫిల్ చేస్తావ్ అని అన్నారు. పాడేరు కాలేజ్ కి రెండున్నారేళ్ల క్రింతం శంకుస్థాపన చేశావ్ దానికి దిక్కు దివానా లేదు సైకో పోవాలి సైకిల్ రావాలి చంద్రబాబు కరెక్ట్ గా అన్నారు. లక్షా 20వలే ఎకరాలకు సాగునీరు అందచ్చే సుజల స్రవంతి ఏమయ్యింది అని ప్రశ్నించారు. చిన్న పిల్లలకు చీరెలు కట్టి మీటింగ్ లకు రమ్మంటున్నారు. సీఎం వస్తే ప్రతిపక్ష నాయకుల్ని అరెస్ట్ చేయడమేంటి అని అన్నారు. నీలా దొంగలు కాదు, నీలా నేరాలు చెయ్యలేదు. దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇలా చేస్తాడా అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఖండించాలి అని, సీఎం ని పద్ధతి మార్చుకోమని హెచ్చరించారు. నర్సీపట్నం అరెస్ట్ లపై పోలీసు అధికారుల క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారులు కూడా ఒళ్ళు దగ్గర పెట్టుకుని పనిచేయ్యాండి అని హితవు పలికారు. ప్రజా స్వామ్యంలో పద్ధతి కాదు అని వివరించారు.

## సీఎం జగన్మోహన్రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అక్కరమాని

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గంలో మెడికల్ కాలేజ్ శంకుస్థాపనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిని మర్యాదపూర్వకంగా విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త వీఎంఆర్డిఏ చైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల శుక్రవారం కలిసారు. ముఖ్యంగా విశాఖ తూర్పు నియోజకవర్గంలో పలు సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

## ప్రతి గడప గడపకు సంక్షేమ ఫలాలు చేరాలి

### రాష్ట్ర నెడ్క్యాప్ చైర్మన్ కె కె రాజు



విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం పేద ప్రజలకు చేయూతనిచ్చే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ



పథకాలు ప్రతి గడపకు చేరేవిధంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి రూపకల్పన చేశారని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. ఈమేరకు 55వ వార్డు కార్పొరేటర్ శశికళ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్న తీరును స్థానికలను నేరుగా అడిగి తెలుసుకున్నారు గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రజల నుంచి స్వీకరించినవి వినతలను తక్షణమ పరిస్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సచివాలయం సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగనో ్మహన్రెడ్డి అధికారం చేపట్టిన నాటినుంచి నేటివరకు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. అదేవిధంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళా సాధికారత విద్య ఉపాధి తదితర వాటిపై దృష్టి సారించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ళ లీలావతి శ్రీనివాస్ డైరెక్టర్ రాయుడు, శ్రీను, యన్ రవికుమార్, సకల బత్తుల ప్రసాద్ రత్నాకర్ దుప్పల పూడి శ్రీను, పైడి రమణ, గంగ మహేష్, యరంశెట్టి శ్రీనువాస్, ఎడ్ల శ్రీనివాస్రెడ్డి, చిన్న రావు, లక్ష్మి వరలక్ష్మి, సరేష్, జామిదాస్ జె శ్రీనివాస్రెడ్డి, గౌస్ ఆళ్ళ గోపి, సంతోష్, రాము, సమెట్ల వెంకటేశ్, నాయుడు దుర్గ అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి

### సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున

ఆరిలోవ, డిసెంబర్ 30, ప్రభాతవార్త




టెన్త్ పరీక్షల్లో పిల్లలందరూ ఖచ్చితంగా ఉత్తీర్ణులయ్యేలా ప్రతి పాఠశాల వారి సొంత ప్రణాళికను తయారు చేసుకోవాలని, అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక విశాఖ వ్యాలీ స్కూల్లో మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు వసతి గృహ సంక్షేమ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పదో తరగతి జీవితంలో కీలక దశని అందువల్ల విద్యార్థి స్థాయిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక శ్రద్ధతో ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రతి పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి వారిలో అవగాహన కల్పించాలన్నారు. అదే సమయంలో ప్రభుత్వ పథకాలు విద్యార్థులందరికీ అందేలా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం విద్యాభివృద్ధిపై ఎంతో ఖర్చు చేస్తుందని, పిల్లలందరికీ నాణ్యమైన విద్య అందించడం ద్వారా విద్యార్థి పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీనుడైనప్పుడే ఆ ఖర్చులకు ప్రయోజన ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వంద రోజుల ప్రత్యేక ప్రణాళికను ఆయన విడుదల చేశారు. పిల్లలకు పరీక్షా భయం పోయేలా ఎక్కు పేపర్లు ప్రాక్టిస్ చేసే విధంగా ఎక్కువ నమూన ప్రశ్నాపత్రాలు ద్వారా అందించాలని ఆయన ఉపాధ్యాయులను ఆదేశించారు. పిల్లలు పరీక్షా ఒత్తిడిని తట్టుకొని జయించేలా వ్యక్తిత్వ వికాస నిపుణులచే తరగతులు నిర్వహించాలని కోరారు. జిల్లా విద్యాశాఖధికారిణి ఎల్ చంద్రకళ మాట్లాడుతూ పర్యవేక్షణ అధికారులు ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులు ఒత్తిడి లేకుండా పనిచేయగలగాలంటే చక్కని ప్రణాళిక ఉండాని సూచించారు. పిల్లలందరూ మధ్యాహ్న భోజనం పాఠశాలలోనే చేయాలని, పాఠశాల పరిసరాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉండాలని , పిల్లలందరూ జీవీకే ఐటమ్స్తో పాఠశాలకు సమయానికి హాజరైనట్లు చూడాలన్నారు. అదేవిధంగా ప్రదానోపాధ్యాయులు పాఠశాలలోని అందరూ ఉపాధ్యాయులు పిల్లలు యాప్లో హాజరు నమోదు చేసుకోవాలని కోరారు. ఇకపై ప్రతిరోజు ఒక పాఠశాలను కచ్చితంగా రిఫ్యూ చేయడం జరుగుతుందన్నారు. వసతి గృహాల సంక్షేమ అధికారులు ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని పిల్లలందరూ ఆరోగ్యంగా చక్కగా చదువుకునేలా ప్రోత్సహించాలని ఆమె సూచించారు. నాడు-నేడు ద్వారా వస్తున్న సెంట్రల్ మెటిరియల్ని జాగ్రత్తగా పరిరక్షించాలని, పాఠశాల బయట ఒక పిల్లవాడు కూడా ఉండరాదని పిల్లలందరూ పాఠశాలలోనే ఉండేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో విశాఖ వేలీ స్కూల్ ప్రిన్సిపల్ డా॥ ఈశ్వరీ ప్రభాకర్, మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసతి గృహ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల నిర్మాణానికి ఏర్పాట్లు



ఆరిలోవ, డిసెంబర్ 30, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో నూతనంగా జూనియర్ కళాశాల నిర్మాణం చేయుటకు ఏర్పాట్లు చేయునున్నట్లు విఎంఆర్డిఏ చైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల అన్నారు. ఈమేరకు శుక్రవారం తోటగరువు ప్రభుత్వ పాఠశాల అవరణలో కళాశాల భవన నిర్మాణం ఏ విధంగా ఉండాలో రీజనల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్కు ఆమె సూచించారు. పాఠశాల మైదానం.. అదే విధంగా ఖాళీ స్థలం అవరణను పరిశీలించి వచ్చే అకాడమిక్ ఇయర్కు అడ్మిషన్లు జరిగేవిధంగా త్వరగా నిర్మాణం పూర్తిచేయునున్నట్లు ఆమె తెలిపారు. తూర్పు నియోజకవర్గం పరిధిలోగల 9,10,11,12,13 వార్డులో గల విద్యార్థిని విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఆలోచనతో జూనియర్ కళాశాలను ప్రారంభిస్తున్నమని, నిర్మాణపనులకు పూర్తిస్థాయిలో తన సహాయ సహాకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆమెతో పాటు మాజీ కార్పొరేటర్, వార్డు ఇంచార్జు జగ్గపల్లి అప్పలరాజు, పార్టీ సీనియర్ నాయకులు వైదా నారాయణరావు, కంట్రెడ్డి కన్నబాబు, మన్యాల వెంకటరమణ, బీజపు పైడిరాజు, చింత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోర్‌వెల్ పనులు ప్రారంభం



హుకుంపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండలం పరిధిలో గూడ పంచాయితీ ఈత గొప్పు గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన జలజీవన్ మిషన్ పథకం ద్వారా నూతన బోర్‌వెల్ పనులను మండల స్థానిక సర్పంచ్ కంబిడి సరోజిని కుమారి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఈ గ్రామానికి సుమారు రూ.15లక్షలు వ్యయంతో ఇంటింటికి కొళాయిలు పెట్టి నీళ్లు అందిస్తు న్నామని ఆమె తెలిపారు. రానున్నది వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని గూడ పంచాయితీలో అన్ని గ్రామాలకు మంచినీటి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నానని ఆమె తెలిపారు. నాయ కులు కే.జ్ఞానప్రకాష్ వైస్ సర్పంచ్ రాంబాబు, వార్డుమెంబర్ రాంబాబు, గ్రామ పెద్దలు బాలవర్తి రాజు, లక్ష్మయ్య, గుడ్డం నాయుడు, బాబురావు, దేముళ్ళు, తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టానుసారంగా వాహన నెంబరు ప్లేట్లను అమరిస్తే చర్యలు

మాధవధార, డిసెంబర్ 30 ప్రభాతవార్త



విశాఖనగరంలో ఆటోరిక్షాలు మోటారు వాహన చట్టంలోని నిబంధనలకు వ్యతిరేకంగా నెంబరు ప్లేట్లను అమర్చుట మీద అనేక ఫిర్యాదులు అందడంతో ఆటో రిక్షా యూనియన్లకు, వాహన యజమానులకు ఇతర వాహనాలపై ఇష్టానుసారంగా వాహన నెంబరు ప్లేట్లను అమర్చినట్లు తెలిస్తే వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని కావున వాహనదారులు పైన తెలిపిన ప్రకారం చట్టంలోని నిబంధనలను పాటించాలని, వాహన యజమానులు, యూనియన్ నాయకులు తగు చర్యలు తీసుకోవాలని ఉపరవాణా కమిషనర్ రాజబాబు తెలిపారు.



## మంచినీటి కుండీకి శంకుస్థాపన

చింతపల్లి డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలో జల జీవన్ మిషన్ ద్వారా రూ.70 లక్షల వ్యయంతో ఇంటికి మంచినీటిని సరఫరా చేయ నున్నామని సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. శుక్రవారం జెడ్పిటీసీ పోతురాజు బాలయ్యతో కలిసి ఆమె జిల్లా పరిషత్ అతిథి గృహం ప్రక్కనున్న భూదాత సుమర్ల అప్పారావు స్థలంలో సుమారు 60 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మంచి నీటి కుండీకి శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ చింతపల్లి మండల కేంద్రం, మేజర్ పంచా యితీలో మంచినీటి సమస్య అధికంగా ఉందని గుర్తించి పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు. ఇంటింటికి కొళాయి ద్వారా పంచాయితీ ప్రజలకు మంచినీటి ఎద్దడి నుండి ఊరట కల్పించాలని వారు ఆర్‌డబ్ల్యూ ఎస్ (రక్షిత మంచినీటి సరఫరా విభాగం) అధికారులను కోరారు. ఆర్‌డబ్ల్యూఎస్ జెఈ స్వర్ణలత్, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## టైక్వాండో పోటీల్లో యలమంచిలి క్రీడాకారులకు మూడు బంగారు పతకాలు

యలమంచిలి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



ఈనెల 28న కడప జిల్లా కోడూరులో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్- 19 పోటీల్లో యలమంచిలి క్రీడాకారులు మూడు బంగారు పతకాలుతో పాటు ఒక రజితం, మరొక కాంస్య పథకం సాధించినట్లు టైక్వాండో కోచ్ తెలిపారు. ఉమ్మడి విశాఖ జిల్లా జట్టుకు ప్రాతినిథ్యం వహించిన యల మంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న ఎల్.లహరి, రొట్ట పల్లవి, ఉండ జయశ్రీలు బంగారు పతకాలు సాధించగా టి.శ్వేత రజిత పథకం, ఉండ మౌనిక కాంస్య పథకం సాధించినట్లు తెలిపారు. విజేతలను స్థానిక ప్రజాప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు అభినందించారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎంపీపీ గోవింద్



యలమంచిలి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

కొక్కిరాపల్లి డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంపీపీ బోదెపు గోవింద్, జిల్లా సమ న్వయ అధికారి ఎస్.రూపావతిలు శుక్రవారం 79 మంది విద్యార్థులకు, 4 ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యావంతులు కావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ కృష్ణతార, వైసీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము, పట్టణ వైసీపీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర, 22వ వార్డు కౌన్సిలర్ గొర్లె వెంకట్, మాజీ సర్పంచ్ పి.నర్సింగరావు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిధులతో సిసి రోడ్డు నిర్మాణాలు: జేఈ

### ప్రజా సంక్షేమంలో దూసుకుపోతున్న ప్రభుత్వం : సర్పంచ్ వనపల కాసులమ్మ

గూడెంకొత్తవీధి డిసెంబర్ 30 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో వంచుల పంచాయితీ పరిధిలో ఈతల బంధ, వీరవరం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమం ద్వారా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణాలకు చర్యలు చేపడుతున్నట్టు పంచాయతీరాజ్ జెఈ జ్యోతిబాబు తెలిపారు. స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మతో ఈ రెండు గ్రామాల్లో ఆయన పర్యటించి సీసీ రోడ్డు నిర్మాణాలను పరి శీలించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు వనపల రాజేష్, కాంట్రాక్టర్ రాంపండు తదితరులు పాల్గొన్నారు.



## హిరాబెన్‌కు ఘన నివాళులు

నక్కపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్ర మోడీ తల్లి హిరాబెన్ మృతి పట్ల మండల బిజెపి నాయకులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక బిజెపి కార్యాలయం వద్ద శనివారం ఆమె చిత్రపటానికి పూలమాలేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సంతాప సూచకంగా ఆత్మకు శాంతి చేకూరాలని బిజెపి రాష్ట్ర నాయకులు తోట నగేష్ అన్నారు. తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. తల్లి హిరాబెన్ భారతదేశానికి దేశం గర్వించదగ్గ పోరాట ప్రతిభ కలిగిన నాయకుడ్ని భారతదేశానికి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ అందించారని ఇది భారత ప్రజల అదృష్టమన్నారు. అటువంటి తల్లి హిరాబెన్‌ని మరొక్కసారి గుర్తు చేసుకుని వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న కొద్దిరోజుల్లోనే చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు. సంతాపం తెలిపిన వారిలో మండల బిజెపి అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీ పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు మీగడ సత్యనారాయణ మూర్తి, కర్రి వెంకట సత్యనారాయణ, మీసాల ఉమామహేశ్వరరావు, ఇంజరపు సూరిబాబు, నూకయ్య శెట్టి తూము రాంబాబు, తిరునగిరి సత్య తదితరులు ఉన్నారు.

## వ్యాధిగ్రస్తుని చూసి చలించిన సీఎం.. ఇద్దరికి రెండు లక్షల మంజూరు

చోడవరం డిసెంబర్ 30 ప్రభాతవార్త



తీవ్ర అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ పేదరికంలో ఎవరు దరిచేరనివ్వని స్థితిలో తనను ఆదుకోవాలని స్వయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసి విన్నవించుకున్న ఇద్దరు బాధితులను చూసి చలించి పోయిన ముఖ్యమంత్రి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున వైద్య ఖర్చులకు ఉపాధి నిమిత్తం మంజూరు చేశారు. శుక్రవారం నర్సీపట్నం వచ్చిన ముఖ్యమంత్రిని ప్రభుత్వ విప్పు కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో వారు కలిసి వినతి పత్రం అందజేయగా స్వయంగా వారిని చూసిన ముఖ్యమంత్రి అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. దీంతో శుక్రవారం ఎమ్మెల్యే ధర్మశ్రీ వారికి చెక్కులు అందజేశారు. వివరాల్లోకి వెళితే చోడవరం నియోజకవర్గ పరిధిలో గల రావికమతం మండలం కొత్తపట్నం గ్రామానికి చెందిన పాము గంగరాజు కుమారుడు పాము ప్రసాదు పుట్టుకతోనే వింత చర్మ వ్యాధితో బాధపడుతున్నాడు. పేదరికంలో జీవనం కష్టమవుతున్న తరుణంలో తన వ్యాధి నివారణకు తన తండ్రి ఎన్నో అష్ట కష్టాలు పడి ఐదు లక్షల అప్పులు చేసి వైద్య చికిత్సలు చేయించిన ఫలితం లేదని ముఖ్యమంత్రికి ప్రసాద్ వివరించాడు. ఇంటర్ వరకు చదువుకున్న తనకు ఎక్కడ పని దొరకలేదని ఎవరు దగ్గరకు చేరనవ్వలేదని దీంతో తల్లితో కలిసి చిన్నచితక పనులు చేసుకుంటున్నారని వివరించారు. తన తండ్రి మృతి చెందిన తర్వాత పరిస్థితి మరింత దుర్భరంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేస్తూ తాను ఉపాధి పొందేందుకు తగు సహకారం అందించాలని కోరిన వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి లక్ష రూపాయలు మంజూరు చేస్తూ చిన్నపాటి వ్యాపారం చేసుకోవాలని సూచించారు. అలాగే రావికమతం మండలం కొత్తకోట గ్రామానికి చెందిన 15 ఏళ్ల గుర్రెడ్డి నీరజ్ బ్రౌన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ కోసం మరో లక్ష రూపాయలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. దీంతో వారికి ఎమ్మెల్యే ధర్మశ్రీ ద్వారా చెక్కులు అందజేశారు. దీంతో బాధితు కుటుంబీకులు ముఖ్యమంత్రికి ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియజేశారు.

## కేజీబీవీని ఆకస్మికంగా సందర్శించిన జిసిడిఓ



ఎస్.రాయవరం,డిసెంబర్ 30, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో నున్న కస్తూర్భాగాంధీ విద్యాలయాన్ని అనకాపల్లి జిల్లా జి.సి.డి.ఓ. పి.వెంకట లక్ష్మి ఆకస్మికంగా సందర్శించారు. శుక్రవారం ఉదయం తిమ్మాపురం విద్యాలయానికి చేరుకున్న ఆమె విద్యాలయంలో జరుగుతున్న నాడు నేడు పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారో లేదో పరిశీలించారు. ఉపాధ్యాయులకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యార్థి స్థాయిలను ప్రతి 15 రోజులకు ఒకసారి పరిశీలించి రికార్డులను నమోదు చేయాలని తెలియజేశారు. విద్యార్థి స్థాయిలను, పాఠశాల రికార్డులను కిచెన్ డార్మెటరీ మొదలగునవి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కేజీబీవీ ఇన్‌ఛార్జి అధికారి కల్పన ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నెల్లిపూడిలో టిడిపి నిరసన



నక్కపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతున్న నిరసిస్తూ టిడిపి రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మండలంలోని మండలంలోని నెల్లిపూడిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ ప్లే కార్డులు పట్టుకొని రాష్ట్రాన్ని రక్షించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పి శెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ మహిళ నేత వంగలపూడి అనిత ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గింజల లక్ష్మణరావు, కొల్లి సత్యనారాయణ, సిరిశెట్టి సన్యాసిరావు, కొల్లి శ్రీను, సింహాద్రి, కొండబాబు, సూరకాసుల గోవిందరావు, గింజల శ్రీనివాసరావు, తిరుమల రాజు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు పాసులకు 110 దరఖాస్తులు



ఆనందపురం డిసెంబర్ 30, ప్రభాతవార్త

ఆనందపురం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో దివ్యాంగులు (వికలాంగులు) ఉచిత బస్ పాస్, రైల్వే కన్సెషన్ పాస్‌ల శిబిరంలో 110 మంది బస్సు పాసులకు 90 రైల్వే కన్సిలేషన్ పాసులకు దరఖాస్తులు చేసుకున్నారు. వైఎస్ఆర్సీపీ వికలాంగుల విభాగం విశాఖ జిల్లా అధ్యక్షుడు కోరాడ అప్పలస్వామి నాయుడు, వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు కొత్త లంక దేవుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భీమిలి శ్రీ కళిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి ఆర్థిక సహాయం అందించారు. మద్దిలపాలెం ఆర్‌టిసి సిబ్బంది కెఎస్ఎన్ మూర్తితో పాటు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీమతి సహనాజ్ సాజియా, మండల దివ్యాంగుల నాయకులు కొత్త లంక దేముడు, బోద రాంబాబు, ఎర్ర దేముడు, అప్పల కొండ, సాడి హిమాజ తదితర పాల్గొన్నారు.

## యువగళం కార్యక్రమానికి సంఘీభావం

భీమునిపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం పరిధి చిన్న బజార్ జంక్షన్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేపట్టిన యువగలం 400 రోజులలో 4000 కిలోమీటర్లు పాదయాత్ర పోస్టర్‌నీ భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు వాల్ పోస్టర్‌ను ప్రదర్శించి నారా లోకేష్ బాబు ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి పాదయాత్రగా రాష్ట్ర మొత్తం చుట్టే కార్యక్రమం కనుక మనందరం సైనికుల్లా వారి వెన్నంటే ఉండి మన గళాన్ని ఆయనతో కలిపి రాష్ట్రాన్ని కాపాడు కోవడానికి సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కార్పొరేటర్ గంటా అప్పలకొండ విశాఖ పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి డి.ఏ.ఎన్.రాజు రాష్ట్ర చేనేత విభాగ కార్యదర్శి వానపల్లి సత్య విశాఖ పార్లమెంట్ కార్యదర్శి సోడిపల్లి నారాయణరావు, మాజీ జెడ్పిటిసి సరగడ అప్పారావు, రెండో వార్డ్ అధ్యక్షులు బడిగింటి నీలకంఠం, 4వ వార్డ్ అధ్యక్షులు పాసి నర్సింగరావు, మూడో వార్డు జనరల్ సెక్రెటరీ గొల్లగాని నరేంద్ర, కనకల అప్పలనాయుడు, మారోజు సంజీవ్ కుమార్, కాసరాపు ఎల్లాజీ చిలక నర్సింగరావు, దేవుళ్ళు, బొద్దల వెంకటేశ్వరరావు, వాసుపల్లి పోలమ్మ, మోటూరి కనకరత్నం, సోడి పిల్లి జయశంకర్ సాయి, కారి అప్పారావు, పాసి త్రినాథ్ కుమార్ దంతులూరి సిద్ధార్థ వర్మ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వంలోనూ పార్టీలోనూ అందరూ సేవకులే






మాడుగుల డిసెంబర్ 30 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం కోటపాడు మండలంలో ఏర్పాటు చేసిన వాలంటీర్ల విధి విధానాలపై జరిగిన సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొని మాట్లాడారు. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రభుత్వంలోను, పార్టీలోనూ ఎవరు ఎవరికి బాస్‌లుగా ఉండరు అందరూ ప్రజా సేవకులేనని అన్నారు. నూతన సంవత్సరంలో నూతన ఆలోచన విధానంతో ముందుకు సాగిపోదమన్నారు. ప్రభుత్వం వాలంటీర్స్, కన్వీనర్ లకు అప్పగించిన బాధ్యతలను మరింత నైపుణ్యంగా నిర్వహించాలనీ సూచించారు. దేశంలో ఎక్కడా లేని వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నామని ప్రజలకు అత్యంత సౌలభ్యమైన పరిపాలన అందించాలన్నారు. ఎక్కడైనా సాంకేతిక సమస్యలు ఉండి పథకాలు నిలిచిపోతే వారికి వెతికి మరి న్యాయం చేయాలనీ సూచించారు. మనకు అధికారం ఉంది కాబట్టి అధికారులతో మాట్లాడి ఎక్కడికక్కడ సమస్యలను పరిష్కరిస్తున్నానని, గడప గడపకు వెళ్లిన వెంటనే స్థానిక సమస్యలు, విద్యుత్ సమస్యలు గుర్తించి త్వరితగతిన పరిష్కరిస్తున్నాననీ చెప్పారు. వ్యవస్థను మేలుకొలుపు చేస్తూ మరింత పెరుగుపరచే ఆలోచన విధానం కోసం కార్యాచరణ చేస్తున్నామనీ, ఒక శాసన సభ్యులుగా నియోజకవర్గంలో ప్రతి ఇంటికి వెళ్ళతున్నామని అయిన కూడ పొరపాటున ఏదైనా సమస్య మా పరిగణలోకి రాకపోతే ఈ వాలంటీర్లు, కన్వీనర్లు సహకారంతో వాటిని పరిష్కరిస్తామనీ చెప్పారు. ప్రతి ఒక్కరు సమస్యలను గుర్తించాలని వాటిని ప్రశ్నించి పరిష్కరించాలనేదే లక్ష్యంగా పని చేయాలన్నారు. వాలంటీర్లు, కన్వీనర్‌లు గ్రామానికి చెందినవారు కాబట్టి చుట్టూ వున్న వారు కూడా తమవారు కాబట్టి నిష్పక్షపాతంగా సేవా చేయాలన్నారు. మాడుగుల నియోజకవర్గానికి దేవుడిచ్చిన వరం డిప్యూటీ సిఎం, పంచాయితీరాజ్ గ్రామీణభివృద్ధి శాఖ పదవులు వాటిని పూర్తిగా స్థాయిలో ప్రజలకూ సేవా చేయడానికి వినియోగిస్తున్నాను. ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో రోడ్డు నిర్మాణాలు, త్రాగునీటి కుళాయిలు, డ్రైనేజ్, సిసి రోడ్డు నిర్మాణాలు, విద్యుత్‌శాఖ వంటి అన్ని శాఖల సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. గత 5 సం.లు నేను చేయలేక పోయిన పనులు రానున్న 10 సం.ల అవసరాలు తీర్చే విధంగా పని చేస్తున్నా ఇంతటి స్థాయిని ఇచ్చిన మాడుగుల ప్రజల రుణం తీర్చుకుంటానని తెలుగుదేశం పార్టీ వారు ఏమి చేశారో చెప్పారు ఏమి చేస్తారో చెప్పారు ఇదేం ఖర్మరా బాబు అని తెదేపా కార్యకర్తలు మనోవేదన చెందుతున్నారనీ చమత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మాడుగుల నియోజకవర్గ పరిశీలకులు ఊరుకోటి అప్పారావు, ఎంపిపి రెడ్డి మోహన్, జడ్పిటిసి అనూరాధ, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీడీవో సాచి దేవి, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పాడేరులో చిరు వ్యారస్థులకు మార్కెట్ ఏర్పాటు చేస్తాం : కలెక్టర్ హామీ

### ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్, కో-కన్వీనర్ జల్లి రాజుబాబు, అమర్

పాడేరు, డిసెంబర్30,ప్రభాతవార్త



పాడేరులో చిరు వ్యాపారస్తులకు మార్కెట్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ జల్లి రాజబాబు, కో-కన్వీనర్ అమర్ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గత కొద్ది కాలంగా ఏఐటియూసి ఆధ్వర్యంలో చిరు వ్యాపారస్తులకు పాడేరులో మార్కెట్ ఏర్పాటు చేయాలంటూ పోరాటం నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ని కలిసి మాట్లాడుతూ పాడేరు జిల్లా కేంద్రమైనప్పటి నుండి వంజంగి, కొత్తపల్లి వంటి ప్రాంతాలుకు పాడేరు మీదుగా పర్యాటకులు వేలాది సంఖ్యలలో రావటం వలన రోడ్లకిరువైపుల వ్యాపారాలు చేస్తూ జీవనాన్ని గడుపుతున్న చిరు వ్యాపారస్తులకు ట్రాఫిక్ అంతరాయం అనే కారణంత చిరు వ్యాపారులకు బతుకు భద్రత, వ్యాపార భద్రత లేదని అన్నారు. వీధివిక్రయదారులకు చట్టం ఉన్నప్పటికీ ఆ చట్టం మున్సిపాలిటీల పరిధిలో మాత్రమే ఉండడం వలన పంచాయితీ పరిధిలో ఉన్న వీధి విక్రయదారులు నష్టపోతున్నారని అన్నారు. సమస్యలు విన్న అనంతరం కలెక్టర్ వారు స్పందించి మార్కెట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తూ వెంటనే మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవోకి ఈ విషయాన్ని తెలియపరుస్తూ త్వరగా వీధివిక్రధారుల సమస్యను పరిష్కరించమని తెలియపరచడం జరిగిందని అన్నారు. చిరు వ్యాపారస్తులైన ఎస్.వరలక్ష్మి, సిహెచ్.వరలక్ష్మి, మచ్చమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, నాయకులు చంటి పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ధర్మశ్రీ

చోడవరం డిసెంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రభుత్వ విప్పు చోడవరం శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ సాదర స్వాగతం పలికారు. శుక్రవారం అనకాపల్లి జిల్లా నర్సీపట్నం చేసిన ముఖ్యమంత్రికి హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రితో కలిసి వివిధ కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి జ్ఞాపిక అందజేశారు.

## ముగిసిన సృజన 2022 టెక్నికల్ ఎక్స్పో

భీమునిపట్నం, డిసెంబర్ 30 ప్రభాతవార్త




అవంతి కళాశాలలో రెండు రోజులపాటు సృజన 2022 సాంకేతిక నమూనా ప్రదర్శన నిర్వహించారు. ముగింపు వేడుకలను శుక్రువారం నిర్వహించారు. విద్యార్థులలో సృజ నాత్మకత వెలికి తీసే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ ముగింపు కార్యక్రమానికిముఖ్య అతిథిగా అవంతి కళాశాల వ్యవస్థాపకులు భీమిలి శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ పర్యాటక శాఖ మాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగాను, ప్రత్యేక అతిథులుగా విశాఖ జిల్లా ఎంఎస్ఎంఈ ట్రైనింగ్ మేనేజర్ విజయ్ కృష్ణ కాంత్, విశాఖ స్టీల్ ప్లాంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ పిఎస్ఎన్ రాజు, అవంతి కళాశాల ప్రిన్సిపాల్ డా.సి. మోహన్‌రావు హాజరయ్యారు. ముఖ్య అతిథి అవంతి కళాశాల చైర్మన్ రాష్ట్ర మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు విషయ పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ ప్రయోగాత్మక జ్ఞానం పెంపొందించుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించ గలరన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ పిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ కొత్త కొత్త రూపకల్పనలు సమాజం అభివృద్ధి చెందడానికి సహాయపడుతుందని తెలిపారు. ఎంఎస్ ఎంఈ డైరెక్టర్ జి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ అభ్యర్థులకు ఎకడమిక్ విజ్ఞానం ఉన్నప్పటికీ పారి శ్రామిక విజ్ఞానం కొరవడిందని అందుకుగాను ఎంఎస్ఎంఈ సుమారు 300 కోర్సులను ప్రవేశ పెట్టిందని అలాగే ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. కళా శాల ప్రిన్సిపాల్ డా.సి.మోహన్ రావు మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకత వెలికి తీసే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన సాంకేతిక నమూనాల ప్రదర్శనలో గెలుపొందిన ప్రథమ బహుమతికి రూ.10000, ద్వితీయ బహుమతికి రూ.5000 బహుమతిగా అందచేస్తున్నామని, తద్వారా విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. సృజన 2022 ప్రాజెక్ట్ ఎక్స్పోలో ప్రదర్శించిన నమూనాలకు బహుమతులు ప్రధానం చేశారు.

## 38 ఎస్.హెచ్.జిలకు రూ.1.55 కోట్ల బ్యాంక్ లింకేజ్



పాడేరు, డిసెంబర్30,ప్రభాతవార్త

మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళలు ఆర్థికంగా ఎదగాలని, వారి కాళ్ళపై వారు నిలబడాలని, వారి జీవన విధానం మెరుగుపడాలని ఆకాంక్షిస్తూ, చింతపల్లి యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రూ.1.55 కోట్ల బ్యాంకు లింకేజ్ చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చెక్కును అందించిన కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకు లింకేజ్‌ను 38 స్వయం సహాయక సంఘాలలో ఉన్న సభ్యులు సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని కోరారు. ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ, లీడ్ జిల్లా మేనేజర్ రవితేజ, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి, లబ్దిదారులు పాల్గొన్నారు.

## మేలుకొలుపు పుస్తకాన్ని ఆవిష్కరణ

పాడేరు, డిసెంబర్30,ప్రభాతవార్త



పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కుల పరిరక్షనే లక్ష్యంగా ప్రచురిస్తున్న మేలుకొలుపు డిసెంబర్ నెల పత్రికను జాతీయ వినియోగదారులు దినోత్సవ ప్రత్యేక సంచికగా ప్రచురించి పుస్తకాన్ని జిల్లా కలెక్టర్, జేసి, పిఒ, ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ విని యోగదారులు వారి వారి హక్కులపై అవగాహన పెందుకుని వారి హక్కులను పరిరక్షించు కోవాలని సూచించారు. ఇటువంటి పుస్తకాలు వినియోగదారులను చైతన్యపరచటమే కాకుండా, వారి హక్కుల గూర్చి బాధ్యతల గూర్చి సవివరంగా తెలియజేశారని వివరించారు. సంయుక్త కలెక్టర్ జే.శివశ్రీనివాసు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ, జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, జిల్లా పౌర సరఫరాల అధికారి శివ ప్రసాద్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ గణేష్ కుమార్ పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం



పాడేరు, డిసెంబర్30,ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో జనసేనపార్టీ పాడేరు అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.వంపూరు గంగులయ్య సౌజన్యంతో అనిల్ నీరుకొండ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. వైద్యశిబిరం నిర్వహించడానికి కృషిచేసిన డా.గంగులయ్య మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ప్రధాన సమస్యలలో ఒకటైన వైద్య సదు పాయాలు అంశంపై జనసేనపార్టీ గిరిజన ప్రజారోగ్యంపై దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని సుదూర ప్రాంతాల్లో నుంచి కూడా వచ్చారన్నారు. రక్తహీనత, అర్థోపెడిక్ సమస్య, పక్షవాతం, పోషకాహార లేమి వంటి పేసేంట్లు వచ్చి ప్రాథమిక చికిత్స తీసుకున్నారు. జనసేన పార్టీ పాడేరు, అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.వంపురు గంగులయ్య, వీరమహిళ కిటలంగి పద్మ, దివ్యలత, కమల్ హాసన్, సురేష్‌కుమార్ మధు, అశోక్, సత్యనారాయణ, ఈశ్వర్ నాయుడు, అశోక్ కుమార్, సంతోష్, జి.మాడుగుల మండల అధ్యక్షులు భీమన్న మసాడి, గొంది మురళి, మస్తాన్, ఈశ్వరరావు, ఖుషి, సింహాచలం మసాడి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత భోజనం ఏర్పాటు



పాడేరు, డిసెంబర్30,ప్రభాతవార్త

జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.వంపూరి గంగులయ్య మరియు అనీల్ నీరుకొండ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి హాజరైన రోగులకు జనసేన పార్టీ కార్యాలయం ప్రాంగణంలో ఉచిత భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాన్ని డా.గంగులయ్య లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీరమహిళ కిట్లంగి పద్మ, దివ్యాలత, కమలహసన్, సురేష్ కుమార్, మధు, అశోక్, సత్యనారాయణ, సంతోష్, జి.మాడుగుల మండల పార్టీ అధ్యక్షుడు భీమన్న మాసాడీ, గొంది మురళీ, మస్తాన్, ఈశ్వరనాయుడు, ఈశ్వరరావు, ఖుషి, సింహాచలం, రాజు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 12వ రోజు రిలే నిరాహార దీక్షలు

### గిరిజన విద్యార్థుల మరణాలపై తక్షణమే గిరిజన ప్రజా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయండి ప్రజా ఐక్యవేదిక డిమాండ్

పాడేరు, డిసెంబర్30,ప్రభాతవార్త



గిరిజన విద్యార్థుల మరణాలపై అధికారులు తక్షణమే గిరిజన ప్రజా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని, గిరిజన విద్యార్థుల మరణాలకు డబ్బులతో వెలగట్టే సాంప్రదాయం మాను కోవాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ ఐక్యవేదిక కో-కన్వీనర్ ప్రభుదాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ రెండు నెలల వ్యవధి కాలంలోనే ఆరుగురు విద్యార్థులు మరణించారని, గిరిజన విద్యార్థుల, ప్రాణాలు గాలికి వదిలేస్తున్నారని, వరుసగా ఆరుగురు విద్యార్థులు చనిపోయిన, అధికారులకు ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదని, విద్యార్థులు మరణిస్తూ ఉంటే, మరణించిన ఆ కుటుంబాలకు డబ్బులతో వెలగట్టి, కొత్త సాంప్రదాయ ఐటీడీఏ అధికారులు తీసుకొచ్చారని గిరిజన విద్యార్థుల మరణాలు ఎలా అరికట్టాలని, ఆలోచన చేయకుండా, గిరిజన విద్యార్థి ప్రజా సంఘాలతో సమావేశం అవ్వకుండా, గిరిజనులు అంటే మాకెందుకులే అన్న ధోరణితో అధికారులు వ్యవహరిస్తున్నారని ఈ విధమైన వైఖరి తక్షణమే అధికారులు మానుకోవాలని అన్నారు. ప్రజా సంఘాల వేదిక కో-కన్వీనర్లు ముర్వాళ లక్ష్మణరావు, చిన్నరావు, కాదేలి చంటిబాబు, బత్తిరి నరేష్, పి లోకేష్, పల్టాసింగి తిరుపతిరావు గిరిజన సంఘం నాయకులు బొజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు దుప్పట్ల పంపిణీ



భీమునిపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

ఒడిస్సా లోని మల్కన్ గిరి జిల్లా చుట్టు పక్కల నివసిస్తున్న గిరిజన ప్రజలు చలికాలం సందర్భంగా దుప్పట్లు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిసి స్నేహితులు వెంపాడ వెల్ఫేర్ సొసైటి సభ్యులు అదీశా విషయం చెప్పగా నాస్నేహితులు భీమిలి 1998-1999 సీబీఎం హైస్కూల్ బ్యాచ్ వారు ఆర్థిక సహాయంతో వారికి దుప్పట్లు ఏర్పాటు చేసినందుకు ఆయన స్నేహితులకు ధన్యవాదాలు తెలిపారు.

# అట్టహాసంగా రాష్ట్రస్థాయి హాకీ అండర్-19 పోటీలు ప్రారంభం

7వపేజీ తరువాయి

సారథ్యంలో 13 జిల్లాలకు చెందిన ఎంపిక చేసిన హాకీ క్రీడాకారులు సుమారు 500 మంది బాలురు, బాలికలు చేరుకున్నారు. వారి వారి జిల్లాల లోగోలతో క్రీడా ప్రాంగణంలో కవాతులు నిర్వహించారు. 13 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులను బలిరెడ్డి హాకీ క్లబ్ అధ్యక్షులు బలిరెడ్డి సూరిబాబు, ప్రధాన కార్యదర్శి కొల్నాటి తాతాజీ, నిర్వాహకులు రామచంద్రరావు, కొల్నాటి నానాజీ, పిడి కుందూరు రాజులతో పాటు పలువురు ఎస్జిఎఫ్ యు-19 విభాగపు ఇన్స్పెక్టర్ రాంబాబులు పరిచయం చేశారు. అంతే క్రీడాకారుల ఉత్సాహంగా, ఉత్సాహంగా ఈ హాకీ అండర్-19కి ఆడేందుకు సిద్ధమయ్యారు. అట్టహాసంగా ప్రారంభమైన హాకీ అండర్-19 పోటీలను ప్రారంభించేందుకు వచ్చిన జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధ్యక్షులు నాగిరెడ్డి సూర్యారావు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నారాయణరావు (నానాజీ) అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ నేతల జయరత్నకుమారి సర్పంచ్ కర్రి తదితరులతో పాటు జిజి కళాశాల ప్రిన్సిపాల్ శైలజలకు స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ఆల స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ నాగిరెడ్డి సూర్యానారాయణ మాట్లాడుతూ నక్కపల్లి ఈ రోజు రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు నిలయమైందంటే ప్రధానంగా బలిరెడ్డి సూరిబాబు చేసిన ఆనాటి కృషేనని, ఇది ఈనాడు క్రీడాకారులకు స్ఫూర్తి నిచ్చిందన్నారు. అందరి సహకారంతో హాకీ నక్కపల్లికి ఆటాడేమ తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే హాకీ క్రీడా ప్రాంగణానికి ఎమ్మెల్యే, నక్కపల్లి పట్టణంలో ఉన్న వీసం రామకృష్ణలతో పాటు పలువురు కృషితో హెటిరో సంస్థ ముందుకొచ్చిందన్నారు. హెటిరో సంస్థ చైర్మన్ డా.బండి పార్థసారథి రెడ్డి (రాజ్యసభ) సభ్యులకు హాకీ క్రీడాకారులు రుణపడి ఉంటారన్నారు. జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోటనగేష్ మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో పట్టుదల ఉంటే అనుకున్నది ఏదైనా మన స్వంతం అవుతుందన్నారు. ఆ స్ఫూర్తితో ముందడుగు వేయడని నక్కపల్లి పేరు ప్రపంచ స్థాయిలో చూపించగలరని అన్నారు. ఎటువంటి అవకాశాలు లేని నక్కపల్లికి ఈనాడు హాకీలో అభివృద్ధి కాదు. అన్ని రంగాలకు నిలయం కాబోతుందని, అందులో క్రీడారంగం మరింతగా హాకీ ద్వారా ముందుకు అడుగులు వేస్తుందన్నారు. ఈ హాకీ మరింతగా వర్ధిల్ల సృష్టించేందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. అనంతరం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన బాలుర బాలికల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ముందుగా సీనియర్ నేషనల్ హాకీ క్రీడాకారులు సీఎస్‌రాజు హాకీ ఎంత గొప్ప ఆట అనేది క్రీడాకారులకు స్ఫూర్తిగా మాట్లాడారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచ్ మీసాల ఉమామహేశ్వరరావు (బాబులు), మీగడ సత్యనారాయణమూర్తి, కోనారి శ్రీనివాసరావు, పోలినాటి నానాజీలతో పాటు హాకీ నిర్వాహకులు కె.రమణ, ఎ.శేఖర్, పుష్పలత, శ్యామ్యూలయ్యలు పాల్గొన్నారు.

**హోరా... హోరీగా... తలపడ్డ హాకీజట్లు...**

హాకీ-యు- అండర్-19 రాష్ట్ర స్థాయి పోటీలను అనకాపల్లి జిల్లా నక్కపల్లి పట్టణంలో గల బాలుర హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను హాకీ బ్యాట్ పట్టుకుని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ నాగిరెడ్డి సూర్యారావుతో పాటు తోట నగేష్, ఏనుగుపల్లి రత్నం, గోసల కాసులమ్మ, నేతల జయరత్నం కుమారి, వీసం నానాజీ వెలగా ఈశ్వరరావులు బలిరెడ్డి సూరిబాబు, కోచ్ రాంబాబులు అధ్వర్యంలో ఆడి ప్రారంభించారు. మొదటిగా గుంటూరు విశాఖ బాలికల విభాగం తలపడగా (4-0)తేడాతో విశాఖ జట్టు విజయం సాధించింది. రెండవది బాలుర విభాగంలో విశాఖ - అనంతపురం జట్టు ఆడగా (2.0) తేడాతో గెలుపొందగా, మూడవ విభాగంలో కర్నూలు-వెస్ట్ గోదావరి ఆడగా పశ్చిమగోదావరి జట్టు (0.1)తో విజయం సాధించగా, నాల్గవ విభాగంలో వైఎస్సార్ కడపతో ప్రకాశం జట్టు ఆడగా టైగా నిలిచింది. ఐదవ బాలుర విభాగంలో గుంటూరు -అనంతపురం ఆడగా (0.5) అనంతపురం విజయం సాధించి మొదటి రోజు పోటీలు ముగిశాయి.

**ప్రపంచ స్థాయిలో ఆడాలి : బలిరెడ్డి సూరిబాబు**

నక్కపల్లి హాకీ క్లబ్ (బలిరెడ్డి సత్యవతి) క్రీడాకారులు ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆడారని, భవిష్యత్తులో ఏషియన్స్‌లో స్థానాన్ని సంపాదించే విధంగా ముందడుగు వేయాలన్నదే నా కోరికని క్లబ్ డైరెక్టర్ బలిరెడ్డి సూరిబాబు అన్నారు. ఆ విధంగా క్రీడాకారులను తర్ఫీదు ఇస్తామని, నక్కపల్లికి ఒక చరిత్ర తీసుకొస్తామన్నారు. కార్యదర్శి కొల్నాటి తాతాజీ, నానాజీ, రామచంద్రరావులతో పాటు పలువురున్నారు.

# "గ్రేహౌండ్స్" స్థలం గోల్‌మాల్!

7వపేజీ తరువాయి

చేసుకున్నారు. సదరు భూములను గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రానికి కేటాయించామని, క్వారీ తవ్వకాలకు అనుమతులు ఇవ్వలేమని దరఖాస్తులను ఆనందపురం తహసీల్దార్ తిరస్కరించినట్లు సమాచారం.

**మంత్రి ప్రమేయంతో...**

ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి ఒకరు రంగంలోకి దిగినట్లు సమాచారం. సదరు మంత్రిని ప్రసన్నం చేసుకున్న ప్రయివేటు వ్యక్తి గనులశాఖ అధికారులను నయానా, భయానా ఒప్పించి తన దరఖాస్తును పరిశీలనలోకి తీసుకునే విధంగా పావులు కదిపారు. మిగిలిన వారి దరఖాస్తులను తిరస్కరించి సదరు మంత్రికి సంబంధించిన ప్రయివేటు వ్యక్తి దరఖాస్తు ఒక్కటి మాత్రమే పరిగణలోకి తీసుకోవడం బట్టి అసలు అంతర్గం ఇట్టే అర్థమయిపోతుంది. సదరు దరఖాస్తు ఆధారంగా చేసుకుని ఇప్పటికే జనవరి 10 ప్రజాభిప్రాయసేకరణకు కూడా ముహూర్తం పెట్టేసారు. ఈ అంశమే ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమయ్యింది.

**గనులశాఖ అధికారుల కీలకం!**


ఈ వ్యవహారంలో గనులశాఖ అధికారుల ప్రమేయంపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ వ్యవస్థ అయిన గ్రేహౌండ్స్‌కు కేటాయించిన భూమిని ఇప్పుడు క్వారీ తవ్వకాల కోసం ప్రయివేటు వ్యక్తులకు మంజూరు చేసే ప్రక్రియను ఏ విధంగా అనుమతించారన్నదే ప్రశ్న. మంత్రి ఒత్తిడికి తలొగ్గారా? లేదా డొడ్డిదారి సొమ్ముకు దాసోహమయ్యారా? అన్న విమర్శలు వినవస్తున్నాయి. సుమారు 50 ఎకరాలను ప్రయివేటు వ్యక్తులకు కేటాయించేందుకు యథేచ్ఛగా నజరానిస్తున్న వ్యవహారం వెనుక కోట్లాది రూపాయల ముడుపుల దాగి వున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై ఆనందపురం తహసీల్దార్ రామారావు మాట్లాడుతూ గ్రావెల్ క్వారీలకు వచ్చిన దరఖాస్తులను ఇదివరకే రద్దు చేసినట్లు తెలిపారు. పోరపాటున ఏదైనా దరఖాస్తు పెండింగ్‌లో ఉండిపోతే దానిని కూడా రద్దు చేస్తామని చెప్పారు.

# నర్సీపట్నం టీడీపి, జనసేన నాయకుల అరెస్ట్‌ను ఖండించిన టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్, మాజీ మంత్రి అయ్యన్న

7వపేజీ తరువాయి

రమణమ్మ, పార్టీ ప్రెసి డెంట్ శ్రీరంగస్వామి, కౌన్సిలర్లు డబ్బే శ్రీకాంత్, పైల గోవిందు, ధర్మారెడ్డి, మధు, గవిరెడ్డి వెంకటరమణ, కొంతమంది తెలుగుదేశం నాయకులను కూడా శుక్రవారం తెల్లవారుజామున అరెస్ట్ చేసి నర్సీపట్నం టౌన్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అరెస్ట్ అయిన నాయకులు మాట్లాడుతూ ఈ మూడున్నర సంవత్సరాల్లో ఏమి చేశారని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నర్సీపట్నం వస్తున్నారు. గతంలో ఇచ్చిన హామీలు ఒకటినా నిలబెట్టారా, హామీలు ఇవ్వడం తప్ప ఆచరణలో ఎక్కడా లేదని ఈ సందర్భంగా విమర్శించారు. తెలుగుదేశం నాయకుల పాటు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ రాజాన వీర సూర్యచంద్రను కూడా గురువారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో స్వగ్రామం నాతవరం మండలం చెర్లోపాలెంలో అరెస్ట్ చేశారు. అనంతరం నాతవరం పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రికి ఎందుకింత భయమని ప్రశ్నించారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో తమ ఇంటికి వచ్చి అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. కనీసం ముఖం కడుగుకునేందుకు కూడా అవకాశం ఇవ్వకుండా స్టేషన్‌కు తీసుకువచ్చి నిర్బంధించారన్నారు. ఈ ప్రాంత సమస్యలపై ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇవ్వడానికి ఆలోచన చేశామని, దీంతో తమను అరెస్ట్‌లు చేశారన్నారు. ద్వారకా మహిళలను బెదిరించడం సహజంగా తరలించడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో పాటు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ సీఎం జగన్‌రెడ్డి పర్యటన సందర్భంగా టీడీపి, జనసేన నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. జగన్‌రెడ్డి పిరికితనానికి నిదర్శనమన్నారు. పోలీసుల పహారాలో పర్యటిస్తున్నాం. ఆయన్ని అడ్డుకోవాల్సిన అవసరం మాకు ఏ కోశానా లేదు. వెళ్ల పరిపాలన, అసమర్థ ముఖ్యమంత్రి అంటూ వైసీపీకి చెందిన సొంత సామాజిక వర్గం వారే తిరుగుబాటు చేస్తున్నారు. ఇతర పార్టీల నేతల అరెస్ట్‌లు మాని సీఎం పర్యటనలు ఉన్నప్పుడు వైసీపీ నేతల్ని అరెస్ట్ చేయాలని పోలీసులను నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. ఎందుకంటే వెళ్ల పరిపాలనపై వళ్లుమండిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు మాత్రమే ఆయన్ని అడ్డుకుని నిలదీసే అవకాశం వుందని అన్నారు.

# విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



ఆరిలోవ, డిసెంబర్ 30, ప్రభాతవార్త

స్థానిక 13వ వార్డు శ్రీకృష్ణాపురం గురుకులం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 82 మంది విద్యార్థులకు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత చేతుల మీదుగా శుక్రవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చేరుకోవాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. విద్యార్థులకు అందజేసిన ట్యాబ్‌లను సక్రమంగా వినియోగించుకొని మరింత నాణ్యమైన విద్యను అభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఫ్లోరెన్స్, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్ గోవింద్, వార్డు మహిళా అధ్యక్షురాలు శిరీషా, బి. వెంకటరెడ్డి, బాబురావు, పిల్లి వీర్రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పొడిబారిన కళ్ళుకు సకాలంలో చికిత్స చేసుకోవాలి

## కంటి వైద్యునిపుణులు డాక్టర్ శిల్పా తరణి

ఆరిలోవ, డిసెంబర్ 30, ప్రభాతవార్త



పొడి కన్ను వ్యాధి కేవలం రోగి చూపును ప్రభావితం చేయడమే కాకుండా వారి జీవన శైలను, పని ఉత్పాదకతను కూడా అవరోదిస్తుందని, ఈ వ్యాధిని త్వరితంగా గుర్తించి పొడిబారిన కళ్ళను సకాలంలో సముచితంగా చికత్స అందిస్తే రోగులు సాధారణ మరియు లక్షణాలు లేని జీవితాన్ని కొనసాగించగలరని ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యులు డాక్టర్ శిల్పా తరణి ఓ ప్రకటనలో తెలిపారు. నిరంతరం కంటి లోపల మంట లేదా గుచ్చుకోవడం, ఎరుపుదనం, అధికంగా చీము కారడం, కాంతిపట్ల సున్నితత్వం, అధికంగా నీరుకారడం, లేదా చూపు చెదరడం వంటివి పొడి కళ్ళు లక్షణాలన్నారు. చలికాలపు పొడి వాతావరణం కారణంగా పొడి కళ్ళు రావడం సామాన్యమని, కంప్యూటర్ లేదా మొబైల్ స్క్రీన్‌లను ఎక్కువసేపు చూడటం, చదవడం, తీవ్రమైన దగ్గరి పని కార్యకలాపాలు, నిరంతరం ఎయిర్ కండిషన్ గదుల్లో కూర్చోవడం, బైకులు నడపడం వంటివి కళ్ళకు పొడిబారడానికి దారితీస్తుందన్నారు. ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన్ సంస్థలోని పరిశోధకులు చేసిన ఒక అధ్యయనం ప్రకారం, ప్రస్తు సంఘటనల ఆదారంగా 2030 నాటికి 45శాతం లేదా భారతదేశ నగర ప్రాంతాల జనాభాల్లో దాదాపు సగం మందికి అంటే సుమారు 275 మిటియన్ ప్రజలు ఈ సమస్యబారిన పడగలరని అంచనా వేసినట్లు ఆమె తెలిపారు.

# నర్సీపట్నం అన్నివిధాలుగా అభివృద్ధి

నర్సీపట్నం (మాకవరపాలెం) డిసెంబర్ 30 ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజవర్గం రూపురేకలు మార్చేందుకు రూ. 986 కోట్లతో వివిధ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు శుక్రవారం అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ముఖ్యమ ంత్రి చేతుల మీదుగా మాకవరపాలెం మండలం బీమబోయినపాలెంలో రూ. 500 కోట్ల వ్యయంతో మంజూరై ప్రభుత్వం మెడికల్ కళాశాలకు, ఏలేరు-తాండవ కెనల్ లింక్ లైనింగ్ నిర్మాణానికి రూ,470 కోట్లు పనులకు సి.ఎం శంశుస్థాపన చేశారు. అదేవిధంగా నర్సీపట్నంలో ప్రధాన రహదారి విస్తరణ అధునీకరణకు రూ.16 కోట్లుకు ఈ క్రమంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అధ్యక్షత జరిగిన బహిరంగ సభలో ముందుకు అనకాపల్లి కలెక్టర్ రవి పటాన్‌శెట్టి ప్రారంభోత్సవం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ప్రసంగం అనంతరం బహిరంగ సభలో ముఖ్యమ ంత్రి ప్రసంగం ప్రారంభించగానే సభలో హర్షద్వానాలు మారుమోగాయి. కిక్కిరిసిన సభలో ముఖ్యమ ంత్రి దారాళంగా తన ప్రసంగాన్ని సుమారు 45 నిమిషాలు కొనసాగించారు. ప్రధానంగా నర్సీపట్నం నియోజవర్గానికి మెడికల్ కళాశాల ఏర్పాటుతో 150మంది మెడికల్ సీట్లు వస్తాయన్నారు. దీంతో పాటు నర్సింగ్ కళాశాల రావడం ఈ ప్రాంత వాసులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గత పాలకుల అలత్వంతో వెనుకబడిన ప్రాంతంగా ఏజన్సీ ముఖద్వారమైన నర్సీపట్నం అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత రైతులు కష్టాలు తీర్చేందుకు ఏలేరు-తాండవ కాలువ లింక్ లైనింగ్ ఏర్పాటుచేటు అదనంగా మరో 5600 ఎకరాలు భూములకు సాగునీరు అందుతుందన్నారు. మన ప్రభుత్వ రైతుల కళ్ళలో అనందం పెరిగి చిరునవ్వులు కురుస్తాయన్నారు. ఇచ్చిన మాట నిలుబెట్టుకుంటున్నానని మన కార్యకర్తలు కాలర్ ఎగురేసుకోవచ్చు నన్నారు. వచ్చే జనవరి నుంచి తాత అవ్వలకు నెలకు రూ. 2750 పింఛను అందజేస్తుంటే ప్రతి పక్షవాళ్లకు మింగుడు పడలేదని ఎద్దేవా చేశారు. 2018 వరకూ 39 లక్షల మంది పింఛన్లు ఇచ్చేవారని ప్రస్తుత ప్రభుత్వంలో 62 లక్షల మంది పింఛన్లు పొందుతున్నారని నాడు నెలకు రూ,4వందలకోట్లు పింఛన్లకు ఇస్తే నేడు రూ 17వందల కోట్లు తీసుకుంటున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. అంతకు ముందు స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సీపట్నం ఏరియాలో ప్రభుత్వ భూములు ఉన్నాయని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు అవసరమైన పరిశ్రమ మంజూరుచేయాలని మాకవరపాలెం అన్‌రాక్ కంపెనీ నిర్వాసిత రైతులకు ఇవ్వవలసిన రెండు సెంట్లు భూమి ఇప్పించాలలని ముఖ్యమ ంత్రిని కోరారు. కార్యక్రమంలో జిల్లా మంత్రులు గుడివాడ అమర్‌నాద్ బూడిముత్యాలనాయుడు ఆరోగ్యశాఖ మ ంత్రి విడదల రజిని, నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారాలు ఫోటో షూట్‌లకోసం ప్రజలను చంపేస్తున్నారు

నర్సీపట్నం (మాకవరపాలెం) డిసెంబర్ 30 ప్రభాతవార్త

ప్రచారాలు ఫోటో షూట్‌లకోసం ప్రజలను చంద్రబాబునాయుడు చంపేస్తున్నాడని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈమేరకు శుక్రవారం అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో జరిగిన బహిరంగ సభలో ప్రతిపక్ష పార్టీలు ఎల్లో మీడియా అంటూ తీవ్రపదజాలంతో ధ్వజమెత్తారు. చం ద్రబాబునాయుడు మీటింగ్‌లో జనం ఎక్కువగా కనిపించాలని ఇరుకు సందుల్లో మీటింగ్‌లు పెట్టడం వలన కావలిలో 8మంది ప్రాణాలు బలి తీసుకున్నట్లు దుయ్యపట్టారు. గతప్రభుత్వంలో జరిగిన గోదావరి పుష్కరాలల్లో చంద్రబాబునాయుడు అత్యుత్సాహంతో ఒక్కసారిగా గేట్లు ఎత్తివేయడంతో ఆ ప్రమాదంలో 29 మందిని చంపిన చరిత్ర ఆయనకే చెల్లిందన్నారు. రాష్ట్రానికి చంద్రబాబునాయుడు వంటి ప్రతిపక్షం రాజకీయాలు చేయడం మన-ఖర్మఅని తెలిపారు. రాజకీయమంటే వెన్నుపోటు కాదని మోసాలు చేయడం కాదన్నారు. రాజకీయమంటే మాట ఇస్తే మాటమీద నిలబడడం అన్నివర్గాలు వారి అభివృద్ధి చెందేలా కృషిచేయడం అన్నారు. రాజకీయం అంటే అన్ని కుటుంబాల్లో మార్పు తీసుకురావడం వివక్షతలేకుండా లంచాలు లేకుండా పాలన చేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో దుర్మార్గులు వంచకులు ఐదుగురు కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నాయని విమర్శించారు. ఈ సందర్భంగా జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ చంద్రబాబును ఉద్దేశించి తీవ్రస్థాయిలో సి.ఎం విమర్శనాస్త్రాలు సంధించారు. వీరికి ఈ రాష్ట్రం కాకపోతే మరో రాష్ట్రమంటారని, ఈ పార్టీ కాకపోతే మరో పార్టీ ఈ భార్య కాకపోతే మరో భార్య అంటూ ఈ రాష్ట్రానికి ఇదేం ఖర్మ రాజకీయాలు అంటూ జగన్మోహన్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు విసిరారు. సభ ముగిసే సమయానికి వచ్చిన సినీనటుడు ఆర్.నారాయణమూర్తి మాట్లాడుతూ ఏలేరు-తాండవ లిఫ్ లైనింగ్ పనులకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# పారిశ్రామిక ప్రగతికి చిరునామా ఏపీ

7వపేజీ తరువాయి

తద్వారా 60 వేల మందికి ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పించామని మంత్రి తెలిపారు. 43 వేల కోట్ల రూపాయలు, పెట్టుబడులు రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న సోలార్ ప్యానల్స్ పరిశ్రమకు వచ్చే నెలలో శంకుస్ధాపన చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి ఇస్తున్న ప్రోత్సాహకాలను చూసి అనేకమంది పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారని భారీ పరిశ్రమలు ఐటీ హ్యాండ్లూమ్స్, గ్రీన్ ఎనర్జీ రంగాలలో పెట్టుబడులు పెట్టడానికి పలువురు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారని ఆయన అన్నారు. ఆదిత్య బిర్లా లక్ష్మీ మిట్టల్ వంటి పారిశ్రామిక దిగజాలు రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ఎదురుచూస్తున్నాయని మంత్రి అన్నారు. యకహోమ టైర్ల కంపెనీ ఆపాజీ ఫుట్వేర్ రాష్ట్రంలో తమ పరిశ్రమలను వదిస్తరించి తమ తమ ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఇక్కడ నుంచే ఎగుమతులు చేయనున్నాయని ఆయన తెలియజేశారు. అలాగే సోలార్, విండ్, పంపు స్టోరేజ్ వంటి ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టులకు ఏపీ దిక్సూచిగా నిలిచిందని 5,200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు మే నెలలోనే శంకుస్థాపన చేశామని మరో 30వేల మెగా వాట్ల సామర్థ్యం కలిగి ప్రాజెక్టులను రాష్ట్రంలో ఏఎలకొల్పేందుకు అవకాశాలు ఉన్నామని మంత్రి పేర్కొన్నారు దేశ జీఎస్‌డీపీ కన్నా, ఏపీ జీడిపి మూడు శాతం ఎక్కువగా ఉందని తెలియజేశారు. అలాగే పర్క్యాపిటా ఇన్కమ్ గత ఏడాది 1,65,000 రూపాయలు ఉంటే ఈ ఏడాది 1,70,000 చేరిందని అమర్నాథ్ తెలిపారు. ఇదిలా ఉండగా మార్చి 3, 4, తేదీలలో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు ప్రపంచ దేశాల నుంచి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించనున్నామని మంత్రి చెప్పారు. ఏపీలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం ఎటువంటి సహాయ సహకారాలు అందస్తుంది. అన్న విషయాన్ని వ్యక్తగతంగా ఆయా దేశాలలోని పారిశ్రామికవేత్తలకు తెలియజేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశించినట్లు అమర్నాధ్ తెలిపారు. దీనివలన రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తరలిరానున్నాయని చెప్పారు. ఈ పారిశ్రామిక సదస్సు ద్వారా ఏ మేరకు పెట్టుబడులు వస్తాయని విలేకరులు ప్రశ్నించగా పెట్టుబడుల విషయంలో గత ప్రభుత్వం మాదిరి తప్పుడు సమాచారం ఇచ్చి ప్రజలను మోసగించే ఉద్దేశం తమకు లేదని సదస్సుకు కొద్ది రోజులు ముందు ఏమేరకు పెట్టుబడులు రాబోతున్నాయని విషయాన్ని తెలియజేస్తామని మంత్రి స్పష్టం చేశారు. మార్చి 28, 29 తేదీలల్లో జి 20 దేశాల ప్రతినిధులతో విశాఖ వేదికగా సదస్సు జరుగుతుంది జరగబోతుందనని ఏప్రిల్ 24వ తేదీన విశాఖలో జి 20 సదస్సు జరుగుతుందని వీటి ద్వారా రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అనువైన పరిస్థితులు మౌలిక సదుపాయాల గురించి ఆయా దేశాల ప్రతినిధులకు తెలియజేస్తామని వివరించారు. దీనివలన రాష్ట్రంలో పరిశ్రమిక ప్రగతికి బాటలు వేయటానికి మరింత అవకాశం కలుగుతుందని ఆయన చెప్పారు. కాగా 11వేల ఎకరాలలో 8,500 కోట్ల రూపాయలు పెట్టుబడులతో కడప స్టీల్ ప్లాంట్ మొదటి దశ నిర్మాణం ప్రారంబమవుతుందని ఆయన తెలిపారు. కొప్పర్తి, తిరుపతి, నెల్లూరులో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ఏర్పాటు చేయనున్నామని తెలియచేశారు. ఇదిలా ఉండగా ఫిబ్రవరిలో విశాఖలో జరగనున్నగ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు ముందే రాష్ట్ర ప్రభుత్వం కొత్త వపారిశ్రామిక విధానాన్ని అందుబాటులోకి తీసుకొస్తుందని వెల్లడించారు. గతంలో ఎన్నడూ లేని పారిశ్రామిక రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు మంచి పాలసీని తీసుకొస్తున్నామని ఆయన చెప్పారు. ఎస్సీ ఎస్టీ పారిశ్రామిక వేత్తలను జగనన్న బడుగు వికాస పథకం కింద వారిని మరింత ప్రోత్సహించేందుకు అనుగుణంగా పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి తెలియజేశారు. లాజిస్టిక్స్ ఎగుమతులకు సంబంధించిన మరొకపాలసీని కూడా తీసుకురానున్నామని వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో టైలర్ మేడ్ పాలసీ కింద 15వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను తీసుకవస్తున్నామని తద్వారా 12వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. పబ్లిక్ సెక్టర్ లో హెచ్పీసీఎల్, బెల్, ఓఎన్జిసి లక్ష కోట్ల రూపాయలు పెట్టుబడులతో వివిధ ప్రాజెక్టులు ప్రగతిలో ఉన్నాయని ఆయన చెప్పారు. తద్వారా 80 వేల మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయన్నారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో మరొక 58 ప్రాజెక్టులు 90వేల కోట్ల రూపాయలు పెట్టుబడుతలతో రానున్నాయని, ప్రభుత్వామే మధ్యవర్తిగా ఉండి భూమి తీసుకుని ఎకరానికి, సంవత్సరానికి 31వేల రూపాయలు రేజు సదరు పెట్టుబడిదారులు భూ యాజమానికి చెల్లించే విధంగా ఒక ప్రణాళికను రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా ఎగుమతుల రంగంలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి సాధించిందని అమర్నాధ్ చెప్పారు. 2019 ఎగుమతుల రంగంలో ఏడవ స్థానంలో ఉన్న మన రాష్ట్రానికి ప్రస్తుతం నాలుగవ స్థానానికి తీసుకువచ్చామని తెలిపారు. రాష్ట్రంలో వివిధ కారిడార్ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ 33వేల ఎకరాలు చెన్నై బెంగళూరు కారిడార్‌లో 12వేల ఎకరాలు హైదరాబాద్ బెంగళూరు కారిడార్‌లో 9వేల ఎకరాలలో మౌతిక సదుపాయాలు కల్పించి పారిశ్రామికంగా అభివృద్ధి చేయనున్నామని వివరించారు. రాష్ట్రంలో ఏపీఐఐసీకి చెందిన లక్షా 47వేల ఎకరాల భూమి అందుబాటులో ఉందని ఆయన చెప్పారు. అలాగే హ్యాండ్లూమ్ రంగంలో నేతన్న నేస్తం కింద కార్మికులకు వివిధ పథకాలు కింద 776కోట్ల రూపాయలను చెల్లించామని ఆయన చెప్పారు. ఎలక్ట్రానిక్ రంగంలో 6వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని తద్వారా 25వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని ఆయన వివరించారు.

# ఆడారి తులసిరావును కలిసి పరామర్శించిన ధూళిపాళ్ల నరేంద్ర

7వపేజీ తరువాయి

నరేంద్ర ఈ సందర్భంగా ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ మా సంఘం డైరీ ఇంత దిగ్విజయంగా నడుస్తుందంటే దానికి ప్రధాన కారణం తులసిరావు విశాఖ డైరీలో తీసుకొచ్చినటువంటి విప్లవాత్మకమైనటువంటి నిర్ణయాలను ఆదర్శంగా తీసుకొని మా సంగం డైరీని దిగ్విజయంగా నడుపుతున్నామని చెబుతూ ఇలాంటి గొప్ప వ్యక్తిని ఈ స్థితిలో చూస్తానని నేను కలలో కూడా ఊహించలేదని వదిచారణ వ్యక్తం చేస్తూ ప్రజలు తాలూకా ప్రేమాభిమానాలు ఆ భగవంతుని తాలూకా దయ ఉన్నంతకాలం ఆయన నిండు నూరేళ్ళ చల్లగా ఉంటారని ధైర్యం చెప్పడం జరిగింది వీరితోపాటు విశాఖ డైరీ డైరెక్టర్లు గేదల సత్యనారాయణ, కాటమయ్య, సేలం సూర్యానారాయణ, గంగాధర్ తదితరులు ఉన్నారు.

# విశాఖ నుంచి విజయవాడకు తిరుగుపయనమైన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి



విశాఖపట్నం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, నర్సీపట్నంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు, శుక్రవారం ఉదయం 10.20 గం.కు ప్రత్యేక విమానంలో విజయవాడ నుండి విశాఖ చేరుకున్న రాష్ట్ర సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటన ముగించుకొని ప్రత్యేక హెలికాప్టర్లో తిరిగి సాయంత్రం 3.06ని.లకు విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్, విశాఖపట్నం పార్ల మెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున, పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, జీవీఎంసీ కమిష నర్ రాజాబాబు, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ తదితరులు ఎయిర్ పోర్టుకు చేరుకొని ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి విశాఖ నుంచి విజయవాడకు 3.20ని.లకు ప్రత్యేక విమానంలో తిరుగుపయనమయ్యారు.

# 0-5 సం.ల వయస్సు గల పిల్లలందరినీ అంగన్‌వాడీ ఇమ్యునైజేషన్ కేంద్రాలలో నమోదు చేయాలి

**-జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్**



విశాఖపట్నం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

0-5 సం.ల వయస్సు గల పిల్లలందరినీ సంబంధిత అంగన్‌వాడీ, ఇమ్యునైజేషన్ కేంద్రాలలో తప్పనిసరిగా నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ ఐసీడిఎస్, ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలక్టరేట్ సమావేశ మందిరంలో ఆధార్ సేవా కేంద్రాల స్థితిగతులపై జిల్లా స్థాయి ఆధార్ మోనిటరింగ్ కమిటీతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పుట్టిన శిశువులకు ఆధార్ నమోదు సౌకర్యం ఉండేలా జిల్లాలోని ప్రధాన ఆరోగ్య సంస్థల్లో ప్రత్యేక ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. నివాసితులలో అవగాహన తీసుకురావడం, సాధారణ పర్యవేక్షణ, శిబిరాలు నిర్వహించడం, డాక్యుమెంట్ అప్‌లోడ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డ్, జనన, కుల ధృవీకరణ వంటి పత్రాలపై ఆధార్ డేటాను ముద్రించకూడదన్నారు. యుఐడిఎఐ డైరక్టర్ గిరిధర్, డిసిపి సుమిత్ సునీల్ గరుడ్, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇన్‌చార్జ్ అధికారి పూర్ణిమాదేవి, పోలీస్, బ్యాంక్, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలలో విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి : జిల్లా కలెక్టర్




విశాఖపట్నం, డిశంబరు 30 ప్రభాతవార్త

పదో తరగతి పిల్లలందరూ కచ్చితంగా ఉత్తీర్ణులయ్యేలా ప్రతి పాఠశాల వారి సొంత ప్రణాళికను తయారు చేసుకోవాలని అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక విశాఖ వ్యాలీ స్కూల్‌లో మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్ధులకు పదో తరగతి జీవితంలో కీలక దశని అందువల్ల విద్యార్థి స్థాయిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక శ్రద్ధతో ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి నిలపాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా వంద రోజుల ప్రత్యేక ప్రణాళికను ఆయన విడుదల చేశారు. పిల్లలకు పరీక్షా భయం పోయేలా ఎక్కువ పేపర్లు ప్రాక్టీస్ చేసే విధంగా ఎక్కువ నమూనా ప్రశ్నాపత్రాలు డిసిఇబి ద్వారా అందించాలని ఆయన ఉపాధ్యాయులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారిని ఎల్ చంద్రకళ మాట్లాడుతూ పర్యవేక్షణ అధికారులు ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులు ఒత్తిడి లేకుండా పనిచేయగలగాలంటే చక్కని ప్రణాళిక ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో విశాఖ వ్యాలి స్కూలు ప్రిన్సిపల్ డా.ఈశ్వరీప్రభాకర్, మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా పారిశుధ్య కార్మికుల ఉద్యోగ నియమకాలు

**దరఖాస్తుదారులు ఎటువంటి ప్రభావాలకు లోనుకావద్దు -జిల్లా కలెక్టర్ నియమించిన ఐదుగురు ఉన్నతాధికారులతో కమిటీ : జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు**

విశాఖపట్నం, డిసెంబర్30 ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలోని పారిశుధ్య కార్మికుల నియామకం నిష్పక్షపాతంగా జరుగునని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు శుక్రవారం తెలిపారు. పారిశుధ్య కార్మికుల నియామకం జిల్లా కలెక్టర్ నియమించిన ఐదుగురు ఉన్నతాధికారులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో పారదర్శకంగా జరుగునని, దరఖాస్తు దారులు ఎటువంటి దళారులను నమ్మి మోసపోవద్దని, బయట వచ్చిన వార్తలు నిరాధారమైనవని ఏ రాజకీయ నాయకులకు, కార్మిక సంఘాలకు ఇందులో ప్రమేయం ఉండదని కమిషనర్ తెలిపారు.

# వీధి విక్రయదారుల కమిటీ మొదటి సమావేశం



విశాఖపట్నం, డిసంబర్ 30 ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని వీధి విక్రయదారులపై నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారిచే నియమించిన కార్పొరేటర్ల కమిటీ జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరంలో శుక్రవారం మొదటి సమావేశం నిర్వహించారు. ఈ కమిటీ డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో భీమిలి నుండి ఆర్కే బీచ్ వరకు ఎన్ని ప్రాంతాలలో వీధి విక్రయదారులకు కేటాయించవచ్చు, అలాగే పాత జైల్ రోడ్డులో ఎంత మంది అనాధికారకంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఎంతమందికి మనం అక్కడ అవకాశం కల్పించగలం పూర్తి జాబితాను అందించాలని పట్టణ ప్రణాళిక అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో సభ్యులు మహమ్మద్ సాదిక్, సారిపెల్లి గోవిందరాజుల వెంకట అప్పారావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్, ఉరుకూటి నారాయణ, చెన్న జానకిరామ్, నెక్కెళ్ళ లక్ష్మి, గొలగాని వీరారావు, గొలగాని మంగవేణి, బీసెట్టి వసంతలక్ష్మి, ప్రధాన వైద్యాధికారి శాస్త్రి జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, చక్రవర్తి అసిస్టెంట్ సిటీ ప్లానర్ తదితరులు పాల్గొన్నారు.

# పోషకాలను పెంచే చిరు ధాన్యాలు పంపిణీకి చర్యలు : జేసి శివ శ్రీనివాసు

పాడేరు, డిసెంబర్ 30,ప్రభాతవార్త

ప్రజలకు పౌష్టిక ఆహారం అందించటంలో భాగంగా పోషక విలువలు దండిగా ఉన్న చిరు ధాన్యాలైన రాగులు, జొన్నలు పంపిణీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు తెలిపారు. ఈ చిరు ధాన్యాలు తినడం వల్ల అధిక రక్త పోటు, మధుమేహం, ఇతర వ్యాధులు నిర్మూలించవచ్చున్నారు. జొన్నలు, రాగులు, సజ్జలు, కొర్రలు లాంటి అధిక ఫైబరు ఆహార ధాన్యాలకు ఇటివలే ప్రాధాన్యత పెరిగిందని, దీన్ని దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం సాధారణంగా పంపిణీ చేస్తున్న వరి బియ్యం బదులుగా చిరు ధాన్యాలు పంపిణీ చేయటానికి చర్యలు తీసుకుంటుందని జేసి వివరించారు. అందులో భాగంగా ప్రతి మండల తహసిల్దార్ వారి ఫరిధిలో గల రేషన్ షాపుల నుండి వాలంటీర్ ద్వారా వివిధ క్యాటగిరీలకు చెందిన పది మంది కార్డు దారులనుండి అభిప్రాయలు, వారి ఆసక్తి సేకరింపజేసి పూర్తి నివేదిక అందజేయాలని జేసి తహశీల్దార్లను ఆదేశించారు. జిల్లాల నుండి అందిన నివేదికల మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నందున ఇది అతి జరూరుగా భావించి తగు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లకు సూచించారు.

# గిరి విజ్ఞాన సంబరాలు ముగింపు ఉత్సవాలు

**అధ్యక్షత వహించిన ఎంఎల్ఏ కె.భాగ్యలక్ష్మి**

పాడేరు, డిసెంబర్30,ప్రభాతవార్త





టీచర్, విద్యార్థిల మధ్య విజ్ఞానం షేర్ చేసుకుంటే విద్యార్థులు విజ్ఞానం పెంపొందించుకుంటారు. ప్రస్తుత పోటీ తత్వంలో నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జడ్పి చైర్‌పర్సన్ జె.సుభద్ర గిరివిజ్ఞాన సంబరాలు వల్ల ప్రతి అంశంలో మనమేంటో నిరూ పించు కునే అవకాశం కలిగింది. ఈ పోటీ ప్రపంచంలో మీ అందర్నీ సంబంధిత అంశాలలో గురువులుగా చూడాలని ఆశిస్తున్నా ను. భావితరాలకు ఆదర్శంగా నిలవాలని కోరుకుందాం. ఎంపీ జి.మాధవి మాట్లాడుతూ సాంకే తికంగా పిల్లలు అభివృద్ధి చెందారని లెక్కలులో ప్రయోగాలు చేసి ఆదర్శంగా నిలిచారు. నా విద్యార్థి దశను గుర్తు చేశారని విజ్ఞానం, ఆట పాటలు, సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహణ ఏర్పాట్లు బాగున్నాయి. ప్రతి ఒక్కరూ నాకు రాదనకుండా ప్రయత్నం చేయాలని ఆశిస్తున్నా నన్నారు. ఐటీడీఏ పిఒ రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ గత మూడు రోజులుగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని ఈ ఏడాది ఆరు సబ్జెక్టులపై 577 ప్రాజెక్టులను తయారు చేశారని 1103 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. గిరి విద్యార్థులలో పోటీ తత్వం ఉందని నిరూపిం చారు. కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఎంతో ప్రణాళికాయుతంగా గత కొద్ది రోజులుగా విరామం లేకుండా ఏర్పాట్లు చేసిన ఐటిడిఏ పిఒకు అభినందనలు తెలిపారు. సుమారు 4 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. చదువుతో పాటు ఇష్టమైన రంగాల్లో రాణించాలన్నారు. ముం దుగా వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకర్శించాయి. అదేవిధంగా ఏకస్తంభంపై యోగా ప్రదర్శన ఆకట్టుకుంది. వివిధ అంశాలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. జెసి జె.శివ శ్రీనివాసు, ట్రైకార్ చైర్మన్ ఎస్.బుల్లి బాబు, ఎస్టీ కమిషన్ సభ్యురాలు లిల్లీ, డిఇఓ డా.పి. రమేష్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కొండలరావు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే నిరుద్యోగులకు న్యాయం



**గంట్యాడ, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ తోనే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని మండల దేశం పార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కర్ నాయుడు అన్నారు. మండల కేంద్రం గంట్యాడలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పేరుతో నారా లోకేష్ పర్యటించనున్నారని, విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు తెలిపారు. వైకాపా అధికారం చేపట్టినప్పటి నుంచి అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులకు, వివక్షకు, నిర్లక్ష్యానికి గురవుతున్నారన్నారు. విధ్వంసకర విధానాలతో రాష్ట్రంలో పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఇచ్చిన నిరుద్యోగ భృతిని ప్రస్తుత పాలక ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. నరవ గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి యువగళం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు కొరుపోల్లు రమేష్ కుమార్, రంధి చిన్న రామనాయుడు, అల్లు విజయకుమార్, బూడి గాంధీ, సుంకరి రామ్ నాయుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## లోకేష్‌బాబు పాదయాత్రను విజయవంతం చేయాలి

**– మాజీ ఎమ్మెల్యే కోళ్ల**



**శృంగవరపుకోట, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** రాష్ట్రంలో టీడీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని ఎస్ కోట నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. శుక్రవారం ఎస్.కోటలోని దేవిబొమ్మ జంక్షన్ సమీపంలో ఆటో స్టాండ్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కోళ్ల ముందుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ పార్టీని మళ్లి అధికారంలోకి తీసుకు వచ్చేందుకు టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు తనయుడు లోకేష్ బాబు వచ్చే ఏడాది జనవరి27వతేదీన చిత్తూరు జిల్లా కుప్పం నుంచి "యువగళం" పేరిట పాదయాత్రను ప్రారంభించనున్నారని తెలిపారు. వంద నియోజకవర్గాల్లో 400 వందల రోజులు, 4000వేల కిలో మీటర్ల పరిధి వరకు లోకేష్ బాబు పాదయాత్ర చేయనున్నారన్నారని ఆమె తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లెందుకు లోకేష్ బాబు పాదయాత్రను నిర్వహించనున్నారని తెలిపారు. లోకేష్ బాబు పాదయాత్ర షెడ్యూల్ ఖరారు జరగడంతో అప్పుడే వైసీపీ పార్టీలో భయాందోళన పట్టుకుందన్నారు. లోకేష్ బాబు పాదయాత్రను విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలో టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యువత పాల్గొని కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ల తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు జిఎస్ నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ఎంపిపి నానిగిరి రమణాజి, టిడిపి నాయకులు శ్రీనురాజు, కిరణ్, అరుణ, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసా కేంద్రాన్ని సందర్శించిన శాస్త్రవేత్తలు



**బాడంగి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** రేజెరు రైతు భరోసా కేంద్రాన్ని జిల్లా డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు కెళ్ల లక్ష్మణ్‌రావు, ఎం.స్వాతి సందర్శించారు. గ్రామంలో చెరుకు వేసిన రైతులతో మాట్లాడి సాగు విధా నాలు అడిగి తెలుసుకున్నారు. చెరుకు పంటలో ఆశించే చీడపిడల యాజమాన్యం మీద రైతులకు అవగాహన కల్పించారు. చెరకుపంటలో ఎక్కువగా వస్తున్న కాటుక తెగులు మీద అవగా హన కల్పించి దాని నివారణ చర్యలు రైతులకి వివరించి గొట్టపు అన్నం నాయుడు పొలం లో ముంద స్తుగా మందు పిచికారీ ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. మండల వ్యసాయాధికారి కె.శిరీష మాట్లాడుతూ పంట మార్పిడీ దిశగా రైతులు ముందుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు వాడాడ సాయికుమార్ పాల్గొన్నారు.

## వీడీవీకే కేంద్రం ద్వారా గిరిజనులకు లాభదాయకం



**మక్కువ, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** వందన్ వికాస్ కేంద్రాల ద్వారా గిరిజనలకు ఎంతో లాభదాయకమని వెలుగు ఏపీడీ సత్యం నాయుడు అన్నారు. మండలంలో మార్కొండ పుట్టి పంచాయతీ కాకులవానివలస గ్రామంలో మహిళా సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం గిరిజన గ్రామాల్లో లభ్యమవుతున్న ఉత్పత్తులను సేకరించి గిరిజనులకు గిట్టుబాటు ధర కల్పించే దిశగా అటవీ ఉత్పత్తులను ప్రాసెసింగ్ అండ్ మార్కెటింగ్ చేసే విధంగా వందన వికాస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై సత్యం నాయుడు అన్నారు. కాకుల వానివలస గ్రామంలో సమావేశంలో మహిళా సంఘాల సభ్యులకు ఆయన తెలియజేశారు. మార్కొండ పుట్టి విడివికె ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రాసెస్ చేసి అమ్మే విధంగా కాకులవానివలసలో ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తామని అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. సత్యం నాయుడు తెలిపారు. సమావేశంలో విడివికె ఎఫ్‌టిఓ ఎపియం మోహన్, ఏపీఎం సన్నీ బాబు, జయకుమార్ పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధి బాధితుడుని ఆదుకున్న మిత్రులు



**సాలూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** సాలూరు మున్సిపాల్టీ పరిధిలో ఉన్న 25వ వార్డు పి.ఎన్.బొడ్డవలసలో నివాసం ఉంటు న్న తీగల సురేష్ (33)కు రెండు కిడ్నీలు వ్యాధి బారిన పడగా అతని భార్య అనురాధ ఒక కిడ్నీ ఇవ్వడాని ముందుకు వచ్చింది. కానీ వైద్యం ఖర్చులు నిమిత్తం ఆ కుటుంబం భరించే ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఎవరైనా ఆదుకుంటారని ఎదురుచూస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న రామానుజన్ గణిత క్లబ్ వ్యవస్థాపకులు ఆర్.రజినీకాంత్, అతని మిత్రులు ఆ కుటుంబానికి ఆర్థికంగా తమ వంతు సహాయం చేయాలని శుక్రవారం వారి ఇంటికి వెళ్లి 30 వేల రూపాయలు సంతోష్‌కు అందించారు. అనంతరం రజనీకాంత్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ఈ కుటుంబానికి మరింత మంది దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరారు. కొల్లి గిరిబాబు,కె.వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

## బుచ్చి మాస్టారు మరణం బాధాకరం



**కురుపాం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** ఉపాధ్యాయునిగా ఎపిటిఎఫ్ ఉపాధ్యాయనేతగా విశేష సేవలు అందించిన భమిడిపాటి సత్య నారాయణ బుచ్చి మాస్టారు మరణించడం తీవ్ర విచారకరమని కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి టి.జగదీశ్వరి అన్నారు. శుక్రవారం కురుపాం గ్రామంలో బుచ్చి మాస్టారు కుటుంబ సభ్యులను జగదీశ్వరి పరామర్శించారు. జగదీశ్వరితో పాటు మాజీ సర్పంచ్ కిమిడి రామరాజు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కోలా చిరంజీవి పరామర్శించారు.

## యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి





**విజయనగరం (ప్రభాత వార్త) :** యువగళం పేరుతో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న పాదయాత్రను విజయ వంతం చేయాలని పట్టణ టిడిపి నాయకులు కోరారు. శుక్రవారం కోట వద్ద ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటీవల చంద్రబాబు పర్యటన సందర్భంగా కందుకూరులో జరిగిన సంఘటనలో మృతులకు సంతాపం తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకు జిల్లాలో ఘన స్వాగతం పలికేందుకు విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని అన్నారు.

## 'వార్త' క్యాలెండర్ ఆవిష్కరణ



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** తెలుగు జాతీయ దినపత్రిక 'వార్త' 2023 వార్షిక క్యాలెండర్‌ను శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి ఆయా సమస్యల పరిష్కారంలో వార్త దినపత్రిక కీలక పాత్ర వహిస్తోందని చెప్పారు. దిన దినాభివృద్ధి చెందుతున్న వార్త భవిష్యత్‌లో మరిన్ని మంచి వార్తలను వెలుగులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్త బ్యూరోచీఫ్ ఎం.ఎస్.ఎన్.రాజు, వార్త సీనియర్ రిపోర్టర్ లింగాల నరసింగరావు, సీనియర్ పాత్రికేయులు పి.ఎస్.ఎస్.వి.శివప్రసాద్, కొప్పర గాంధీ, వేదుల సత్యనారాయణ, యాడ్స్ ఇన్‌చార్జి జి.రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయానికి మించి ఖర్చు చేయడం శ్రేయస్కారం కాదు

**– డీసీసీబీ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ ప్రభాకరరావు**



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** ఆదాయానికి మించి ఖర్చు చేయడం శ్రేయస్కారం కాదని జిల్లా సహకార బ్యాంకు ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ పిడకల ప్రభాకర రావు అన్నారు. డీసీసీబీ వి.టి ఆగ్రహారం బ్రాంచి ఆధ్వర్యంలో జొన్నవలసలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికీ ఆర్థిక క్రమశిక్షణ అవసరమని చెప్పారు. మారుతున్న కాలమాన పరిస్థితులను బట్టి ఖర్చులను తగ్గించుకుని పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా వడ్డీవ్యాపారుల వద్ద అధికవడ్డీలకు అప్పులు తెచ్చుకుని ఇబ్బందులు పడవద్దని ఆయన కోరారు. అదేవిధంగా ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేటు వ్యక్తుల నుంచి ఆర్థిక లావాదేవీలు జరపరాదని తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సేవలను మాత్రమే వినియోగించుకోవాలని ప్రభాకరరావు విజ్ఞప్తి చేశారు. గ్రామ స్థాయిలో రైతులు ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతాంగానికి వ్యవసాయ రుణాల విషయంలో జాతీయ బ్యాంకుల కంటే ముందు నుంచి డీసీసీబీ చేదోడువాదోడుగా ఉందని చెప్పారు. డీసీసీబీ విజయనగరం బ్రాంచ్ మేనేజర్ పూసపాటి సన్యాసి వెంకట జగన్నాథరాజు (సతీష్) మాట్లాడుతూ ఖాతాదారులకు నమ్మక మైన సేవలను అందించడంలో డీసీసీబీ ముందంజలో ఉందన్నారు. తమ బ్యాంకులో డిపాజిట్లను చేసుకున్న వారికి ఆర్థిక భద్రత ఉంటుందన్నారు. బ్యాంకు ద్వారా వ్యవసాయ రుణాలతో పాటు ఇతర రుణాలను కూడా తక్కువ వడ్డీలకు అందిస్తున్నామని చెప్పారు. జొన్నవలస పిఎసిఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాథరావు మాట్లాడుతూ డీసీసీబీ ఆధ్వర్యంలో రైతులకు విత్తనాలు, ఎరువులు సరఫరా చేయడంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలకపాత్ర వహిస్తున్నాయని ఆయన చెప్పారు. గ్రామ సర్పంచ్ కంది రమాదేవి మాట్లాడుతూ గ్రామస్థాయిలో సహకార సంఘాల అందిస్తున్న సేవలు రైతాంగానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. అందువల్ల సహకార నిధి పథకం కింద డీసీసీబీలో డిపాజిట్లు చేయాలని కోరారు.


## నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు



**– వ్యవసాయాధికారి తిరుపతిరావు**


**పాచిపెంట, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** పురుగుల మందులు ఎరువులు దుకా ణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు పురుగుల మందులదుకాణదారులకు హెచ్చరించారు. మండల కేంద్రమైన పాచిపెంట పాత బస్టాండ్ లో గల ఎరువుల దుకాణాన్ని ఆయన శుక్రవారంఆకస్మికంగా తనిఖీ చేశారు. పాచిపెంట మండల వ్యవసాయ అధికారి గురువారం మరియు శుక్రవారం మండలంలో ఉన్న ఎరువులు మరియు విత్తనములు పురుగుమందుల షాపుల తనిఖీ లుచేసి నాణ్యతా ప్రమాణాల నిర్ధారణకు విత్తనములు మరియు ఎరువుల నమూనాలను సేకరించి పరీక్షల కోసం సంబంధిత పరీక్ష కేంద్రాలకు పంపించనున్నట్లు ఆయన తెలిపారు. నాణ్యతలేని విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు గాని విక్రయించినట్లయితే సంబంధిత ఎరువుల దుకాణాలపైనే కాకుండా తయారీ కంపెనీలపై చట్టరీత్యా చర్యలు చేపట్ట నున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో గల ఎరువుల పురుగుల మందు దుకాణాల్లో నాణ్యమైన ఎరువులు విత్తనాలు పురుగుమందులు మాత్రమే విక్రయించాలని సంబంధిత డీలర్లకు హెచ్చ రించారు. గోడౌన్‌లో ఉన్న సరుకుల నిల్వలు రికార్డులు సక్రమంగా నిర్వహించాలని దుకాణదారులకు సూచించారు. రాబోయే రోజులలో రాష్ట్రస్థాయి బృందాల అకస్మాత్తు తనిఖీలు నిర్వహించే అవకాశం ఉందని ఎలాంటి తప్పులు జరిగినట్లయితే లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు రైతులు పురుగుమందుల కొనుగోలుకు వచ్చినప్పుడు వారిని చైతన్యపరిచి సరియైన మందులను మాత్రమే విక్రయించాలని ఎలాంటి సందేహం ఉన్న రైతు భరోసా కేంద్రాలు లేదా వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించిన పిదప మాత్రమే విక్రయించాలని కోరారు ఈ తనిఖీల వ్యవసాయ అధికారితో పాటు ఏఈఓ హైమా మరియు వీఏఏ కిరణ్, గణేష్ పాల్గొన్నారు.

## రోడ్డు పనుల్లో నాణ్యతకు తిలోదకాలు



**సాలూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** పట్టణ జాతీయ రహదారి గుండా నూతనంగా వేస్తున్న తారు రోడ్డు పనుల్లో నాన్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. శుక్రవారం ఉదయం పార్టీ నాయకుడు ఎన్.వై.నాయుడు స్థానిక విలేకరులతో మాట్లాడు తు కొద్దిరోజులుగా పట్టణ రహదారి మీదుగా వేస్తున్న తారు రోడ్డు పనులలో నాణ్యత కొరవడిందన్నారు. ఒక వైపు పగలు రహదారి పనులు జరుగుతుండగా వేస్తున్న తారు,పిక్క సరిగ్గా రోలింగ్ అవ్వకముందే వాహనాలు వాటిపై వెళ్లడంతో త్వరలోనే రోడ్డు పాడైపోయే ఛాన్స్ ఉందన్నారు. ఇటీవల బొడ్డవలస నుండి సాలూరు వరకు వేసిన నూతన తారురోడ్డు అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో 3 నెలల వ్యవధిలోనే పాడైందన్నారు. ఇలాంటి దుస్థితి ఈ రహదారికి పట్టకుండా నాణ్యత ప్రమాణాలు పాటించేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## 95 మందికి ఉచిత వైద్య సేవలు



**కొత్తవలస, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** వియ్యంపేట పిహెచ్‌సి పరిధిలో ఉత్తరపల్లి సచివాలయంలో గల చిన్నిపాలెం గ్రామపంచాయతీలో డా. వై.ఎస్ఆర్. ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రామ్ లో భాగంగా వైద్యాధి కారులు బి.ఇ.గోపాలకృష్ణ, బి.సింహాద్రి నాయుడు, టి.వెంకటరావులు 95 మందికి వైద్య సేవలు అందించారు. సర్పంచ్ రంగుడు పద్మాలత, పవన్ మాట్లాడుతూ ఎప్పటి నుంచి గ్రామ పంచాయితీ కి వైద్య సేవలు అందించాలని కలెక్టర్ గారికి, జిల్లా వైద్యాధికారికి మెమోరాండం ఇవ్వడంతో వియ్యంపేట వైద్యధికారులు ఫాలో అప్ చేయడంతో గ్రామానికి ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ క్యాంపు పెట్టడం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి జిల్లా అధికారులకు, వైద్యధికా రులకు కృతజ్ఞతలు తెలిపారు.పేద ప్రజలకి ఇంటి దగ్గరికే వైద్య సేవలు అందించడం అభినందిం చారు. బీపీ, షుగర్, హెచ్‌బి., పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఐదుగురు గర్భిణీలు, ఇద్దరు బాలింతలని తనిఖీ చేసి, బి.కాంప్లెక్స్, ఐరన్ ఫోలిక్ టాబ్లెట్స్, కాల్షియమ్ మాత్రలు అందించారు. ఎంపీపీ స్కూల్, అంగన్వాడీ సెంటర్స్ విజిట్ చేసి పిల్లల ఎత్తు, బరువు తనిఖీలు చేసి ఉచితంగా మందులు అందించారు. రక్తహీనత రాకుండా ప్రతీ గురువారం ఐరన్ ఫోలిక్ మాత్రలు మింగాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో పి.హెచ్.ఎన్. జగదాంబ, ఎమ్‌పిహెచ్‌ఈఓ తిరుపతిరావు హెచ్.ఎస్.రాము, ఎంఎల్‌హెచ్‌పి స్వప్న, ఏఎన్ఎమ్ తులసి, హెల్త్ అసిస్టెంట్స్ సత్యారావు, ఈశ్వరావు డేటా ఆపరేటర్ సత్యనారాయణ, పైలట్ సంతోష్, ఆశ వర్కర్స్ రామలక్ష్మి, కనక మహాలక్ష్మి పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
శనివారం, 31 డిసెంబర్ 2022

## శతశాతం అక్షరాస్యత దిశగా జిల్లా

**– సఖి ద్వారా బాలికల్లో చైతన్యం**

**– ఉపాధి హామీ పనుల్లో రాష్ట్రంలోనే ప్రథమం**

**– ఏడాది లో పురోగతికి చేరిన ఎయిర్‌పోర్ట్, మెడికల్ కాలేజీ**

**– పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ సూర్యకుమారి**



**విజయనగరం (ప్రభాత వార్త) :** జిల్లాలో చేపట్టిన చిట్టిగురువులు కార్యక్రమం ద్వారా శత శాతం అక్షరాస్యత సాదించడం, సఖి బృందాలను ఏర్పాటు చేసి యువతులలో ధైర్యాన్ని నింపి వారికీ భరోసా నివ్వడం సంతృప్తిని కలిగించాయని జిల్లా కలెక్టర్ సూర్య కుమారి తెలిపారు. కౌమార బాలికల విద్య, ఆరోగ్యం, ఆర్ధిక స్వావలంబన సాధించే దిశగా 3,272 బృందాలను 89 వేల మంది సభ్యులతో ఏర్పాటు చేయడం జిల్లాకే ప్రత్యేకమని అభిప్రాయం వ్యక్తం చేసారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం ఆమె పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో ఏడాదిలో సాధించిన విజయాలను, ప్రాజెక్టుల పురోగతిపై పాత్రికేయులకు వివరించారు. చిట్టి గురువులు కార్యక్రమం ద్వారా 8370 మంది నిరక్షరాశ్యులను నమోదు చేయాగా 8004 మంది 95.6 శాతం పరీక్షలో పాస్ అయ్యారని తెలిపారు. జిల్లాలో నాడు-నేడు కార్యక్రమం క్రింద మొదటి దశలో 849, రెండవ దశలో 739 పాఠశాలలను, 17 కళాశాలలను అభివృద్ధి చేయడానికి పనులు చేపట్టగా 70 శాతం వరకు ఇప్పటికే పూర్తి అయ్యాయని తెలిపారు. జమ్మునారాయణపురం పాఠశాల జాతీయ స్థాయిలో స్వచ్ఛ విద్యాలయ పురస్కారాన్ని సాధించడం ఆనందంగా ఉందని తెలిపారు. కేజీబీవీ ఫలితాల్లో కూడా మొదటి స్థానంలో నిలిచామని, బైజూస్ ద్వారా ఆన్‌లైన్ కోచింగ్ ఇవ్వడం జరుగుతోందన్నారు. ఉపాధి హామీ పథకంలో జిల్లాలో అత్యధిక పనులను చేపట్టి 304.3 కోట్ల రూపాయలను ఖర్చు చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానాన్ని సాధించిందని తెలిపారు. అదేవిధంగా అత్యధిక వేతనాలను చెల్లించిన జిల్లాగా నిలిచిందని, 1.4 కోట్ల పని దినాలను కల్పించి రెండవ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. జిల్లాలో 4 లక్షల 61 వేల మంది వేతనదారులు ఉండగా 2 లక్షల 77 వేల మంది మహిళలు పని చేస్తూ రాష్ట్రంలో అత్యధిక మహిళలు పనిచేస్తున్న రెండవ జిల్లాగా కూడా గుర్తింపు రావడం ఆనందంగా ఉందన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రత్యేకంగా మహిళా పారిశ్రామిక వేత్తల కోసం రెల్లిలో 158 ఎకరాలను కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. రూ.10 కోట్లతో మెడికల్ డయాగ్నొస్టిక్స్, మరో 10 కోట్లతో రెండు రైస్ మిల్లులను ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. ఎం.ఎస్.ఎం.ఈ క్రింద మాంగో జెల్లీ, బెల్లం శుద్ధి కర్మాగారాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ, ప్లేస్ మెంట్ క్రింద 2500 మందికి ఉపాధి కల్పించడం జరిగిందని, మరో 3500 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతోందని వివరించారు. ఈ ఏడాది లో భోగాపురం ఎయిర్‌పోర్ట్, మెడికల్ కళాశాల, జాతీయ రహదారుల పనులు పురోగతి సాధించాయని, ట్రైబల్ యూనివర్సిటీ, భోగాపురం శంకుస్థాపణలు త్వరలో జరుగుతాయని తెలిపారు. అందుకు సంబం ధించిన భూసేకరణ పూర్తి అయ్యిందని, మెడికల్ కాలేజీలో వచ్చే జూన్‌కి అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు. అతి పెద్ద లేఅవుట్ గుంకలాంలో 10 వేల మందికి మంజూరు చేసిన గృహ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని, త్వరలో గృహ ప్రవేశాలు జరుగుతాయని తెలిపారు.

**పింఛన్ల ఎంపికకు 6 స్టెప్ పద్ధతి :**

జిల్లాలో కొత్తగా 10 వేల మందికి పింఛన్లను మంజూరు చేయడం జరిగిందని, తెలిపారు. 6 స్టెప్ వెరిఫికేషన్‌లో అనర్హులుగా గుర్తించిన 4800 మందికి నోటీసులు జరీ చేయడం జరిగిందని, అందులో విచారణ అనంతరం 50 శాతం వరకు అర్హత సాధించిన వారు ఉన్నారని, వారికీ పించన్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. మిగిలిన వారిలో కొందరు ప్రూఫ్‌లను సమర్పించడానికి సమయం కావాలని అడుగుతున్నారని, వారికీ కొంత సమయం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పించన్ పై ఎలాంటి ఆందోళన వద్దని, నిజమైన, అర్హత ఉన్న వారందరికీ పించన్ అందుతుందని స్పష్టం చేసారు. జిల్లా ప్రజలంతా పండగలను కోవిడ్ దృష్టిలో పెట్టుకొని జరుపుకోవాలని, 2023లో ప్రజలందరికీ మంచి జరగాలని, ఆరోగ్యంగా ఉండాలని, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి జరగాలని ఆశిస్తున్నానని, ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు.


## దివ్యాంగుల సమస్యలను పరిష్కరించండి

**– జనసేన నాయకులు గురాన అయ్యలు**



**విజయనగరం (ప్రభాత వార్త) :** విజయనగరం జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు కళ్యాణం పైడినాయుడు ఆధ్వర్యంలో దివ్యాంగుల సమస్యలను పరిష్కరిం చాలని శుక్రవారం ఉదయం కలెక్టరేట్ ఎదుట చేస్తున్న ధర్నాకు మద్దతుగా జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు, ఆదాడ మోహనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేనపార్టీ నాయకులు గురాన అయ్యలు మీడియాతో మాట్లాడుతూ దివ్యాంగులకు తొలగించిన పెన్షన్లు తక్షణమే పునరుద్ధరిం చాలని, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి, ఎలాగూ ప్రజలకు న్యాయం చేయట్లేదని, కనీసం దైవ సమానులైన దివ్యాంగులకు వారి హక్కులు, కోరికలైన సదరం సర్టిఫికెట్‌ను ఆధారం చేసుకుని మాత్రమే పింఛన్లు ఇవ్వాలన్నారు. ఏ ఇతరకారణాల వలనా వాటిని తొలగించకూడదని, 18 ఏళ్లు పైబడిన దివ్యాంగులకు ప్రత్యేకమైన వ్యక్తిగత రేషన్ కార్డులను జారీ చేయాలని, దివ్యాంగులను వారి కుటుంబీకుల హౌస్ మాపింగ్ వెంటనే తొలగించాలన్నారు. వారి కుటుంబాల్లో ఉద్యోగస్తులు, నాలుగు చక్రాలు వాహనాలు ఉన్నాయని పెన్షన్లు తొలగించిన వారందరి పెన్షన్లను వెంటనే తిరిగి పునరుద్ధించాలని డిమాండ్ చేశారు. వికలాంగుల పెన్షన్ 3 వేల రూపాయల నుండి, 6 వేలకు పెంచాలన్నారు. వికలాంగుల చట్టం 2016ను వెంటనే అమలు చేయాలన్నారు. దివ్యాంగులకు ఇచ్చే రూ.1,50,000 కళ్యాణమస్తు పథకంలో పదవ తరగతిని మినహాయింపు చేయాలన్నారు. మోటార్ వాహనాలను నిరంతర ప్రక్రియగా చేసి అర్హులైన వారందరికీ ఇవ్వాలని, ఈ పథకం జిఓలో కూడా పదవ తరగతిని మినయించాలని, ప్రభుత్వం దివ్యాంగులకు ప్రస్తుతం ఇవ్వబోయే స్కూటీలు సంబంధించిన నియోజక వర్గాల వారిగా సెలక్షన్ లిస్టు వెబ్ సైట్‌లో కానీ వికలాంగుల సంక్షేమ శాఖ నోటీసు బోర్డులో వెంటనే పెట్టాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని రంగాల ప్రజానీకానికి ఇబ్బందులు పెడుతుండడంతో పాటు, దివ్యాంగుల పొట్టమీద కొట్టడాన్ని భగవంతుడు క్షమించడని వ్యాఖ్యానించారు. కనీసం దివ్యాంగుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పటాన్ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు తీసుకున్నా.. దివ్యాంగులకంటూ ఎటువంటి న్యాయం చేయలేదని వాపోయారు. ఇకనైనా ప్రభుత్వం వీరి గోడును ఆలకించి, దివ్యాంగులకు న్యాయం చేయాలని కోరారు. లేదంటే జనసేన పార్టీ తరపున రాజకీయ, ప్రజా సంఘాలను కలుపుకుని దివ్యాంగులకు న్యాయం జరిగే వరకూ పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు), ఎంటి రాజేష్ పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు : ఎస్ఐ



**గజపతినగరం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** ఆటో డ్రైవర్లు నిబంధనలకు లోబడి వాహనాలు నడపాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని స్థానిక ఎస్సై సిహెచ్ గంగరాజు హెచ్చరించారు. శుక్రవారం ఆయన పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఆటో డ్రైవర్లకు ఏర్పాటుచేసిన సమా వేశంలో మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు మోటార్ వెహికల్ చట్టాలలోని నిబంధనలు పాటించా లన్నారు. అధిక ప్రయాణికులతో వాహనాలు నడపరాదన్నారు. ఆటోలను ఇష్టానుసారం రోడ్లపై నిలిపి వేయకుండా, నిర్దేశించిన స్థలంలో పార్కింగ్ చేయాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు.

# క్రీడల అభివృద్ధికి సీఎం జగన్ పెద్దపీట

## – డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

క్రీడాకారుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఈ నెల 13 నుంచి 22వ తేదీ వరకు బెంగుళూరులో జరిగిన 60వ జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున పాల్గొన్న విజయనగరం జిల్లాకు చెందిన క్రీడాకారులు ఆరు పతకాలను సాధించిన నేపథ్యంలో శుక్రవారం డిప్యుటీ స్పీకర్ కోలగట్లను మర్యాదపూర్వకంగా క్రీడాకారులు కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఆయన అభినందించారు. జాతీయస్థాయిలో స్కేటింగ్ పోటీల్లో విజయనగరం వాణిని వినిపించడం ఎంతైనా అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాకారులతో పాటు బద్రి, రాజు, శ్యామ్, జిల్లా అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ఎ.పి.వి.ఎస్.ఎస్. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలి



బొండపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

జనవరి 27వ తేదీ నుంచి ప్రారంభం కానున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ విజయనగరం పాదయాత్రను విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు కోరాడ కృష్ణ, జడ్పీటీసీ మాజీ సభ్యుడు బండారు బాలాజీ కోరారు. మండల పరిషత్ సముదాయం వద్ద శుక్రవారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం యువతను నిర్లక్ష్యం చేయడమే కాకుండా ఉద్యోగాలు కల్పనకు మోసం చేసిందని ఆరోపించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు శనపతి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ తాడ్డి అప్పలనాయుడు, మండల పార్టీ మహిళాధ్యక్షులు ముంజేటి పార్వతి, మాజీ ఎంపిటిసిలు పి.శ్రీనివాసరావు, పత్తిగుళ్ల రాజినాయుడు, కొండపల్లి సురరేష్, బి.వి.రమణ కె.వి రమణ పాల్గొన్నారు.

# విద్యా బోధనలో నూతన శకం

గరివిడి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

పాఠశాల విద్యాబోధనలో నూతన శకానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నాంది పలికి రికార్డు సృష్టించారని కాపుశంభాం పిఎసిఎస్ అధ్యక్షులు లెంక శ్రీరాములునాయుడు అన్నారు. కాపుశంభాం ఉన్నత పాఠశాల 8వ తరగతికి చెందిన విద్యార్థులకు ఆయన ట్యాబ్‌లను పంపిణీ చేసి ఉపన్యసించారు. బోదనలో డిజిట్ విప్లవం ప్రారంభమైందని విద్యార్థులు అరచేతిలో పాఠాలు వినే సౌలభ్యం జగనన్న కల్పించాలన్నారు. పిల్లలు స్వయం అభ్యసనానికి ట్యాబ్‌లు ఎంతగానో ఉపకరిస్తున్నాయన్నారు. కాపుశంబాం ప్రాదేశిక సభ్యులు టొంపల సంజీవరావు, మండల విద్యాశాఖాధికారి పి.రామారావు, సర్పంచ్ లెంక సుశీల, హెచ్.ఎం ధూళికేశ్వరరావు పాల్గొని ట్యాబ్‌ల ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు ట్యాబ్‌ల సద్వినియోగం ద్వారా సత్ఫలితాలు సాధించాలన్నారు.

# అధికారులు హాజరైతేనే సమస్యలు తీర్చేందుకు దోహదం

## కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే కళావతి



పాలకొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

ప్రజాసమస్యలు తీరాలంటే కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తేచాలదని, ఆ సమావేశానికి ప్రతి ఒక్క అధికారి వచ్చేలా చూడాలని, తద్వారా సమస్యలు తీర్చేందుకు దోహదపడుతుందని పాలకొండ శాసనసభ్యురాలు విశ్వాసరాయి కళావతి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ యందవ రాధాకుమారి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎల్ఎ కళావతి మాట్లాడుతూ పట్టణంలో ప్రతి ఒక్క వార్డులో విరివిగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, కల్వర్టులు, రహదారులు నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. అలాగే నగరపంచాయతీ పరిశుభ్రంగా వుండేందుకు క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని కమిషనర్‌కు సూచించారు. ముందుగా కౌన్సిల్ సమావేశంలో నగర పంచాయతీ సమస్యలపై పలు అంశాలను చదివి వినిపించి కౌన్సిల్ ముందుంచారు. అత్యవసర పను నిర్వహించి వాటికి బిల్లులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే ఈ మారు కౌన్సిల్ సమావేశానికి ఎలక్ట్రికల్, హౌసింగ్, తదితర శాఖల అధికారులు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ప్రతి ఒక్కరికి మీటింగ్ ఇంటిమేషన్ అందించామని కమిషనర్ సర్వేశ్వరరావు సభ దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వెలమల మన్మథరావు, కొరికాన గంగునాయుడు, దుప్పాడ పాపినాయుడు, తూముల లక్ష్మణరావు, పల్లా భాను, కొంచాడ అరుణ్‌కుమార్, బాబీ, లక్ష్మి, ఆకుల కుమార్‌లతో పాటు కోఆప్షన్ మెంబర్లు చిట్టిబాబు, కైలాష్‌సాహు, నగరపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# చెరుకు పిప్పు కుప్ప అగ్నికి ఆహుతి



సంతకవిటి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

మండలంలో గోలవలస గ్రామంలో శుక్రవారం చెరుకు రైతు బెల్లం పాకం తీస్తుండగా పొయ్యిలోనికి చెరుకు రేకులు వేస్తున్నప్పుడు ఆ రేకులకు నిప్పంటుకుని అది బాగా కొనలకు పైకి సాగి పొయ్యి మీద పైన ఉన్న పాకకి నిప్పు అంటుంది. దీనితో మొత్తం మంటలు వ్యాపించాయి. పక్కన ఉన్న బెల్లం చెరుకు పిప్పు కుప్పలో మంటల్లో అగ్నికి ఆహుతై రైతుకి సుమారు 50,000 నష్టం వచ్చిందని రైతు లబోదిబోమంటున్నాడు. రాజాం ఫైర్ స్టేషన్‌కి ఫోన్ చేసి ఫైర్ ఇంజన్ రావడంతో పక్కన ఉన్న చెరుకు తోటలు అంటుకోకుండా మంటలను అదుపు చేశారు.

# వ్యవసాయేతర భూములకు విధిగా నాళా చెల్లించాల్సిందే

## – సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్



పాలకొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

వ్యవసాయభూములను వ్యవసాయేతర భూములుగా మార్చి వ్యాపారాలు, ఇతర మార్గాలుగా వినియోగించేవారు విధిగా నాళా చెల్లించాల్సిందేనని, అటువంటి వాటిపై దృష్టిసారించినట్టు పాలకొండ సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎన్‌కె.రాజపురం గ్రామ పరిధిలో వున్న భూములను, షాపులను పరిశీలించారు. తహశిల్దార్ కార్యాలయం ద్వారా ఉన్న సర్వే మ్యాప్ ద్వారా అయా ప్రాంతాల్లో వ్యవసాయభూములు ఎంత వున్నాయి, వాటిని వ్యవసాయేతర భూములుగా ఎప్పుడు మార్చారు, వాటి నాళా చెల్లింపులపై ఆరాతీశారు. భూములున్న ప్రతి ఒక్కరు ప్రభుత్వ అనుమతుల మేరకు నాళాను చెల్లించి తద్వారా వ్యవసాయేతర భూములుగా వినియోగించుకోవాలన్నారు. ఈయన వెంట తహశిల్దార పి.సోమేశ్వరరావు, విఆర్‌ఒలు బలివాడ శ్రీనివాసరావు, అవినాష్‌లు వున్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో

# ప్రతిభ చాటిన సౌట్స్ విద్యార్థులు




విజయనగరం రూరల్ డిసెంబర్ 30, ప్రభాత వార్త :

విజయనగరం మండలం మలిచర్ల ఉన్నత పాఠశాల సౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచారు. ఈ నెల 21 నుండి 27 మంగళూర్‌లో స్కాట్స్ అండ్ గైడ్స్ అంతర్జాతీయ సాంస్కృతిక జాంబోరిలో జరిగింది. మలిచర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుంచి స్కౌట్ మాస్టర్ కాకినాడ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో, సంజయ్,రాజేష్, తరుణ్, త్రివిక్రమ్ సాయి, గిరీష్, గణేష్, వేణులు ఈ జంబోరి క్యాంప్‌లో పాల్గొన్నారు. అక్కడ సైన్స్ ప్రదర్శన (రోబోటిక్ కార్) చేసి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఉపాధ్యాయుడు సుబ్రమణ్యం, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లు వెంకట రమణ, సర్పంచ్ గ్రామస్తులు, తల్లిదండ్రులు అభినందించారు.

# యువతను చైతన్యపరిచేందుకే 'యువగళం' పాదయాత్ర



నెల్లిమర్ల, డిసెంబరు 30 ప్రభాతవార్త :

యువతను చైతన్య పరిచి వారి అభిప్రాయాలను, ఆకాంక్షలను తెలుసుకునేందుకే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో 400 రోజుల పాటు 4 వేల కిలో మీటర్ల పాదయాత్రకు శ్రీకారం చుడుతున్నారని టిడిపి నగర పంచాయితీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు అన్నారు. త్వరలో జరుగునున్న యువగళం కార్యక్రమం గురించి అవగాహన కల్పించడంలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక రామతీర్ధం జంక్షన్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్బంగా పార్టీ నగర పంచాయితీ అధ్యక్షురాలు లీలావతి, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో యువత అన్ని రకాలుగా నష్టపోయారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అమలులోనికి తీసుకువచ్చిన నిరుద్యోగ భృతికి వైసిపి ప్రభుత్వం నిలుపుదల చేయడం దారుణమన్నారు. ఉద్యోగ నియామకాలు లేక నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వంలోనికి రాగానే సిఎం జగన్మోహనరెడ్డి ఏటా డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయ పోస్టులను నింపుతామని, క్యాలెండర్ ఇయర్ అమలుచేస్తామని చెప్పి ఆ హామీలను తుంగలోనికి తొక్కారని అన్నారు. ప్రశ్నించే గొంతులను మూయించారని, యువతలో చైతన్యం తీసుకువచ్చేందుకే యువగళం కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు బొంతు వెంకటరమణ, యువజన నాయకుడు అట్టాడ శ్రీధర్, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, సీనియర్ నాయకుడు బయిరెడ్డి నాగేశ్వరరావు, నారాయణరావు, కన్నంనాయుడు, ముడిమంచి లక్ష్మణరావు, తాడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

# అంగన్వాడి పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

గంట్యాడ, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

గంట్యాడ ఐసిడిస్ ప్రాజెక్ట్ పరిధిలోగల ఒక అంగన్వాడి కార్యకర్త 13 హెల్పేర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గంట్యాడ ప్రాజెక్ట్ అధికారిని ఉమా భారతి శుక్రవారం తెలిపారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన భర్తీ చేయుట కొరకు 7 1 2023 సాయంత్రం 5 గంటల లోపు సంబంధిత శిశు అభివృద్ధి పథకపు అధికారి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ గంట్యాడ వారి కార్యాలయం నకు నేరుగా లేదా పోస్టు ద్వారా కార్యాలయ పని దినాలలో మాత్రమే అందజేయాలన్నారు. విజయనగరం మండలం బియ్యాల పేట బీసీసి, సారిక 4బీసీ బి, గంట్యాడ మండలం పెద్ద శ్రీరాంపురం 3 ఎస్సీ, విజయనగరం మండలం గుంకలాం 2 ఓసి, విజయనగరం మండలం పెనమేమిలి 1 డిసిడి, విజయనగరం మండలం అయ్యన్నపేట 4 బి సిఎ, బొండపల్లి మండలం కిండం అగ్రహారం ఓసి, బొండపల్లి మండలం దేవుపల్లి, విజయనగరం మండలం గాజుల రేగ ఓసి, బండపల్లి మండలం గొట్లాం బిసిడి, బండపల్లి మండలం వేంద్రం, విజయనగరం మండలం చెల్లూరు 2 బీసీ ఏ, గంట్యాడ మండలం వసాది ఓసి, విజయనగరం మండలం రాకోడు ఎస్సీ, పైన తెలిపిన రిజర్వేషన్ల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

# రాష్ట్ర భవిష్యత్తు యువత చేతిలోనే




బొబ్బిలి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

రాష్ట్ర భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి బేబినాయన అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టనున్న పాదయాత్ర జయప్రదం కావాలని కోరుతూ శుక్రవారం కోట నుంచి ఎన్‌టిఆర్ విగ్రహం వరకు ర్యాలీ చేశారు. అనంతరం ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బేబినాయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేసిందని విమర్శించారు. ఖాళీ పోస్టులు భర్తీకి ప్రతి ఏడాది నోటిఫికేషన్ జారీ చేస్తామని హామీ ఇచ్చినా అమలు చేయలేదన్నారు. వైసిపి అరాచకాలతో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం లేదన్నారు. యువగళం పేరుతో జనవరి 27 నుంచి 400 రోజులు 4వేల కిలోమీటర్లు 100 నియోజకవర్గాలలో చేపట్టనున్న లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. కందుకూరు సభలో టిడిపి కార్యకర్తల మృతికి ఈ సందర్భంగా సంతాపం తెలిపారు.మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గెంబలి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు రాంబార్కి శరత్, బి.శ్రీదేవి, స్వప్న, టిడిపి నాయకులు రౌతు రామమూర్తి, కె.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ విద్యార్ధి చదువులో ఉన్నత స్థాయికి ఎదగాలి



శృంగవరపుకోట, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

ప్రతీ విద్యార్ధి చదువులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆర్మీ రిటైర్డ్ కల్నల్ ఎల్.సిఎస్ నాయుడు తెలిపారు. శుక్రవారం మండలంలోని భవానీనగర్‌లో డీవీఎల్ స్కూల్‌లో ప్రథమ వార్షికోత్సవ వేడుకలును అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా కల్నల్ నాయుడు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం విద్యారంగంలో పెనుమార్పులు చోటుచేసుకున్నాయని అందువలన ప్రతీ ఒక్కరూ విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.నవోదయ ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఇపుడు చదువు లలో పోటీ ప్రపంచం నడుస్తోందని ప్రతీ విద్యార్ధి కష్టపడవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో బాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ముఖ్యంగా చిన్నారుల డాన్సులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు అప్పల నర్సమ్మ, మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ, డీవీఎల్ స్కూల్ వ్యవస్థాపకులు డాక్టర్ పోట్నూరు వరలక్ష్మి, రాజేంద్రప్రసాద్,డీవీఎల్ స్కూల్ డైరెక్టర్స్ సిద్విక్,ఖుద్విక్ ,డీవీఎల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.రమేష్, ప్రిన్సిపాల్ వెంకటరమణ, భార్గవరామ్ ,పలువురు పెద్దలు, విద్యార్దులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంపై

# మిస్డ్ కాల్స్ కార్యక్రమం

కురుపాం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా కురుపాం నియోజకవర్గం కురుపాం గ్రామంలో మిస్డ్ కాల్స్ కార్యక్రమం ప్రాంభించారు. శుక్రవారం రాష్ట్ర టిఎన్ఎఫ్ మీడియా టెక్నాలజీస్ సుకేష్ చంద్రపండా 40 మందితో మిస్డ్ కాల్స్ తెలుగుదేశం పార్టీకి ఇప్పించడం జరిగింది.

# మహిళల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

## – నాబార్డు డి.డి.ఎం. నాగార్జున



నెల్లిమర్ల, డిసెంబరు 30 ప్రభాతవార్త :

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ప్రభుత్వ లక్ష్యమని నాబార్డు జిల్లా అభివృద్ధి మేనేజర్ (డి.డి.ఎం) టి.నాగార్జున అన్నారు. వెలుగు, శ్రాకో సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని రామతీర్థంలో జరుగుతున్న అగరబత్తీ, దూప్‌స్టిక్ శిక్షణా కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్బంగా మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. శిక్షణ అనంతరం మహిళలు యూనిట్ స్థాపించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునతో పాటు డిఆర్‌డిఎ ఎపిడి కె.సావిత్రి,ఏరియా కోఆర్డినేటర్ జి.సీతారామయ్య, శ్రాకో సంస్థ ప్రతినిధి డాక్టర్ సునీతా ప్రసాద్, ఎపిఎంలు లోపింటి సత్యనారాయణ,గురుమూర్తి, మండల సమాఖ్య అధ్యక్షురాలు రమణమ్మ, సిసిలు, విఓఎలు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి తల్లికి సంతాపం



వంగర, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి మాతృ మూర్తి అయిన శ్రీమతి హీరా బెన్ మోడీ మృతి పట్ల సంతాపం తెలియజేస్తున్న విజయనగరం జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఉత్తరావిల్లీ మోహన రావు జిల్లా ఉపాధ్యక్షులు ఉదయాన చిన్నం నాయుడు. మహిళా మార్చ్ నాయకురాలు ఉదయాన సునీత వంగర మండలం శివం గ్రామంలో ఆయన తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేశారు.

# పక్కా ప్రణాళికతో పోలీసులు పని చేయాలి

## – సమిష్టి కృషితో నేరాల నియంత్రణ – 31న రాత్రి 1 గంట వరకే అనుమతి

## – పోలీసు అధికారులకు ఎస్పీ దీపిక ఆదేశం



విజయనగరం క్రైం డిసెంబర్ 30 ప్రభాత వార్త :

సమిష్టి కృషి ఫలితంగా గత ఏడాది కంటే ఈ ఏడాది నేరాల సంఖ్య తగ్గిందని, ఇదే స్ఫూర్తితో పోలీసులు పనిచేయాలని ఎస్పీ ఎం.దీపిక సూచించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ సంక్రాంతి పండగ నేపథ్యంలో పేకాట, కోడి పందాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ముందస్తు సమాచారాన్ని సేకరించి, దాడులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మహిళలపై జరిగి దాడులు నియంత్రించడంలోను, లోక్ అదాలత్‌లో ప్రత్యేక ప్రణాళికతో పని చేసి, ఎక్కువ కేసులను డిస్పోజ్ చేయడంలో సఫలమయ్యామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని దాదాపు అన్ని రహదారుల్లో సైన్ బోర్డులను ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాల్లో మృతుల సంఖ్యను తగ్గించామని, ఇదే స్ఫూర్తితో నూతన సంవత్సరంలో పని చేసి, రోడ్డు ప్రమాదాలను మరింత తగ్గించేందుకు పని చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులను మరిన్ని నమోదు చేయాలని, గంజాయి రవాణ, వినియోగంపై కేసులు నమోదు చేయాలన్నారు. రాత్రి బీటు విధానాన్ని, పెట్రోలింగును మరింత పటిష్టంగా అమలు చేయాలని, తాళాలు వేసి ఉన్న ఇండ్లపైన, హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులపైన ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. సైబరు నేరాల పట్ల ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని, దర్యాప్తులో ఉన్న కేసుల్లో నిందితులను అరెస్టు చేసి, వారిపై అభియోగ పత్రాలు దాఖలు చేయాలని, సైబరు నిపుణులు సూచనలు పాటించాలన్నారు. సారా ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సారా తయారీ, రవాణ, వినియోగదారుల్లో పరివర్తన తీసుకొని వచ్చే విధంగా పని చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీసు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రతీ ఒక్కరూ హృద్రోగ పరీక్షలు చేయించుకొనే విధంగా చర్యలు చేపట్టనున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే వృద్ధులు, మహిళలు, ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, రిసెప్షన్ విధులు నిర్వహించే పోలీసు సిబ్బందికి త్వరలో ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. వివిధ కోర్టుల్లో విచారణలో ఉన్న కేసుల్లో ప్రాసిక్యూషన్ వేగవంతంగా పూర్తయ్యే విధంగా పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని కూడా కేటాయించి, నిందితులు త్వరితగతిన శిక్షింపబడే విధంగా చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు నిబంధనలు అనుగుణంగా నిర్వహించుకొనే విధంగా చూడాలని, రాత్రి 1గంట తరువాత రోడ్ల మీదకు అనుమతించవద్దని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. గత ఏడాది దర్యాప్తులో ఉన్న కేసుల్లో వేగవంతంగా ఎక్కువ కేసుల్లో దర్యాప్తు పూర్తి చేసినందుకు, లోక్ అదాలత్ కేసులు ఎక్కువగా డిస్పోజ్ చేసినందుకు, ఆస్తికి సంబంధించిన కేసులను ఎక్కువగా చేధించినందుకు, అత్యధికంగా ఎం.వి.కేసులు, ఓపెన్ డ్రింకింగ్, డ్రంకన్ డ్రైవ్, డిసిఆర్‌బి, స్పెషల్ బ్రాంచ్ సమర్ధవంగా పని చేసిన అధికారులుకు జిల్లా ఎస్పీ ఎం.దీపిక ప్రోత్సాహక బహుమతులను, డైరీలను, ప్రశంసా పత్రాలను అందజేసారు. ఈ సమీక్షా సమావేశంలో విజయనగరం ఇన్‌ఛార్జ్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ బి.మోహనరావు, డిటిసి డిఎస్పీ వీరకుమార్, న్యాయ సలహాదారులు వై.పరశురాం, సిఐలు జె.మురళి, జి.రాంబాబు, బి.వెంకటరావు, ఎస్.బాల సూర్యారావు, విజయనాథ్, ఎల్. అప్పలనాయుడు, ఎం.నాగేశ్వరరావు, సింహాద్రి నాయుడు, రవికుమార్, నవీన్ కుమార్, వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# 27 నుంచి నారా లోకేష్ పాదయాత్ర

## – మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె.ఎ.నాయుడు



గజపతినగరం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

వచ్చే ఏడాది జనవరి 27 నుంచి యువ నేత, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరిట రాష్ట్రవ్యాప్త పాదయాత్రకు శ్రీకారం చుట్టను న్నట్లు మాజీ ఎమ్మెల్యే ,నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ కె.ఎ.నాయుడు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేక రులతో మాట్లాడుతూ, కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. 400 రోజులు పాటు చేపట్ట నున్న ఈ పాదయాత్రలో 4000 కిలోమీటర్లు వరకు సాగుతుందన్నారు. సుమారు 100 అసెంబ్లీ నియోజకవర్గాలు ఈ యాత్రలో కవర్ కానున్నట్లు చెప్పారు. ప్రజా సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసమే ఈ పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. మంచి లక్ష్యంతో చేపడుతున్న లోకేష్ పాదయాత్రకు ప్రజలంతా మద్దతుగా నిలిచి ,ఆశీర్వదించాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన ఏఒక్క హామీని నెరవేర్చలేకపోయారని విమ ర్శించారు. వైకాపా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా జగన్ ప్రభుత్వం చేసిందన్నారు. బీసీలకు తీవ్ర అన్యాయం జగన్మోహన్ రెడ్డి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మనాయుడు, తెలుగు యువత అధ్యక్షులు వేమలి చైతన్య బాబు, తెదేపా నాయకులు రాంజీ రాజు, జి.గోవింద, మజ్జి గోవింద రూమ్కాన అరుణ, కన్నబాబు, సావంతుల వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో

# విద్యార్థులు భాగస్వాములు కావాలి

## – ఉన్నత విద్యా సంస్థలు సామాజిక బాధ్యతను పెంపొందించాలి

## – నాణ్యమైన విద్యను అందించాలి

## – వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు వెల్లడి




విజయనగరం (ప్రభాత వార్త) :

విద్యార్థులు సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సెంచూరియన్ విశ్వ విద్యాలయం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు పిలుపునిచ్చారు. ఇటీవల గుంటూరులో జరిగిన ఉన్నత విద్యా ప్రణాళిక బోర్డు సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ డాక్టర్ కె.హేమచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఏవిధంగా అమలు చేస్తొన్నదీ వివరించారు. శుక్రవారం ఆయన ఫోన్‌లో విలేకరులతో మాట్లాడారు. వివిధ స్థాయిలలో నైపుణ్య శిక్షణ ద్వారా సంపదను ఎలా సృష్టించవచ్చు? పెద్ద ఎత్తున ఉపాధి ఎలా కల్పించవచ్చునో వివరించారు. కమ్యూనిటీ సేవలలో సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఎలా నిమగ్నమై ఉందో ఆయన వివరించారు. తమ విశ్వవిద్యాలయంలో పెద్ద ఎత్తున గృహిణులకు కుట్టు యంత్రంలో శిక్షణ నిచ్చినట్టు తెలిపారు. అలాగే ఆప్టోమెట్రీ విద్యార్థులు, అధ్యాపకులు కలసి 10000 మందికి పైగా గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి నివారణ చర్యలు చేపట్టారన్నారు. దాంతోపాటు వర్మీ కంపోస్ట్ తయారీ, హెవీ అండ్ లైట్ వెహికల్ డ్రైవింగ్, వెల్డింగ్, టిష్యూ ప్లాంట్ కల్చర్, ఫర్నీచర్ మేకింగ్, ప్లంబింగ్, ఎలక్ట్రిక్ వైరింగ్, పేవర్ బ్లాక్స్ మేకింగ్, ఫైన్ ఆర్ట్స్ తదితర అనేక అంశాలలో ఉచిత శిక్షణనివ్వడం ద్వారా సామాజిక సేవలు విస్తృతం చేశామన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల అధ్యాపకులు అభివృద్ధి చేసిన ఫిన్‌టెక్ యాప్ వేలాది మందికి ఉపాధిని సృష్టించిందన్నారు. స్టార్టప్‌లను స్థాపించడం, కాపీ రైట్ రక్షణతో కొత్త డిజైన్ ఉత్పత్తులను, పేటెంట్ పొందడం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఒక భాగంగా ఉందన్నారు. అనంతరం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ డాక్టర్ కె.హేమచంద్రారెడ్డి చేతుల మీదుగా సత్కారం పొందారు. ఈ సమావేశంలో ఐఐఎం విశాఖపట్నం, ఐఐటీ తిరుపతి, ఎన్ఐటీ డైరెక్టర్లు, పలువురు వైస్ ఛాన్సలర్లు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులు విజిట్ చేసిన సిఎస్‌డిటి గోవిందరావు



వంగర, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

ఈ మండలం కోణంగిపాడు, మరువాడ గ్రామాల్లో రైస్ మిల్లులను సిఎస్‌డిటి బలి వాడ గోవిందరావు శుక్రవారం విజిట్ చేశారు. అనంతరం మిల్లు ఓనర్స్‌తో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మిల్లర్స్ పని చేయాలని, రైతులు ధాన్యానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగవంతం చేయా లని తెలిపారు. నిబంధనలు పాటించని మిల్లర్సపట్ల చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ధాన్యాన్ని, రైస్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మిల్లు ఓనర్స్ రాజు, మధు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణగారి నుంచి కోరుకునే అన్ని ఎలిమెంట్స్ 'వీరసింహారెడ్డి'లో ఉన్నాయి

గాడ్ ఆఫ్ మాసస్ 'నటసింహ' నందమరి బాలకృష్ణ కథానాయకుడిగా, బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'వీరసింహారెడ్డి'.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఆల్బమ్ చార్ట్‌బస్టర్ హిట్ అయ్యింది. టీజర్‌లో విన్పించిన డైలాగులు కూడ సంచలనం సృష్టించాయి.. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న వీరసింహారెడ్డి జనవరి 12, 2023న విడుదల కానుంది.. ఈసందర్భంగా ఈ చిత్రానికి మాటలు అందించిన స్టార్ డైలాగ్ రైటర్ సాయిమాధవ్ బుర్రాతో శుక్రవారం జరిపిన ఇంటర్వ్యూ విశేషాలు.



**వీరసింహారెడ్డి.. డైలాగ్స్ కంప్లీట్ మాస్‌గా ఉండబోతున్నాయా?**

వీరసింహారెడ్డి మూవీలో పక్కా మాస్ డైలాగులు ఉంటాయి.. బాలకృష్ణగారికి అభిమానులు ఎలా చూడాలని కోరుకుంటారో. ఎలాంటి డైలాగులు వినాలని అనుకుంటారో అన్నీ ఇందులో ఉంటాయి.

**బాలకృష్ణ వంటి పెద్దస్టార్ హీరోకి డైలాగులు రాస్తున్నపుడు ఒత్తిడి ఫీలయ్యారా?**

బాలకృష్ణగారి నాలుగు చిత్రాలకు పనిచేశాను.. గౌతమీపుత్ర శాతకర్ణి, ఎన్టీఆర్ కథానాయకుడు, ఎన్టీఆర్ మహానాయకుడు, ఇపుడు వీరసింహారెడ్డి.. ఎపుడూ ఒత్తిడి తీసుకోలేదు.. ఒత్తిడికి లోనైతే అవుట్‌పుట్ సరిగ్గా రాదు.. కథను పాత్రను సన్నివేశాన్ని, హీరో ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని అన్నిటినీ బ్యాలెన్స్ చేస్తూ రాయాలి.. 'వీరసింహారెడ్డి' కథ చర్చల ప్రారంభం నుంచి ఈ ప్రాజెక్టులో ఉన్నాను.

> నాకు ప్రతి కథ ఒక సవాలే.. ఒక సినిమాకు రాస్తున్న పుడు సవాల్‌గా తీసుకునే రాస్తాను.. కథలో ఉన్న సోల్‌ని, ఎలివేట్ చేయటానికి ప్రతి రచయిత కష్టపడ తాడు.. పైగా వీరసింహారెడ్డి కొత్త కథ.. ఇందులో అద్భుతమైన సోల్ ఉంది.. ఈపాయింట్ వింటే ఎవరైనా స్ఫూర్తి పొందుతారు.. ఒక పక్కా కమర్షియల్ సినిమాకు ఇలాంటి కథ చాలా అరుదుగా దొరుకుతుంది.. కథ వినగానే చాలా హ్యాపీగా ఫీలయ్యాను.. వీరసింహారెడ్డి కథలో అద్భుతమైన ఎమోషన్ ఉంది.. డైలాగులు రాయటానికి రెండు నెలలు పట్టింది.

**'వీరసింహారెడ్డి' కథను దర్శకుడు చెప్పినపుడు అందులో కొత్తగా అన్పించిన పాయింట్ ఏంటి?**

వీరసింహారెడ్డి కథే కొత్తది.. ఈ కథలో ప్రేక్షకులు ఇంతకుమందు చూడని ఓ అద్భుతమైన కొత్త పాయింట్ ఉంటుంది.. మాస్ ఆడియెన్స్‌కి, క్లాస్ ఆడియెన్స్, ఫ్యామిలీ ఆడియెన్స్‌కి అందరికీ నచ్చే ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయి.. వీరసింహారెడ్డి ఫుల్ ప్యాకేజీ.. బాలకృష్ణ గారి సినిమాల నుంచి కోరుకునే అన్ని ఎలిమెంట్స్ ఇందులోఉన్నాయి.

**ఈ కథ విషయంలో దర్శకుడికి ఏమైనా ఇన్‌పుట్ ఇచ్చారా? బాలకృష్ణ ఏమైనా మార్పులు చెప్పారా?**

అవి సహజంగా జరిగిపోతుంటాయి.. నాకు అన్పించింది నేను చెబుతూ ఉంటాను. బాలయ్యగారిలో ఉన్న గొప్ప విషయం ఏంటంటే. ఒకసారి కథకి ఓకే చెప్పిన తర్వాత ఇక అందులో వేలుపెట్టరు

**దర్శకుడు మలినేని గోపీచంద్‌తో పనిచేయటం?**

గోపీచంద్ మలినేని గారితో నాకిది రెండో సినిమా.. మా మధ్య మంచి స్నేహం ఉంది.. కథ విషయంలో చాలా మంచి చర్చలు జరుగుతాయి.. గోపీచంద్‌గారు అద్భుతమైన డైరెక్టర్.. ఇపుడాయన అగ్ర దర్శకుడిగా ఉన్నారు.. భవిష్యత్‌లో ప్రపంచం మొత్తం మాట్లాడుకునే స్థాయిలో ఉంటారు.. తనది అద్భుతమైన వ్యక్తిత్వం. ఆయనకే కన్విన్స్ అవటం తెలుసు.. కన్విన్స్ చేయటం తెలుసు.. ఒక గొప్ప దర్శకుడికి ఉండాల్సిన లక్షణాలివి..

**గతంలో సంక్రాంతికి బాలకృష్ణ 'గౌతమీపుత్ర శాతకర్ణి', చిరంజీవి ఖైదీ నెంబర్ 150 విడుదలయ్యాయి. ఇపుడు మరోసారి ఇద్దరి సినిమాలు సంక్రాంతికి విడుదల అవుతు న్నాయి ఎలా అన్పిస్తోంది?**

బాలకృష్ణగారి గౌతమీపుత్ర శాతకర్ణి, చిరంజీవిగారి ఖైదీనెం 150 నేనే రాశాను.. అదొక మర్చిపోలేని క్షణం.. ఈ రోజు మరోసారి బాలకృష్ణ, చిరంజీవిగారి సినిమాలు వస్తున్నాయి.. ఇదో పండుగ.. చిరంజీవిగారి సినిమాకు నేను రాయకపోయినా అదీ నా సినిమానే. బాబీ నా స్నేహితుడు.. నేను అంటే చిరంజీవిగారికి ఎంతో అభిమానం.. ఒకే నిర్మాణ సంస్థ. అదీ నా సినిమాతోనే సమానం.

**మైత్రీ మూవీ మేకర్స్ గురించి?**

నేను చూసిన నిర్మాతల్లో అద్భుతమైన నిర్మాతలు మైత్రీ మూవీ మేకర్స్... వాళ్లతో ఒకసారి పనిచేసినవారు మళ్లీ మళ్లీ పనిచేయాలని అనుకుంటారు.. సినిమాను బిజినెస్‌లా కాకుండా బంధంలా చూస్తారు.. అందుకే అంత సక్సెస్ రేట్‌లోఉన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ లాంటి సంస్థలు ఇండస్ట్రీకి రావాలి.. ఇలాంటి నిర్మాతలు ఉంటే ఇండస్ట్రీ పచ్చగా ఉంటుంది.

**దర్శకత్వంపై ఆలోచనలు ఉన్నాయా?**

దర్శకత్వంపై ప్రస్తుతానికి దృష్టి లేదు. రచయిత కావాలని వచ్చాను. రచయితగా ఉన్నాను. ఈ ప్రయాణం ఆనందంగా ఉంది.. భవిష్యత్‌లో ఒక కథను దర్శకుడిగా చెప్పాలని అన్పించినపుడు దాని గురించి ఆలోచిస్తాను.

**ప్రస్తుతం రాస్తున్న చిత్రాలు?**

ప్రాజెక్టు కె ఉంది. హరిహర వీరమల్లు, రామ్‌చరణ్-శంకర్‌గారి సినిమా జరుగుతోంది.. అలాగే అర్జున్‌గారి సినిమా, కెఎస్ రామారావుగారితో ఒకసినిమా చేస్తున్నా.



అనంత్ అంబానీ, రాధికా మెర్చంట్ ఎంగేజ్‌మెంట్ పార్టీలో బాలీవుడ్ సెలబ్రిటీస్

# టాప్ ఫైవ్ లవ్‌స్టోరీస్‌లో '18 పేజెస్' ఉంటుంది: నిఖిల్

ప్రముఖ నటుడు నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన సినిమా '18 పేజెస్' క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 23న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ పొయిటిక్ లవ్‌స్టోరీ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది.. సినిమాకు రోజురోజుకీ మంచి స్పందన వస్తోంది. ఈ సందర్భంగా సక్సెస్‌మీట్‌ను యూనిట్ నిర్వహించింది.. నిర్మాత బన్నీ వాసు మాట్లాడుతూ, ఈచిత్రం వారం పూర్తిచేసుకుందని, ఈ సక్సెస్‌మీట్ పెట్టటానికి కారణం మా ఆనందాన్ని మీతో పంచుకోవాలని





కమర్షియల్ సినిమాలకే ఆడియెన్స్ వస్తున్నారు అనుకునే తరుణంలో ఇది ఒక చాలా డీసెంట్ కథ అన్నారు. ఒక ఎమోషన్ ఉన్న కథ అన్నారు. మెయిన్ రైటింగ్‌తో ముడిపిన కథ అన్నారు. దర్శకుడు పల్నాటి సూర్యప్రతాప్ మాట్లాడుతూ, ఈసినిమాను క్యూట్ లవ్‌స్టోరీగా తీద్దామనుకు న్నామని, ఈసినిమాను అరవింద్ గారికి, బన్నీవాసుగారికి చెప్పినపుడు వాళ్లు ఏమి ఫీల్ అయ్యారో ఆడియెన్స్ కూడ అదే ఫీల్ అయ్యారన్నారు. సినిమా చూసిన ప్రతిఒక్కరూ మాకు మేమే ప్రేమలో పడిన ఫీల్ వస్తుందండి అని అంటున్నారన్నారు. అదే మాకు పెద్ద అప్రీషియేషన్ అన్నారు. అనుపమ మాట్లాడుతూ,కొన్ని సినిమాలు చేసినపుడు మనకు కిక్ వస్తుందని అన్నారు. కానీ 18పేజెస్ సినిమాకు మీరు ఇచ్చిన రెస్పాన్స్ నాకు సంతృప్తినిచ్చిందన్నారు. ఒక క్రేజీ లవ్‌స్టోరీని ఎంకరేజ్ చేసినందుకు ధన్యవాదాలు అన్నారు. అల్లు అరవింద్ మాట్లాడుతూ, ఈసినిమా ఒక నవలను చదివిన ఫీలింగ్ ఇస్తుందన్నారు. దర్శకుడు అలాగే ఆసక్తికరంగా మలిచాడని అన్నారు. నిఖిల్ మాట్లాడుతూ, ఈసినిమా ఒక స్లో పాయిజన్ అన్నారు. 2022 వెనక్కు తిరిగి చూసుకుంటే టాప్ ఫైవ్ లవ్‌స్టోరీస్లఓ 18 పేజెస్ ఉంటుందన్నారు. ఈసినిమాను ఎలా ఆదరిస్తారో అనుకున్నా నని, కాన నిజంగా ఈ రోజు సర్‌ప్రైజ్ అవుతున్నానని అన్నారు. ఒక మంచి కథను బ్యూటిఫుల్‌గా చెప్తే సినమా చాలా బాగుంటుందని అన్నారు. అరవింద్‌గారికి, బన్నీవాసుగారికి థాంక్యూ అన్నారు. కెరీర్‌పరంగా నాకు నాజీవితంలో ది బెస్ట్ ఇయర్ అన్నారు.

# రిపబ్లిక్‌డే కానుకగా 'హంట్'



నైట్రో స్టార్ సుధీర్ బాబు హీరోగా భవ్య క్రియేషన్స్ పతాకంపై వి.ఆనందప్రసాద్ నిర్మిం చిన సినిమా హంట్.. మహేష్ దర్శకత్వం వహించారు. రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న థియేటర్లలో ఈ చిత్రం విడుదల కానుం ది.. ఈ మేరకు మేకర్స్ తెలిపారు. హంట్ విడుదల తేదీని వెల్లడిస్తూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. సుధీర్ లుక్, కళ్లలో ఇంటెన్సిటీ ప్రేక్షకులను ఆకర్షిస్తు న్నాయి.. సుధీర్‌బాబుతోపాటు శ్రీకాంత్, ప్రేమిస్తే..భరత్ ఈసినిమాలో పోలీసు అధికారులుగా నటిస్తున్నారు. నిర్మాత వి.ఆనంద ప్రసాద్ మాట్లాడుతూ, మా హంట్ మూవీ జనవరి 26న విడుదల కానుందని తెలిపారు. ప్రేక్షకులను అలరిస్తుందని అన్నారు. చిత్రీకరణ, పోస్ట్‌ప్రొడక్షన్ పనులు అన్నీ పూర్తయ్యాయని, సినిమా రెడీగా ఉందన్నారు. అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిందని తెలిపారు. హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కించినట్టు తెలిపారు. మార్వెల్ స్టూడియోస్ నిర్మించిన పలు చిత్రాలకు వర్క్‌చేసిన రేనాడ్ ఫవెరో, బ్రయాన్ విజయర్ ఈచిత్రంలో స్టంట్స్ కంపోజ్ చేశారు.. త్వరలో ట్రైలర్ విడుదల తేదీని ప్రకటిస్తామని అన్నారు.




vaartha.com

## సోయగాల శిల్పం

పూజా హెగ్డే.. ఫ్యాషన్ ఎంపికల్లో ఆమె తర్వాత ఎవరైనా అన్నట్టుగా ఉంటుం దామె. నిత్యం కొత్త డిజైన్ దుస్తుల్లో కన్పించటానికి ఆసక్తి చూపుతూ ఉంటుందనే సంగతి తెలిసిందే.. తాజాగా ఈ అందాల సోయగం కొత్త ఫొటో ఒకటి ఇన్‌స్టాలో వైరల్‌గా మారింది.. రెడ్ హాట్‌లో సెగలు రాజేసింది.. టాప్ టు బాటమ్ రెడ్ కలర్ దుస్తుల్లో మెరిసింది.. ఈఫొటోలో అమ్మడు సొగసు చూడతరమా అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. మరో విశేషం ఏంటంటే ఈ ఫొటోకు అమ్మడు ఓ క్యాప్షన్ కూడ పెట్టింది. ఇది సీక్రెట్ శాంటా..అ ంటూ పేర్కొంది.. కెరీర్ పరంగా చూస్తే చేతిలో ఆఫర్లుచాలానే ఉన్నాయి..

# 'వచ్చినవాడు గౌతమ్' చిత్రం ప్రారంభం

శ్రీశైలేంద్ర సినిమాస్ పతాకంపై అశ్విన్‌బాబు, పాలక్ లల్వాని, విలక్షణ నటుడు నాజర్, కాంతారా ఫేమ్ అచ్యుత్, ఆర్‌జె హేమంత్, సంజ జనక్, మాధవి నటీనటులుగా నిర్మాత డిఎస్‌ఆర్ నిర్మిస్తున్న తాజా చిత్రం వచ్చినవాడు గౌతమ్.. ఈచిత్రానికి ఎంఆర్ కృష్ణను నూతన దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు.. ఈచిత్రం పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా జరిగాయి.. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వచ్చిన నిర్మాత దామోదర ప్రసాద్ హీరో,హీరోయిన్లపై చిత్రీకరించిన తొలిసన్నివేశానికి క్లాప్ ఇచ్చారు.





నిర్మాత బెల్లంకొండ సురేష్ కెమెరా స్విచ్చాన్‌చేశారు.. నిర్మాత అనిల్ సుంకర గౌరవ దర్శకత్వం వహించారు.. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్మాత బెక్కం వేణుగోపాల్, దర్శకుడు ఏఎస్ రవికుమార్, వి.సముద్ర, నటుడు రాజా రవీంద్రతోపాటు యూనిట్‌సభ్యులు పాల్గొన్నారు. టుడు చిత్ర నిర్మాత డిఎస్ రావ్ మాట్లాడుతూ, కరోనా తర్వాత చాలా మంది నిర్మాతలు సినిమాలు తీసి ఇబ్బంది పడుతున్నారని అన్నారు అయితే నేను చాలా రోజుల బ్రేక్ తీసుకుని సినిమా తీస్తున్నానని అన్నారు. దర్శకుడు కృష్ణ చెప్పిన మెడికో కథ థ్రిల్లర్ స్టోరీ అన్నారు. హీరో అశ్విన్ బాబుకు, నాకు కూడ నచ్చటంతో చేస్తున్నారని అన్నారు. సురేష్‌బాబు, కంటెంట్ బాగుంటేనే సినిమాలు ఆడతాయి అని చెప్పటంతో ఈ కథనం, సురేష్ ఫిలిం డిస్ట్రిబ్యూషన్‌లో కథ చెప్పించి అందరినీ కథ ఒప్పించి వారి బ్లెస్సింగ్స్‌తో ఈసినిమాను స్టార్ట్‌చేసినట్టు తెలిపారు. దర్శకుడు, హీరో అశ్విన్‌బాబును కొత్తకోణంలో చూపించబోతున్నారని అన్నారు. మంచి కంటెంట్‌తో వస్తునన ఈచిత్రానికి వచ్చిన వాడు గౌతమ్ అనే టైటిల్‌ను పెట్టటం జరిగిందన్నారు. జనవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందని తెలిపారు. త్వరలో ఒక యూత్ హీరోతో కూడ ఒక సినిమా చేస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

# బ్లాక్‌బస్టర్ చేసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు

మాస్ మహారాజా రవితేజ మాస్ యాక్షన్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ ధమాకా, త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహించిన ఈచిత్రంలో రవితేజ సరసన శ్రీలీల హీరోయిన్‌గా నటించింది.. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ గ్రాండ్‌గా నిర్మించారు. పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ ఆర్ట్స్ బ్యానర్లపై రూపొందిన ఈచిత్రానికి వివేక్ కూచిభొట్లసహనిర్మాత.. ఈనెల 23న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సూపర్‌హిట్ టాక్ అందుకుంది.. ఈచిత్రం బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకుంది.. ఈ నేపథ్యంలో యూనిట్ మాస్ మీట్ ను నిర్వహించింది. హీరో రవితేజ మాట్లాడుడూ, టీం అందరికీ కృతజ్ఞతలు అని అన్నారు.పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ప్రమోట్ చేసిన విధానం వారి పాజిటివిటీ చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నారు. విశ్వప్రసాద్‌గారు వివేక్‌గారు అద్భుతమైన వ్యక్తులన్నారు. చాలా పాజిటివ్‌ఆ ఉంటారని అన్నారు. ఈ బ్యానర్‌లో సినిమాలు రావాలని, సూపర్‌హిట్స్ కావాలని అన్నారు. ఈ బ్యానర్‌లో తాను వరుసగా సినిమాలు చేస్తానని

-'ధమాకా' మాస్‌మీట్‌లో యూనిట్



అన్నారు. అందమైన హీరోయిన్ శ్రీలీల అందం, అభినయం అన్నీ ఉన్నాయన్నారు. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో తనో పెద్దస్టార్ కాబోతోందని అన్నారు. పండగ మీద పండగ చేసుకోవాలని, మీ సపోర్ట్ ఇలాగే కొనసాగాలని, అందరికీ కృతజ్ఞతలు అని తెలిపారు. అతిథిగా పాల్గొన్న ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ మాట్లాడుతూ, యూనిట్‌కు అభినందనలు అని అన్నారు. వివేక్‌గారికి కంగ్రాట్స్ అన్నారు. ఈ మధ్య కాలంలో ఇలాంటి హిట్‌ను చూడలేదన్నారు. చిత్ర దర్శకుడు త్రినాధరావు నక్కిన మాట్లాడుతూ, సమష్టి కృషి, ఎంతో మంది కష్టపడితే ఈ రోజు ధమాకాను ఎంజాయ్ చేస్తున్నామన్నారు. ధమాకా విజయాన్ని రవితేజ అభిమానులకు అంకింత చేస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ, ప్రేక్షకులకు, అభిమానులకు ధన్యవాదాలు అన్నారు. రవితేజగారితో మరిన్ని ప్రాజెక్టులు చేయాలని ఎదురుచూస్తున్నామని అన్నారు. ప్రముఖ దర్శకుడు కె.రాఘవేంద్రరావు, చిత్ర హీరోయిన్ శ్రీలీల, ప్రసన్నకుమార్, సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో, జయరాం, తేజ సజ్జా, ఆది, చిరాగ్, బండ్ల గణేష్ మాట్లాడారు.

# 'లక్కీ లక్ష్మణ్' కంప్లీట్ కామెడీ ఎంటర్ టైనర్



బిగ్‌బాస్ ఫేం సయ్యద్ సోహైల్, మోక్ష హీరో హీరోయిన్లుగా నటించిన ఈచిత్రం లక్కీలక్ష్మణ్... దత్తాత్రేయ మీడియా గ్యారంటీడ్ ఎంటర్ టైన్‌మెంట్ బ్యానర్‌పై ఎఆర్ అభి దర్శకత్వంలో హరిత గోగినేని ఈ చిత్రాన్ని నిర్మించారు..ఈచిత్రం శుక్రవారం విడుదలైంది.. హీరో సోహై ల్ మీడియాతో మాట్లాడారు. హీరోగా వెండితెరపై వర్క్ పరంగా చాలా ఎంజాయ్ చేస్తున్నాను.. ఇక పర్సనల్‌గా చూస్తే రెస్ట్ ఉండటం లేదు.. ఇక్కడ రెండు విషయాలున్నాయి.. కామన్ మ్యాన్‌గా ఉన్నపుడు పరిస్థితులు ఒకలా ఉంటాయి.. అదే బిగ్‌బాస్ సినిమానో ఏదో ఒక చిన్నదోపెద్దదో సెలబ్రిటీ స్టేటస్ వచ్చినపుడు దాన్ని హ్యాండిల్ చేయటం కష్టమైపోతుంది... ఇక ప్రొఫెషనల్‌గా చూస్తుంటే సినిమాల పరంగా కంటెంట్ పరంగా పాటలు, టీజర్, ట్రైలర్ విడుదలైతే చాలా మంచి స్పందన వస్తుంది.. సోషల్‌మీడియాలో నెగిటివిటీ ఎందుకు ఉంటుందో అర్థం కావటం లేదు. బిగ్ బాస్ నుంచి బయటకు రాగానే నేను సెలక్ట్ చేసుకున్న తొలిసినిమా మిస్టర్ ప్రెగ్నెంట్.. ఆ సినిమా ఎందుకో ఆలస్యమైంది.. దాని కోసం నేను ఏడాది పాటు వెయిట్ చేశాను.. కానీ రాలేదు.. ఆలస్యం కావటం పై ఫీలయ్యాను.. మిస్టర్ ప్రెగ్నెంట్ సినిమా రిలీజైతే మంచి పేరు వస్తుంది.. డిఫరెంట్ మూవీగా మంచి పేరు తెచ్చుకుంటుంది.. ఆ సినిమా కోసం చెమట, రక్తం దారపోశాం కదా.. త్వరగా రిలీజ్ కావాలనే ఆలోచన నాది. కానీ సినిమా ఇంకా రిలీజ్ కాలేదు.. ఆ విషయంలో కాస్త డిప్రెషన్‌కు లోనయ్యాను. ఇపుడు లక్కీ లక్ష్మణ్ ఎంచుకోవటానికి కారణం ఏంటంటే. మిస్టర్ ప్రెగ్నెంట్ తర్వాత బూట్ కట్ బాల్‌రాజ్ అనే సినిమా ఒప్పుకున్నాను. అది మాస్ ఎంటర్‌టైనర్ ఆర్గానిక్ మామ-హైబ్రిడ్ అల్లుడు కంప్లీట్ ఎంటర్‌టైనర్. ఫ్యామిలీతో సహా యూత్‌కు నచ్చే క్యూట్ లవ్‌స్టోరీ చేయాలనిపించింది.. అపుడే లక్కీ లక్ష్మణ్ ఒప్పుకున్నాను.. సాధారణంగా మన లైఫ్‌లో కష్టంతోపాటు అదృష్టం కూడ కావాలి.. మనచుట్టూ ఉనన వారిలో పది మంది మాత్రమే మన మంచిని కోరుకుంటారు.. అలాంటి రిలేషన్స్, మన జీవితంలో జరిగే కొన్ని విషయాలను కూడ ఇందులో చూపిస్తున్నాం.. లక్కీ లక్ష్మణ్ కంప్లీట్ క్లీన్ కామెడీ, ఎక్కడా వల్గారిటీ ఉండదు..బిగ్‌బాస్‌లో నేను గడిపిన 104 డేస్ ఒక ఎత్తు అయితే 105 రోజున చిరంజీవిగారు, నాగార్జునగారు ఏదైతే నా గురించి మాట్లాడి మోటివేట్ చేశారో. అవి నాకు బాలా ప్లస్ అయ్యాయి.. అపుడు ఫినాలేకు వెళ్లటం నిజంగా నాలక్.. దాని వల్ల బయటకు రాగానే అందరూ చక్కగా రిసీవ్ చేసుకున్నారు.. మా నాన్నగారు నా సక్సెస్‌లో ఎంతో కీ రోల్ పోషించారు. మా కోసం ఎంతో కష్టపడ్డారు. మా నిర్మాత హరిత గోగినేనిగారు సినిమాపై కంటెంట్‌తోనమ్మకంతో ఓన్ రిలీజ్ చేస్తున్నారు. మంచి సినిమాను తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకంతోనే ఏం కూడ ఎగ్జయిటింగ్‌గా వెయిట్ చేస్తున్నాం. ఇపుడు నా చేతిలో నాలుగు సినిమాలున్నాయి.

# పొన్నియిన్ సెల్వన్2 ఏప్రిల్ 28న రిలీజ్

ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై ఎన్నో అద్భుతమైన చిత్రాలను ఆవిష్కరించిన ఏస్ డైరెక్టర్ మణరత్నం.. ఆయన మెగా ఫోన్‌లో వచ్చిన విజువల్ వండర్ పొన్నియిన్ సెల్వన్.. చియాన్ విక్రమ్, జయం రవి, కార్తి, ఐశ్వర్యరాయ్ బచ్చన్, త్రిష, శరత్‌కుమార్, ప్రకాష్‌రాజ్ , శోభితా దూళిపాళ్ల, ఐశ్వర్యలక్ష్మి ,జయరాం నటిస్తున్నారు. మద్రాస్ టాకీస్, లైకా ప్రొడక్షన్స్ రూపొం



దిస్తున్న పొన్నియిన్ సెల్వన్ చిత్రాన్ని సుభాస్కరన్, మణిరత్నం నిర్మిస్తున్నారు. పాన్‌ఇండియా మూవీగా తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో సినిమా విడుదల కానుంది. రెండు భాగాలుగా వస్తున్న పొన్నియిన్ సెల్వన్ లో మొదటిపార్ట్ ఈ ఏడాదిలోనే విడుదలైంది.. ఇపుడు పొన్నియిన్ సెల్వన్2. చిత్రీకరణ జరుగుతుంది... బుధవారం ఈసినిమా రిలీజ్ డేట్‌ను యూనిట్ ప్రకటించింది.. వచ్చే ఏడాది ఏప్రిల్ 28న అయిదు భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా పొన్నియిన్ సెల్వన్2ను రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు. భారీ అంచనాల మధ్య అద్భుతమైన దృశ్య కావ్యంగా తెరకెక్కిన పొన్నియిన్ సెల్వన్ పార్ట్1 ప్రపంచ వ్యాప్తంగా రూ.500 కట్లోకు పైగా వసూళ్లను సాధించి సరికొత్త రికార్డులను క్రియేట్ చేసింది.. దీంతో పొన్నియిన్ సెల్వన్2పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ అంచనాలను మించేలా మణిరత్నం అండ్ టీమ్ పొన్నియిన్ సెల్వన్2ను రూపొందిస్తున్నారు.

# ప్రతి ఇంటికీ వైఎస్ఆర్‌సిపిలో సమస్యలు తెలుసుకోండి
## టెక్కలి నియోజకవర్గ పరిశీలకులు కాయల వెంకటరెడ్డి






నందిగాం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రతి ఇంటికీ వైఎస్ఆర్‌సిపి కార్యక్రమంలో ప్రజా సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని టెక్కలి నియోజకవర్గ పరిశీలకులు, మ్యారిటైమ్ బోర్డ్ చైర్మన్ కాయల వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం నందిగాంలో ప్రతి ఇంటికీ వైఎస్ఆర్‌సిపి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సీతారామ కళ్యాణ మండపంలో సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటికీ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను నేరుగా పరిష్కరించే వీలుంటుందని తెలిపారు. ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేడడ తిలక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికీ వైఎస్ఆర్‌సిపి కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం, వారు అనుచరించాల్సిన ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో నందిగాం మండల జెడ్పిటిసి సభ్యులు, ఎంపిపి సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్లు, వైస్ ఎంపిపిలు, సంతబొమ్మాళి జెడ్పిటిసి సభ్యులు, స్థానిక సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల కన్వీనర్, మహిళా కన్వీనర్, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, మండల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు వివిధ హోదాలలో ఉన్న సీనియర్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందులకు గురి చేసింది వైకాపా ప్రభుత్వం

నరసన్నపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త



నరసన్నపేట మాజీ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి జనవరి 27 నుంచి ప్రారంభిస్తున్న యువగళం పాదయాత్రకు మద్దతుగా నరసన్నపేట పట్టణంలో గల రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్‌టి రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు, వివక్షకు, నిర్లక్ష్యానికి గురి చేశారన్నారు. ప్రభుత్వ విధ్వంసకర విధానాలతో రాష్ట్రంలోని పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి. ఉద్యోగాలకు నోటిఫికేషన్ లేదు సరి కదా నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు తెదేపా హయాంలో ఇచ్చిన రూ.3వేల నిరుద్యోగ భృతిని జగన్ రద్దు చేశారు. ఎస్సీలకు సంబంధించి 27 పథకాలు, బీసీలకు సంబంధించి 30 పథకాలు, మైనార్టీలకు సంబంధించి 10 పథకాలు రద్దు చేసి ప్రజలను రోడ్డున పడేశారు. ప్రభుత్వ విధానాలతో నాలుగు రోజులకొక నిరుద్యోగి, ఆత్మహత్య, ప్రతి ఎనిమిది గంటలకో మహిళ లైంగిక వేధింపులకు గురవుతుందని వాపోయారు. రాష్ట్రంలో యధేచ్ఛగా డ్రగ్స్, మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్నారు. యువత ఉపాధి లేక నిరాశ నిస్పృహలతో కొట్టు మిట్టాడుతున్నారు. ఇటువంటి సమయంలో యువతకు అండగా నిలబడాలన్న ఉద్దేశ్యంతో యువత హక్కులు, సమస్యలపై పోరాటం చేసేందుకు ఒక వేదిక ఉండాలనే ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జనవరి 27 నుంచి పాదయాత్రను ప్రారంభిస్తారని చెప్పారు. యువతకు అండగా ఉండాలని చేపట్టే ఈ యువగళం కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యువత పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్, నియోజకవర్గ, అనుబంధ కమిటీ సభ్యులు, తెలుగు యువత సభ్యులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'యువదళం' విజయవంతం చేయాలంటూ యువతకు పిలుపు

కొత్తూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త



రానున్న ఏడాది జనవరి 27 నుంచి తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న యువదళం కార్యక్రమాన్ని యువత విజయవంతం చేయాలంటూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలం ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరులో గల కలమట కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఏడాది జనవరి 27 నుంచి రాష్ట్రంలో 400 రోజుల పాటు యువత కోసం యువదళం పేరుతో 4వేల కిలోమీటర్ల మేర పాదయాత్రకు నారా లోకేష్ శ్రీకారం చుట్టబోతున్నట్లుగా కలమట సాగర్ మీడియా సమావేశం ద్వారా ఆయన విలేకర్లకు వెల్లడించారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు చేపట్టనున్న యువదళం పాదయాత్రకు పాతపట్నం నియోజకవర్గం నుంచి ప్రతి ఒక్కరూ యువదళం కార్యక్రమానికి ఘన స్వాగతం పలికి పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కలమట సాగర్ తెదేపా శ్రేణులకు, అభిమానులకు, కార్యకర్తలకు, నేతలకు ఆయన ఈ సందర్భంగా కోరారు.అలాగే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్ర ప్రజలపై జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను, సామాన్య ప్రజలపై జరుగుతున్న దాడులను రాష్ట్రంలో గ్రామస్థాయిలో తెలుసుకొనుటకు అదే మాదిరిగా భవిష్యత్ అంతా తెలుగుదేశం పార్టీదేనని రాష్ట్ర భవిష్యత్ కూడా తెదేపా పార్టీతోనే బాగుంటుందని సాగర్ తెలియజేశారు. కార్యక్రమంలో తెదేపా అధ్యక్షులు పొత్తకోట మోహనరావు, అగతముడి అరుణ్‌కుమార్, మాతల గాంధీ, కర్జిమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్‌దాస్‌నాయుడు, ఎద్దు కన్నంనాయుడు, చింతాడ కోటి, తొంపల తిరుపతిరావు, బోడవరపు లోకేష్, శ్రీనునాయుడు, పెద్దిన అమర్, రాజారావు, మాజీ సర్పంచ్ మురపాక శంకరరావు, ముగితి లక్ష్మణరావు, వాసు, గోవింద తదితరులు పాల్గొన్నారు.

# కలకలం రేపిన నాగుపాము



గార, డిసెంబర్ 30 ప్రభాతవార్త

గార మండలం కొర్ని గ్రామంలో గెల్లవీధిలో ఓ ఇంటిలో నాగుపాము దూరి కలవరం రేపింది. దీంతో ఆ వీధిలో ప్రజలు భయంతో పరుగులు తీశారు. ఓ మనసలాయన గడపలో బెంచ్‌పై పడుకుని ఉన్నాడు. నాగుపాము బెంచి కిందకి దూరి ఉండడం అటుగా వెళ్తున్న వారు చూడడంతో మనసలాయన ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. బయటకు పరుగులు తీశారు. ఆ వీధిలో ఉన్న కొందరు పామును బయటకు తీసేందుకు ప్రయత్నించారు. ఒక్కసారిగా సర్పం బుసలు కొట్టింది. ప్రాణహాని తలపెడుతుందేమోనని హతమార్చినట్లు ఆ వీధి ప్రజలు తెలిపారు. ఇటీవల కాలంలో సర్పాలు సంచరిస్తున్నాయని అధికారులు చొరవ తీసుకుని ప్రజలకు ప్రాణహాని తలపెట్టకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్రాభివృద్ధి కోసం జగన్ ముందుచూపుతో పని చేస్తున్నారు

ఆమదాలవలస, డిసెంబర్ 30 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం జిల్లాల గ్రామ సచివాలయాల పరిధిలో నియమించిన కన్వీనర్లు పార్టీ రథసారథులుగా వ్యవహరించాలని ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం కోరారు. శుక్రవారం నియోజకవర్గ పార్టీ ప్రత్యేక పరిశీలకులు, ఎమ్మెల్సీ రఘురాజుతో కలిసి పార్టీ సచివాలయ కన్వీనర్లు, ముఖ్యులతో కలిసి ఆమదాలవలస పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా సచివాలయం కన్వీనర్లు పని చేయాలని తమ్మినేని సూచించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపు, వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసే లక్ష్యంగా ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలకు కార్యకర్తలను సమాయత్తం చేసేలా సచివాలయ కన్వీనర్లు పని చేయాలని కోరారు. మేనిఫెస్టోను దైవంగా భావించి అందులో హామీలను ఇప్పటికే 98.7 శాతం అమలు చేసి, హామీ ఇవ్వని ఎన్నోఅంశాలను సైతం పరిష్కరించారని పేర్కొన్నారు. కులం, మతం, పార్టీ, ప్రాంతం చూడకుండా నవరత్నాలు పేరుతో పేదలందరికీ ఇండ్లు అందజేసి దేశ వ్యాప్తంగా సీఎం మన్ననలు పొందారని చెప్పారు. పాదయాత్ర సందర్భంగా ప్రత్యేకించి ఉత్తరాంధ్ర కష్టాలను చూసిన జగన్ మాట ఇచ్చిన విధంగానే ఇక్కడ అభివృద్ధికి బాటలు వేశారని చెప్పారు. నవరత్నాలు, పేదలందరికీ ఇల్లు, డాక్టర్ వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం వంటి నిర్ణయాలు చారిత్రాత్మకమైన అంశాలుగా వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని జెండా మోసిన ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యం అన్నారు. ప్రభుత్వం నియమించిన సచివాలయ కన్వీనర్లు, గ్రామ వాలంటీర్లు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ప్రతి గ్రామంలో గత మూడున్నర ఏళ్లుగా జరిగిన అభివృద్ధి, సంక్షేమ ప్రజానీకం ముందు ఉంచేందుకు సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు బాధ్యతాయుతంగా పని చేయాలని నియోజకవర్గ పార్టీ ప్రత్యేక పరిశీలకులు ఎమ్మెల్సీ రఘురాజు కోరారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సుభిక్షమైన పరిపాలన అందిస్తున్నారని మరో అడుగు ముందుకేసి దేశంలో మరెక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబిల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి మానుకొండ వెంకటరమణ, సర్పంచ్‌లు సోమరాజు తేజ, గురుగుబిల్లి నీలారావు, కసుగుల కిషోర్, చిలకలపల్లి సురేష్, ఎన్ని రామచంద్రరావు, మొదలవలస కూర్మారావు, దాసునాయుడు, దుక్క, వల్లి సింహాచలం, బెండి జయరాం, ఎంపిటిసిలు పొన్నాడ కృష్ణారావు, కుటుంబికల సన్యాసిరావు, తాండ్ర ధనుంజయరావు, నాయకులు గురుగుబెల్లి ప్రభాకరరావు, పొన్నాడ రాము, టి.రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# వీరగున్నమ్మ వీరచరిత్ర ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి

మందస, డిసెంబర్ 30 ప్రభాతవార్త



విప్లవ సేనాని వీరగున్నమ్మ చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖామంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శుక్రవారం మందస మండలం వీరగున్నమ్మ రాజపురంలో సినిమా పోస్టర్, ట్రైలర్‌తో పాటు ఆడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన ప్రాంతం చరిత్రను ప్రపంచానికి తెలిసేలా చేస్తున్న చిత్ర యూనిట్‌కి అభినందించారు. చిత్ర దర్శకుడు గూన అప్పారావు ఎంతో శ్రమించారని చిత్రం నిర్మించడానికి ఆయన పడ్డ తపన ఎంతో అని తెలిపారు. వీర గున్నమ్మ సినిమా లాభాల కోసం తీసింది కాదని మరుగున పడుతున్న చరిత్రను నేటి తరానికి తెలియజెప్పడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరు దానయ్య, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



సోంపేట, డిసెంబర్30 ప్రభాతవార్త

సోంపేట మండలం, కొర్లాం గ్రామ పంచాయతీ, గొనకపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కర్తలిపాలెం గ్రామ పంచాయతీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి, విద్యార్థులకు ట్యాబ్‌లు ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపితో పాటు సర్పంచ్ పొందూరు గున్నయ్య, గణపతి, పాలవలస సర్పంచ్ ప్రతినిధి శంకర్, బిఆర్‌సిపురం సర్పంచ్ ప్రతినిధి బుద్దాన శ్రీకృష్ణ, తామాడ మోహనరావు, గోపయ్య, పాపారావు, కె.శ్రీను, బాబూరావు, బాలరాజు, సెక్రటరీ వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



సంతబొమ్మాళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామంలో జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎంపీటీసీ చింతాడ చిన్నారావు ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అలాగే భావనపాడు పంచాయతీ కొత్తపేట గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేయడం ద్వారా విద్యార్థులు తమ చదువులకు సాంకేతికతను జోడించి మరింత జ్ఞాన సముపార్జన చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ ట్యాబ్‌లను సక్రమైన మార్గంలో వినియోగించుకోవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ బోధన మరింత సులభంగా ప్రభావంతంగా ఉంటుందని ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కోదండ మాట్లాడుతూ నాడు నేడు పనులు ద్వారా పాఠశాలలో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్, 8వ తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొత్త ఏడాదిలో మండలానికి 279 కొత్త పింఛన్లు మంజూరు

కొత్తూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త



2023-24 ఏడాదిలో మండలంలోని పలు పంచాయతీలకు నూతనంగా 279 పింఛన్లు మంజూరైనట్లు ఆదేశాలు అందాయని శుక్రవారం స్థానిక ఎంపిడిఓ డి.పావని స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు ఎంపిడిఓ పావని మాట్లాడుతూ మండలంలో 2023 జనవరి నుంచి అదనంగా డప్పు కళాకారుల కింద 3 దిశాబ్లెడ్ 42, ఫిషర్‌మెన్ 3, వృద్ధాప్యం 97, వితంతు 134 వెరశి మండలానికి 279 పింఛన్లు మంజూరయ్యాయని ఆమె తెలిపారు. రానున్న జనవరి మాసం నుంచి ఆయా లబ్ధిదారులకు సంబంధిత గ్రామ వాలంటీర్ల ద్వారా పంపిణీ చేస్తామన్నారు.

# పాత దిబ్బలపాలెం రోడ్డు ప్రారంభోత్సవం

శ్రీకాకుళం, డిసెంబర్ 30 ప్రభాతవార్త



ఎచ్చెర్ల మండలం పొన్నాడ ఆర్అండ్‌బి రోడ్డు నుంచి బొంతల కోడూరు మీదుగా పాత దిబ్బలపాలెం రోడ్డును రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, విజయనగరం ఎంపి బెల్లాన చంద్రశేఖర్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బొంతలకోడూరు గ్రామంలో జిల్లా ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 61 మంది విద్యార్థిని విద్యార్థులకు బైజూస్ కంటెంట్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ మహిళా కార్పొరేషన్ చైర్మన్ బల్లాడ హేమమాలినిరెడ్డి, తహశీల్దార్ సత్యనారాయణ, ఇన్‌చార్జ ఎంపిడిఓ కుమార్ పట్నాయక్, ఎంఇఓ పున్నయ్య, పంచాయతీరాజ్ ఎస్ఇ విఎస్ఎన్.మూర్తి, ఇఇ గిరిధర్, డిఇ పి.ధర్మారావు, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ సూర్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, ఎచ్చెర్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు జరుగుళ్ల శంకరరావు, నాయకులు మురళీధర్ బాబా, బల్లా జనార్ధన్‌రెడ్డి, మెంటాడ స్వరూప్, మూగి శ్రీరాములు, బోర సాయిరాంరెడ్డి, నేతింటి నీలమప్పడు, బొంతల కోడూరు, పొన్నాడ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పంచిరెడ్డి రాంబాబు, నేతింటి యమున, మాడుగుల జగదీష్, అల్లు రాజారావు, పప్పల రాజేశ్వరి, గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో డివిజనల్‌స్థాయి సమీక్షా సమావేశం

కొత్తూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త



మండలంలోని స్థానిక రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది డివిజనల్ సమావేశం మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా ఎడిఎ బొడ్డేపల్లి రాజగోపాలరావు హాజరై నాలుగు మండలాల సిబ్బందితో సమీక్షా సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో వేసే ఆరుతడి పంటలు రాగులు, పెసలు, మినుములు కూరగాయలు మరియు జీడి మామిడిలో చేపట్టిన సస్య రక్షణ చర్యలు కోసం ప్రకృతి సిబ్బందికి తెలియజేశారు. అనంతరం మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానానికి పంపించవల్సిన ధాన్యానికి తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి సిబ్బందికి తెలియజేశారు. అలాగే జిల్లాలోనే కొత్తూరు డివిజన్ మొదటి స్థానంలో ఉండేలా సిబ్బంది కృషి చేయాలని ఎస్‌డిఎ బాబాజి అన్నారు. కార్యక్రమంలో ఎడిఎ బి.రాజగోపాల్, ఎస్‌డిఎ బాబాజి మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన మంత్రి అప్పలరాజు

పలాస, డిసెంబర్ 30 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరియన్స్ ఫెడరేషన్ అమరావతి వారి క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ చేసిన రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమ అభివృద్ధి శాఖ, మత్స్యశాఖామంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు. సంఘం చైర్మన్ బి.సేవానాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం సంఘ సభ్యులు ప్రగతి భవన్ వద్ద రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేతులు మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్‌తోపాటు డైరీని ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును దుశ్శాలువతో సన్మానించారు.


# విద్యాభివృద్ధికే పెద్దపీట

కోటబొమ్మాళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యాభివృద్ధికే పెద్దపీట వేస్తుందని మండలం అక్కయ్యవలస పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి డాక్టర్ ఎస్ జనార్ధనరావు అన్నారు. శుక్రవారం ఆ గ్రామంలోని ఎంపియుపి పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడునేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు అభివృద్ధి చెందాయన్నారు. విద్యార్థులకు సాంకేతిక సహకారం ఈ ట్యాబ్‌ల ద్వారా అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సామ సంజీవరావు, షన్ముఖరావు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# విద్యాభివృద్దే లక్ష్యం



కోటబొమ్మాళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతోనే పని చేస్తున్నారని మండలంలోని హరిశ్చంద్రపురం సర్పంచ్ గురువెల్లి కేశవరావు అన్నారు. శుక్రవారం ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నాడునేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలే మారిపోయాయని అన్నారు. ప్రతి పేదవాడు చదువుకునే అవకాశం వైఎస్సార్ ప్రభుత్వంలో కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు పూజారి సత్యం, బగాది మాధవి దివాకర్, డోకి రవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# ఎపిఎంగా రాము

కోటబొమ్మాళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

కోటబొమ్మాళి మండల వైఎస్సార్ క్రాంతిపథం ఎపిఎంగా కె.రాము శుక్రవారం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈయన బూర్జ మండలం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇంత వరకు ఇన్‌చార్జ్ ఎపిఎంగా ఉన్న రామారావు ఆయనకు బాధ్యతలు అప్పజెప్పారు. ఈ సందర్భంగా నూతన ఎపిఎంకు పలువురు సీసీలు, సిఎఫ్‌లు శుభాకాంక్షలు తెలిపారు.



శ్రీకాకుళం వార్త 25 Glorious years


# లోకనాథం మృతి కవిటికి తీరని లోటు

కవిటి,డిశంబరు30ప్రభాతవార్త:



మాజీ ఎంపిటిసి పొల్లాయి లోకనాథం మృతి కవిటిగ్రామానికి తీరని లోటు అంటూ స్థానిక ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్ అన్నారు.ఈమేరకు శుక్రవారంనాడు కవిటిమండలకేంద్రంలో పల్లివీధినందు స్వర్గీయ పొల్లాయి లోకనాథం సంతాప సభ జరిగింది.ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఆశోక్ మాట్లాడుతూ కుటుంబంలో ఒక ఆప్తుడుని కోల్పోయామని లోకనాథం కవిటిగ్రామానికి అనేక విధాలుగా సహాయ సహకారాలు అందించారని కొనియాడారు.ఆ కుటుంబానికి తమ ప్రగాడ సానుభూతి తెలుపుతూ కుటుంబానికి ఎల్లవేలలా అండగా నిలుస్తానని ఘంటాపథం తెలిపారు.అలానే అగ్నికులక్షత్రియ కార్పొరేషన్ డైరెక్టరు జుత్తు నీలకంఠం మాట్లాడుతూ లోకనాథం సేవలు మరువలేనివని ఆయన రాజకీయాలతోపాటు యువజనసంఘాలద్వారా ప్రజలకు గ్రామానికి అనేక సేవలు అందించారని కొనియాడారు.ఈ కుటుంబానికి మనమంతా ఎల్లవేలలా వెన్నుదన్నుగా నిలవాలని తెలిపారు.ఈ కార్యక్రమములో అగ్నికులక్షత్రియ(పల్లి)జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గొరకల వసంతకుమార్,పులకల శ్రీరాములు,మాజీ జెడ్‌పిటిసి బెందాళం రమేష్,పొందల క్రిష్ణారావు,మాజీ సర్పంచ్ ఆరంగి మధు,ఉషోదయ మాజీ అధ్యక్షులు ఆరంగి త్రివిక్రమరావు,పెద్దలు బల్లెడ క్రిష్ణారావు,బాసుదేవరౌళో,బాసుదేవ ప్రధాన్,సంతోష్‌పట్నాయక్,మణిచంద్రప్రకాష్,కులపెద్దలు పొల్లాయి లక్ష్మణమూర్తి,పొల్లాయి దానయ్య,పొల్లాయి మండల అప్పారావు,పొల్లాయి సింహాచలం,దున్న పురుషోత్తంలతోపాటు పలువురు గ్రామపెద్దలు,వివిద గ్రామాలకు చెందిన పెద్దలు,దేశంపార్టీ నేతలు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి కార్పోరేట్ విధ్య జగనన్న ధ్యేయం

కవిటి,డిశంబరు30ప్రభాతవార్త:



ప్రతి పేదవాడికి కార్పొరేట్ విద్యను అందించాలన్నది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయం అంటూ మాజీ ఎమ్మెల్యే ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజు అన్నారు.ఈమేరకు శుక్రవారంనాడు కవిటిమండంలో బొరివంక ఇద్దివానిపాలెం,అలానే పెద్దకర్రివానిపాలెం గ్రామాల్లో గల పాఠశాలలో చదువుచున్న 8వతరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేసే కార్యక్రమము చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన సాయిరాజు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఉన్నత విధ్యను అందించాలనే ధ్యేయంతో కోట్లాదిరూపాయిలు వెచ్చించి విధ్యాభివృద్ధికి కృషి చేస్తున్న వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అంటూ కొనియాడారు.ప్రతి పాఠశాలలో ఉన్నతమైన విధ్యతోపాటు పూర్తిస్థాయిలో మౌళికసౌకర్యాలు కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిది అంటూ తెలిపారు.కనుక ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉత్తమఫలితాలు సాదించి ప్రయోజకులు కావాలన్నది జగనన్న ఆశమని ఆయన ఆశయాన్ని మీరంతా నెరవేర్చాలంటూ తెలిపారు.ఈ కార్యక్రమములో గ్రీన్ అండ్ భ్యూటీషియన్ చైర్మన్ నర్తు రామారావు,ఎంపిపి కడియాల పద్మప్రకాష్,ఉపాధ్యక్షులు కర్రి గోపయ్య,పూడి నేతాజి,సర్పంచ్ ఎస్‌పి నారాయణస్వామి,ఎంపిఓ ధనుంజయ మజ్జిలతోపాటు పలువురు ఉపాధ్యాయులు,కార్యకర్తలు,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# లోకేష్ యువగళం పాదయాత్రలో భాగస్వాములు కావాలి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జనవరి 27 నుంచి చేపడుతున్న యువగళం పాదయాత్రలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కాళ్ల ధర్మారావు,రాష్ట్ర బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డిలు కోరారు. ధర్మారావు నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు మూడున్నరేళ్ల ప్రభుత్వ వైఫల్యాలపై జనవరి 27 నుంచి 400 రోజుల పాటు నాలుగువేల కిలోమీటర్ల పాదయాత్ర చేపడుతున్నారని చెప్పారు. ఇందులో యువత పెద్దఎత్తున భాగస్వాములు కావాలని కోరారు. నియోజకవర్గాల వారీగా షెడ్యూలు వివరాలు మరియు మద్దతు తెలిపేందుకు 9686296862 నెంబరుకు మిస్ కాల్ ఇవ్వాలని చెప్పారు. 2019లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన పాలన అన్ని కూల్చివేతలే జరిగాయని, కట్టడాలు లేవని అన్నారు. చంద్రబాబు 3వేలు పింఛను ఇస్తామంటే నమ్మలేదని, జగన్‌ను నమ్మి ఓటేస్తే పింఛన్లు తొలగించి అన్యాయానికి గురి చేశారని అన్నారు. చంద్రబాబు 2000 నిరుద్యోగ భృతి ఇస్తే జగన్ ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నారని అన్నారు. పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయని అన్నారు. ఇటీవల పింఛన్లు తొలగింపుతో వృద్ధుల్లో ఆందోళన నెలకొందని అన్నారు. అప్పుల అప్పారావు తరహాలో అప్పుల కోసం తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. అనంతరం కుందూరు ఘటనలో మృతి చెందిన 8 మంది మృతికి సంతాపంగా మౌనం పాటించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి దక్కత ఢిల్లీరావు, కౌన్సిలర్లు కాళ్ల దిలీప్‌యాదవ్, ఆశి లీలారాణి, పత్రి తవిటయ్య, సాడి సహదేవరెడ్డి, సాలిన జగదీష్, కాళ్ల జయదేవ్‌యాదవ్, బి.లోహిదాసు, లోపింటి పద్మనాభం, గిలాని, కామేశ్వరరావు, బి.కృష్ణయ్య, రంగాల శ్రీనివాస్‌రెడ్డి, సాడి ఢిల్లీరావు, రెయ్యి జానకిరావు, దక్కత విశ్వనాథరెడ్డి, వూనా సంతోష్, గిలాయి కృష్ణ, సదానంద పండా, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ తల్లి మృతికి నివాళులు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త



ప్రధానమంత్రి నరేంద్రమోడీ తల్లి హిరాబెన్ మృతికి బిజెపి నాయకులు నివాళులు అర్పించారు. జిల్లా కిసాన్‌మోర్చ ఉపాధ్యక్షులు జి.సాయికామేష్ ఆధ్వర్యంలో హిరాబెన్ చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యదర్శి లక్ష్మి, ఆనంద్, జనార్దన్, ఢిల్లీ, రవి, తదితరులు పాల్గొన్నారు. అలాగే శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సాలిన ఢిల్లీ, కెసిపూరి, తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలించాలి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త



బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలించాలని సిఐ డివివి సతీష్‌కుమార్ అన్నారు. స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో స్టూడెంట్ పోలీస్ క్యాడెట్ విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజలను చైతన్యపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై కె.గోవిందరావు, హెచ్‌సి రామారావు, సెక్రటరీ జోహార్‌ఖాన్, ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, ఎఓ ప్రేమ్‌ఖాన్, మేనేజర్ ప్రమోద్, పిఇటి కైలాస్ పండా, తదితరులు పాల్గొన్నారు.

# ఈదుపురంలో ట్యాబ్‌లు పంపిణీ

ఇచ్ఛాపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త



ఈదుపురం కంద్రవార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 60మ ంది విద్యార్థులకు బైజ్యూస్ కంటెంట్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. హెచ్ఎం సురేష్‌పాడి ఆధ్వర్యంలో సర్పంచ్ నర్తు వరప్రసాద్ యాదవ్ వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దువ్వు వివేకానందరెడ్డి, యువనాయకులు నర్తు ప్రేమ్‌కుమార్ యాదవ్, విద్యాకమిటీ అధ్యక్షులు గీతాబెహరా, రామచంద్రబెహరా, బొనమాళి బెహరా తదితరులు పాల్గొన్నారు. భిర్లంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంపిపి బోర పుష్ప, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, మాజీ ఎంపిపి కారంగి మోహనరావు, హెచ్ఎం వాసంతి పట్నాయక్, దూపాన సూర్యనారాయణరెడ్డి, తదితరులు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. పురుషోత్తపురం మోడల్ స్కూల్‌లో కె.శాసనాంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పిరియాసాయిరాజ్ ట్యాబ్‌లను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనింగ్ కారో ్రేషన్ చైర్మన్ నర్తు రామారావు, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ చల్ల సుగుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, జెడ్పీటిసి ఉప్పాడనారాయణమ్మ, వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, ఉప్పాడ రాజారెడ్డి, పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, బలివాడ ప్రకాష్ పట్నాయక్, ఆశి పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి యువజనోత్సవాలకుఎంపికైన మోనాలిషా దాస్

ఇచ్ఛాపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

విజయవాడ కెఎల్ యూనివర్శిటీలో జరిగిన యువజనోత్సవాల్లో స్థానిక వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ చిన్నారి మోనాలిషా దాస్ ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి యువజనోత్సవాల్లో ఒడిశి నృత్య ప్రదర్శనలో ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారు. జాతీయస్థాయికి ఎంపికైన దాస్‌ను దేవదాయ శాఖ ముఖ్య కార్యదర్శి వాణిమోహన్ ప్రశంసాపత్రం ఇచ్చి అభినందించారు. దాసు తల్లి మనోజ్ మంజిరి తేలుకుంచి పాఠశాలలో ఒరియా ఉపాధ్యాయురాలుగా, తండ్రి లక్ష్మణకుమార్‌దాస్ బరంపురంలో ఒరియా ఉపాధ్యాయుడుగా పని చేస్తూ డ్యాన్స్ మాస్టర్‌గా సేవలందిస్తున్నారు. ఈయన ఎంపిక పట్ల అధ్యక్షులు చిన్నా గురుస్వామి, డ్యాన్స్ మాస్టర్ శృతి పట్నాయక్ అభినందించారు.

31-12Pg10:Layout 1 12/31/22 12:14 AM Page 1



# కేన్సర్‌తోపోరాడి ఓడిన ఫుట్‌బాల్ దిగ్గజం

## చికిత్సపొందుతూ బ్రెజిల్ స్టార్ పీలే కన్నుమూత



**బ్రాసిలియా:** ఫుట్‌బాల్ దిగ్గజం బ్రెజిల్ స్టార్ ఫుట్‌బాలర్ 82 ఏళ్ల పీలే కేన్సర్‌తో పోరాడి కన్నుమూసారు. కొంతకాలంగా మహమ్మారితో పోరాడుతున్న పీలే సావోపోలోలోని అలర్బర్ట్ ఐన్‌స్టీన్ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచాడు. తండ్రి మరణ వార్తను కుమార్తె ధృవీకరించింది. గత ఏడాది సెప్టెంబరులోనే వైద్యులు పెద్దపేగులో కేన్సర్ కణితిని తొలగించారు. అప్పటినుంచి కీమోథెరపీ చేస్తున్నారు. ఆరోగ్యం మరింత విషమించడంతో ఆసుపత్రిలోచేర్చారు. ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ క్రమంలో పలు అవయవాలు పనిచేయకపోవడంతో పీలే కన్నుమూసాడు. 1958, 1962, 1970 ప్రపంచకప్‌లలో బ్రెజిల్ విజయంలో కీలక పాత్రపోషించాడు. రెండుదశాబ్దాలపాటు ఎన్నో రికార్డులు సొంతంచేసుకున్నాడు. మూడు ప్రపంచకప్‌లు సాధించిన ఏకైకవ్యక్తి పీలే. ఉత్తమ ఫుట్‌బాల్ ఫార్వర్డ్ క్రీడాకారుడిగా పేరు లిఖించుకున్న పీలే. 16యేళ్లకే బ్రెజిల్ తరపున అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో అరంగేట్రంచేసాడు. 92 మ్యాచ్‌ల్లో 77 గోల్స్‌చేసి జట్టుతరపున ఎక్కువ గోల్స్‌చేసాడు. 1956నుంచి 1974 వరకూ బ్రెజిలియన్ క్లబ్ శాంటోస్ తరపున ఆడాడు. 659 మ్యాచ్‌ల్లో 643 గోల్స్‌చేసాడు. 1961నుంచి 1968 మధ్యలో ఆరుసార్లు తన క్లబ్‌కు బ్రెజిల్ లీగ్ టైటిల్‌ను అందించాడు. న్యూయార్క్ కాస్మోస్ తరపున రెండేళ్లు యుఎస్‌లో ఆడాడు. అర్జెంటీనా దిగ్గజం డిగో మారడోనాతో కలిసి ప్లేయర్ ఆఫ్‌ది సెంచరీ అవార్డు పీలే అందుకున్నాడు.

**చివరి సందేశం**

గతనెలలోనే తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రికిచేరిన పీలే చివరిసారి ఇన్‌స్టాలో సందేశం పోస్ట్‌చేసాడు. మిత్రులారా నెలవారీ చెకప్‌లోభాగంగా ఆసుపత్రికి వచ్చాను. ఇలా మీనుంచి నాకు పాజిటివ్ సందేశాలు వస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. నాకు సందేశాలు పంపుతున్న అందరికీ ధన్యవాదాలు అని అన్నాడు.

1940లో పుట్టిన పీలే అసలుపేరు ఎడిసన్ అరాంట్స్ డో నాసిమియాంటో అమెరికా శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్‌పై ప్రేమతో ఆపేరుపెట్టారు. పాఠశాలలో ఆతడికి పీలే అనే నిక్‌నేమ్ వచ్చి స్థిరపడిపోయింది. తనపేరుకు అర్థం తనకే తెలియదని పీలే తరచూ చెపుతుంటాడు. చిన్ననాటినుంచి కడుపేదరికంలో పెరిగిన పీలే సాక్సులో పేపర్లు నింపి బంతిలాచేసి ఆడుతుండేవాడు. రేడియం అనే ఫుట్‌బాల్‌జట్టు సభ్యుడిగా 14 ఏళ్లలోనే సీనియర్లతో ఆడాడు. ఒకదశలో పీలే జట్టు ఇండోర్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ గెలిచింది. ఆటోర్నీలో పీలే సుమారు 15 గోల్స్‌చేసాడు. 1956లో చిన్ననాటి కోచ్ డిబ్రిటో పీలేను శాంటోస్ ఫుట్‌బాల్‌క్లబ్‌కు పరిచయంచేసాడు.

15ఏళ్ల వయసులోనే లీగ్‌మ్యాచ్ ఆడేందుకు పీలేకు ఛాన్స్ వచ్చింది. తర్వాత బ్రెజిల్ జాతీయ జట్టునుంచి పిలుపురావడంతో ఇక ఎదురే లేకుండా పోయింది. 1958 ప్రపంచకప్‌లో మోకాలి గాయంతోనే మ్యాచ్‌లో ఆడాడు. మూడో మ్యాచ్ సమయానికి పీలే కోలుకుని బరిలోకి దిగాడు. సోవియట్‌తో జరిగిన మాన యచ్‌లో విన్నింగ్ గోల్‌కు అసిస్ట్‌చేసాడు. క్వార్టర్‌ఫైనల్‌లో తొలిగోల్ చేయగా సెమీస్‌లో హ్యాట్రిక్‌నమోదుచేసాడు. ఫైనల్స్‌లో రెండు గోల్స్‌చేసి బ్రెజిల్‌ను విజేతగా నిలిపాడు. స్వీడిష్ డిఫెండర్‌తలపైనుంచి బంతిని తప్పించి కొట్టినగోల్ ఫిఫా చరిత్రలోనే రికార్డుగా నమోదయింది. 1959 ఒక్కఏడాదే పీలే 126 గోల్స్‌చేసాడు. మూడుప్రపంచకప్‌లు అందుకున్న ఏకైక ఆటగాడు కూడా పీలే. కెరీర్‌మొత్తం 1363 మ్యాచ్‌లు ఆడి 1281 గోల్స్‌చేసాడు. అధికారికంగా ఆడిన 831 మ్యాచ్‌ల్లో 767 గోల్స్‌చేసాడు. మెస్సీ, రొనాల్డోలకు ఈగోల్స్ చేయడానికి వెయ్యిమ్యాచ్‌లు ఆడాల్సి వచ్చింది.



# ఐపిఎల్ సంపాదనలో వీరే టాప్!

**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్‌ముంబై ఇండియన్స్ సారథి రోహిత్‌శర్మ అరుదైన ఘనత సాధించాడు. 15 ఏళ్ల ఐపిఎల్‌చరిత్రలో అత్యధికవేతనం అందుకున్న తొలిప్లేయర్‌గా నిలిచాడు. దిగ్గజ కెప్టెన్ దోనీ రికార్డునుకూడా బ్రేక్‌చేసాడు. మనీబాల్‌నివేదికలుచూస్తే ముంబయి ఇండియన్స్ కెప్టెన్ రోహిత్‌శర్మ 16 ఏళ్లలో ఐపిఎల్‌ద్వారా మొత్తం 178.6 కోట్లరూపాయలు సంపాదించాడు. దోనీ ఆ తర్వాతస్థానంలో ఉన్నాడు. ఇన్నేళ్లలో ధోనీ ఐపిఎల్‌ద్వారా రూ.176.84 కోట్లు ఆర్జించాడు. ఐపిఎల్‌లో సంపాదనలో రోహిత్‌దోనీ తర్వాత విరాట్‌కోహ్లీ మూడోస్థానంలో నిలిచాడు. 16 ఐపిఎల్‌సీజన్లలో కోహ్లీ ఇప్పటివరకూ 173.2కోట్ల సొమ్ములు ఆర్జించాడు. 2008 ఐపిఎల్ వేలంలో ధోనీ వేలంలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. ఆరుకోట్లకు సిఎస్కే ధోనీని కొనుగోలుచేసింది. తర్వాత ఆదాయం పెరిగింది. గత ఐపిఎల్‌సీజన్‌లో ధోనీ తన వేతనాన్ని రూ.12కోట్లకు తగ్గించుకున్నాడు. దానితో ఆతడు అగ్రస్థానం కోల్పోయాడు. ఇక రోహిత్‌ను 2008 ఐపిఎల్‌వేలంలో డెక్కన్ ఛార్జర్స్ రూ.3 కోట్లకు కొన్నది. తర్వాతరెండుసీజన్లలోనూ డెక్కన్‌ఛార్జర్స్‌కు అదే జీతంతో పనిచేసాడు. 2011లో రోహిత్‌రూ.9.2 కోట్లకు ముంబయి ఇండియన్స్‌లోచేరాడు. 2014లో ముంబయి ఆతడికి 12.5 కోట్లు, 2018లో 15 కోట్లు ఇచ్చింది. ఐపిఎల్ 2న022కోసం రోహిత్‌ను ముంబయి ఇండియన్స్ 16 కోట్లకు రిటైన్‌చేసుకుంది. ఇక విరాట్‌కోహ్లీ తొలినాళ్లలో 12 లక్షలకే బెంగళూరు జట్టుకొనుగోలుచేసింది. 2011లో ఆర్సీబి రూ.8.2 కోట్లు ఇచ్చింది. 2014లో 12.5కోట్లు, 2018లో 17 కోట్లు 2021వరకూ ఆదే వేతనంతో పనిచేసాడు. 2022 సీజన్‌లో జట్టుకోసం రెండు కోట్లు తగ్గించుకున్నాడు. ఇక వీరితోపాటు సురేష్ రైనా ఐపిఎల్‌లో సంపాదనపరంగా నాలుగోప్లేస్‌లో ఉన్నాడు. 14 ఏళ్లలో లీగ్‌ద్వారా రూ.110.7 కోట్లు ఆర్జించాడు. తర్వాత సునీల్ నరైన్ ఎక్కువ మొత్తం రాబట్టాడు. వెస్టిండీస్‌కు చెందిన ఈ డాషింగ్ ఆల్‌రౌండర్ 12 ఏళ్లలో ఐపిఎల్‌నుంచి మొత్తం 107.02 కోట్లు సంపాదించాడు. డివిలియన్స్ 102.5 కోట్లు, గంభీర్ 94.6 కోట్లు, ధావన్ 91.8 కోట్లు, దినేశ్‌కార్తీక్ 86.92 కోట్లు టాప్ పదిమంది జాబితాలో నిలిచారు.

# శ్రీలంక సిరీస్‌కు సంజూ బెటర్ ఆప్షన్!



**న్యూఢిల్లీ:** శ్రీలంకతో వన్డేలకు సంజూశాంసన్‌ను ఎంపికచేయకపోవడంపై కొందరు విశ్లేషకులు ఆశ్చర్యం వ్యక్తంచేసారు. శాంసన్‌ని వన్డేలకు ఎందుకు ఎంపికచేయలేదన్న వాటిపై పలు కారణాలు చెపుతున్నారు. వచ్చేనెల 10న గువాహతిలో శ్రీలంక భారత్ మూడు వన్డేల సిరీస్ మొదలవుతుంది. ఈ సిరీస్‌కు 16 మంది ప్లేయర్లతో టీమిండియా జట్టుప్రకటించారు. వన్డే సిరీస్‌కుముందు శ్రీలంకతో మూడు టి20లను కూడా ఇండియా ఆడుతోంది. టి20లలో సీనియర్‌ప్లేయర్లను పక్కనపెట్టి హార్దిక్‌ను కెప్టెన్‌గా ప్రకటించారు. అయితే టి20 వన్డే సిరీస్‌కు సంజూశాంసన్‌ను ఎంపికచేసిన సెలక్టర్లు వన్డేలకు దూరంపెట్టారు. కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్‌లను వికెట్‌కీపర్లుగా వన్డేజట్టుకు ఎంపికయ్యారు. వన్డేలకు సంజును ఎంపికచేయకపోవడంపై కొందరు విశ్లేషకులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. శాంసన్‌ను వన్డేలకు ఎందుకు ఎంపికచేయాల్సింది అందుకు కారణాలేమిటన్న అంశంపై ఆసక్తికరమైన చర్చలు సాగుతున్నాయి. శాంసన్ పది మ్యాచ్‌లలో తొమ్మిదిసార్లు ఐదు లేదా ఆరోస్థానంలో బ్యాటింగ్‌చేసాడు. టాప్ ఆర్డర్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్క్‌చేసి 46 పరుగులుచేసాడు. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు శాంసన్ బెటర్ అయితే భారత్ అతడిని లోయర్‌ఆర్డర్‌లో వినియోగించింది. కొన్నేళ్లుగా ఇండియన్ ప్లేయర్లకు ఫినిషర్‌రోల్ కష్టంగానేఉంది. వన్డేల్లో అవకాశాలున్నా సరైన పరుగులు చేయలేక పోయాడు. ఇవిషయం గ్రహించిన భారత్ శాంసన్‌కు ఎక్కువ ఛాన్స్‌లు ఇవ్వాల్సింది ఇవ్వలేదు. విజయం సాధించలేకపోయినా సవాళ్లు ధీటుగా ఎదుర్కొన్నాడు. తన పది ఇన్నింగ్స్‌లో ఐదింటిలో నాటౌట్‌గా నిలిచాడు. సగటు 66గా ఉంది. ఐదోస్థానంలో బ్యాటింగ్‌కు దిగిన సంజు 89.66 స్ట్రైక్‌రేట్‌తో సగటు 52తో పరుగులుచేసాడు. ఆరోస్థానంలో వచ్చిన నాలుగు ఇన్నింగ్స్‌లో 90 స్ట్రైక్‌రేట్‌తో 117.65 సగటుతో స్కోరుచేసాడు. వన్డేల్లో అత్యధికంగా 86 పరుగులుచేసాడు. మొత్తంమీద వన్డేల్లో శాంసన్ మెరుగ్గారాణించాడు. 28 ఏళ్ల ప్లేయర్‌ను శ్రీలంక సిరీస్‌కు ఎంపికచేసేందుకు అన్ని అర్హతలున్నాయి.

# మ్యూజియంగా మెస్సీ బసచేసిన రూమ్

**దోహా:** ప్రపంచకప్ విజేతగా నిలిచిన అర్జెంటీనా జట్టు కెప్టెన్ లియోనల్ మెస్సీకి తీపి గుర్తుగా ఆ స్టార్ ఆటగాడు బసచేసిన హోటల్ రూమ్‌ను మ్యూజియంగా మారుస్తున్నారు. ప్రపంచకప్‌లో మొత్తం ఏడు గోల్స్‌చేసిన ఆతడు గోల్డెన్ బాల్ అవార్డు అందుకున్నాడు. ఈక్రమంలోనే మెస్సీకి ప్రపంచకప్ చిరకాలం గుర్తుండిపోయేలా ఖతార్ ఏర్పాట్లుచేస్తోంది. మెస్సీ బసచేసిన హోటల్‌రూమ్‌నిమ్యూజియంగా మార్చాలని నిర్ణయించినట్లు ఖతార్ యూనివర్సిటీ ప్రకటించింది. ఇకనుంచి ఆరూమ్‌ని బసకోసం కేటాయించాలని పేర్కొంటూ చిన్న మ్యూజియంగా మార్చడానికి ప్రణాళికలు వేస్తోంది. ఆరూమ్‌లో ఎలాంటిమార్పులుచేయడంలేదు. ఇకనుంచి పర్యాటకుల బసకోసం ఆరూమ్ కేటాయించకుండా కేవలం సందర్శనకు మాత్రమే అందుబాటులో ఉంచుతామని ప్రకటించింది. మెస్సీ సాధించిన గొప్ప ఘనతలను విద్యార్థులు, భవిష్యత్ తరాలకు తెలియజేయడానికే ఇలాచేస్తున్నామని ఖతార్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. తమ దేశంలో ఆడి కప్ గెలిచిన లియోనల్ మెస్సీని ఖతార్ అరుదైన రీతిలో గౌరవించాలనినిర్ణయించి ఆతడు బసచేసిన హోటల్‌రూమ్‌నే ఇపుడు మ్యూజియంగా మారుస్తోంది.

# డ్రైవింగ్‌పై పంత్‌కు ధావన్ క్లాస్



**ముంబయి:** టీమిండియా వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ రోడ్డుప్రమాదానికి గురికా వడంతో అభిమానులు తీవ్ర ఆందోళనకు దురయ్యారు. ప్రస్తుతం పంత్ ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. డ్రైవింగ్‌పరంగా పంత్‌ను మూడేళ్లక్రితమే శిఖర్‌ధావన్ హెచ్చరించాడు. ఆ హెచ్చరిం చిన విడియో ఒకటి ఇపుడు నెట్‌లోవైరల్ అవుతోంది. ఐపిఎల్ 2019 సమయంలో పంత్, ధావన్‌లు ఢిల్లీకేపిటల్స్‌కు ఆడారు. ఈసందర్భంగా ఇద్దరూ సరదాగా ఒకరినొకరు ఇంటర్వ్యూచేసుకున్నారు. ఆ సమయంలో తనకంటే సీనియర్ అయిన ధావన్‌ను భయ్యా ఒక సీనియర్‌గా నువ్వునాకు ఏమి సలహా ఇస్తావ్ అని అడిగాడు. జవాబిస్తూ ధావన్‌డ్రైవింగ్‌పరంగా జాగ్రత్తగా ఉండు అని అన్నాడు. తాజాగా పంత్‌కారు ప్రమాదం బారినపడటంతో ధావన్‌పంత్‌ల పాత విడియోమరోసారి సోషల్‌మీడియాలో చక్కర్లు కొట్టింది.

# కరెంట్ ఖాతా లోటు పైపైకి!

**ముంబై, డిసెంబరు 30:** యేడాది ముగింపుకు వస్తున్న సమయంలో ప్రపంచ వ్యాప్తంగా అలుముకున్న ఆర్థిక సంక్షోభం ప్రభావం భారత్‌పై కూడా పడినట్లు కనిపిస్తోంది. ద్రవ్యోల్బణాన్ని తగ్గించేందుకు చేస్తున్న పనులు కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని తెలుస్తోంది. జులై-సెప్టెంబర్‌లో ఆల్ టైమ్ గరిష్టమైన 36.4 బిలియన్ డాలర్లకు కరెంట్ ఖాతా లోటు చేరుకుందని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా డేటా విడుదల చేసింది. కరెంట్ ఖాతా లోటు ఏప్రిల్- జూన్‌లో 18.2 బిలియన్ డాలర్లుగా ఉంది. 2012-13 మూడవ త్రైమాసికం సమయంలో గరిష్టంగా కరెంట్ ఖాతా లోటు 31.77 బిలియన్ డాలర్లకు చేరుకుని రికార్డు సృష్టించింది. జులై-సెప్టెంబర్‌లో భారత దేశ కరెంట్ ఖాతా లోటు ఆల్‌టైమ్ గరిష్టస్థాయికి పెరుగుతుందని అంచానా వేయబడినప్పటికీ, లోటు పరిమాణం తమ అంచనా శ్రేణి 31-34 బిలియన్ డాలర్లను మించి పోయిందని ఆర్థికవేత్త అతిది నాయర్ పేర్కొన్నారు. అలా 2022-23 మొదటి అర్ధభాగంలో కరెంట్ ఖాతా లోటు 54.5 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది 2021-22 మొదటి ఆరు నెలల్లో నమోదైన 3.1 బిలియన్ల డాలర్ల లోటు కంటే 15 రెట్లు ఎక్కువని చెప్పుకోవాలి. ఫిబ్రవరి చివరలో రష్యా-ఉక్రెయిన్‌పై దాడి చేసిన తర్వాత ప్రపంచ వస్తువుల ధరల పెరుగుదల కారణంగా సిఎడిలో తీవ్రక్షీణత అంచనా వేయబడింది. దీనిఫలితంగా జులై- సెప్టెంబరులో భారత దిగుమతుల బిలుంల దాదాపు 200 బిలియన్ డాలర్లకు పెరిగింది. సాఫ్ట్‌వేర్, వ్యాపారం, ప్రయాణ సేవల ఎగుమతులు పెరుగుతున్న నేపథ్యంలో సేవల ఎగుతులు యేడాది ప్రాతిపదికన 30.2 శాతం వృద్ధిని నమోదు చేశాయని ఆర్‌బిఐ తన నివేదికలో పేర్కొంది. ఇటీవలి నెలల్లో సరుకుల వాణిజ్య లోటు తగ్గుముఖం పట్టినప్పటికీ నవంబరులో ఏడు నెలల కనిష్ట స్థాయి అయిన 23.89 బిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. 2023 ఆర్థిక సంవత్సరంలో కరెంటు ఖాతా లోటు 115 బిలియన్ డాలర్లుగా ఉండవచ్చని ఇక్రా నిపుణులు నాయర్ అంచనా వేస్తున్నారు.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు 2022కు నష్టాలతో ముగింపు పలికాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాల మధ్య లాభాలతో ప్రారంభమైన మార్కెట్లు మధ్యాహ్నం తర్వాత క్రమంగా అమ్మకాల ఒత్తిడి తగిలింది. ఇంట్రాడే గరిష్టాల నుంచి సెన్సెక్స్ 550 పాయింట్లకుపైగా నష్టపోయింది. మొత్తంగా ఈ యేడాది సెన్సెక్స్ 4.4శాతం, నిఫ్టీ 4.3శాతం పెరిగాయి. చివరికి సెన్సెక్స్ 293.14 పాయింట్లు క్షీణించి 60,840.74 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 85.70 పాయింట్లు నష్టపోయి 18,105.30 వద్ద నిలిచింది. బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, టాటా మోటార్స్, విప్రో, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టెక్‌మహీంద్రా, రిలయన్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐసిఐసిఐ బ్యాంకు, భారతీఎయిర్ టెల్, హెచ్‌డిఎఫ్‌సి, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు క్షీణించాయి. హరియాణాలో ఆరు వరుసల రోడ్డు నిర్మాణానికి సంబంధించి హెచ్‌జి ఇన్‌ఫ్రాకు ఎన్‌హెచ్‌ఎఐ నుంచి లెటర్ ఆఫ్ అవార్డు అందింది. దీంతో కంపెనీ షేరు శుక్రవారం 8.05శాతం పుంజుకొని రూ.621 వద్ద నిలిచింది. ఏసియప్ డెవలప్‌మెంట్ బ్యాంకు నుంచి శ్రీరామ్ ఫైనాన్స్ 100 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది. ఈ నేపథ్యంలో కంపెనీ షేరు కూడా 5.30శాతం పెరిగి 1381.85 రూపాయల వద్ద నిలిచింది.



# పప్పుదినుసుల దిగుమతికి గడువు పెంపు

**ముంబై, డిసెంబరు 30:** పప్పుల ధరలు మరింతగా పెరిగిపోతున్నాయి. ఇటీవలి కాలంలో కంది పప్పు ధర భారీగా పెరిగింది. ప్రభుత్వ లెక్కలే ఇందుకు నిదర్శనం. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, గత ఆరు నెలల్లో పప్పుల ధరలు 10 శాతం పెరిగాయి. కంది, మినుములో గరిష్ట పెరుగుదల కనిపించింది. వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, డిసెంబర్ 29, పావురం బఠానీ లేదా పప్పు సగటు ధర కిలోకు రూ.111.9కి చేరుకుంది. ఇది జూన్ 1, 2022న కిలో రూ.102.87గా ఉంది. జూన్ 1న కిలో రూ.100 ఉన్న మోడల్ ధర ఇప్పుడు రూ.110. భారతదేశంలో చాలా మంది ప్రజలు కందిపప్పు తినడానికి ఇష్టపడతారు. ఈ కాలంలో మినుముల ధరలు కూడా పెరిగాయి. డిసెంబరు 29, 2022 నాటి ప్రభుత్వ డేటా ప్రకారం కంది పప్పు కిలోకు సగటు ధర రూ.110 ఉండగా, ఇది జూన్ 1, 2022న కిలో రూ.100కి అందుబాటులో ఉండేది. ఆరు నెలల్లో ధరలు 10 శాతం పెరిగాయి. నవంబర్‌లో పప్పుల ద్రవ్యోల్బణం 3.15 శాతంగా ఉంది. కందిపప్పు, మినపప్పు ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం ఈ రెండు పప్పుల కోసం ఉచిత-దిగుమతి విధానాన్ని 31 ఆగస్టు 2024 వరకు పొడిగించింది. ఈ పాలసీ ప్రకారం ఎలాంటి పరిమితులు లేకుండా పప్పులను దిగుమతి చేసుకోవచ్చు. భారతదేశం తన పప్పులలో 15 శాతం దిగుమతి చేసుకుంటుంది. 2021-22లో 2 మిలియన్ టన్నుల పప్పుధాన్యాలు దిగుమతి అయ్యాయి. ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం, మయన్మార్ నుంచి 0.25 మిలియన్ టన్నుల మినుములు, 0.1 మిలియన్ టన్నుల కందులు దిగుమతి చేసుకోవడానికి భారత దేశం హామీ ఇచ్చింది. భారత్ కూడా మొజాంబిక్ నుంచి కందిపప్పును దిగుమతి చేసుకుంటోంది. ఇది కాకుండా, మాలావి నుంచి కూడా దిగుమతి చేసుకోవచ్చు.



# టెలికం టార్గెట్ రూ.1.5 కోట్లు!

**వాణిజ్యం**

**ముంబై, డిసెంబరు 30:** ఒకప్పుడు భారత వృద్ధిలో కీలక పాత్ర పోషించిన టెలికం రంగం తర్వాత కొన్నేళ్లకు అప్పుల ఊబిలో కూరుకుపోయింది. అనేక సంస్థలు కకావికలమై వ్యాపారం నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. తదనంతరం వచ్చిన అనేక సంస్కరణలతో పునరుజ్జీవం పోసుకొని స్థిరత్వం సాధించింది. 2022లో 5జి రాకతో కొత్త శకాన్ని ఆహ్వానించి ఇప్పుడు కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోతోంది. 5జి సేవలతో ప్రజలను అనుసంధానించడం దగ్గరి నుంచి నిర్వహణ వ్యయాలను తగ్గించుకోవడం వరకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుంది. ఆధునిక అవసరాలకు అనుగుణంగా నెట్‌వర్క్‌లను విస్తరించడానికి రూ.1.5 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులను ఆకర్షించాలని ఆకాంక్షిస్తోంది. వీటితో పాటే పెరుగుతున్న వ్యయాలకు అనుగుణంగా టారిఫ్ ఛార్జీలను పెంచే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాల అంచనా. ఇప్పటికే దేశీయ పారిశ్రామిక దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ తమ టెలికం వ్యాపారం జియో ద్వాఆర 5జి నెట్‌వర్క్ విస్తరణ కోసం 2023 చివరి నాటికి రూ.2 లక్షల కోట్ల పెటుట్బడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. దీంట్లో రూ.87,946 కోట్లు స్పెక్ట్రమ్ కేటాయింపుల కోసం ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. మిగిలిన రూ.1.12 లక్షల కోట్లను పూర్తిగా 5జి నెట్‌వర్క్ విస్తరణ, అనుసంధానం కోసం 2023లో వినియోగించనున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. మరోవైపు భారతీ ఎయిర్‌టెల్ 27,000-28,000 కోట్లు వెచ్చించనున్నట్లు ప్రకటించిది. అలాగే బిఎస్ఎన్ఎల్ 2023లో దేశవ్యాప్తంగా 4జి నెట్‌వర్క్ విస్తరణకు రూ.16,000 కోట్లు కేటాయించనుంది. దీన్నే తదనంతరం 5జికి అప్‌గ్రేడ్ చేయనుంది. మరో వ్యాపార దిగ్గజం అదానీ గ్రూప్ ఇంకా తమ పూర్తిస్థాయి టెలికం ప్రణాళిక ప్రకటించాల్సి ఉంది. మొత్తంగా 2023లో టెలికం రంగం రూ.1.5 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించే యోచనలో ఉంది. 2022లో టెలికం రంగంలో అనేక నిర్మాణాత్మక సంస్కరణలు వెలుగుచూశాయని సిఒఎఐ డైరెక్టర్ జనరల్ ఎస్‌పి కొచ్చర్ తెలిపారు. ఇ-కెవైసి, స్పెక్ట్రమ్ వినియోగ రుసుముల తొలగింపు, ప్రత్యక్ష మార్గంలో 100శాతం ఎఫ్‌డిఐ, బ్యాంకు గ్యారంటీలు, సర్దుబాటు చేసిన స్థూల ఆదాయాలు, వడ్డీరేట్లు, జరిమానాలు, రైట్ ఆఫ్ వే వంటి అంశాల హేతుబద్ధీకరణ 2022లో టెలికం రంగంలో గుణాత్మక మార్పు తీసుకొచ్చిందని పేర్కొన్నారు. అలాగే చాలా వరకు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా టెలికం మౌలికవసతుల కల్పనకు అనువైన విధానాలను తీసుకొచ్చాయని డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ టిఆర్ దువా తెలిపారు.




# కేపిటాల్యాండ్ చేతికి ఐటి పార్క్



**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** సొంత అనుబంధ సంస్థ ద్వారా పుణెలోని ఐటి పార్క్‌ను కొనుగోలు చేయనున్నట్లు కేపిటాల్యాండ్ ఇండియా ట్రస్ట్ తాజాగా పేర్కొంది. ఎకో స్పేస్ ఐటి పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఇందుకు అసెండస్ ఐటి పార్క్‌తో తప్పనిసరి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలియచేసింది. ఈ ఐటి సెజ్‌లో 100శాతం వాటా కొనుగోలుకి రూ.1,350 కోట్లు వెచ్చించనున్నట్లు వెల్లడించింది. ఈ సెజ్ నాలుగు భవంతులతో మొత్తం 2.3 మిలియన్ చదరపు అడుగుల విక్రయ అవకాశమున్న ప్రాంతాన్ని కలిగి ఉంది. ఈ ఆస్తిలో దాదాపు 100 శాతం ఐటి, ఐటి ఆధారిత సాఫ్ట్‌వేర్ కంపెనీలకు లీజ్‌కిచ్చారు. వీటిలో ఇన్ఫోసిస్, సినెక్రాన్ టెక్నాలజీస్ తదితర కంపెనీలున్నాయి. కాగా అసెండస్ ఐటి పార్క్‌లో కేపిటాల్యాండ్ ఇండియా ట్రస్ట్ 78.5 శాతం వాటా, భాగస్వామి మహారాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 21.5 శాతం చొప్పున వాటాలు సొంతం చేసుకోనున్నాయి.


## వార్త జర్నలిజం కళాశాల

**ట్రైనీ జర్నలిస్టులకు ఆహ్వానం**

జాతీయ తెలుగు దినపత్రిక 'వార్త' నిర్వహిస్తున్న జర్నలిజం కళాశాలలో ప్రవేశానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులకు ఆహ్వానం.

**అర్హతలు** : తెలుగు, ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం కలిగి ఉండాలి. వర్తమాన సామాజిక అంశాలపై అవగాహన, విశ్లేషణ సామర్థ్యం అవసరం. కనీస విద్యార్హత ఏదైనా డిగ్రీ.

**దరఖాస్తు విధానం** : వయసు, విద్యార్హతలు, తదితర విషయాలను వివరంగా తెలియజేయాలి. అభ్యర్థుల ఫోటో జతచేస్తూ, సర్టిఫికేట్లు జిరాక్స్ ప్రతులు అందజేయాలి.

అభ్యర్థుల ఆసక్తికి తగినట్లుగా ఎడిటింగ్, రిపోర్టింగ్‌లో శిక్షణ ఉంటుంది. శిక్షణ కాలంలో నెలకు రూ.10 వేలు స్కాలర్‌షిప్ లభిస్తుంది. 6 నెలల శిక్షణ అనంతరం అర్హులైన వారికి తగిన వేతనంతో 'వార్త' ఎడిషన్లలో ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుంది. అభ్యర్థులు కనీసం రెండేళ్లు వార్తలో పనిచేయవలసి ఉంటుంది.

అభ్యర్థులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూలు ఉంటాయి. సమకాలీన రాజకీయ, సామాజిక అంశాలపై సొంతంగా రాసిన వ్యాసం జతచేసి దరఖాస్తులు పంపాలి.

అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ ప్రకటన నుంచి పదిరోజులలోగా అందేట్లు పంపాలి రాత పరీక్ష, ఇంటర్వ్యూ తేదీలు వారికి తెలియజేయడం జరుగుతుంది.

దరఖాస్తులు పంపవలసిన చిరునామా
ఎడిటర్,
'వార్త' జాతీయ తెలుగు దినపత్రిక
# 396, లోయర్ టాంక్ బండ్, హైదరాబాద్.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.